పార్లమెంట్ భీష్ముడు

# ఆచార్య రంగా

సంపాదకుడు

వెల్లంకి చంద్రపాల్

ఆచార్యరంగా

పార్లమెంటరీ సేవా వజ్రోత్సవ సంచిక

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | మహోద్యమ సంధానకర్త ఆచార్య రంగా | 7 |
| 2. | రంగాయిజం గెలిచింది | 24 |
| 3. | పార్లమెంట్ చరిత్రకే గర్వకారణం | 32 |
| 4. | ఆత్మగౌరవాన్ని అణచవద్దు | 45 |
| 5. | భారతీయాత్మ మహాత్మ | 52 |
| 6. | జైలు జీవితం - నా అనుభవాలు | 56 |
| 7. | జైలు జీవితం - నా అనుభవాలు | 64 |
| 8. | బ్రిటిష్ ఏజెంట్లను కూలద్రోసేందుకై కంకణధారులు కండి | 74 |
| 9. | ఆగస్టు 15 : కిసాన్ - మజ్దూర్ - ప్రజారాజ్య సౌధ నిర్మాణానికి అంకితం | 84 |
| 10. | సెంట్రల్ అసెంబ్లీపై త్రివర్ణ పతాకం | 90 |
| 11. | స్వయం ఉపాధి రంగానికి ప్రాధాన్యం | 93 |
| 12. | ప్రజాస్వామ్య విలువలను కాపాడండి | 99 |
| 13. | వ్యవసాయ కూలీల కోసం కృషి | 113 |
| 14. | మహాత్మాజీతో మధుర క్షణాలు | 127 |
| 15. | కారు చీకట్లలో కాంతి రేఖలు | 139 |
| 16. | సాంఘిక న్యాయం - ఆర్థిక విధానం | 145 |
| 17. | విలువలకు స్ఫూర్తి విద్యాభవన్ | 149 |
| 18. | వివిధ దేశాలలో పార్టీల విధి విధానాలు | 154 |
| 19. | పార్లమెంట్ భీష్ముడు శ్రీ రంగా | 160 |
| 20. | ఆచార్య రంగా అరవై ఏళ్ళ పార్లమెంటరీ జీవితం | 164 |
| 21. | చరిత్ర రంగాజీ వైపే మొగ్గింది | 167 |
| 22. | ఆచార్య రంగా | 169 |
| 23. | గల్ఫ్‌లో యుద్ధోన్మాదం | 171 |
| 24. | రైతు - కూలీ బాంధవుడు | 174 |
| 25. | సమతామూర్తి శ్రీ రంగా | 175 |
| 26. | పద్మవిభూషణ్ శ్రీ రంగా | 176 |

# ముందు మాట

భారత పార్లమెంట్ మహత్తర చరిత్రకు అక్షర రూపం ఇవ్వగలిగిన బహుకొద్దిమంది పార్లమెంటేరియన్‌లలో ప్రథమ స్థానంలో నిలువగలిగిన ప్రజ్ఞానిధి ఆచార్య యన్.జి. రంగా. భారత స్వాతంత్ర్యోద్యమంలోని ఉజ్వలమైన,ఉత్తేజకరమైన అధ్యాయాలు కొన్ని అప్పటి కేంద్ర శాసనసభలో (అనాటి పార్లమెంట్) విరచితమయ్యాయి. అదొక ప్రత్యేకమైన మహత్తర చరిత్ర. అప్పుడు అరువది సంవత్సరాల క్రిందట యువజన నాయకునిగా, యువమేధావిగా ఆచార్య రంగాజీ కేంద్ర శాసన సభలో నిర్వహించిన సమరోచిత పాత్ర, చిరస్మరణీయమైనది.

ఈ అరువది సంవత్సరాల పార్లమెంటరీ సేవా జీవితంలో శ్రీ రంగా అఖిల భారత స్థాయి నాయకునిగా, అంతర్జాతీయ ప్రసిద్ధ మేధావిగా, మహామనీషిగా, రాజకీయ, సామాజిక తాత్వికునిగా జాతీయ జీవనంలో అనేక కార్యక్రమాలలో బహుముఖంగా సుసంపన్నమైన పాత్ర వహించారు.

జాతీయోద్యమ కాలంనాటి అతిరథ మహారథులలో మనకు మిగిలివున్న బహుకొద్దిమందిలో ఆచార్యరంగాగారు అగ్రగణ్యులు. అనేకానేక ప్రజోద్యమాలను రూపొందించి, నిర్మించి, నేతృత్వం వహించారు. ఎప్పటికప్పుడు ఆయన అత్యంత ఆధునికుడు. ఆలోచనలలో, భావతీవ్రతలో కాలానికంటే ముందున్న ఆశయాల ఉద్భృతికి కళ్లెం వేసిన విప్లవ గుణశీలి. సమున్నత సంస్కర్త సమకాలీన రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యల గురించి రంగాజీ నేటికీ ఎన్నో నివేదికల రూపంలో, ప్రకటనల ద్వారా, తమ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడిస్తున్నారు. ఆయన జీవితమే ఒక ఉద్గ్రంథం! ఆయన ఉపన్యాసాలు జలపాతరాగాలు. ఎన్నో ఉత్కృష్టమైన పరిశీలనాగ్రంథాలు రచించారు. ఆయన రచనా వ్యాసంగం బహుముఖమైనది. ఆలోచనాత్మకమైనది. శ్రీ రంగా లేఖిని నుండి వెలువడిన గ్రంథాలు విజ్ఞాన ఖండికలుగా విలువను, విశిష్టతను సంతరించు కున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారమే అన్ని చట్టాలకు, సకల శాస్త్రాలకు ప్రాణం అనే ప్రగతి పూర్వక సిద్ధాంతంలో ప్రగాఢమైన విశ్వాసంవున్న ప్రజాస్వామ్య వాది రంగాజీ!

అఖిల భారత స్థాయిలో ఆచార్య రంగాజీ అభేద్యమైన రైతు, కూలీ ఉద్యమ నిర్మాతగా కీర్తినందారు. ఎందరో రాజకీయ వేత్తలకు ఆచార్యత్వం వహించిన అగ్రశ్రేణి మేధావి. మాటలలో, చేతలలో స్వచ్ఛమైన గాంధేయవాది. "సత్యం -శివం - సుందరం" సూక్తి ఆచార్య రంగా పట్ల సార్థకం! అన్ని అభ్యుదయోద్యమా లతో సన్నిహిత సంబంధం కలిగిన ఆచార్య రంగా నవయువతకు'ఆశీస్సు'!

అంతర్జాతీయ స్థాయి విద్యావేత్తగా, శేముషీ సంపన్నునిగా పూలపాన్పువంటి వైభవోపేతమైన జీవితం గడపవలసిన రంగాజీ సామాన్య కర్షక, గ్రామీణ ప్రజాలోకంలో తాదాత్మ్యంపొంది ప్రజాబంధువుగా నిలిచిపోయారు. ఇది ఆయన త్యాగ పరా యణత్వానికి, చిత్తశుద్ధికి ఆశయ నిరతికి హిమశిఖరం వంటిది.

సాకల్యమైన పరిజ్ఞానంతో, క్షుణ్ణమైనఅధ్యయనంతో 'కిసాన్-మజ్‌దూర్- ప్రజా రాజ్య' సిద్ధాంతాన్ని ఆపోశనం పట్టిన రంగాజీ 'పార్లమెంట్ భీష్ముడిగా, కీర్తినార్జించి నేటికీ 'ధవళగిరి శిఖరం' వలె ప్రపంచ పార్లమెంట్ చరిత్రకే గర్వకారణంగా వెలుగొందుతున్నారు.

ఆచార్య రంగా గారి సిద్ధాంతాలపై తాము పరిశోధన జరుపదలచామనీ, అందుకు వారికి సంబంధించిన గ్రంథాలు కావాలని కొందరు యువమేధావులు తరచు అడుగుతూ వుందురు.

ఆచార్య రంగాజీ 60 సంవత్సరాల పార్లమెంటేరియన్‌గా చేసిన అమూల్య ఉపన్యాసాలు, సభలో ప్రవేశ పెట్టిన తీర్మానాలు, అనుబంధ ప్రశ్నలు, జటిల సమస్యలు సభలో తలెత్తినప్పుడు అందించిన పరిష్కార సూచనలు మొదలైనవన్నీ ప్రచురించగల్గితే నిజంగా అది ఒక పెద్ద పరిశోధనా కేంద్రం (Research Centre) కాగలదు. అలాగే 75 సంవత్సరాల ప్రజాసేవా జీవితంలో వివిధ బహిరంగ



1930లో జాతీయోద్యమంలో ప్రవేశించినప్పుడు భారతీదేవి, రంగాజీ.



సోదరులు శ్రీయుతులు లక్ష్మీనారాయణ, వెంకటప్పయ్య తల్లి మంగమ్మ, మాతామహి అమ్మెమ్మగార్లతో ఆచార్య రంగాజీ

# 'మహోద్యమ సంధాన కర్త ఆచార్య రంగా

రచనః

వెల్లంకి చంద్రపాల్

భారత రాజకీయ రంగంలో, అంతర్జాతీయ రైతుకూలీ ఉద్యమాలలో ఆచార్య రంగాజీకి ఆయా అంతస్థులలో గౌరవనీయస్థానం ఉన్నది. రైతులు-కూలీలు అంటే రంగాజీ యే, అన్నా తాదాప్యం ఆయనలో వున్నది. ఆయనలోని విశిష్టత అదే. జీవితమంతా విసుగు అనేది ఎరుగక ప్రజాసమస్యల పరిష్కారానికి శ్రమిస్తూనే వున్నారు. ఈ గుణం నేటి రాజకీయరంగంలో లభ్యమయ్యేది కాదు. తనకొక ప్రత్యేక స్థానం గలదనిగాని, తన హెందాతనానికి భంగమనిగాని భావించక సామాన్య జనాల మధ్య కలిసిపోయిన జాతీయ నాయకుడు ఆచార్య రంగా; ఆ సాదాతనం, నిరాడంబరత, రైతు-కూలీ తరహా జీవనంను అర్థం చేసుకోవాలి. అధికార రాజకీయాలకు మింగుడు పడని పోకడ ఆయనిది. గుణంలేని రాజకీయాలకు ఆయన దూరం. ఆయన వ్యక్తిత్వానికది గీటురాయి. విషయ ప్రాధాన్యతలేని, ప్రజోపయోగం లేని చర్చలు శ్రీ రంగాకు గిట్టవు.

కాలేజీ గురువుగా ఉన్న రంగాజీ 'రాజకీయ గురువు'గా ఖ్యాతి నార్జించారు. వ్యక్తిగా రంగాజీ ఎన్నో రాజకీయపు ఎదురుదెబ్బలు తిన్నారు. అయినా నేటికీ ఆరోగ్యంగా మనగలగటానికి తాను యీదేశంలో పెద్ద పెద్ద ప్రభుత్వ భోగభాగ్యాల అనుభవించలేదనే చింత లేకపోవడమే. మంచి రచనలు చదవాలన్న తాపత్రయం ఇప్పటికీ ఆయనలో జీర్ణించుకుని వున్నది. చదివింది మరువరు. మరుపులేని గుణం అద్వితీయం. ఎన్నో ప్రాంతాలు పర్యటించారు. లక్షలాది జనాలతో పరిచయం వుంది. ఆయా వ్యక్తుల్ని గుర్తుపెట్టుకోవడమేగాక, వారి వారి కార్యకలాపాలను గూడ నిశితంగా పరిశీలించడంలో ఆయనకు ఆయనేసాటి! 'ఎన్నో సంవత్సరాల తర్వాత కలిసినా కూడ నన్ను రంగాగారు మరిచి పోలేదు' అని ఆయా వ్యక్తులు ఉత్తేజం పొందేంతగా ఆయన ఆప్యాయత వ్యక్తం చేస్తారు. ఆయనకు హెచ్చుమంది అనుచరులు వుండటానికి ప్రధాన కారణం ఇదొకటి. 90 సంవత్సరాల వయస్సులో కూడ భారత ప్రధాని దగ్గరనుండి, గ్రామీణ కార్యకర్త వరకు ఉత్తరాలు వ్రాయడంలో నేటికీ ఆయనలోని వడి, వాడి, నైపుణ్యం గొప్ప విశేషాలు. దస్తూరిలోని కుదురు హెడావుడిని బయటపడకుండా కప్పుతుంది.

ఇసుమున తైలాన్ని తీయగల సామర్థ్యం రంగాజీకి వన్నదా! అనిపిస్తుంది. తాను నడిపిన ఉద్యమాలను మననంచేసుకుంటే! జనాల్ని చూస్తేనే ఆయనకు ఆరోగ్యం పెరుగుతుంది.

నేడు దేశంలో అధికార దాహంతోకూడిన రాజకీయ దుమారం చెలరేగుతోంది. కాని ఆయనిది తడియారని హృదయం. ఇంకా తాను యీ దేశాన్ని సరైన మార్గంలో నడిపించగలను అన్న ఆశ ఆయనలో సన్నగిల్లలేదు. గ్రామీణ ఆర్థికతకు అందివేసిన చేయి. పేదల సమస్యల్ని మదించి ఆకళింపు చేసుకున్న గ్రామీణ వ్యక్తి శ్రీ రంగా. రంగాలేఖిని నుండి వెలువడ్డ రచనలన్నీ ఒక్కసారి చదివితే వివిధ వర్గాల ప్రజల సమస్యలపట్ల ఆయనకుగల అవగాహన మనని మరో ప్రపంచంలోకి తీసుకున్న వెళుతుంది. రైతు-కూలీ, చేనేత, గ్రామీణ చేతివృత్తులవారి సమస్యల పరిష్కారానికి ఆయన ప్రతిపాదనలు అమూల్యమైనవి. రైతుకు తన సమస్యలేమిటో తెలియక పోవచ్చు. కాని శ్రీ రంగా గారికి తెలుసు.

పెరిగింది. 1913లో మేనమామ రామస్వామి పరమపదించిన తరువాత గ్రంథాలయ నిర్వహణ బాధ్యత రంగాజీ స్వీకరించి అక్కడే కొంతమందితో దేశాభిమానుల అధ్యయన తరగతి ఒకటి ప్రారంభించారు. ఆంజనేయులుగారి ప్రోద్బలంతో రంగాగారి దృష్టి ఆంగ్ల విద్యవైపు మళ్లింది. 1914-1916 మధ్యలో రంగాగారు ఇంగ్లీషులో పాండిత్యాన్ని వృద్ధి చేసుకునేందుకు కృషి చేశారు. ఆంజనేయులుగారి అనుమతితో 1915లో రంగాజీ గ్రంథాలయాన్ని మరింత విస్తరించి, పలువురు సభ్యులను చేర్పించి, తమ స్వంత చావిడిలో దానిని నిర్వహించారు. కందుకూరి వీరేశలింగంగారి రచనల ప్రభావంతో రంగాజీ సాంఘిక సేవకు అంకితమయ్యారు. 1917లో శ్రీ వీరేశలింగంను గూర్చి ఇంగ్లీషులో 40 పేజీల వ్యాసం వ్రాశారు. 1917-1920 మధ్య రంగాజీ గ్రంథాలయోద్యమము, వరకట్న నిషేధము, స్త్రీ పునర్వివాహోద్యమము, స్వాతంత్ర్యోద్యమము తదితర విషయాలపై పరిసర ప్రాంతాలలో ప్రచారం చేశారు. అంతేగాక చుట్టు గ్రామాల్లో గ్రంథాలయాలు, రాత్రి పాఠశాలలు, వయోజనవిద్యా కేంద్రాలు స్థాపించి నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషి చేశారు.

ఈ సమయంలోనే నెల్లూరులోజరిగిన ఆంధ్ర మహాసభకు శ్రీ రంగా వెళ్లి ఆంధ్రోద్యమ నాయకులైన శ్రీయుతులు నరసింహేశ్వరశర్మ, మోచర్ల రామచంద్రరావు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కొండా వెంకటప్పయ్య, డాక్టర్ పట్టాభి, ముట్నూరి కృష్ణారావు, కోడి రామమూర్తి వంటి వారిని కలిసి, సంభాషణలు జరపడం ద్వారా ఆయనలో నూతనోత్తేజము కలిగింది. రావెళ్ల వెంకయ్య పంతులుగారు గోఖలే, దాదాభాయ్ నౌరోజీ, రమేశచంద్ర దత్తువంటి వారి ఆర్థికశాస్త్ర ప్రావీణ్యతను గూర్చి రంగాజీకి చెప్పగా, ఆయన దృష్టి గ్రామీణ ప్రజలు-ఆర్థిక స్థితిపై పడింది. శ్రీ రంగా స్కూలుఫైనల్ పాస్ అయ్యి, గుంటూరు ఏ.సి.కాలేజీలో చదివారు.

## రైతు పత్రిక

పత్రిక ఒకటి పెట్టాలని శ్రీ రంగా నిర్ణయించుకుని శ్రీ పాములపాటి వెంకట కృష్ణయ్యా చౌదరితో కలసి ఒక మిడిల్ స్కూలు, పత్రిక స్థాపన కొరకు మూడు వేలు వసూలు చేశారు. 1920 ఆగస్టులో శ్రీ రంగా ఇంగ్లాండుకు వెళ్లటానికి ముందు అభినందన సభ జరిగింది. వసూలుచేసిన మొత్తం ఏమి చేయాలా అన్న విషయం కూడ చర్చకు వచ్చింది. పలువురు 'కమ్మ' పత్రిక పెట్టాలని సూచించగా, వీరు ఉభయులూ 'రైతు' పత్రిక పెట్టాలని సలహా యిచ్చారు. చివరికి అందరు అంగీకరించారు. ఈ రైతు పత్రికే ప్రథమ రైతు పత్రిక. తనవంటి రైతు శ్రేయోభిలాషులు కులతత్వ సభలకు వెళ్లడం పొరపాటని, అవకాశం అందినప్పుడల్లా కులసభలకు బదులు, రైతు సభలు యేర్పాటు చేయమని ప్రోత్సహించడం ప్రారంభించారు.

## ఇంగ్లండులో

అప్పటికే ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఐ.సి.ఎస్. చదువుతున్న శ్రీ వెలగపూడి రామకృష్ణ విద్యాబోధనలో శ్రీ రంగాకు అందించిన సలహాలు అమూల్యం. భారతదేశంలో వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధి ఆవశ్యకతను గూర్చి శ్రీ రామకృష్ణ, శ్రీ రంగాకు వివరించారు. శ్రీ రామకృష్ణ ముందు నడుస్తూవుంటే, నేను ఆవు వెంట లేగదూడ వలె గెంతుకుంటూ ఆయన వెంట వెళ్లేవాడినని రంగాజీ చెబుతుండేవారు. ఇంగ్లాండులోని రైతు కుటుంబాల వారిని శ్రీ రంగాకు ఆయన పరిచయం చేశారు. ఆచార్య రంగా ఆక్సుఫర్డులో ఆర్థిక, రాజకీయ శాస్త్రాలను అభ్యసించి బి.లిట్ పొందారు. 1922లో ఇటలీ, జర్మనీ, ఫ్రాన్సు దేశాలు సందర్శించి అక్కడి రైతు సంఘాలు, సోషలిస్టు, సహకారోద్యమ సంఘాల పనితీరును అధ్యయనం చేశారు. జెనీవాలో కొంతకాలం వుండి నానాజాతి సమితి, ఇంటర్ లేబరు ఆఫీసు పనులు పరిశీలించారు. తిరిగి ఇంగ్లాండు వచ్చి, ఆక్సుఫర్డు ఇంటర్ నేషనల్ లేబర్ గ్రూప్ స్థాపించి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1923లోభారతదేశానికి

చెరసాలలైనాయని, అందువల్ల విద్యార్థులు రాజకీయాల్లో కీలకపాత్ర వహించాలని పిలుపు యిచ్చారు. విద్యావిధానాన్ని బ్రిటీష్‌వారు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారని, విద్యాశాఖ అధికారులు అవినీతికి బానిసలయ్యారని, ఈ అన్యాయాలను నిర్మూలించేందుకు విద్యార్థులు ఐక్యమత్యంగా వుండాలని పేర్కొన్నారు. దేశసేవయే విద్యార్థులకు తారకమంత్రమని రంగాజీ హితవు చెప్పారు. ఇతరదేశ విద్యార్థుల వలె మన విద్యార్థులు వృధావ్యయానికి బానిసలు కారాదని, రేడియోలవద్ద, గుర్రపు పందాల పోటీల ఫలితాలకై విద్యార్థులు వెర్రిగా ఎగబడటం దురదృష్టకరమని, కులభేదాలను విడనాడాలని, సంఘంలో నూతన చైతన్యాన్ని కలిగించే శక్తి విద్యార్థులకు మాత్రమే కలదని, దుర్భరదారిద్రియంలో క్రుంగివున్న పేదల సముద్ధరణకు గాంధీగారి బోధనలను ఆదర్శంగా పెట్టుకోవాలని రంగాజీ సూచించారు. కొన్ని విదేశాల చెడు సంప్రదాయాలు మన విద్యార్థులపై ప్రభావం చూపుతున్నాయి. వారి విద్యావిధానం లోపభూయిష్టంగా వున్నది. గొప్ప విశ్వవిద్యాలయములని ప్రచారం చేసుకునే బెర్లిను, ఆక్సుఫర్డు, కేంబ్రిడ్జి, వియన్నా విశ్వవిద్యాలయములు సహజమైన విషయముల బోధన కన్ననూ, మానవ ప్రయోజన విషయాల కన్నా, గాలి నుండి బాంబుల ప్రయోగం గూర్చి విద్యార్థులకు ఎక్కువగా బోధించుచున్నారు. ఈ పద్ధతిపైనే మన విద్యాలయాలలో బోధన జరుగుతున్నది. ఉపాధ్యాయులు కూడా ఆ పద్ధతిపైనే శిక్షణ పొందినందున విద్యార్థులపై చెడు ప్రభావం పడుతుంది. ప్రస్తు విద్యా విధానం పూర్తిగా పోవాలి. కిసాన్ మజ్‌దూర్ పాఠశాలలకు, వార్ధా పద్ధతిపై నడుపబడు పాఠశాలలకు ప్రోత్సాహం యివ్వాలని పేర్కొన్నారు.

## వయోజనవిద్య

విద్యార్థులు వయోజన విద్యకొరకు కొంత సమయాన్ని కేటాయించాలి. వయోజనవిద్య వలన లాభాల గూర్చి గ్రామాలలో ప్రచారం చేయాలి. ఈ విషయమునందు కిసాన్ మజ్‌దూరు పాఠశాలలు ముందంజ వేయుచున్నవి. మనపై బ్రిటీష్‌వారి పెత్తనం అంతం కావాలంటే, గ్రామాలలో అక్షర జ్ఞానం లేనివారికి విద్యనేర్పడం అవసరం అని రంగాజీ పేర్కొన్నారు. భారతీయులలో అజ్ఞానం తొలగిపోవడం బ్రిటీష్‌పాలకులకు ఇష్టం లేదన్న విషయాన్ని శ్రీ రంగా గ్రహించారు. అప్పటికి దేశంలో నూటికి 9 మంది మాత్రమే అక్షరాస్యులున్నట్టు ఆయన తెలుసుకున్నారు. భారతీయులు అక్షరాస్యులైతే, మన పెత్తనం సాగదన్న బ్రిటీష్‌వారి దురాలోచనను రంగాజీ గ్రామాలలో సభలుపెట్టి ఎండగట్టారు. చూడటం, వినడం, వ్రాయడం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలించుటకు శ్రీ రంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆంధ్రదేశంలో వయోజన విద్యా ప్రచారములో ప్రథములు శ్రీ శనివారపు సుబ్బారావు. ఆయన తలే ఒక వయోజన విద్యాలయం అని రంగాజీ ఆయనను కీర్తించేవారు. 1922 లోనే శ్రీ సుబ్బారావు వయోజన విద్యా సంఘాన్ని ఒకదానిని స్థాపించి, అనేక ప్రణాళికలు వ్రాశారు. మూడు గ్రంథాలు వ్రాశారు. తర్వాత శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, గోపరాజు రామచంద్రరావు తదితర ప్రముఖులు వయోజనుల కవసరమైన పుస్తకాలు ప్రచురించారు. శ్రీ హరిసర్వోత్తమరావు ఇందుకొరకు తన జీవితాన్నే అంకితం చేశారు. అందుకే ఆచార్య రంగా, శ్రీ సర్వోత్తమునికి అండగా నిలిచారు. తన 13వ ఏటనే నిడుబ్రోలులో సరస్వతీ గ్రంథాలయంను నిర్వహించిన శ్రీ రంగా గ్రంథాలయోద్యమ నాయకులను ప్రోత్సహించి, సభలు నిర్వహించారు. 1938లో వయోజన విద్యా ప్రచార ప్రణాళికను ఆచార్య రంగా రూపొందించి మద్రాసు కాంగ్రెస్ ప్రభుత్వానికి అందజేయగా, డాక్టర్ పట్టాభి సీతారామయ్య ఆ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోగలనని హామీ యిచ్చారు. అంతకు ముందు 1937లో అఖిల భారత వయోజన విద్యాసభ ఏర్పాటులో కీలకపాత్ర వహించి దానికి సహాయ కార్యదర్శిగా ఎంపికయ్యారు.

# కేంద్ర శాసన సభలో

పిహెచ్.డి. సర్టిఫికెట్ అందుకుని స్వదేశానికి వచ్చిన తర్వాత 1927లో మద్రాసు పచ్చయప్ప కళాశాలలో రాజకీయార్థిక శాస్త్రశాఖ చీఫ్ ప్రొఫెసర్‌గా నియమించబడ్డారు. 1928లో ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘమును, జమీందారీ రైతు సంఘాన్ని స్థాపించారు. 1928లో వేతనంతో నిమిత్తం లేకుండా మద్రాసు ప్రభుత్వ ఆర్థిక సలహాదారుగా కూడా శ్రీ రంగా పనిచేశారు. 1930లో ఢిల్లీ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి అభ్యర్థిగా నిలిచినప్పుడు ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా పెట్టారు. దేశంలోని వివిధ చేతివృత్తులవారి, వ్యవసాయదారుల ఆర్థిక స్థితిపై పరిశోధనలు జరిపి ప్రఖ్యాత ఆర్థికవేత్తగా కీర్తినార్జించారు. వాహిని, గోభూమి, క్రాంతి పత్రికలు స్థాపించి వీటిద్వారా రైతులు, గ్రామీణ చేతివృత్తులవారి సమస్యల పరిష్కారానికి కృషిచేశారు.

1930లో కేంద్ర శాసనసభలో శ్రీ రంగా నిర్వహించిన సమరోచితపాత్ర చిరస్మరణీయమైనది. 'గోవింద వల్లభపంత్, సత్యమూర్తిగార్ల తర్వాత ఆచార్య రంగా అంతటి ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త శాసనసభలో లేడని' "టైమ్స్" పత్రిక ఆరోజుల్లో ప్రముఖంగా ప్రచురించింది. శాస్త్రీయ సోషలిజాన్ని గూర్చి శాసనసభలో ప్రసంగించడంలో 'మాక్సిటన్'తో ఆచార్య రంగాను పోల్చవచ్చునని ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త కె.టి. షా పేర్కొన్నారు. మహాత్మాగాంధీ లేకుండా బ్రిటిష్ ప్రభుత్వం రౌండ్‌టేబుల్ సమావేశంలో తీసుకునే నిర్ణయాలు భారతదేశానికి వర్తించవని 1930 జులై 17వ తేదీన చేసిన ప్రసంగం చారిత్రాత్మకమైనది.

కోత తీర్మానములలోను అడ్జర్‌న్‌మెంటు తీర్మానాలలోను శ్రీ రంగా మంచి సేవ కల్గినవారని కీర్తినందారు. ఇలా అనేక తీర్మానాలు ప్రతిపాదించి విజయం సాధించి, పత్రికల ప్రశంసలందుకున్నారు. జపాన్‌తో యుద్ధం ముగిసిన తర్వాత కూడా ఇండోనేషియా, ఇండోచైనాలో బ్రిటిష్ ప్రభుత్వం సాగిస్తున్న దౌర్జన్య చర్యలలో పాల్గొనటానికి భారతసైనికులను ఉపయోగించటాన్ని నిరశిస్తూ శ్రీ రంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రతిపక్షనాయకుడు శరశ్చంద్రబోసు ,ముస్లింలీగ్ పార్టీ నాయకుడు మహ్మదాలీ జిన్నా, కాంగ్రెస్ పక్ష నాయకుడు దివాన్ చమన్‌లాల్ మొదలగు ప్రముఖులు బలపరచి ఆసియాదేశాల్లో స్వాతంత్ర్యోద్యమాలను అణిచి వేయటానికి జరిగే యుద్ధంలో భారతసైనికులను ఉపయోగించరాదన్న శ్రీ రంగా తీర్మానాన్ని బలపరచారు. ఆనాడు, నూతన కేంద్ర శాసనసభలో ప్రథమంగా ప్రభుత్వాన్ని ఓడించిన ఘనత శ్రీ రంగాకు దక్కింది. ఆ తరువాత 1946లో ముస్లింలీగ్‌వారు ప్రభుత్వంతో చేతులు కలిపి, మౌలంకర్‌ను దెబ్బతీయాలని ప్రయత్నించినప్పుడు ఆచార్య రంగాజీ కృషి వల్ల కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ మవులంకర్ శాసనసభా అధ్యక్షులు కాగలగారు. శ్రీ శరశ్చంద్రబోసు శాసనసభలో కాంగ్రెస్ పక్షం నాయకుడుగా ఉన్నప్పుడు ఆచార్య రంగా, మోహన్‌లాల్ సక్సేనా కార్యదర్శులుగా ఉండేవారు. ఆ సమయంలో శ్రీ రంగా ప్రదర్శించిన ప్రతిభ, కార్యదీక్షతలను పత్రికలు, ప్రశంసాత్మకంగా వ్రాశాయి. అంతకు ముందు పార్టీ లీడరుగా వున్న శ్రీ భులాభాయి దేశాయికి ప్రధాన సలహాదారుగా, ఆయనవెనుకసీటులోనే కూర్చుని, ఆర్థిక సంబంధమైన సమస్య తలెత్తినపుడు సూచనలు అందిస్తూ ఉండేవారు. భారతదేశంలో సందర్శించిన బ్రిటిష్ శాసనసభా సభ్యుల బృందం కార్యదర్శి ఇ.ఎఫ్. జేమ్స్ 'ఆచార్య రంగా భారతదేశపు నిజమైన కర్షక, కార్మిక ప్రతినిధి' అని శ్లాఘించారు.

1930 నవంబరు 12వ తేదీన మొదటి రౌండుటేబుల్ సమావేశం లండన్‌లో ఆరంభమయ్యింది. దీనికి కాంగ్రెస్ జాతీయవాదుల నెవ్వరినీ బ్రిటిష్ వారు పిలువలేదు. అందుకు నిరసనగా శ్రీ రంగా స్వతంత్రంగా ఆ సమయానికి లండన్ చేరుకుని, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వ దమననీతిని ఆ దేశ ప్రజకు వివరించేందుకు సభలు జరిపి బ్రిటిష్ పాలకులను దుయ్యబట్టారు. రౌండ్ టేబుల్ సభ జరుగుతున్న సమయంలో భారతీయుల మనోభావాలను వెల్లడించటమే ధ్యేయంగా పెట్టుకుని లండన్ వెళ్ళారు. ఆ దేశపు ఇంగ్లీషు పేపర్లు, ఇండియాలోని

ఆంధ్ర సాహిత్యానికి అలంకార ప్రాయం. ఎందరో యువకులను ప్రోత్సహించి గేయరచనలు చేయించిన భాషా సేవకుడు శ్రీ తుమ్మల సీతారామమూర్తి అంటే రంగా దంపతులకు ప్రాణం. పసగల జాతీయ రచనలు చేసి ఆంధ్రకవితామాతకు జీవితాన్ని అంకితం చేసిన శ్రీ తుమ్మల జీవితం ధన్యమైనదని శ్రీ రంగా పలుసభల్లో కీర్తిస్తూ వుంటారు. కార్మిక, కర్షకుల శ్రమల గూర్చి బక్కజనాల దుర్భర జీవితాలను గూర్చి చేసే రచనలను శ్రీ రంగా ప్రోత్సహించారు. రాజకీయాల్లో మునిగి మునకలేస్తూ వుండే ఆచార్య రంగా సాహిత్యరంగంలో సానలు తీరిన జాతిరత్నమని శ్రీ తుమ్మలవారు చెప్పిన వాక్యమే.

యువకులకు రంగాజీ యిచ్చిన అమూల్య సలహాలను అప్పుడు అంతర్జాతీయ కార్మిక సంఘ డైరెక్టరుగావున్న శ్రీ బట్లర్ ప్రశంసించారు. విద్యార్థి కాంగ్రెస్ పేరుమీద యువకులను ప్రోత్సహించి పలు గ్రామాల్లో వయోజనులకు రాత్రి పాఠశాలలు నిర్వహించారు. ఆచార్యరంగా, శ్రీ శనివారపు సుబ్బారావుతోకలసి 1938లో వయోజనవిద్య - అభ్యుదయ రచయితలు అనే గ్రంథము వ్రాశారు. భారతదేశ వయోజన విద్యోద్యమము అను గ్రంథాలను శ్రీ రంగా ఇంగ్లీషులో వ్రాశారు. మానవుని సాంఘికజీవనంలో విజ్ఞానదాయకమైన విప్లవాత్మక మార్పులు తేవటమే వయోజన విద్య లక్ష్యమని శ్రీ రంగా తన గ్రంథంలో నిర్వచించారు. ఇందుకు 31 సూత్రాలు సూచించారు. ఆంధ్రదేశంలోను తక్కిన భారతావనిలోను వయోజన విద్యాప్రచారం ఎలా జరుగుతుందీ తన గ్రంథంలో వివరించారు ఆయన. ఇంకా పలు సూచనలు చేయుటమే కాకా అందులో 9, 10 అనుబంధాలు చేర్చారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అప్పట్లో దానిని ప్రమాణ గ్రంథంగా ఆమోదించారు. ఆయన గ్రంథాలలో అధిక ఖ్యాతి నొందినది భారతదేశ వయోజనవిద్యా ఉద్యమ గ్రంథం కూడా ఒకటి.

## జమీందారీ వ్యతిరేక ఉద్యమం

అమాయక రైతాంగం నుండి అక్రమంగా డబ్బును గుంజుతూ, దరిద్రులను చేసి, దాస్యకూపంలోకి నెట్టి జమీందారుల దోపిడీ దోరణిని మట్టుపెట్టేందుకు ఆచార్య రంగా, రెబ్బాప్రగడ మందేశ్వరశర్మతో కలసి 1929 ఆగస్టు 14వ తేదీ 'జమీందారీ రైతు సంఘాన్ని' స్థాపించారు. ఆ తరువాత వెంకటగిరి, నెల్లూరు, తిరుత్తని తదితర ప్రాంతాలలో ఈ సంఘాలు ఏర్పడ్డాయి. రైతాంగాన్ని రాజకీయంగా సాంఘికంగా చైతన్యవంతులుగా చేసేందుకు ఈ సంఘాలు ఉద్యమాలు నడిపాయి. శ్రీయుతులు మందేశ్వరశర్మ, వేమవరపు రామదాసు, కటికినేని సోదరులు, వెంకట్రామానాయుడు, రంగదాసు, వెంకోట శ్రీరాములు నాయుడు, బాపినీడు, నరసన్న మొదలగువారు ఆచార్య రంగాజీ అండతో ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లుటకు కృషి చేశారు. ఆచార్య రంగా ఆశీస్సులతో శ్రీ రామానాయుడు 'జమీన్ రైతు' పత్రిక స్థాపించి, జమీందార్లపై తిరుగుబాటు జరిపారు. ఆచార్య రంగాకు అన్ని హంగులు వున్నవి. ఆయన చేపట్టిన ఉద్యమాలన్నింటినీ చైతన్యవంతంగా నిర్వహించుటంలో ఆయనకు ఆయనే సాటి. 1931లో వెంకటగిరి ఎస్టేటు రైతుల కష్టనష్టాల గూర్చి ఒక రిపోర్టు ఆచార్యరంగా తయారుచేశారు. ఆసంవత్సరం సెప్టెంబరు 8వ తేదీన ఆంధ్రరాష్ట్ర ప్రథమ జమీందారీ రైతు మహాసభకు శ్రీ రంగాయే అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఫిర్కా, తాలూక, జిల్లా సభలు జరిపి, కరపత్రాలు ప్రకటించి ఆయా ఉద్యమాన్ని శ్రీ రంగా తీవ్రంచేశారు. రైతులను శిస్తులు చెల్లించవలదని ప్రోత్సహిస్తున్నాడని శ్రీరంగాతోపాటు తొమ్మిది మందిని అరెస్టు చేశారు.

శ్రీ రంగా నేతృత్వంలో వెంకటగిరిలో అటవీ సత్యాగ్రహం నిర్వహించబడింది. జమీందారీ అనాగరిక పద్ధతిని రద్దు చేయాలని, ఎట్టి పరిహారాన్ని చెల్లించే ప్రసక్తిలేదని, రైతాంగాన్ని రక్షించాలని

ప్రథమ ముద్రణ
1991, ఫిబ్రవరి.

ప్రచురణ
"వాహిని" (వారపత్రిక)
భారతీకుటీర్
ఆచార్య రంగానగర్
విజయవాడ-10

వెల : రు. 35/-

ముద్రణ
శ్రీ నాగార్జున ఎంటర్‌ప్రైజెస్
విజయవాడ-4.

ప్రతులకు :
వెల్లంకి చంద్రపాల్
శ్రీసర్వోత్తమ భవనం
విజయవాడ-10.

రైతు, కూలీ, చేతివృత్తులవారిలో చైతన్యము కల్గించినది యీ భజనావళే. దీనిని వెలుగులోకి తెచ్చినవారు ఆచార్య రంగాగారు.

## గాంధీజీ ఆశీస్సులు

1925లో ప్రథమంగా గాంధీజీని సందర్శించి బలహీన వర్గాలకు ఓటుహక్కు కల్పించాలన్న రంగాజీ వాదనను గాంధీజీ బలపరచిన విధంగానే 1931 జనవరిలో జమీందారీ పెత్తనం పోవాలనే శ్రీ రంగా సూచనను గాంధీజీ అంగీకరించుటేగాక, శాసనసభలోనే గాక, సత్యాగ్రహాలుచేసి అయినా, జమీందారీ పెత్తనాన్ని పోగొట్టాలని గాంధీజీ శ్రీ రంగాకు సలహా యిచ్చారు. శ్రీమతి భారతీదేవి త్యాగాలకు, ధైర్యానికి గాంధీజీ ముగ్ధుడై ఆమెను ప్రత్యేకంగా ఆశీర్వదిస్తూ, "భారతి నా దత్తపుత్రిక" అన్నారు. 1935లో గాంధీ-ఇర్విన్ ఒడంబడిక ననుసరించి దేశమంతటా పర్యటించి ఉప్పు సత్యాగ్రహం నిర్వహిస్తున్న రంగాజీ కృషికి, గాంధీజీ అభినందనలు తెలిపారు. రైతాంగ విద్యార్థులకు శిక్షణ యివ్వడంలో శ్రీ రంగా కృషిని అభినందిస్తూ, 1936 మే 9 వ తేదీన ప్రత్యేక సందేశం పంపారు. 1933 డిసెంబరు 23 వ తేదీన రంగాజీ కోరికను అంగీకరించి గాంధీజీ నిడుబ్రోలులో రామానీడు వయోజన విద్యాలయమునకు ప్రారంభోత్సవం చేశారు. ఆ భవనమే రైతాంగ విద్యాలయానికి కూడా ఉపయోగపడింది. 1936 నుండి ఆరు మాసాలకు ఒకసారి సేవాగ్రామానికి వచ్చి తనను కలుసుకుంటూ వుండమని ఆచార్య రంగాకు గాంధీజీ వర్తమానం పంపారు. 1936 ఫైజుపూర్ కిసాన్ కాంగ్రెస్ వేదికపై 'గాంధీజీ యే ప్రథమ రైతాంగ రాజకీయవేత్త' అని రంగా ప్రకటించడంతో దేశవ్యాప్తంగా కిసాన్ కాంగ్రెస్‌కు రైతాంగం నుండి పెద్ద మద్దతు లభించింది. 1937-39 మధ్య కాంగ్రెస్ మంత్రివర్గాలు అనుసరిస్తున్న విధానాలను శ్రీ రంగా విమర్శించడంతో కొందరు గాంధీజీకి రంగాజీకి మధ్య భేదాభిప్రాయం కల్గించారు. రంగాజీ వెంటనే గాంధీజీని కలసి తన అభిప్రాయాలను వెల్లడించిన తరువాత గాంధీజీ శాంతించారు. రంగాజీ స్థాపించిన రైతు సంఘాలను నిషేధించాలని కొందరు యిచ్చిన సలహాను మహాత్ముడు తిరస్కరించి శ్రీ రంగా పంథాయే సరిగా వున్నదని తేల్చి చెప్పారు. 1940లో ఆయన యిటర్నమెంటు ఆర్డరును ధిక్కరించగా, గాంధీజీ ఆగ్రహించి హరిజన పత్రికలో రంగాజీకి వ్యతిరేకంగా ప్రకటన చేయగా, రంగాజీ మహాత్ముని కలసి యిచ్చిన సమాధానానికి తృప్తి చెంది ఆశీర్వదించి పంపారు. 1935లో పార్లమెంటు భవనంపై బ్రిటిష్ జెండాను శ్రీ రంగా నాయకత్వం క్రింద మరి యిద్దరు కేంద్ర శాసన సభ్యులు తొలగించి, జాతీయ జెండాను ఎగురవేయగా, వైస్రాయి గాంధీజీకి శ్రీ రంగాపై ఫిర్యాదు చేశారు. గాంధీజీ ఆగ్రహించి శ్రీ రంగాను పిలిచి, కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా నీ యిష్టం వచ్చినట్టు జెండా తొలగించడం సబబుగా వుందా? అని ప్రశ్నించగా, మమ్ము ఎన్నుకున్నది కాంగ్రెస్ వారే. వారి ప్రతినిధులమైన మేము ఆత్మాభిమానాన్ని చంపుకుని బ్రిటిష్‌వారి పతాకం నీడలో చర్చలు సహించలేక ఆవిధంగా చేశామని చెప్పగా గాంధీజీ యిందులో శ్రీ రంగా జాతీయాభిమానాన్ని తప్పుపట్టే అవసరం లేదని భావించారు.

## రైతాంగ విద్యాలయాలు

భారతదేశంలో రాజకీయ పాఠశాలలనే వాటికి శ్రీకారం చుట్టినది ఆచార్యరంగాజీ మాత్రమే. డాక్టర్ చెన్నారెడ్డి, కందుల ఓబులరెడ్డి, బాలిరెడ్డి, తిమ్మారెడ్డి, రాజగోపాల్ నాయుడు, కిసాన్ వెంకటసుబ్బయ్య, దరువూరి వీరయ్య, మాకినేని బసవపున్నయ్య, పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, వై.వి.కృష్ణారావు, సర్దార్ లచ్చన్న, ఆచంట రంగనాయకులు వంటి ఎందరో

విధంగా పది సంవత్సరాలు నిర్విరామంగా ఆచార్య రంగా ఆందోళన చేసిన పిదప పైన పేర్కొన్నవన్నీ సత్వరం ఆమోదించవలసిన ప్రధాన అంశాలని పేర్కొంటూ కాంగ్రెస్ తన ఆమోదాన్ని తెలిపింది. అటు ప్రభుత్వాన్ని, ఇటు కాంగ్రెస్‌ను అంగీకరింపజేసేందుకు ఆయా సమస్యల స్వభావాన్ని బట్టి వివిధ సందర్భాల్లో సంఘాలు ఏర్పాటు చేసి, రైతులను, కూలీలను తోటినాయకులను కూడ గట్టి ఉద్యమాలు నిర్వహించి, చివరికి తాను ప్రతిపాదించిన సిద్ధాంతమే యీ దేశానికి శరణ్యమని అంగీకరింపజేసిన కీర్తి యీ దేశంలో ఆచార్య రంగాకు మాత్రమే దక్కుతుంది.

దేశంలో పౌరసత్వ హక్కులను సరళం చేయాలని ఆచార్య రంగా, 1931 సెప్టెంబరులో బొంబాయి అఖిల భారత కాంగ్రెస్ సంఘంలో జవహర్‌లాల్‌తో సంప్రదించగా, ఆ తరువాత కరాచి కాంగ్రెస్ సమావేశంలో అవి తీర్మానించబడ్డాయి. రైతాంగము తమ రక్షణ కొరకు సంఘాలు స్థాపించుకునేందుకు కాంగ్రెస్ అనుమతి పొందేందుకు ఆచార్య రంగా అవిరళ కృషి చేశారు. దేశంలో కార్మిక, కర్షక సంఘాలు నిర్మాణం చేయడం అవసరమని లాలాలజపతిరాయ్ గాంధీజీకి 1920 ప్రాంతంలోనే తెలియజేశారు. అప్పట్లో గాంధీజీ వాటి ఆవశ్యకతను గుర్తించ లేకపోయారు. 1922లో గయా కాంగ్రెస్ సమావేశంలో దేశబంధు చిత్తరంజన్‌దాసు తన అధ్యక్షోపన్యాసంలో కార్మిక, కర్షక సంఘాలు పెట్టుకోవచ్చునన్నారు. కాని అది క్రియా రూపం దాల్చలేదు. ఆ తరువాత హరిపుర కాంగ్రెస్ సమావేశంలో ఆచార్య రంగా రైతుల పక్షాన గట్టిగా మాట్లాడి, రైతులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కును కాంగ్రెస్ చేత ఆమోదింపజేశారు.

ఆంధ్ర, దక్షిణ దేశంలోనేగాక భారతదేశస్థాయిలో రైతు సంఘం నిర్మాణావశ్యకతను శ్రీ రంగా గుర్తించి, ఉత్తరప్రదేశ్‌లో మోహన్‌లాల్ గౌతం, ఆచార్య నరేంద్రదేవ్, బీహార్‌లో సహజానంద సరస్వతి, యదునందన శర్మలు, బెంగాల్‌లో బకింముఖర్జీ, ఒరిస్సాలో నవకృష్ణ చౌదరి, మాలతీదేవి, గుజరాత్‌లో ఇందులాల్ యాజ్ఞిక్, పంజాబ్‌లో సంతోష్‌సింగ్, కరమ్‌సింగ్ తదితర రైతు శ్రేయోభిలాషులతో శ్రీ రంగా సంప్రదింపులు జరిపారు. ఆయన చొరవతో 1935 అక్టోబరు 17న అఖిల భారత రైతు సేవకుల సభ మద్రాస్‌లో ఆయన అధ్యక్షతన జరిగింది. శ్రీమతి కమలాదేవి ఆ సభను ప్రారంభించారు. 1935 డిసెంబరులో మీరట్‌లో శ్రీ మోహన్ లాల్ గౌతమ్‌ను కలసి అఖిల భారత రైతు సభావశ్యతను వివరించారు. అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ 1936లో జరుపుటకు ఆచార్యరంగా, జయప్రకాశ్ నారాయణ్, మోహన్‌లాల్ గౌతమ్‌లతో ఒక ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పడింది. ఈ మేరకు ఆ సంవత్సరం ఏప్రిల్ 11న సహజానంద సరస్వతి అధ్యక్షతన లక్నోలో ప్రథమ కిసాన్ కాంగ్రెస్ సమావేశం జరిగింది. అఖిల భారత కిసాన్ సంఘం కూడా ఏర్పాటు చేశారు. 1936 డిసెంబరు 26న ఫెయిజ్‌పూర్ ద్వితీయ కాంగ్రెస్ మహాసభలో ఆచార్య రంగా అధ్యక్షులుగా ఎంపికయ్యారు. మొట్టమొదటగా కేరళ శాసనసభలోని రైతు శ్రేయోభిలాషులతో 1935 సెప్టెంబరులో ఒక సమాఖ్యను ఆచార్య రంగా ఏర్పాటు చేశారు.

1942లో జైలు నుండి విడుదల కాగానే శ్రీ రంగా తాను గాంధీజీ విధేయుడనని, తన శక్తినంతా వారి ఆదేశానుసారం వినియోగించగలనని ప్రకటించారు. 1944లో శ్రీ రంగా తిరిగి జైలు నుండి వెలుపలికి వచ్చిన తరువాత సేవాగ్రాంలో గాంధీజీని కలిసి భారత రైతాంగ సమస్యల గూర్చి సుదీర్ఘ చర్చలు జరిపిన ఫలితంగా, గాంధీజీ తన పూర్తి మద్దతు ప్రకటించారు. 1945లో శ్రీ రంగా రచనలను చదివిన గాంధీజీ "నీలగిరి జాతులు" అనే ఆంగ్ల పుస్తకాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ శ్రీ రంగాకు లేఖ వ్రాశారు. 1945లో ఆయనచే ప్రతిపాదింపబడిన రైతుకూలీ ప్రజారాజ్యాన్ని బలపరుస్తూ ఆశీర్వదిస్తూ బహిరంగ ప్రకటన చేశారు. మహాత్ముని అనుమతితో ప్రపంచ ఉత్పత్తిదారుల సభ, కోపెన్‌హెగన్ సభలకు వెళ్ళి అక్కడ సమర్థవంతమైన పాత్ర నిర్వర్తించి గాంధీజీ అభినందనలు అందుకున్నారు. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత బ్రిటిష్ వారి

వుండలేదు. కమ్యూనిస్టులకు, కాంగ్రెస్ సోషలిస్టులకు మధ్య తీవ్రవిభేదాలు తలఎత్తి "కిసాన్‌సభ" ఛిన్నాభిన్నమై పోయింది. కిసాన్ సభ కార్యక్రమాలకు సంబంధించి రంగాజీ, స్వామీజీ, యిందులాల్‌ల మధ్య కూడా అభిప్రాయభేదాలు తలలెత్తాయి. ఆచార్య రంగాజీ కాంగ్రెస్ సోషలిస్టుల చర్యలకు నిరసనగా 1942లో కిసాన్ సభనుండి నిష్క్రమించారు. 1944లో ఇందులాల్‌జీ, 1945లో స్వామీజీకూడా కిసాన్ నుండి తప్పుకొనడం జరిగింది. కిసాన్ ఉద్యమాన్ని మొదట ప్రారంభించి, అందుకోసం కృషి చేసినవారికి ఆ సంస్థలో స్థానం లేకుండాపోయింది.

1937లో జాతీయ కాంగ్రెస్ శాసనసభల ఎన్నికల్లో పాల్గొనాలని తీర్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య రంగాజీ రైతులకు ఒక పిలుపు యిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీజేసేవారు. రైతుల రక్షణకు, రైతు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇస్తూ, ప్రమాణపత్రాన్ని ప్రకటించిన అభ్యర్థులనే భారత రైతాంగం సమర్థిస్తుం"దని, శ్రీ రంగా ప్రకటించారు. దీనిని బట్టి రంగాజీకి మొదటి నుండి రైతులపట్ల ఎంతాసక్తి వుండేదో గ్రహించవచ్చు. "యావత్ ప్రపంచ కర్షకులు ప్రజాస్వామ్య సంఘం నిర్మించు కోవాలంటే రాజకీయాధికారాన్ని సంపాదించుకోవలసివుంది. అందుకు మార్గంగా నియంతృత్వాన్ని బలవంతంగా రుద్దే సిద్ధాంతాన్ని ప్రపంచ కర్షకవర్గమంతా ఐకమత్యంతో ప్రతిఘటించాలి." అని ఆచార్య రంగాజీ పిలుపు యిచ్చారు. "ప్రపంచ ధనికవాదానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమంలో రైతువర్గం సమైక్యతతో ఉత్తేజంతో పనిచేయ్యా"లని రంగాజీ ప్రబోధించారు. "రైతు కూలీలు చైతన్యవంతులై స్వచ్ఛంద సేవాసంఘాలు నిర్మించుకుని అన్యాయాలను, అవినీతిని, సాంఘికదౌర్జన్యాన్ని అరికట్టడంలో సమైక్యతతో మెలగకపోతే ప్రమాదం తప్పదు" అని రంగాజీ హెచ్చరించారు.

## కాంగ్రెస్‌తో విభేదం

1945 నుండి సర్దార్ పటేల ఆచార్యరంగా రైతాంగ సమస్యల పరిష్కారానికి సంబంధించి అత్యంత సన్నిహితంగా కలిసి పనిచేశారు. 1946లో ఆలిండియా కాంగ్రెస్ కమిటీలో శ్రీ రంగాకు స్థానం కల్పించక పోవటంతో, సర్దార్ పటేల్ అందుకు నిరసనగా, శ్రీ రంగాను చేర్చుకోని వర్కింగ్ కమిటీలో నేనూ చేరేది లేదని స్పష్టం చేశారు. ఈ కారణంగా కార్యవర్గ నిర్మాణం, నెల రోజులు వాయిదాపడింది. రంగాజీని కార్యవర్గంలో చేర్చుకున్న తరువాతనే సర్దార్ వర్కింగ్ కమిటీలో చేరారు.

భారత రాజకీయరంగంలో కాంగ్రెస్ నాయకుడుగా ఆచార్య రంగా ఆ పార్టీతో సిద్ధాంతపరమైన విభేదాలు అనేకం పడ్డారు. 1959లో నాగపూర్ కాంగ్రెస్ మహాసభలో సహకారవ్యవసాయ విధానానికి సంబంధించి, భూములపై పరిమితి విధించటానికి సంబంధించి శ్రీ జవహర్‌లాల్, తదితరులతో రంగాజీ విభేదించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయభూములపై మాత్రమే పరిమితి విధించి, పట్టణ ఆస్తులపై పరిమితి లేకపోతే గ్రామీణ, పట్టణ ప్రాంతాలమధ్య అంతరాలు పెరిగిపోగల" వని, రంగాజీ వక్కాణించారు. ఆ సమావేశంలో రంగాజీ తన ప్రత్యర్థులతో ఒక అంగీకారానికి రాలేకపోయారు. చివరికి కాంగ్రెస్ పార్టీకే రాజీనామా చేశారు. తన రాజీనామా సందేశంలో "My resignation from the Congress on the ground that the Government would not agree to impose ceilings on all non-agricultural incomes and properties also" అని పేర్కొన్నారు. దీనిని బట్టి ఆస్తులపై పరిమితికి సంబంధించి రంగాజీ అభిప్రాయాలు ఎలాంటివో గ్రహించవచ్చు.

1959లో స్వతంత్ర పార్టీ నిర్మాణం విభిన్నదృక్పథాలు కలవారితో రూపొందినది. రైతులు, ఇతర స్వయంవృత్తులవారి హక్కులను రక్షించుకుంటూ పార్టీలోను, పరిపాలనలోను వారిని

1969లో కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది. ఎందరో హేమాహేమీలైన వారిని ఎదిరించి, శ్రీమతి ఇందిరాగాంధీ నిలదొక్కుకుని దేశవ్యాప్తంగా అనేక సంస్కరణలు ప్రతిపాదించింది. పేదలకు దగ్గరయింది. అప్పటి నుండి రంగాజీ ఆమె సామర్థ్యాన్ని అభినందిస్తూ ఆమెతో కలిసి పనిచేయటానికి నిర్ణయించుకున్నారు. పేదల అభ్యున్నతికి శ్రీమతి గాంధి ప్రవేశపెట్టిన కార్యక్రమాలు అమలుకు రంగాజీ ఆమెకు అమూల్యమైన సలహాలు అందిస్తూ వచ్చారు. 1978 జనవరి 1న కాంగ్రెస్‌లో మరల చీలిక వచ్చింది. కేంద్రంలో జనతా ప్రభుత్వం, ఆమెను ఎన్నో విధాలుగా యిక్కట్ల పాలు చేసింది. ఆ క్లిష్ట సమయంలో రంగాజీ ఆమెకు అండగా నిలిచారు.

శ్రీమతి ఇందిరాగాంధి హత్యగావించబడ్డ తరువాత, భారతదేశం విచ్ఛిన్నంకాగలదని, అరాచకం ప్రబలి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అంతం కాగలదని పాశ్చాత్య దేశాల పత్రికలు ప్రచారం చేశాయి. ఆ సమయంలో ఢిల్లీలో వున్న రంగాజీ అందుబాటులో వున్న 59 మంది కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులను సమావేశ పరచి శ్రీరాజీవ్‌గాంధీని పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా ఎన్నుకునే తీర్మానాన్ని ఆమోదింపజేసి రాష్ట్రపతికి అందజేశారు. ఈ విధమైన ముందు చర్య కారణంగా పార్టీలో భిన్నాభిప్రాయాలకు అవకాశం లేకుండా చేశారు. 1985లో రాష్ట్రంలో కాంగ్రెస్ 5 లోక్‌సభా స్థానాలలో మాత్రమే గెలిచింది. గుంటూరు నుండి ఆచార్య రంగాజీ ధనబలంతోగాక, నైతిక బలంతో వ్యక్తిగత విజయం సాధించారని పత్రికలు అభినందించాయి. తిరిగి మూడవసారి 1989 లో కూడా గుంటూరు నుండే పోటీ జేసి విజయం సాధించి ప్రపంచం మొత్తం మీద సీనియర్ పార్లమెంటేరియన్‌గా "గిన్నిస్ బుక్" లోకి ఎక్కారు.


## నైతిక సత్తా

1948 మొదటి వారంలో గాంధీజీ సలహాపై జవహర్‌లాల్ కేంద్ర వ్యవసాయ మంత్రిగా చేరమని ఆహ్వానించినప్పుడు, 1952లో మద్రాసులో రాజాజీ ఉప ముఖ్యమంత్రిగా చేరమని కోరినప్పుడు, 1953లో కర్నూలులో తనతోపాటు మంత్రి వర్గంలో చేరమని ప్రకాశంగారు కోరినప్పుడు రంగాజీ మృదువుగా తిరస్కరించిన విషయం ఆనాటి రాజకీయనాయకులందరికీ తెలిసిన విషయమే. ఒకసారి మంత్రి పదవి అందుకున్న తరువాత సిద్ధాంతాలకు తిలాంజలి ఘటించిన వారిని గూర్చి రంగాజీకి తెలుసు. కక్షలు, కార్పణ్యాలు, కల్మషాలకు అతీతంగా తన రాజకీయ జీవితం సాగాలన్నదే రంగాజీ ధ్యేయం. ప్రకాశంగారు త్యాగమూర్తే. కాని మంత్రి పదవుల్లో యిరుక్కున్న తరువాత మద్రాసు, కర్నూలులో ఆయన పడ్డ అవస్థలు అందరికీ తెలుసు.

అధికారం అందగానే ఆశలు పెరుగుతాయి, స్వార్థం అలముకుంటుంది, ప్రజాసేవ పేరుమీద స్వంత సేవ ఆరంభమవుతుంది. అనుచరులు, యీగల్లాగ, బంధువులు జలగల్లా పట్టిపీడిస్తారు. ఈ విషయాలన్నీ ముందే గ్రహించిన రంగాజీ పదవులకు దూరంగా ఉండి పోయారు. ధార్మిక ఒరవడి, నైతిక సత్తాను 'మేరు నగధీరుడు' గా రంగాజీ తనలో జీర్ణించుకున్నారు. సాదాజీవనం, సర్వోదయభావం గల గ్రామీణ మనస్తత్వం ఆయనది. నడతలో, భావనలో రంగాజీతో సరితూగగల రాజకీయవేత్తలను యీ తరంలో మనం చూడలేము. రంగాజీ తన శిష్యులను నమ్మినంతగా, వారికి పెత్తనాలు అప్పగించినంతగా ఏ నాయకుడు చేయలేదు. ఠాగూరు భావుకత, గాంధీజీ నైతికత, నేతాజీ విశ్వజనీనత, రాజాజీ మేధస్సు రంగాజీలో ఉత్తేజాన్ని కల్గించాయి.

రంగాకు రైతులంటే ప్రాణం. వారి కొరకు ఎంత త్యాగానికైనా వెనుదీయరు.

—మహాత్మాగాంధీ,



భారత మొదటి ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ - ప్రపంచ రైతు-కూలీ ఉద్యమ నిర్మాతగా
ఆచార్య రంగా

అణచివేత చర్యలను గురించీ, సాముదాయక వ్యవసాయాన్ని గురించీ పట్టించుకోక పోవడాన్ని నిరసించారు. తూర్పు యూరప్ దేశాలలో గ్రామీణ మంత్రివర్గాలనూ, శ్రమ మంత్రివర్గాలను ఎర్రసైన్యం తోడ్పాటుతో డిస్మిస్ చేయటాన్ని నిరసించారు. గ్రీన్ ఇంటర్నేషనల్ పేరు మార్చుకొని అంతర్జాతీయ గ్రామీణ సమాఖ్యగా (INTERNATIONAL PEASANTS UNION) పేరు మార్చుకున్నది. దాని నాయకులు యితర దేశాలలో తలదాచుకున్నారు. వారందరికీ రంగాజీ తన సానుభూతినీ, సహాయ సహకారాలనూ అందించారు.

ఆయన గ్రామీణ ఆర్థిక విధానాన్నీ, గ్రామీణ స్వాతంత్ర్యాన్నీ ప్రతి అంతర్జాతీయ వేదికమీదా చాటిచెప్పి సమర్థించారు. అది అంతర్జాతీయ వ్యవసాయోత్పత్తిదారుల సంఘం కానీయండి, కామన్వెల్తు పార్లమెంటరీ అసోసియేషన్ గానీయండి, అంతర్జాతీయ కార్మిక సంఘం కానీయండి, ప్రపంచ ప్రభుత్వ సంఘం కానీయండి, యునెస్కో కానీయండి, ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ కానీయండి, పాన్ ఆఫ్రికన్ కాంగ్రెసు కానీయండి, ఇండో-అమెరికన్ సింపోసియమ్ కానీయండి, అంతర్జాతీయ సహకార అలయెన్సు కానీయండి 1946 నుండీ ఆయన గ్రామీణుల సమస్యలను లేవనెత్తి పోరాటం సాగిస్తూనే వున్నారు. ఒక్క భారతదేశంలోనే 1930 నుండీ సీనియర్ పార్లమెంటు సభ్యులుగా ఆయన పార్లమెంటులో గళమెత్తి రష్యా, మావో-చావోల రైతు వ్యతిరేక ఉద్యమాలను గురించీ, రైతుస్వాతంత్ర్య అణచివేత గురించీ, కమ్యూనిస్టు సామ్రాజ్యవాదాన్ని గురించీ కడిగివేస్తూనే వున్నారు. కాని పశ్చిమ దేశాలలో కూడా ఆయనకు సహకారం కనిపించలేదు.

సరిగ్గా ఆ సమయంలో రంగాజీ రైతుల సమస్యలను చేపట్టారు, స్టాలిన్ సామూహిక వ్యవసాయ విధానాన్ని సమర్థించటం, రైతు వ్యతిరేక విధానాల నవలంబించటం, రైతులకు తమది అన్న ఆస్తి లేకుండా చేయటం, స్వావలంబన లేకుండా చేయటం మొదలైన విధానాలను ప్రపంచ ప్రజలముందు పెట్టారు. రష్యా భారతీయ గ్రామీణులపై సాగిస్తున్న కనిపించని దాడులను గురించి గాంధీ, పటేల్, నెహ్రూలను హెచ్చరించారు. దురదృష్టవశాత్తూ జవహర్లాల్ జమీందారీ విధానం రద్దువద్ద వెనుకంజ వేశారు. ఆలీన ప్రపంచంలో రైతుల ప్రముఖపాత్రను ఆయన గ్రహించలేక పోయారు. సామూహిక, సాముదాయక వ్యవసాయ విధానాలమీద ఆయనకు మక్కువ కలిగింది. సోవియట్ యూనియన్, ఆయనకు నూరిపోసినట్లు ఆ విధానాలవల్ల అమెరికన్ సామ్రాజ్యవాదానికి అడ్డుకట్ట వేయవచ్చుననే దురభిప్రాయం ఆయనకు కలిగింది. ఆ రంగా పారిశ్రామికీకరణను గూడా త్వరితం చేయవచ్చునని భావించారు. రంగాజీ చేసిన హెచ్చరికలను ఆయన పెడచెవిని పెట్టారు. ప్రపంచ వ్యాప్తంగా రైతుల హక్కులను గురించి రంగాజీ ఆందోళన చేపట్టిననాడు పత్రికలనుండీ, విద్యావేత్తల నుండీ, మేధావులనుండీ, ప్రజాస్వామ్య నేతాధినేతలనుండీ, ముఖ్యంగా పశ్చిమదేశాల నుండీ, అమెరికా నుండీ ఆయనకు మద్దతు లభించకపోవటం దిగ్భ్రాంతిని

యూనియన్ విస్తృతంగా ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ దేశాలలో ప్రచారం సాగిస్తుంటే ప్రజాస్వామ్యదేశాలన్నీ తమకు పట్టనట్లు పూర్కోవడం రంగాజీకి చాలా బాధ కలిగిస్తున్నదని చెప్పారు. భారతదేశంలో రైతులకు, ప్రజాస్వామ్యానికి రంగాజీ చేసిన సేవకు వారిముందు ఆమె ప్రశంసలర్పించారు. రైతులపై యుద్ధకాలంలో పెట్టిన కంట్రోళ్లను కొనసాగిస్తామని భారత ప్రభుత్వం ప్రకటించినందున కాబినెట్‌లో చేరటానికి రంగాజీ నిరాకరించారని ఆమె తెలియచేశారు.

స్వతంత్ర భారత రాజ్యాంగంలో మొట్టమొదటిసారిగా జరిగిన ఎన్నికలలో మద్రాసులో 1952లో కాంగ్రెస్ ఓడిపోయినప్పుడు రంగాజీ కమ్యూనిస్టులతో కలిసి ప్రభుత్వాన్నేర్పాటు చేయటానికి నిరాకరించిన విషయం ఆమె గుర్తుచేశారు. ప్రధానమైన మద్రాసు రాష్ట్రంలో మొట్టమొదటి ప్రభుత్వం కమ్యూనిస్టుల చేతిలో పడకుండా నివారింపగలిగారు. యుద్ధానంతర ఆశియా ఖండంలో ప్రముఖ ప్రజాస్వామ్యవాదిగా ఆమె రంగాజీని అభివర్ణించారు. 1948లో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంఘ సమావేశంలో భారత కార్మిక ప్రతినిధివర్గం మీద కమ్యూనిస్టుల దాడిని ఆయన ఏవిధంగా ఎదుర్కొని వమ్ముచేసిందీ చెప్పారు. ఆయన 1948లో అమెరికా అంతరంగికశాఖ కార్యదర్శి జనరల్ మార్షల్‌ను, 1949లో అధ్యక్షుడు ట్రూమన్‌ను కలుసుకుని భారతదేశానికీ, ఇతర అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్య దేశాలకూ పాయింట్ ఫోర్ క్రింద ఆహార ధాన్యాల సరఫరా విస్తరింపజేసిందీ చెప్పారు. అది మార్షల్ ప్లాన్ క్రింద నాటో దేశాలకు మాత్రమే వర్తించేది. ఆ "అనఫిషియల్ దౌత్యమిషన్"ను అప్పట్లో లండన్‌లో భారత హైకమిషనర్ శ్రీ కృష్ణమీనన్, వాషింగ్టన్‌లో భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ అభినందించినట్లు చెప్పారు.

ప్రతిష్ఠాత్మకమైన ఆ సమావేశంలో ఆచార్యరంగా ప్రజాస్వామ్యదేశాలు సోవియట్ విషప్రచారాన్ని, నయా ఇంపీరియల్ విధానాన్ని ఆసియా, ఆఫ్రికాలలో పెరిగి పోతున్న కమ్యూనిస్టు ప్రభావాన్ని ఎదుర్కోలేక పోతున్నందుకు అభిశంసించారు. మేధావులు, విశ్వవిద్యాలయాలు, పాత్రికేయులు రంగు సిద్ధాంతపరమైన కొత్తపాత యింపీరియలిజంల దాడిని ఎదుర్కొని రైతులకు మద్దతు నీయాలని విజ్ఞప్తి చేశారు. సోవియట్ రష్యా కార్మిక నియంతృత్వాన్ని గురించి విస్తృతంగా పుస్తకాలు, కరపత్రాలు, పత్రికలు వెదజల్లి ప్రచారం చేస్తుంటే పాశ్చాత్య పాత్రికేయులు చేతులు కట్టుకు కూర్చోవడం తగదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని గురించి, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని గురించి వెలువడుతున్న సాహిత్యం చాలా తక్కువగా ఉన్నదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. కోల్ ఎడిట్ చేసిన "గాడ్ దట్ ఫెయిల్డ్" వంటి మంచి పుస్తకాలు ప్రజలకు అందుబాటులో లేనంత ఖరీదుగా ఉన్నాయనీ, ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజలు కొని చదవలేరనీ అన్నారు.

పట్ల, రైతు, కార్మిక ప్రజారాజ్య ఆదర్శంపట్ల పూర్తి విశ్వాసంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన జరుపుతున్న శ్రీ రంగా మూడున్నర కోట్ల ప్రజానీకంగల ఆంధ్రరాష్ట్రం కమ్యూనిస్టుల చేతుల్లోకి పోకుండా వుండటానికి తమ కృషికార్ లోక్‌పార్టీని కాంగ్రెసు పార్టీలో విలీనం కావడానికి కృషి జేశారు. సోవియట్ రష్యాలో రైతుల కడగండ్లను పట్టించుకోని నెహ్రూ నాయకత్వంలోగల కాంగ్రెసు పార్టీలో చేరి తమ ప్రత్యేక ప్రతిపత్తిని విడనాడటానికి కృషికార్ లోక్‌పార్టీ నాయకులు ఒక పట్టాన అంగీకరించలేదు. చివరకు శ్రీ రంగా కాంగ్రెసుతో చేతులు కలిపి యునైటెడ్ కాంగ్రెస్ పార్టీ అనే యునైటెడ్ ఫ్రంటును రూపొందించారు. 1955 ఎన్నికలలో అది కమ్యూనిస్టులను చిత్తుగా ఓడించగలిగింది.

1955లో ఆయన రష్యా యాత్ర గురించి భారత పార్లమెంటరీ యూనియన్‌లో నివేదిక అందచేయబడింది. 1956లో "దిప్లైట్ ఆఫ్ రష్యన్ ఫార్మర్స్" (రష్యాలో రైతుల కడగండ్లు) ప్రచురించబడింది. ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ నెహ్రూతో ఈ యాత్రావివరణ నిజానికి చాలా దగ్గరగా వున్నదనీ, సోవియట్లతో జాగ్రత్తగా వుండవలసిందనీ చెప్పారు.

నెహ్రూ సలహాదార్లు మాత్రం స్వాతంత్ర్యం, స్వావలంబన ఆదర్శాలుగాగల భారత గ్రామీణులపట్ల ఆయన మనస్సును కలుషితం చేస్తూనే వున్నారు. సోవియట్ పద్ధతిలో సామూహిక, సహకార వ్యవసాయం చేయటం వల్లనే భారతదేశం తిండిగింజల కోసం అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాలపై ఆధారపడకుండా ఆహారరంగంలో స్వయం సమృద్ధి సాధించటం సంభవమవుతుందని గుడ్డిగా నమ్మారు. ఈ విషయంలోనే ఆయనకూ, రాజాజీకి అభిప్రాయ భేదాలు కలిగాయి. అంతకుముందు స్వాతంత్ర్య సమరంలో వారు సన్నిహిత సహచరులు. తరువాత నెహ్రూ సహకార వ్యవసాయ సిద్ధాంతంతో విభేదించటం, ఆయన ప్రవేశపెట్టిన 17వ రాజ్యాంగ సవరణ బిల్లులో రైతుల ఆస్తిహక్కులను వారించే ప్రతిపాదనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన జరపటం మూలంగా చాలాకాలంగా శ్రీరంగా, శ్రీ నెహ్రూ ఎడమొహం, పెడమొహంగా వుండిపోవలసి వచ్చింది. శ్రీ రంగా, ఆయన సహచరులు నెహ్రూ వ్యవసాయ రంగంలో చేసిన పొరపాట్లవల్ల 1952-55, 1959-69 మధ్య ఎంతో మూల్యం చెల్లించవలసి వచ్చింది. కృషికార్ లోక్‌పార్టీ, స్వతంత్ర పార్టీలకు రంగాజీ నాయకత్వం వహించి ఎలాంటి వత్తిళ్ళకు లొంగకుండా నాయకత్వం వహించి రైతులలో ఐక్యత తప్పిపోకుండా నిలబెట్టి మూడు సాధారణ ఎన్నికలలో పోరాటం జరిపి రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగించవలసి వచ్చింది. ఆయన సన్నిహితుడు, సహచరుడు, ప్రజానాయకుడూ అయిన, అతిశక్తువంతుడైన ప్రధాని నెహ్రూకు ఆయన దూరంగా వుండవలసి రావడం, స్వరాజ్య ప్రభుత్వంలో ఆయన పాల్గొనలేక పోవడం రంగాజీకి ఎంతో మనోవేదన కల్గించిన విషయాలు. రెండుసార్లు ఓడిపోయి, నాల్గుసార్లు ఎన్నికలలో పోరాడి ఆయన పార్లమెంటు సభ్యత్వం నిలబెట్టు

కోసం, మానవ హక్కుల కోసం రాజాజీ సాగించిన సుదీర్ఘ పోరాటానికి అండగా నిలబడ్డారు.

1957-64 మధ్య రైతులు సాగించిన సుదీర్ఘ పోరాటం జవహర్‌లాల్ నెహ్రూ, భారత ప్రణాళికా సంఘంతో జరగటం, కొంతవరకూ కోల్ కోజ్-సోల్‌కోజ్ కంబైన్సుగా పేరుగాంచిన రష్యన్ అణచివేత చర్యలనుండి రష్యన్ రైతులు తిరిగి తమ స్వాతంత్ర్యాన్ని, ఆస్తిహక్కులను పొందటానికి దోహదపడ్డాయి.

రష్యాకు ఎంతటి ఇనుపతెర అడ్డుగా వున్నప్పటికీ మన గ్రామీణ ప్రజానీకం నెహ్రూ ప్రతిపాదించిన సహకార వ్యవసాయం, సాముదాయక వ్యవసాయంపై పోరాటం సాగించి తమ హక్కులను నిలబెట్టుకొన్న విషయం రష్యన్ ప్రజల చెవులకు సోకిందిగాబోలు. అదేవిధమైన పోరాటాన్ని స్టాలిన్ నియంతృత్వ పోకడలపై జరపాలని సోవియట్ గ్రామీణ ప్రజలు కలలుగని వుండవచ్చు. కాని దురదృష్టవశాత్తూ వారికి మనకు వలే స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో మనగలిగే పార్లమెంటూ, ప్రజాస్వామ్య హక్కులు లేవుగదా. వారు స్టాలిన్ మరణం తర్వాత గూడా కమ్యూనిస్టు అణచివేత విధానానికి ఎదురు తిరగలేకపోయారు. స్టాలిన్ అనంతరం ఆయన క్రూరత్వాన్ని భరించి నిలువగల్గిన కొద్దిమంది రైతునాయకులు రష్యా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించలేక పోవటానికి కారణం సహకార, సాముదాయక వ్యవసాయాలేనని ప్రచారంచేసి వుండవచ్చు. భారతదేశం స్వయంసమృద్ధం కావటానికి రైతుల స్వతంత్ర జీవనం, ఆస్తిహక్కు కారణమని వారు గ్రహించారు. వేలాది రైతులను హింసించి చంపిన విషయం చాలాకాలం బయట ప్రపంచానికి తెలియకుండా వుంచగలిగారు రష్యన్ నాయకులు. అందువల్ల రష్యాలో ఈనాడు అంతటి భయం తాండవిస్తున్నది. దానికి ఫలితం పెరిస్త్రోయికా, గోర్బచెవ్, స్టాలిన్ దుండగాలకు క్షమాపణ చెప్పటం. కాపిటలిస్టు యూరోపియన్, జపాను రాజరికాలు కూలిపోయినట్లుగానే సోవియట్ నియంతృత్వం కూడా కూలిపోతున్నది. రష్యాలో స్వాతంత్ర్యవాయువులు వీస్తున్నాయి. బెర్లిన్‌గోడ కూలిపోయింది. రైతుల స్వాతంత్ర్యం, ఆర్థిక స్వాతంత్ర్యం పునర్జన్మ నెత్తుతున్నాయి. శ్రీ రంగాతో గత అర్థశతాబ్దంగా (50 ఏళ్ళు) నెహ్రూ కాలం నాటి విషమ సమస్యల నెదుర్కొన్న ఆయన శిష్యులు అహింసాయుత పోరాటంతో సాధించిన విజయాలను చూచుకుని సంతోష పడుతున్నారు. మానవత, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, స్వావలంబన, ప్రపంచమంతటా వెల్లివిరియడంచూచి హర్షిస్తున్నారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు ప్రతిబింబంగా ఆచార్య రంగాజీ ప్రజాసమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని చూచి ఆయన శిష్యులంతా గర్విస్తున్నారు. చివరికి "రంగాయిజమే" గెలిచిందని సోవియట్ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

"వాహిని"



ఆచార్య రంగాజీ అర్ధశతాబ్ది పార్లమెంటరీ సేవాజీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా 1982 ఏప్రిల్ 28న న్యూఢిల్లీలో జరిగిన సన్మానసభలో ఆచార్య రంగాజీకి, ప్రధాని శ్రీమతి గాంధీ పార్లమెంట్ నమూనా చెక్కబడిన వెండి ఫలకాన్ని బహూకరిస్తున్న దృశ్యం



ఎన్. జనార్ధనరెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
హైదరాబాదు.
తేది: 26-01-1991

## సందేశము

శ్రీ చంద్రపాల్ గారికి,

సుప్రసిద్ధ జాతీయ నాయకులు ఆచార్య రంగాజీ పార్లమెంటరీ సేవా వజ్రోత్సవాల సందర్భంగా మీరు ప్రత్యేక సంచిక ప్రచురిస్తున్నందుకు అభినందనలు.

అరువది సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యులుగా వుంటూ వివిధ జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై అమూల్య సందేశాన్ని అందిస్తూవున్న ప్రముఖజాతీయ నాయకుడు రంగాజీ! 'గ్రామీణ సిద్ధాంతాన్ని' రూపొందించి "రైతు - కూలీ - కళాకార్ బుద్ధిజీవుల ప్రజారాజ్యం' ఈ దేశంలో ఏర్పాటుకావాలని ప్రథమంగా నినాదం ఇచ్చినవారు రంగాజీ. మంత్రి పదవులతో నిమిత్తం లేకుండా 60 సంవత్సరాలు పార్లమెంట్ లో వుండగల్గటం ఆదర్శప్రాయం! నేటి యువతరానికి ఆయన ఆశీస్సులు.

దేశ సమస్యల పరిష్కారానికి ఆచార్య రంగాజీ నిండూనూరేళ్ళూ పూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను.

(సం) ఎన్. జనార్ధన రెడ్డి

భారత పార్లమెంట్ చరిత్రలో రంగాజీ స్థానం ప్రముఖమైనది. చరిత్రాత్మకమైనది. ఈ ఉల్లాసపూరితమైన ఉత్సవంలో శ్రీమతి గాంధీ పాలు పంచుకోవటం సంతోషదాయకం. తన సుదీర్ఘమైన రాజకీయ సేవా జీవితంలో రంగాజీ సాధించిన విజయాలు అసామాన్యమైనవి. నిస్వార్థమైన సేవాభావంతో జీవితాన్ని ప్రజాసేవకు అంకితంజేసిన త్యాగమూర్తి రంగాజీ. రంగాజీ అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వుండగా వారి ప్రసంగాలు వినటంద్వారా వారి నుండి స్ఫూర్తిని పొందాను. నేను హైస్కూలులోను, కళాశాలలో విద్యార్థిగా వున్నప్పటి నుండి రంగాజీ సిద్ధాంతాలకు ప్రభావితుడనైనాను.

సుదీర్ఘమైన పార్లమెంటరీ అనుభవంగల శ్రీ రంగా పార్లమెంటులో భీష్మునివంటివారు. దళితజాతుల, రైతుల, గ్రామీణులకు చేసిన మానవతా పూర్వక సేవకు వీరు అంకితమైనారు. దేశ సేవకులలో ప్రముఖులు, ఆయన ఇంకెంతోకాలం జీవించి, ఎంతో ప్రజాసేవ చేయాలని ఆశిస్తున్నాను.

నాటి నుండి నేటి వరకు రంగాజీ తాను నమ్మిన సిద్ధాంతాలకు అంకితమై ఉన్నారు. వారు నిస్సందేహంగా ప్రముఖ పార్లమెంటేరియన్. వారిని ఈ దినం యిక్కడ గౌరవించు కోవడమంటే, మనను మనం గౌరవించు కోవటంగా భావించుకోవాలి. గ్రామీణ పేదప్రజానీకానికి, అట్టడుగున పడివున్న పేదలకు ముఖ్యంగా రైతాంగానికి రంగాజీ అందించిన సేవలు నిరుపమానమైనవి. వారికి ఈదేశం ఋణపడిఉన్నది. ఈ ఏబది సంవత్సరాల రంగాజీ పార్లమెంటరీసేవ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయి వుంటుంది. కర్షకులకు, గ్రామీణులకు విశిష్టమైన సేవచేయటం ద్వారా భారతమాత ఋణం తీర్చుకున్నారనీ, ఆయన చూపిన మార్గం మహోన్నతమైనదనీ అన్నారు.

## శ్రీమతి ఇందిరాగాంధీ

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగిస్తూ పూజ్య రంగాజీ, గౌరవనీయులు సభాపతి, ఇతర మిత్రులారా! ఈనాడు మనమంతా శ్రీ రంగాజీని అభినందించడానికి సమావేశం కావడం నాకెంతో సంతోషంగా ఉన్నది. స్పీకరుగారు తాను విద్యార్థిగా ఉన్నప్పుడే కలుసుకున్నట్లుగా తెలియజేశారు. కాని నేను రంగాజీని ఎప్పుడు మొదటిసారి కలుసుకున్నదీ సరిగా గుర్తులేకపోయినా ఎల్లప్పుడు జ్ఞాపకంగానే వుంటారు. ఆయన దేశానికి ఏవిధంగా సేవచేసిందీ దేశవ్యాప్తంగా సామాజిక కార్యకర్తలకూ, రాజకీయవాదులకు ఏవిధంగా సహాయపడిందీ శ్రోతలు, వక్తలూ గుర్తు చేసుకున్నారు. రంగాజీ నైతికబలం గలవారు. అలాగే వారు యిప్పటికీ తనకన్న చిన్నవారికంటే గూడా నిటారుగా నిలబడగలుగుతున్నారు. దానికి కారణం వారు ఎప్పుడూ ఎదుటి వారిని గురించి లోతుగా ఆలోచించడమే కారణంకావచ్చు. ఆయన పార్లమెంటులో అందరికంటే పెద్దవారు. పార్లమెంటుకు, దేశానికి వారు చేస్తున్న

చిన్నదేశాలలో కూడా సమస్యలు తప్పవు. కాని వైశాల్యాన్నిబట్టి చూస్తే మనదేశం చాలా పెద్దదిగాబట్టి, జనసాంద్రత ఎక్కువగాబట్టి సమస్యలభారం కూడా ఎక్కువగా ఉంటుంది. కానీ మన ప్రజలు ఆ ఛాలెంజీ నెదుర్కోవడానికి సమర్థులు. వెనుతీయరు. ఇందుకు రంగాజీ నుండి స్ఫూర్తి అందుతుంది.

రంగాజీ విశాల దృక్పథం గలవారు. క్రొత్త ఆలోచనలకూ, కొత్త భావాలకు, కొత్త సిద్ధాంతాలకూ, విధానాలకూ రంగాజీ ఎప్పటికప్పుడు స్వాగతం యిస్తూనే ఉంటారు. ఆ విశాలదృక్పథం వల్లనే, భారతదేశం ఎన్నో కష్టనష్టాలకోర్చి ప్రజాస్వామ్యంలో మనుగడ సాగించగలిగింది. చిన్న చిన్న దేశాలకు భిన్నంగా భారతదేశం విశాలమైనది. సమస్యలు ఎక్కువ అయినాగూడా ఈ సవాళ్ళకు జవాబు చెప్పగల శక్తి మన దేశానికి ఎల్లప్పుడూ ఉన్నది. మన దృష్టిలో న్యాయానికి సమాన అవకాశాలు నివ్వటానికి ప్రాధాన్యత ఎక్కువ.

శ్రీ రంగాజీ కర్షకుల సమస్యలనేకాకుండా, దళితుల సమస్యలనూ, యితరులు గుర్తించకుండా వదలిన ప్రధాన సమస్యలనూ ఎప్పుడూ ముందుకు తెస్తూ ఉంటారు. రంగాజీని నా సహచరులతో కలసి అభినందించడానికి సంతోషిస్తున్నాను. రంగాజీ ఆశీస్సులను యింకెన్నో ఏళ్ళు భారతప్రజలు పొందగలుగుతారనీ, ఆయనకు మంచి ఆరోగ్యం ప్రసాదింపబడి, మంచి మిత్రులతో మనగలుగుతారనీ, ఇలాంటి యింకెన్నో అభినందన సభలు రంగాజీ జీవితంలో జరుపబడుతాయనీ ఆశిస్తున్నాను.

## శ్రీ హెచ్. వి. కామత్

ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ నాయకులు, నేతాజీ అనుచరులు, శ్రీ హెచ్.వి.కామత్ ప్రసంగిస్తూ శ్రీరంగాతో ఎన్నో దశాబ్దాలుగా, విద్యార్థి దశనుండీ నాకు సన్నిహితపరిచయం ఉన్నది. రాజకీయాలలో నీతిని నిలబెట్టడానికి ఆయనకు ఆయనయే సాటి. నిజం చెప్పాలంటే రంగాగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాకు ఎక్కువగా నచ్చారు. ఆయన సరదాగానే జవహర్‌లాల్‌తో తలపడేవారు. ద్వేషంతో మాత్రం కాదు. అంతా తమాషాగానే శ్రీరంగాను పార్లమెంటులో భీష్మపితామహులనటాన్ని నేను కొద్దిగా వ్యతిరేకిస్తున్నాను. 82 సం॥ వయస్సులో వున్న వారిని చూస్తుంటే భారతంలో యింకొక ఆచార్యులు గుర్తుకువస్తారు. భారతశ్లోకం చెప్పినట్లు "ద్రోణాచార్యులు 85 సంవత్సరాల వయస్సు కలిగిగూడా 16 సంవత్సరాల వయసు కుర్రవలె కనిపించారట". రంగాగారికి కూడా 85 సం॥ వయసు దగ్గరపడింది. ఆయన గూడా 16 సంవత్సరాల కుర్రవానివలె కనిపిస్తున్నారు. అదీగాక భీష్ముని పేరుగల పార్లమెంటు సభ్యులు యిప్పటికే ఒకరు మనమధ్య ఉన్నారు. (భీష్మనారాయణ్‌సింగ్) పితామహులంటే సరే తాతగారు. రంగాగారిని పార్లమెంటు పిత అని పిలుద్దాము. ఇక పార్లమెంట్‌లో బిడ్డ ఎవరు? నాకు యింకా తెలియదు. ఈనాడు రంగాగారి 50 సంవత్సరాల పార్లమెంటు జీవితాన్ని అభినందించడానికి నేను

అన్నింటిలోనూ ఆవుని గురించి ప్రస్తావిస్తూనే ఉన్నాడట. ఆ విధంగా రంగాగారు ఏ విషయాన్ని గురించి మాట్లాడినా అందులో రైతుల విషయం ప్రస్తావించకుండా వుండలేని రైతుబాంధవుడు. ఆయన ఇంకెన్నో ఏండ్లు జీవించి పార్లమెంటును అలంకరించాలని కోరుతూ విరమిస్తున్నాను.

## ప్రొఫెసర్ మధుదండావతే

జనతాపార్టీ నాయకులు శ్రీ మధుదండావతే ప్రసంగిస్తూ, "రంగాగారు పార్లమెంటులో లేకపోతే కిసాన్ పేరు ఉండేదేగాదు. రంగాజీ! మిత్రులారా! ఈనాడు ఈ అభినందన సభలో పాల్గొనడానికి నేను ఎంతో ఆనందిస్తున్నాను. 22 సంవత్సరాలక్రితం పార్లమెంటులోనే రంగాజీతో నాకు పరిచయభాగ్యం కలిగింది. అప్పట్లో ఆయన స్వతంత్రపార్టీ నాయకులుగా ఉండేవారు. మేము ఎన్నో విషయాలలో విభేదించినప్పటికీ కలసికూర్చునేవారము. పార్లమెంటులో ఏదో ఒక విషయంమీద ఎప్పుడూ ఆయన మాట్లాడుతూ ఉండేవారు. స్వతంత్రపార్టీ నాయకులుగా ఆయన నెహ్రూతో ఎన్నో విషయాలలో విభేదిస్తూ ఉండేవారు. ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయ ఉత్పత్తి ఆయన. రైతు ఛాంపియన్‌గా ఆయన సందీప్‌ముఖర్జీ మొదలైనవారితో గలిసి రైతుకూలీల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ ఉండేవారు. పార్లమెంటు లోపలా, బయటాగూడా ఆయన రైతుల సమస్యలకు ప్రాధాన్యత నిచ్చేవారు. ఆయనకు నిర్దిష్టమైన అభిప్రాయాలు ఉన్నవి. మానవతా దృక్పథానికి, బాంధవ్యానికి ఆయన రాజకీయ అభిప్రాయ భేదాలు అడ్డంరానిచ్చేవారుకాదు. ఆయన ప్రముఖ గాంధేయవాది. ఆయన 'Agony and Solace' అనే గ్రంథాన్ని వ్రాశారు. నేను దురదృష్టవశాత్తూ చదవకపోయినా, ఆయన 'Agony' అంటే బాధకు కారణం ఆయన పుట్టినరోజు రష్యన్ విప్లవదినం కావడమేమో! బహుశా! ఆయన ద్వేషించే రష్యన్ విప్లవం ఆయన పుట్టిన 15 సంవత్సరాలకు జరిగింది. అందువల్ల ఆయనను చూచి రష్యన్లు విప్లవం నేర్చుకున్నారేమో! ఆయన ఈ వయస్సులో ఆయనచేసే కృషి యువకులకు ఆత్మ పరిశీలన! మన మిత్రులవలె ఆయన నిద్రపోకుండా రోజుకు 11 గంటలు నేటికీ పార్లమెంటులో ఓపికగా ఉపన్యాసాలు వింటుంటారు. ఇంకెన్నో సంపన్నమైన, ఫలవంతమైన పార్లమెంటరీ జీవితం ఆయనకు కలగాలని కోరుతున్నాను.

## డా॥ కరణ్‌సింగ్

డా॥ కరణ్‌సింగ్ ప్రసంగిస్తూ మనం త్వరత్వరగా మార్పులు వచ్చేకాలంలో జీవిస్తున్నాము. అవి రాజకీయ, ఆర్థిక, సాంకేతిక రంగాలలో అతివేగంగా జరుగుతున్నాయి. కొత్తకు, పాతకు మధ్య మనతరం చాలా సున్నితంగా నిలబడి ఉన్నది. గతంతో సంబంధం కలుగజేస్తే, పాతతరంలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయనకు జ్ఞప్తి ఎక్కువ. నాకంటే చిన్నవారు వారి ఉద్యమం గురించిన

ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలనిచ్చి, గోల్డెన్ జూబిలీయేగాక, డైమండ్ జూబిలీ ఉత్సవాలు జరిగి నూరు సంవత్సరాలు జీవించాలని కోరుకుంటున్నాను.

## శ్రీ ఆర్. వెంకట్రామన్

అప్పటి రక్షణమంత్రి శ్రీ ఆర్.వెంకట్రామన్ ప్రసంగిస్తూ 50 సంవత్సరాలనుండి శ్రీ రంగాజీ అభిమానిగా నేను ఈనాడు ఈ అభినందన సభలో పాల్గొనడానికి ఆనందిస్తున్నాను. నేను మద్రాసులో విద్య నభ్యసిస్తున్నప్పుడు ఆయన తరగతులకు హాజరవుతుండేవారు. ఆయన ఆక్స్‌ఫర్డ్ ఉచ్చారణ ఆ రోజుల్లో విద్యార్థులను ఆనందపరిచేది. విపులతతో సౌందర్యంతో కూడిన ఆయన పదజాలం అందరికీ ఆకట్టుకునేది. ఆనాడు విదేశాలలో విద్యాభ్యాసం చేసివచ్చినవారు భారతీయ విద్యావిధానాన్ని గర్హిస్తుంటే, ఆక్స్‌ఫర్డ్‌లో డిగ్రీపొందివచ్చిన శ్రీ రంగా పాశ్చాత్య ఆర్థిక విధానాన్ని అభ్యసించి, ఆకళింపు చేసుకొని బోధించడానికి రావడం మెచ్చుకోదగిన అంశం. అందరూ పాశ్చాత్య పారిశ్రామిక విధానాన్ని మెచ్చుకుంటే శ్రీ రంగాజీ భారతీయ గ్రామీణ ఆర్థిక శాస్త్రాన్ని, వ్యవసాయ రంగాన్ని, సహకార విధానాన్ని మెచ్చుకునేవారు. భారత ప్రజలలో హెచ్చుగాఉన్న ఆకాంక్షను అర్థంచేసుకొని ఆయన విశేషధైర్యంతో గాంధీజీని రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్సులో పాల్గొనడానికి ఆహ్వానించాలని రంగాజీ విధాననిర్ణయ సభలో తీర్మానాన్ని ప్రతిపాదించారు 1930లో. దృఢమైన అభిప్రాయాలు ఉండేవి. వాటిని ప్రకటించడానికి ఆయన ఏనాడు మాటల కొరకు వెదకలేదు. భయపడలేదు. నిర్భీతితో వ్యవహరించేవారు. కాంగ్రెస్ పార్టీలో ఆయనను Storomy Petral వ్యవహరించేవారు. ఆయన సభానాయకుడైన శ్రీ జవహర్‌లాల్‌తో ఘర్షణకుగూడా వెనుదీయలేదు. ఈ రోజులలో ఇది తేలికగా కనిపించవచ్చు. కాని ఆనాడు పండిట్ జవహర్ ఉజ్జ్వలకీర్తి ప్రతిష్ఠలతో ప్రకాశిస్తున్నప్పుడు, ఆయనను బహిరంగంగా వ్యతిరేకించి మాట్లాడటం ఎవరికీ సాధ్యమైన విషయంకాదు. రంగాజీ అడుగుజాడలలో నడవటం నా అదృష్టం. నేను చేనేతపనివారిని తమిళనాడులో సంఘటితపరచాను. రంగాజీ వారు ప్రత్యేకపద్ధతులతో అభ్యుదయం పొందడానికి సలహాలిచ్చేవారు. ఆయన అప్పటికే ఎన్నో పదవులను నిర్వహిస్తూ వుండేవారు. రాష్ట్ర హాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్‌సొసైటీ అధ్యక్షపదవి అందులో ఒక్కటి మాత్రమే. శ్రీమతి భారతీదేవి రంగాగూడా కర్షక ఉద్యమంలో ప్రధాననేత. దాదాపు 15 సంవత్సరాలు ఈ కిసాన్ రంగంలో ఎదురులేని నాయకులుగా ఈ దంపతులు ప్రకాశించారు. దేవీజీ గూడా రంగాజీవలె అదేవిధమైన అభిప్రాయాలను, నాయకత్వ లక్షణాలను కలిగిఉండేవారు. రంగాజీగూడా నాతోపాటు "మద్రాసీయే". మద్రాసీలంటే మీకు చాలామందికి తెలియకపోవచ్చు. ఆనాడు అవిభక్త మదరాసు రాష్ట్రంలో తమిళనాడు, ఆంధ్ర, కర్ణాటకలో కొంతభాగం, కేరళలో కొంతభాగం కలిసి ఉండేవి. అప్పుడు మద్రాసు

సంపన్నమై, స్వాతంత్ర్యవీరుల ఆకాంక్షమేరకు ఆదర్శాలకు అంకితమైన భారతపతాకం ప్రపంచంలో అత్యున్నతంగా ప్రకాశించే రోజువరకూ ధనికులుగానీ, బీదలుగానీ, ఆదర్శవంతంగా అందరూ కలిసికట్టుగా కొన్ని విలువలకు కట్టుబడిఉన్న రోజువరకూ రంగాజీ జీవించి, ఆనందించాలని కోరుతున్నాను.

## శ్రీ శీల భద్రయాజి

శ్రీ రంగాజీ అఖిలభారత స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి అధ్యక్షులు. నేను కార్యదర్శిని. ఈనాడు రంగాజీని అభినందించడానికి నాకు అవకాశం కలిగింది. ఆయన కాంగ్రెస్‌లో ఉన్నా, కిసాన్‌సభలోఉన్నా ఆయనతో కలిసిపనిచేసే భాగ్యం నాకు కలిగింది. రంగాగారేకాక, రంగాగారి భార్య భారతీదేవితోకూడా మాకు సన్నిహిత పరిచయం కలదు. ఆమె ఆలిండియా కిసాన్‌సభకు అధ్యక్షురాలుగా ఉన్నారు. రంగాజీతో మాకు అర్ధశతాబ్దిగా సన్నిహిత పరిచయం కలదు. ఆయన మా నాయకులు. మేము రంగాజీ ఆశయమైన కిసాన్ మజ్దూర్ ప్రజాతంత్ర రాజ్యస్థాపనకు కృషిచేస్తామని ప్రతిజ్ఞచేస్తున్నాము. రంగాజీకి మాట యిస్తున్నాము.

## శ్రీ పి.తిమ్మారెడ్డి

మూలకూర్చుని ఎందరో పెద్దలు ఆచార్య దండావతే వంటివారి మాటలు వినడం ఎంతో సంతోషించాను. నేను చిన్నవాడిని. వారిలో చాలా మంది విద్యార్థులు. 1936లో నేను రంగాజీకి విద్యార్థిగా వున్నప్పటి రోజులు మననం చేసుకుంటున్నాను. కాంగ్రెస్ నాయకులను తయారుచేసింది మహాత్మాగాంధీ, నిజానికి రంగాజీ కార్యకర్తలను తయారుచేస్తే వారు నాయకులుగా మారారు. యువకులెక్కడకూడితే అక్కడ రంగాజీ ఉండేవారు. 1933లో ఓబులరెడ్డి, నేను, లచ్చన్న కలిసి రంగాజీ, ఖాసా సుబ్బారావు వగైరాల ఉపన్యాసాలను తంజావూరు జైలులో వింటుండేవారము. ఇంకెందరో మహానుభావులు శ్రీ రంగా గ్రామీణ విధానాలగురించి గంటల తరబడి వింటుండేవారు. వైద్యనాథయ్యర్, ఓమండూరు రామస్వామి రెడ్డియార్ వారిలో కొందరు. మనం పల్లెలు వదలి పట్టణాలకు వచ్చిన తరువాత పల్లెలగురించి మర్చిపోయినాము. పల్లెలగురించి మాటగూడా పడిపోయింది. ఈ రోజున రంగాజీ యెడల నాకుగల ప్రగాఢ ఆరాధన వ్యక్తంచేయడానికి అవకాశం చిక్కింది. స్పీకర్ శ్రీ బలరాంజక్కర్ వ్యవసాయ సమస్యల పరిష్కారానికి దీర్ఘకృషి చేశారని వినవస్తున్నది. ఆయనంతట ఆయనే శ్రీ రంగాజీ ప్రసంగాలవల్ల ఉత్తేజితులైనట్లు చెప్పుకుంటున్నారు. అన్ని పార్టీలకు చెందిన నాయకులంతా కలసి ఈ సభను ఏర్పాటుచేసి నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు కృతజ్ఞుడను.

పార్లమెంట్‌లో ఆచార్య రంగాజీ వుండగా రైతులను ఎలా మర్చిపోగలం.

—జవహర్‌లాల్ నెహ్రూ

అధికారాలతోటి నిమిత్తంలేకుండా వుండాలని నేను అనటంలేదు. అయితే అధికారులు తనకోసంగాక, రైతులు, కూలీలు, చేతివృత్తులవారు, ఇతర బలహీనవర్గాలవారి ప్రయోజనాల రక్షణకు అధికారం అవసరం అని నా అభిప్రాయం. జాతీయ ప్రభుత్వం ఈ దేశానికి అవసరమని నా అభిప్రాయం.

నేను ప్రధానిని, ప్రధాని యైనందువల్ల యిష్టపడటంలేదు. ఆమె ఇందిరాజీగా యిష్టపడుతున్నాను. ఆమెతో నేనొకప్పుడు విభేదించాను. ఆమెను హెచ్చరించాను. ఆమె ప్రజాజీవితాన్ని మలుచుకు రాగలిగిరి. ఆమె ప్రజలకు నిజమైన నాయకురాలుగా ఇంతగా రూపొందగలరని భావించలేదు. కాని పేదలహృదయాలలో ఆమె ప్రజానాయకురాలు కాగలిగిరి. చాలామంది అంగీకరించకపోవచ్చు. కామత్‌కు గురువు నేతాజీ. అందువల్ల ఆయనకు జవహర్‌లాల్ అంటే యిష్టంలేదు. కాని నేను జవహర్‌లాల్‌ను ప్రేమించేవాడిని. మేమంతా ఒకరినొకరం ప్రేమించుకునే వారము. అది పాశ్చాత్యులకు చేతకాదు. జవహర్‌కూడా మమ్మల్ని ప్రేమించారు. నేను ఆయనతో విభేదించేవాడను. శ్రీ గుప్తా విషయంలోకి వద్దాము. నేను రైతులకు రెండవస్థానం యివ్వడానికి సిద్ధంగాలేను. కమ్యూనిస్టులు నిదానంగా కర్షకులను వారంతటవారిని రాజకీయ స్రవంతినుండి తుడిచి వేయాలని భావించారు. సహకార వ్యవసాయం వారిని స్వచ్ఛందంగా ఆపని చేయిస్తున్నది. దానికి నేను బద్ధవ్యతిరేకిని. అందువల్ల కమ్యూనిజానికి వ్యతిరేకిని. జవహర్‌లాల్ ఆ మార్గాననే పయనించడానికి సిద్ధపడ్డారు. అందువల్ల నేను మహాత్మాగాంధీ పథాన్ననుసరించాను. ఇవన్నీ గూడా ప్రాథమిక సిద్ధాంతాలు. జవహర్, నేనూ విభేదించాము. ఎందువల్ల! నేను రాజాజీతో చేయి కలిపాను. ఎందువల్ల? రైతుల కోసం పోరాడడానికి. నెహ్రూకు సహకారకమతాల మీద, వాటితో ఆహార సమస్యను తీర్చడంమీద నమ్మకం ఉండేది. మామధ్య శతృత్వం పెరిగిపోతోందని అందరూ అనుకునేవారు. కాదు, మామధ్య శతృత్వం లేదు. మేము నమ్మిన సిద్ధాంతాల కొరకు నిలబడ్డాము. మొదటి పర్యాయం నేను కాంగ్రెస్‌కు దూరమైనప్పుడు శ్రీ జవహర్ నేత్రాలు అశ్రుపూరితాలయ్యాయి. ఆ తరువాత రెండవ పర్యాయం నేను కాంగ్రెస్‌ను వదల వలసివచ్చినప్పుడు ఇరువురం ఒకరినొకరం చూచుకుని కళ్ళనీళ్ళు పెట్టుకున్నాం.

నేనూ-జవహర్, సిద్ధాంతాలమీద విభేదించామేగాని ఆయనకు, నాకుమధ్య విద్వేషంలేదు. ఆయన నమ్మినదానిని ఆయన ఆచరించారు. నేను నమ్మిన సిద్ధాంతాల ప్రకారం నేను ఆయనతో విభేదించాను. కిసాన్ వ్యతిరేక కార్యకలాపాలను చూస్తూ కూర్చోవడానికి నేనెవరిని! నేను రంగాను! నాకు దేశప్రజలు ప్రధానం. అంతేగాని కమ్యూనిస్టులవలె కాదు. పదవికోసం ప్రాకులాడే ఈనాటి రాజకీయవాదుల వలెకాదు. రైతుసోదరుల రక్షణకోసం నేను ఇందిరాగాంధీతో చేతులు కలిపాను. ఆమె ఇరవైసూత్రాల కార్యక్రమం రైతుల, రైతుకూలీల సంక్షేమానికి దోహదంచేస్తుంది. మహాత్మాగాంధీ సిద్ధాంతాల మూలసూత్రాల ఆధారంగా శ్రీమతి ఇందిరాజీ

సహనాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఎమర్జన్సీలో దేశానికి చెడ్డకాలం దాపురించినదనీ, అప్పుడు పాలక, ప్రతిపక్ష సభ్యులు ఎదుటివారి విధానాలు, కార్యక్రమాలతో పరస్పరం సర్దుకో లేకపోయారని ఆయన అన్నారు. "వారు ఒకరికొకరు అవరోధం కల్పించుకున్నారని" అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సహనంగా వుండటం నేర్చుకోవాలనీ, లేకపోయినట్లయితే ప్రజాస్వామ్యం మనజాలదని రంగాజీ అన్నారు.

మవులంకర్ హాలులో జరిగిన ఈ సన్మానసభలో "ప్రొఫెసర్ రంగా స్కోరు 81 సంవత్సరాలు. నాటవుట్" అని శ్రీ సాథే చమత్కరించారు. ఆయన వయసులోనే కాకుండా, పార్లమెంటేరియన్‌గా కూడా సెంచరీచేస్తారని ఆయన అన్నారు. దానికి క్రికెట్ పరిభాషలోనే సమాధానం చెపుతూ శ్రీ రంగా తాను 1959-69 మధ్య ప్రతిపక్షంలో సుదీర్ఘ ఇన్నింగ్ చేశాననీ, ప్రతిపక్షం గనుక సహకరించినట్లయితే దేశానికి ఎమర్జన్సీ పరిస్థితి తప్పివుండేదని అన్నారు.

"రైతుల భూమిమీద గ్రామీణ కార్మికుల స్థితిగతుల మెరుగుదలకు ప్రొఫెసర్ రంగా జరిపిన నిరంతర కృషి, ఆయనకు సార్వత్రికంగా ప్రశంసలు తెచ్చిపెట్టాయనీ, ఆయన నిజాయితీ, శక్తి ఉత్సాహాలు అంతా ఆదర్శంగా తీసుకోదగ్గవని" ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఒక సందేశంలో పేర్కొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ "యే వక్ర సిద్ధాంతానికి అమ్ముడుపోలేదు. ఆమె వాస్తవికవాది. కనుకనే నేను ఆమెను బలపరుస్తూ వున్నాను" అని రంగా చెప్పారు. "స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ అప్పటి ప్రణాళికా సంఘంలోని కమ్యూనిస్టుల ప్రోద్బలంవల్ల తప్పుదోవపట్టినందున, తాను ఆయనతో గత్యంతరంలేక తెగతెంపులు చేసుకున్నట్లు" రంగాజీ చెప్పారు.

పట్టినపట్టు వదలకుండా, నమ్మినదాన్ని కుండ బ్రద్దలు కొట్టినట్టు నిర్మొహమాటంగా ప్రకటించే నైజం రంగాది.

**–సర్దార్ వల్లభాయ్‌పటేల్**

ఆచార్య రంగావంటి సుప్రసిద్ధ నాయకుని మార్గదర్శకత్వంలో నడచే రైతు మహాసభ, రైతు ఉద్యమానికి సరైన మార్గాన్ని చూపటంద్వారా రైతాంగసంస్థలు కాంగ్రెస్ ఉద్యమానికి శక్తివంతమైన సహకారులుగా నుండవచ్చునని ఆశిస్తున్నారు.

**–నేతాజీ సుభాస్ చంద్రబోస్**

రంగా వ్యక్తిత్వంలో ప్రత్యేకత వున్నది. ఆయన ఆతృతఅంతా ఆయన స్వార్థం కొరకు కాదు–మనజాతి ఆనందం కొరకు.

**–రాజాజీ**

సహనాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఎమర్జన్సీలో దేశానికి చెడ్డకాలం దాపురించినదనీ, అప్పుడు పాలక, ప్రతిపక్ష సభ్యులు ఎదుటివారి విధానాలు, కార్యక్రమాలతో పరస్పరం సర్దుకో లేకపోయారని ఆయన అన్నారు. "వారు ఒకరికొకరు అవరోధం కల్పించుకున్నారని" అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సహనంగా వుండటం నేర్చుకోవాలనీ, లేకపోయినట్లయితే ప్రజాస్వామ్యం మనజాలదని రంగాజీ అన్నారు.

మవులంకర్ హాలులో జరిగిన ఈ సన్మానసభలో "ప్రొఫెసర్ రంగా స్కోరు 81 సంవత్సరాలు. నాటవుట్" అని శ్రీ సాఠే చమత్కరించారు. ఆయన వయసులోనే కాకుండా, పార్లమెంటేరియన్‌గా కూడా సెంచరీచేస్తారని ఆయన అన్నారు. దానికి క్రికెట్ పరిభాషలోనే సమాధానం చెపుతూ శ్రీ రంగా తాను 1959-69 మధ్య ప్రతిపక్షంలో సుదీర్ఘ ఇన్నింగ్ చేశాననీ, ప్రతిపక్షం గనుక సహకరించినట్లయితే దేశానికి ఎమర్జన్సీ పరిస్థితి తప్పివుండేదని అన్నారు.

"రైతుల భూమిమీద గ్రామీణ కార్మికుల స్థితిగతుల మెరుగుదలకు ప్రొఫెసర్ రంగా జరిపిన నిరంతర కృషి, ఆయనకు సార్వత్రికంగా ప్రశంసలు తెచ్చిపెట్టాయనీ, ఆయన నిజాయితీ, శక్తి ఉత్సాహాలు అంతా ఆదర్శంగా తీసుకోదగ్గవని" ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఒక సందేశంలో పేర్కొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ "యే వక్ర సిద్ధాంతానికి అమ్ముడుపోలేదు. ఆమె వాస్తవికవాది. కనుకనే నేను ఆమెను బలపరుస్తూ వున్నాను" అని రంగా చెప్పారు. "స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ అప్పటి ప్రణాళికా సంఘంలోని కమ్యూనిస్టుల ప్రోద్బలంవల్ల తప్పుదోవపట్టినందున, తాను ఆయనతో గత్యంతరంలేక తెగతెంపులు చేసుకున్నట్లు" రంగాజీ చెప్పారు.

పట్టినపట్టు వదలకుండా, నమ్మినదాన్ని కుండ బ్రద్దలు కొట్టినట్టు నిర్మొహమాటంగా ప్రకటించే నైజం రంగాది.

**-సర్దార్ వల్లభాయ్‌పటేల్**

ఆచార్య రంగావంటి సుప్రసిద్ధ నాయకుని మార్గదర్శకత్వంలో నడచే రైతు మహాసభ, రైతు ఉద్యమానికి సరైన మార్గాన్ని చూపటంద్వారా రైతాంగసంస్థలు కాంగ్రెస్ ఉద్యమానికి శక్తివంతమైన సహకారులుగా నుండవచ్చునని ఆశిస్తున్నారు.

**-నేతాజీ సుభాస్ చంద్రబోస్**

రంగా వ్యక్తిత్వంలో ప్రత్యేకత వున్నది. ఆయన ఆతృతఅంతా ఆయన స్వార్థం కొరకు కాదు-మనజాతి ఆనందం కొరకు.

**-రాజాజీ**

సమాన హోదా కనిపించటంలేదు. నేడు భారతదేశంలో దేశవ్యాప్తంగా ఆందోళన జరుగుతున్నది. మనం ఏమాత్రం సానుభూతి వ్యక్తం చేయటంలేదని నేను ఎన్నోసార్లు ఈ సభలో హెచ్చరించాను. ఒకవైపు దేశంలో ఈ ఆందోళన విస్తరిస్తున్నది. ఈ ఉద్యమానికి ప్రజల మద్దతు ఉన్నది. మా నాయకులు కొద్ది మంది మద్దతు మాత్రమేగాక సామాన్య ప్రజానీకం మొత్తంగా మద్దతునిస్తున్నది. సరైన నాయకత్వ లోపం ఉండవచ్చుగాక! ఇప్పటి వరకూ ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? రౌండు టేబుల్ కాన్ఫరెన్సులో భారత భవిష్యరాజ్యాంగాన్ని గురించి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవలసిన తరుణంలో విపత్కరమైన, పెడత్రోవను పట్టించే సైమన్ కమిషన్ నివేదికకు హెచ్చు ప్రాచుర్యాన్ని లభింపజేయటం జరుగు తున్నది. కారుచౌకగా అందజేయబడుతున్న ఈ నివేదిక మొదటి ముద్రణ ప్రతులు పూర్తిగా ఖర్చుకాబడి మరలా ముద్రించి పూర్తిగా అమ్మివేయటానికి సన్నాహాలు జరుగు తున్నాయి. అంతేకాకుండా నాకు ముందు మాట్లాడిన వక్త చెప్పినట్లు సెక్రటరీ ఆఫ్ స్టేట్ శ్రీ బెన్, కామన్సు సభలో ఈ నివేదికను వీలైనన్ని హెచ్చు భాషలోనికి అనువదించి ప్రచురించబోతున్నట్లుగా ప్రకటించటం జరిగింది. దాంతో బ్రిటీష్ ప్రభుత్వం ఈ పెడద్రోవ పట్టించే పనికిమాలిన, ప్రమాదకరమైన భారత వ్యతిరేక ప్రచారాన్ని ఇంగ్లాండులోనేగాక ఇతర యూరప్ దేశాలలో గూడా విస్తృతంగా కొనసాగించి ఇంగ్లీషు దౌర్జన్య వాదాన్ని సమర్థించుకోవటానికి ప్రయత్నం జరుగు తున్నది. అయ్యా, రౌండుటేబుల్ కాన్ఫరెన్సు జరుగ వలసిన వాతావరణం యిదేనా? భారత రాజ్యాంగాన్ని గురించి చర్చలు జరగవలసింది ఈ ప్రాతి పదికతోనేనా?

స్వయంగా భారత ప్రభుత్వం పాత్ర ఏమిటి యిందులో? రౌండు టేబుల్ సమావేశానికీ, తనకూ మద్దతుదారుల సంఖ్యను పెంపొందించుకోవటానికి ప్రభుత్వం అసలు ప్రయత్నిస్తున్నదా? అందుకు మారుగా మా గౌరవనీయ మిత్రులు సర్ కోవస్‌జీ జహంగీర్ సెలవిచ్చినట్లు శత్రువుల సంఖ్యను పెంచుకుంటున్నది. ఆ శత్రువులు ఈ సభలో మా ప్రతిపక్ష సభ్యులతోపాటు భారత ప్రభుత్వం శాంతి భద్రతలను నిర్వహించటానికి బలిష్ఠం కావాలని తహతహ లాడుతున్నది. దేశమంతటా తిరిగి చూడండి. నేను పుట్టి పెరిగిన ఆంధ్ర దేశంలో చూడండి. ఈనాడు ఎంతటి ఆస్తిపరుడైనా తన ఆస్తిని అంతస్తును మీ ప్రభుత్వానికి అండగా నిలపడానికి, బలి చేయటానికి సిద్ధంగా లేడు. నిన్నటి వరకూ చాలామంది కో-ఆపరేటర్లూ, జస్టిసు పార్టీ వాళ్లమని చెప్పుకునేవాళ్లు సైమన్ కమిషన్‌కు సంతోషంగా మద్దతు తెలిపారు. ఈనాడు లక్షలాదిమంది రాజద్రోహానికి మద్దతు తెలుపు తున్నారు? కారణమేమిటి? దానికి కారణం మేము ఏ మాత్రం కాదని మా ఎదుటి పక్షంవారు బల్లగుద్ది చెప్పవచ్చును. దానికి కారణం సహాయ నిరాకరణ ఉద్యమమని చెప్పవచ్చును. అందుకు బదులుగా వారు కొంచెం ఓర్పు వహించి నామాట కొంచెం

అంగలూరులో, గుడ్లవల్లేరులో, కౌతరంలో, గుడివాడలో, ఏలూరులో ఎందరో ఆసుపత్రులలో పడి ఉండటం చూచాను. ఇంకా ఎన్నోచోట్ల ఇళ్ళ తలుపులు, దర్వాజాలు, కిటికీలు ధ్వంసం చేయబడ్డాయి. స్త్రీలు అవమానింపబడ్డారు. అంతటితో ఆగలేదు. బట్టలుతికే వారిని ఖద్దరు గుడ్డలు ఉతికితే జైలుకు పంపుతామని బెదిరించారు. ఖద్దరు కట్టినా, విదేశీ వస్త్రాలు ధరించినా ఒకే విధంగా అందర్నీ బాదేవారు. 5,6గురు ఎక్కడ చేరినా వారిని చెదరి పొమ్మని వెంటబడి చావచితక బాదారు. పిలకలు పట్టుకొని కొందరిని పిరికి వాళ్లనీ, పోలీసుల నుంచి పారిపోతున్నారనీ హేళన చేశారు. ఇదేనా ఒక సభ్య సమాజాన్ని పాలించే నాగరిక ప్రభుత్వం చేయవలసింది? ఇదేనా రౌండుటేబుల కాన్ఫరెన్సుకు తగిన వాతావరణం?

రాజమండ్రిలో గూడా పోలీసులు హద్దుమీరి ప్రవర్తించారు. గౌరవనీయులైన మిత్రులు సర్ కౌస్‌జీ జహంగీరు ఆరోపించినట్లు కొన్ని అతిశయోక్తు లుండవచ్చు. కొంతమంది బ్రిటిష్ న్యాయపండితులు ఒక విచారణ సంఘంగా ఏర్పడి పోలీసు దురాగతాల మీద విచారణ జరిపారు. కాని స్థానిక అధికారులు చేసిందేమిటి? వాళ్ల ఆవిధంగా విచారణ చేయటం తగదని వారించారు. వారు వినకపోతే వారిమీద 144వ సెక్షను పిశాచాన్ని వదలి వారిని చెదరగొట్టారు. ఇదేనా తగిన వాతావరణాన్ని కల్పించటం?

మన గౌరవనీయ మిత్రులు సర్ కౌస్‌జీ జహంగీర్ చెప్పినట్లు ఎంతమంది దెబ్బలు తిన్నారు? ఎంతమంది మరణించారు? ఎంతమంది అవమానింపబడ్డారు? అన్నది కాదు ప్రశ్న. ఈ దేశంలో నెలకొల్పబడుతున్న వాతావరణాన్ని గురించినది అసలు సమస్య. ఈ సభ్యులలో ఎంత గొప్పవారైనా, ఎంత హుందాగల వారైనా, ఎవరైనా ఒకరైనా ఆంధ్రదేశానికి పోయి రౌండు టేబుల్ కాన్ఫరెన్సుకు పొమ్మని, వారి దేశానికి సంస్కరణలు, అధికారం కలుగుతాయనీ చెప్పగలరా? వారికి శాంతిభద్రతలను గురించి, కామన్‌సెన్సును గురించి నచ్చజెప్పగలరా? లేదు. ఎందుకంటే వారు ఆగ్రహంతో వున్నారు. వారు స్వతంత్రాన్ని కోరితే నిరాకరింపబడింది. వారు రాజ్యాంగంలో ముందడుగును వాంఛిస్తే నిరాకరింపబడింది. వారు కొంత ప్రగతిని కోరారు. అది కనిపించటం లేదు. ఈ సైమన్ కమిషన్ నివేదిక వారిని ప్రతిక్షణం రెచ్చగొడుతూ వుంది.

వారి ఆత్మగౌరవాన్ని కించపరుస్తుంది. వారి మానవత్వాన్ని, మనసును గాయపరుస్తున్నది. వారి ఆశలను కాలరాస్తున్నది. నేను నిజంగా రౌండు టేబుల్ కాన్ఫరెన్సును కోరుతున్నాను. సత్వరం కోరుతున్నాను. ఇంగ్లాండుకూ, భారత దేశానికీమధ్య శాంతినీ, సామరస్యాన్నీ కోరుతున్నాను. రాజ్యాంగవాదులలో బ్రిటిష్ వారు మాన్యులను నేను గౌరవిస్తున్నాను. ఈ సభలో బ్రిటిష్ సభ్యులకు ఉన్న భారతీయ మిత్రులకంటే నాకు బ్రిటిష్ మిత్రులు అధికంగా ఉన్నారు. వారిపట్ల

సభల్లో చేసిన ప్రసంగాలు, వారి లేఖిని నుండి వెలువడి గ్రంథస్థం కాకుండా మిగిలివున్న రచనలు, రిపోర్టులు, కరపత్రాలు సేకరించి ప్రచురిస్తే అవి ప్రభోదాత్మక సందేశాలుగా భావితరాల వారికి ఉపయోగపడగలవు. ఈ బాధ్యతలు ఎవరు నిర్వర్తించాలి? రంగాజీ తన సేవాధర్మాన్ని నిర్వర్తిస్తున్నారు. భారత దేశ ఉజ్వల భవితవ్యానికి మహోన్నత సిద్ధాంతాలు అందించారు. అంత వరకే వారి బాధ్యత! ప్రచురణ బాధ్యత మాటల్లో చెప్పినంత, వ్రాతల్లో వ్రాసినంత తేలిక కాదు. ఎన్నో హంగులు కావాలి. అన్నింటికి మించి చిత్తశుద్ధి కావాలి. భావితరాల వారికి రంగాజీ ప్రబోధాలు పరిశోధనకు ప్రయోజనాత్మకంగా ఉపయోగ పడేందుకు వారి పార్లమెంట్ ఉపన్యాసాలను, రచనలను అన్నింటిని వరుస క్రమంలో ప్రచురించాలి. ఇందుకు కేవలం వ్యక్తులు, సంస్థలేగాక, ప్రభుత్వం కూడా శ్రద్ధ చేయాలి. మనం ఆశావాదులం! భవిష్యత్తులో నెమ్మదిగానైనా ఈ సత్ కార్యక్రమం నెరవేరగలదని ఆశిద్దాము.

ఈ చిన్న పుస్తకంలో రంగాజీ పార్లమెంట్ లోను, వెలుపల చేసిన ప్రసంగాలు, వ్రాసిన స్మృతులు కొన్నింటిని ప్రచురించాము. ఇంకా ప్రచురణ జరగవలసివున్న వాటితో పోల్చుకుంటే ఈ పుస్తకం పరిమాణం ఆవగింజలో అరవయ్యోవంతు కూడా వుండదు. "ఎండి కొద్ది రొట్టె" సామెతగా నా శక్తి కొంది ఈ మాత్రంగా ప్రచురణకైనా ప్రోత్సహించిన మిత్రులకు కృతజ్ఞతలు. భవిష్యత్తులో ఈ ప్రయత్నం కార్యక్రమం సాగగలదన్న నమ్మకం మాత్రం వుంది. ఇందుకు ఎవరైనా ముందుకు రావచ్చు!

ఆచార్య రంగాజీ పార్లమెంటరీ సేవాజీవిత వజ్రోత్సవం సందర్భంగా పొన్నూరులో రంగాజీ కాంస్య విగ్రహ ప్రతిష్ఠకై ఏర్పడ్డ కమిటీ వారి ప్రోత్సాహం వల్ల ఈ పుస్తక ప్రచురణ జరిగింది. గతంలో రంగాజీ పార్లమెంటరీ సేవా స్వర్ణోత్సవాల సందర్భంగా కూడ కొన్ని ప్రత్యేక సంచికలు ప్రచురించబడ్డాయి.

## విశాఖలో ఉత్సవం

1981 డిశంబరు 26న అప్పటి భారత విదేశాంగ శాఖ మంత్రి శ్రీ పి.వి. నరశింహారావు అధ్యక్షతన, 1982 ఫిబ్రవరి 23న నాటి లోక్‌సభ స్పీకర్ శ్రీ బల్ రాంజాకర్ అధ్యక్షతన ఢిల్లీలో ఆచార్య రంగాజీ పార్లమెంటరీ సేవాజీవిత స్వర్ణోత్సవ సభలు జరిగాయి. ఈ సందర్భంగా 'వాహిని' పత్రికను ప్రత్యేక సంచికలుగా ప్రచురించటం జరిగింది.

ఆ తరువాత 1982 నవంబరు 7వ తేదీన విశాఖ పట్టణంలో "ఆచార్య రంగాజీ పార్లమెంటరీ సేవా స్వర్ణోత్సవసభ" జరిగింది. ప్రముఖ జర్నలిస్టు శ్రీ వెలువోలు బసవపున్నయ్య ఇందుకు కృషి చేశారు.

స్థానిక ప్రముఖులు, సంఘసేవకులు, సౌజన్యమూర్తి శ్రీ ఎం.వి.వి.యస్. మూర్తి ఆ ఉత్సవ సంఘానికి గౌ॥ అధ్యక్షులుగావుండి 'స్వర్ణోత్సవ ప్రత్యేకసంచిక" ప్రచురణకు సహకరించిరి. అన్నింటికి మించి "ఆచార్య రంగా శ్రీమతి భారతీ దేవి రంగా ఎండోమెంట్ లెక్చర్" పేరు మీద గ్రామీణ ఆర్థిక శాస్త్రంపై ప్రతి సంవత్సరం మేధావులంచే ప్రసంగాలు ఇప్పించే దానికి ఒక గౌరవ "పీఠం" ఏర్పాటు చేసి అందుకు గాను "ఆంధ్ర విశ్వకళాపరిషత్" కు నిధిని సమకూర్చటం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలే చరిత్రలో స్థిరస్థాయిగా వుండగలవు. రాష్ట్రంలోని తక్కిన విశ్వవిద్యాలయాల్లో కూడా ఇలాంటి నిధిని ఏర్పాటు చేసేందుకు విజ్ఞులు ముందుకు రాగల్గితే, యువతరానికి ప్రయోజనం చేకూరుతుంది.

– వెల్లంకి చంద్రపాల్
సంపాదకుడు.

తన డొమినియన్ ప్రతిపత్తి సిద్ధాంతాన్ని బ్రిటిష్ ప్రజలకు నచ్చజెప్పి వారిని ఒప్పించేయగల ప్రజ్ఞాపాటవాలు తనకున్నాయన్న ఆయన అహంభావాన్ని గురించి నాకు తెలుసు. కాని ఆయనకు ఒక విషయం తెలియాలి. ఆయన ఎంతో మేధావియైనా సైమన్ కమిషన్ నివేదికకు గురించీ, రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సును గురించీ ఒక దృఢ నిర్ణయానికి వచ్చిన బ్రిటిష్ ప్రభుత్వం, సహాయనిరాకరణ అంతటి మహా ఉద్యమాన్నే లెక్కచేయని బ్రిటిష్ ప్రభుత్వం ఆయన చిలకపలుకులతో దారికి వస్తుందని అనుకోటం వట్టిభ్రమ. అంతకన్న ఆయన ప్రజలమనిషిగా మారి ప్రజలతో మూర్ఖత్వాన్ని వదలమనీ, బ్రిటిష్ ప్రభుత్వం ఎంతటి దమననీతిని గలిగినదైనా ఆలోచనాశక్తిగలదనీ, ఆ దారిలో దానితో పోరాడుతామనీ నచ్చజెప్పటం అవసరం. అందువల్ల శ్రీ జయకర్, శ్రీ మహమ్మదాలిజిన్నా రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరు కావటం మా ఆత్మగౌరవానికి భంగకరమని ఈసభలో బల్లగుద్ది చెప్పాలి!

ఇంకో విషయం. వైస్రాయి చేసిన ప్రకటనలో భారత ప్రతినిధి ఒకరు ఇంగ్లండ్ వెళ్లి బ్రిటిష్ గవర్నమెంటు ప్రతినిధులతోగాక బ్రిటిష్ ప్రజల ప్రతినిధితో మాట్లాడాలని ఉన్నది. ఇది ఒక వినూత్న విషయంగా నా చెవులలో ప్రతిధ్వనిస్తుంది. ఇంతవరకూ మేము బ్రిటిష్ గవర్నమెంటుతో చర్చించాల్సి ఉంటుందని భావించాం కాని బ్రిటిష్ ప్రజలతో చర్చించవచ్చునని మేము కలలో గూడా ఆశించే అవకాశం కలుగ జేయటం జరగలేదు. అటువంటి సంఘటన జరగటం వల్ల నన్ను భవిష్యత్తును గురించి చెప్పమంటే సైమన్ కమిషన్ రికమండేషన్లకంటే భారత దేశానికి, రాజ్యాంగానికి హెచ్చుగా మేలు జరిగే అవకాశం లేదు.

మరో విషయం. వైస్రాయి ప్రకటనలో రౌండు టేబుల్ సమావేశానికి అన్ని పార్టీల ప్రతినిధులూ ఆహ్వానింపబడతారని ఉన్నది. కాని వారితో చర్చించి ప్రతినిధులను నిర్ణయించటం జరుగుతుందని చెప్పలేదు. జిన్నా యిదివరకే ప్రకటించారు. సరైన ప్రతినిధులు ఎన్నిక చేయబడకపోతే గందరగోళంలో ప్రభుత్వం పడిపోవటం ఖాయమని, సరైన ప్రతినిధులను ఎంపిక చేయగలదా ఈ ప్రభుత్వం అని సూటిగా నేను వైస్రాయినే ప్రశ్నిస్తున్నాను. సహాయ నిరాకరణలో పాల్గొన్నవారినీ, స్వయంగా గాంధీజీని వదిలిపెట్టినా కూడా! నిజంగా భారతదేశంలో వివిధ వర్గాలవారి సంతృప్తిని పొందేవిధంగా ఈ ఎన్నిక జరుగుతుందనేది, జరిగిన విషయాలను బట్టి ఆలోచిస్తే సంభవంగా కనిపించటం లేదు. ప్రస్తుతం ప్రవేశపెట్టబడిన తీర్మానాన్ని ఆ కారణంగా నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. మొత్తంగా వ్యతిరేకిస్తున్నాను. అది అనుమతించబడకపోతే సవరణను సమర్థిస్తాను. ఒక గౌరవనీయ సభ్యుడు సభను పెడత్రోవ పట్టిస్తూ ఈ కట్ మోషన్‌ను వ్యతిరేకించాలని సూచించటం జరిగింది. నేను దానిని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాను. జిన్నా చెప్పినట్లు ఈ సవరణ తీర్మానాన్ని ఆమోదించటం ఈ సభలోని ప్రతి సభ్యుని పవిత్ర బాధ్యత. మన నిరాశను, నిస్సహాయతను వ్యక్తం చేయటానికి, ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పటానికి యింతకంటే వేరే మార్గం లేదు.

భారతదేశానికి గవర్నర్ జనరల్‌గా పంపబడ్డ వ్యక్తి ఇంగ్లాండ్ దేశంలో రాజకీయ వేత్తలలోకెల్ల సమర్థుడైన వ్యక్తి కావడంవల్ల ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ప్రతిపాదనను ఆయన చేశారు. ఆయన ఒక ప్రకటన చేస్తూ భవిష్యత్తు రాజ్యాంగానికి రూపకల్పన చేయడానికి వీలు కల్పించడానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులతో లండన్‌లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయబడుతుందని చెప్పారు. అది ఎందువల్ల కాంగ్రెస్ వాదులచేత అంగీకరించబడలేదు? అనే ప్రశ్న వుదయిస్తుంది. ఈ ప్రతిపాదనలో భారతదేశానికి ఖచ్చితంగా డొమినియన్ ప్రతిపత్తిని కల్పిస్తామని తన ప్రకటనలో గవర్నర్ జనరల్ తెలియజేయనందున రౌండ్ టేబుల్ సమావేశానికి తమ పార్టీ, ఇతర పార్టీలు హాజరై చర్చించడం వల్ల ఒరిగేదేమీ లేదని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. ఈ సమయంలో డొమినియన్ ప్రతిపత్తిని గురించి మహాత్మాగాంధీకి, మోతీలాల్ నెహ్రూకు ఖచ్చితమైన హామీ ఇవ్వవలసిన తరుణం ఆసన్నంకాలేదని గవర్నర్ జనరల్ భావించడంలో తప్పులేదు.

భారత ప్రజలకు రాజకీయ అవగాహన ఎంతవరకు వున్నదీ అంచనా వేయలేనందున, ఆయన అలా భావించి వుండవచ్చు. మారిన ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు డొమినియన్ స్టేట్ కావాలని గట్టిగా కోరుకుంటున్నారు. తమ భవిష్యత్తు ఉజ్జ్వలంగా వుండాలని కోరుకుంటున్నారు. అందుకు ప్రభుత్వ దమననీతికి ప్రజలలో వచ్చిన వ్యతిరేకాందోళనలే తార్కాణం.

ప్రభుత్వ విధానాలపట్ల వారిలో వ్యతిరేకత పెల్లుబుకుతున్నది. వెంటనే భారత దేశానికి డొమినియన్ ప్రతిపత్తి ఇవ్వాలని వారు భావిస్తున్నారు. వారిముందు రెండే మార్గాలు కనిపిస్తున్నాయి. చెప్పినమాట నిలబెట్టుకోలేని ఈ ప్రభుత్వాన్ని బలపరచడం, లేదా ఒక మహర్షి ఒక మహోన్నత వ్యక్తి అయిన గాంధీజీ నాయకత్వంలో నడుపబడుతున్న ఉద్యమాన్ని బలపరచడం.

ఈ సబర్మతీ ఆశ్రమ నివాసిని చూచి ప్రజలు ముగ్ధులౌతున్నారు. ఆయన ధార్మిక, ఆధ్యాత్మిక బలానికి ఆకర్షితులవుతున్నారు. భారతదేశ ఆశయాలకు, ఆర్ష సంప్రదాయాలకు అనుగుణంగా ప్రవర్తించాలనే గాంధీజీ భావాలను ప్రజలు మెచ్చుకుంటున్నారు. ఈ ప్రజలందరు కాంగ్రెస్ వారిని రౌండ్ టేబుల్ సమావేశాలకు పిలవాలని కోరుతున్నారు. ఈ సబర్మతీ మహర్షి పాల్గొనడంతో భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తి సాధింపబడుతుందని ఈ ప్రజల నమ్మకం.

కాని, ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఎలా విజయవంతం కాగలదు? మహాత్మాగాంధీ పాల్గొనకపోతే ఈ సమావేశ నిర్ణయాలకు ప్రజల మద్దతు ఏవిధంగా లభిస్తుంది? అందువల్లనే ప్రజలందరూ ముక్త కంఠంతో గాంధీజీ సమావేశంలో పాల్గొనాలని కోరుతున్నారు. ఏ విధంగానైనాసరే, ప్రభుత్వం ఆయన పాల్గొనేటట్టు చేయాలని కోరుతున్నారు.

భారతీయులకు స్వయం ప్రతిపత్తిగల స్వరాజ్యంపట్ల ఆకాంక్షను గురించి అక్కడ ప్రజలకు తెలియజెప్పితే రాజకీయ విజ్ఞతగల బ్రిటిష్ పరిస్థితులను అవగాహన చేసుకుని భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తిని వెంటనే ఇచ్చితీరాలనే సదవగాహనకు రాగలరని నేను నమ్ముతున్నాను. త్వరలోనే పార్లమెంటులో ఈ శాసనం అమలు జరుగగలదని భావిస్తున్నాను. అందువల్లనే మహాత్మాగాంధీ, ఆయన అనుచరులు రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేటట్టు చేయడానికి ప్రభుత్వం చేసే ఎంతటి ప్రయత్నమైనా వృధాకాబోదని నేను స్పష్టం చేస్తున్నాను. వారు నిజంగా రౌండ్ టేబుల్ సమావేశం జరగాలని, బ్రిటిష్ రాజనీతిజ్ఞుల వాగ్దానాలు నిజంగా అమలు జరగాలని భారత ప్రజలు యథార్థంగా తృప్తి పొందాలనే భావిస్తున్నట్టయితే చరిత్రలో ఒక్కసారైనా బ్రిటిష్‌వారు తమ మాట నిల బెట్టుకొన్నట్టు లిఖింపబడాలంటే ప్రభుత్వం, వైస్రాయి కలసి మహాత్మాజీని తప్పక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో పాల్గొనేటట్టు కృషి చేయాలి.

భారత స్వాతంత్ర్యోద్యమంలో ఆచార్య రంగా ఒక సాహసిక, నిర్భయమూర్తి. సుదీర్ఘమైన మన స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆయన ఎన్నో బాధలు పడ్డారు. కార్మిక, కర్షకోద్యమాలకు ప్రతీక, సమాజంలో అడుగునపడిన ప్రజల సమున్నతికి ఆయనెంతో కృషి చేశారు.

–ఆచార్య జె.బి. కృపలానీ

భారతదేశ కర్షకోద్యమ జనకుడు ఆచార్య రంగా ప్రపంచ శాంతికి మహోన్నతమైన త్యాగం చేశారు.

–జె.జి.పాన్ (వాషింగ్‌టన్)

భారత దేశానికీ, భారత రైతాంగ ఉద్యమానికి ఆచార్య రంగా ప్రయోజన కరమైన సేవలను అందించారు.

–శ్రీమతి ఫ్రాంక్లిన్ డి. రుజ్వెల్టు

ఆచార్య రంగా రైతులకు చేసిన సేవల ఫలితంగా, ప్రపంచ రైతు నాయకుల శ్రేణిలో ఒకరైనారు.

–ఫెరెన్స్‌నాగి (హంగరీ మాజీ ప్రధాని)

ఇరుక్కుపోయినట్లుగా భావించాము. మేమంతా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన ప్రతినిధులమేనని ప్రకటించాము. సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదాలు చేశాము. వెంటనే పోలీసులు మమ్మల్ని చుట్టుముట్టి లాఠీలతో ఝుళిపించి, అక్కడక్కడా లాఠీఛార్జి చేసి, చట్టవ్యతిరేక సమావేశంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రతినిధులుగా మమ్మల్ని అరెస్టు చేశారు.

మేము హౌరా జైలుకు తీసుకుపోబడినాము. ఈసారి ఇచ్చటి జైలు గేట్లు దృశ్యము నన్ను నిరుత్సాహ పరచలేదు. మమ్మందరినీ మేడమీద ఉన్న పెద్ద హాలులో వుంచారు. మద్రాసు 'సి' తరగతి ఖైదీల ఆహారంకంటే కొంచెం మంచి ఆహారము ఇచ్చారు. బాగా పక్వం చేశారు. ఆరోగ్యకరంగానే వుంది. మరుసటి రోజు ఎం.ఏ.బి.యల్. చదువుతున్న నా సోదరుడు శ్రీ లక్ష్మీనారాయణ నా వద్దకు కొన్ని పండ్లు, తినుబండారాలు, కూరగాయలు, పుస్తకాలతో వచ్చారు. జైలు అధికారులతో కొద్దిసేపు వాదించిన తరువాత అవి నాకివ్వడానికి అనుమతించారు.

నాయకులు అరెస్టు తరువాత నిన్న సాయంత్రం హౌరా రైల్వే స్టేషను వద్ద పెద్ద జన సమూహాలు కోలాహలముతో ఒక సభ జరిపారని, ఆ సభకు మన జాతీయ నాయకుడు సేన్‌గుప్తాగారి భార్య (ఐరోపా స్త్రీ) శ్రీమతి సేన్‌గుప్తా గారు అధ్యక్షత వహించారని, మహోపన్యాసం చేశారని శ్రీ లక్ష్మీనారాయణ చెప్పారు. అచ్చట ఇలాంటి సమావేశం జరుగుతుందని పోలీసులకు అనుమానమే కలుగలేదు. ఇంకెక్కడో జరగబోతున్నదని కాపలావేసి వున్నారు. అందువలన హౌరాస్టేషన్‌లో జరిగిన సమావేశంవద్ద పోలీసు బలగాలు లేవు. పెద్ద ఎత్తున, వేల సంఖ్యలో ప్రజలు సమావేశానికి హాజరు అయ్యారు. వెంటనే పోలీసులు హడావుడిగా వచ్చి, ప్రజలను చెల్లాచెదురు చేశారు. లాఠీఛార్జీ కూడా చేశారు. ప్రజలు కూడా పోరాట ధోరణిలోనే పోలీసుల నెదుర్కొన్నారు. ఇరుపక్షాల మధ్య పోరాటం అరగంటపాటు ఉద్రిక్తంగా జరిగింది. పోలీసులు లాఠీలలో స్వేచ్ఛగా ప్రదర్శించారు. అనేకమంది యువకులు గాయపడి నేలకొరగటం జరిగింది. 2వేల మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేశారు. వారినందరినీ పోలీసు లారీలతో తీసుకువెళ్ళారు. ఆనాటి సామ్రాజ్యవాదవ్యతిరేక పోరాటములో నేను కూడా పాల్గొన్నందుకు ఎంతో ఆనందపడినాను.

మమ్మల్ని హౌరా జైలు నుండి డమ్, డమ్ ప్రత్యేక జైలుకు తరలించారు. అక్కడ 500 మందికిపైగా సహ ఖైదీలు వున్నారు. మమ్మల్ని ఎంతకాలం ఖైదులో వుంచుతారో మాకెవ్వరికీ తెలియదు. మాపై ఏ రకమైన నేరారోపణ చేస్తారో కూడా తెలియదు. మాకు 'సి' తరగతి ఆహారం ఇచ్చారు. జైలంతా కిక్కిరిసి వున్నది. ఖైదీలతో కిక్కిరిసివున్న జైలు ద్వారాలు తెరచి వుంచాలని జైలు అధికారిని అడిగాము. మొదట అందుకతడు అంగీకరించలేదు. తరువాత కొంతసేపటికి మా హోదాను తెలుసుకొని నా వాదనను వినడానికి అంగీకరించాడు. ఇలానే ఖైదీలతో కిక్కిరిసి వున్న మద్రాస్ జైలులో తాళాలు తొలగించి గేట్లనుతెరచి వుంచిన విషయం చెప్పిన

శ్రీ లక్ష్మినారాయణ వద్దకు వెళ్ళాను. అక్కడొక చేదు అనుభవం ఎదురైంది. లక్ష్మినారాయణగారి గదిని పోలీసులు తనికీ చేశారని, తనపై నిఘావేసి వుంచారని నాతో చెప్పారు.అతడచట బెంగాలు విద్యార్థుల ఉద్యమానికి నాయకుడుగా, ఆంధ్రవిద్యార్థి సంఘానికి అధ్యక్షులుగా, ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందారు. మేము జైలులో వున్న నెలంతా, విడుదలయిన తరువాత మాకెంతో సహాయకారిగా వున్నాడు.

మా ప్రతినిధులు ఆంధ్రకు తిరిగి వెళ్ళడానికి చేతిలో డబ్బులేదు. మాళవ్యగారి వద్దకు వెళ్ళి సహాయపడమని కోరడానికి నిర్ణయించుకున్నాము. ఆయన అత్యంత సుందరమైన బిర్లా భవనంలో బస చేస్తున్నారు. వారిని కలుసుకున్నాము. మా ప్రతినిధుల బాధలను చెప్పినపుడు సమావేశంలో వారు నిర్వహించిన పాత్రను వర్ణించినపుడు ఎంతో ఉద్వేగభరితులై మాకు కావలసిన సహాయం అందించారు. నేను పచ్చయప్పా కళాశాల ఆచార్యుడనని చెప్పినపుడు " ఓ ! మద్రాసులోని గొప్ప హిందూ కళాశాల? నేను మద్రాసులో ఉన్నపుడు దాన్ని సందర్శించినపుడు ఎంతో గర్వపడ్డాను. నా సోదర హిందువులు దాని నొక శతాబ్దంగా, చాలా ఉన్నతంగా నడుపుతున్నారు అన్నారు. లోగడ బహుకాలంగా మాళవ్యాజీని గురించి ఎన్నో సంగతులు కథలు గాథలుగా విన్నాను. అలా విన్నప్పటికంటే ఆయన్ని ప్రత్యక్షంగా చూచినపుడు, ఆయనతో సంభాషించినపుడు ఆయన ఒక మహోన్నత వ్యక్తి అని అర్థమయింది.

ఆవిధంగా నా రెండవ స్వల్పకాల జైలు జీవితం ముగిసింది. పాతకాలపు స్వాతంత్ర్య పోరాటాల విధానాలతో చాలామంది కాంగ్రెసువాదులు అసంతృప్తి చెందినట్లు కనుగొన్నాను. పోరాటం తీవ్ర స్థాయిలో సాగించాలని అభిప్రాయపడుతున్నారు. రైతు కూలి గ్రామీణ ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్గించాలని ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చాను. రైతు కూలి సంఘాలు స్థాపించాలనుకున్నాను. చాలామంది నా సహచరులు నాతో ఏకీభవించారు. అయితే అది సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని తీవ్రతరం చేయగలదా? అనే సందేహం కొందరిలో కలిగింది. పోరాటాన్ని ప్రజల్లోకి తీసికొని వెళ్ళవచ్చునని నా దృఢ అభిప్రాయము.

## సి.ఐ.డి.ల వలయం

1930 నుండి 1940 వరకు నేను హెచ్చుకాలం జైలులో లేను. ఇతరులు స్వేచ్ఛగా ఉన్నట్లే నేను కూడా స్వేచ్ఛగా ఉండివుంటానని సహజంగా అనుకుంటారు. స్వాతంత్ర్య పిపాసులైన దేశభక్తుల దృష్టిలో భారతదేశం ఒక బహిరంగ బంధిఖానా వంటిదని భావిస్తారు. అది కూడా నా విషయంలో తిరస్కరించబడినది. నేను శారీరకంగా జైలులో లేననే కాని 33 నుండి 40 వరకు నా చుట్టూ, నన్ను ప్రతిక్షణం సి.ఐ.డి. పోలీసులు అనుసరిస్తూ వుండేవారు. నా ప్రతిచర్యను ఎప్పటికప్పుడు

మంది ప్రజలు రావడం జరిగేది. అదే ప్రదేశంలో తరువాత సందర్శించినపుడు హెచ్చు సంఖ్యలో జనాలు కూడేవారు. వారిలో ఆత్మవిశ్వాసం, ధైర్యం ఏర్పడటానికి నా ప్రబోధాలు కొంతవరకు పని జేసినందుకు ఆనందముగా వుండేది.

## నాగార్జునకొండవద్ద విశ్రాంతి

1935లో ఒక రోజు ప్రశాంతంగా భారతీదేవిగారితో విశ్రాంతి తీసుకోవడానికి అంగీకరించారు సి.ఐ.డి.లు. భారతదేశములోనే చరిత్రాత్మకమైన ప్రదేశము, ముఖ్యంగా ఆంధ్రులకు గర్వించదగిన నాగార్జునకొండవద్ద విశ్రాంతి దినాన్ని గడపడానికి బయలుదేరాము. అప్పుడు చిన్నమ్మాయిగానున్న చి॥ సుశీలాదేవి కూడా మా వెంట వచ్చింది. ఈ విహార యాత్ర పూర్తిగా మా కుటుంబానికి పరిమితంకావాలని భారతీదేవిగారు నిర్ణయించారు.

యద్లబండిమీద మా ప్రయాణం ఎత్తుపల్లాలతో, చిటు అడవి, కొండలు గుట్టలు మధ్యగా అప్పుడప్పుడు కాలినడక. ఇదీ మా ప్రయాణము. ఆ చిటు అడవిలో లభించే రేగిపండ్లు, కలేపండ్లు ఆమెకు తినాలనే ఆశను రేకెత్తించేవి. ఆ పండ్లు కోయాలంటే చీర ముళ్ళతో చిక్కుబడిపోయేది. చేతులకు ముళ్ళు గుచ్చుకొని రక్తం కారేది. అయినా ఆ ప్రయత్నంనుండి విరమించేదికాదు. తాను తింటూ తన బిడ్డకు పెడుతూ నన్ను తినమని వత్తిడి చేసేది. ఆ దృశ్యము మమ్మెంతో ఉత్సాహపరిచింది.

రెండువేల సంవత్సరాలు ప్రాచీన బౌద్ధ ఆరామాల మధ్య తిరుగుతూ వుంటే మాకొక గొప్ప అనుభూతి. ఆనాటి బౌద్ధ సన్యాసుల ప్రేతాత్మలు ఆ ప్రాంతములో ఒక వైపునుండి మరొకవైపునకు దూకుతున్నట్లు అనిపించింది. కిక్కిరిసిన ఆ అడవి అంతా చీకటిమయంగా మారుతున్నది. సమాజానికి ఏదో ఒకరకమైన మంచి చేయాలని, వారిలో నవచైతన్యాన్ని, స్ఫూర్తిని కల్గించాలనే వారి ఆదేశము, నా మీద వత్తిడే చేస్తున్నది. నేను మీ అడుగుజాడల్లోనే నడుస్తున్నానని వారికి చెప్పాలని అన్పించింది. బుద్ధ భగవానుని విశ్వసౌభ్రాతృత్వ భావానికి నేనెప్పుడో అంకితమై పోయి వున్నాను. అచట ప్రతి అణువు ప్రాచీన బౌద్ధమత సమసమాజ సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ పవిత్ర కృష్ణానదీ తీరంలో ఒకప్పుడు అశేషంగావుండే బౌద్ధ సన్యాసుల, సన్యాసినుల వారికి సహాయముగా వున్న చక్రవర్తులను మేము ఊహించుకొని ఆనందభరితుల మయినాము. అలా మా మనస్సులు సంతోషంతో, ఆనందంతో ఉప్పొంగి పోయాయి. ఇంకొక రోజు వుందామా! అన్నాను. లేదూ, వద్దు! వెళ్ళాలి అన్నదామె. అదుగో కొండగుట్టల మీదుగా కన్పించే మిణుకు మిణుకుమనే దీపాలను చూడండి అక్కడేదో జనసందోహం అలికిడి వినవస్తున్నది

ఆనాటి బౌద్ధ శిల్పులు పల్నాడులోని ఆకుపచ్చని పాలరాయి మీద చెక్కిన సిద్ధార్థునికి గుట్టం విగ్రహం చూస్తూ మేము తన్మయుల మయినాము.

సి.ఐ.డి. ఇన్‌స్పెక్టర్ రామచంద్రశాస్త్రి గొప్ప విద్యావేత్త. మాతోపాటు ఈ యాత్రలలో కలిసి వున్నారు. డాక్టరు సుబ్రమణ్యంగారు (పురావస్తుశాఖ డైరెక్టరు) 2000 సంll నాటి రైతు శిరస్సుగల బొమ్మను నాకు బహుమతిగా యిచ్చారు.



భారతీయ, ప్రపంచ రైతాంగానికి మాత్రమేగాక, సాంఘికంగా అణగి పోయిన వారికి పీడిత ప్రజలకు నిస్వార్థంగా చేసిన సేవ ఆచార్య రంగాను ప్రపంచ నాయకునిగా మానవ స్వేచ్ఛ కొరకు, నాగరికత కొరకు పోరాడిన వీరునిగా నిరూపిస్తున్నది.

—డి. జార్జిడెమిట్రోల్

భారత దేశ రైతుల శ్రేయస్సుకోసం ఆయన చేసిన కృషి, సాధించిన విజయం, ప్రపంచ శాంతి స్థాపన కోసం జరిగే కృషికి అంకితం కావటం మమ్మెంతో అలరిస్తున్నది.

—కిసకుమెయో (టోక్యో)

ఇంత పెద్ద దేశంలో ఆచార్య రంగా వంటివారు చాలా అపురూపం.

—జె. స్టెఫైన్

మనకు కావలసిందేమిటంటే–ఎక్కడపడితే అక్కడ 'రంగా'లు. గాంధీ, నెహ్రూలను కన్న దేశంలో....రంగా.... ఇక ఆందోళన చెందవలసిన అవసరంలేదు.

—ఇ.హెచ్.ట్రాట్ (కెనడా)

అణగారిన ప్రజలకు సేవ చేయాలన్న ఆయన ఆకాంక్ష, ప్రపంచ శాంతికోసం ఆయన తపన నన్నెంతగానో ఆకట్టుకున్నాయి.

—డోనాల్డ్ ప్లెమింగ్ (కెనడా)

శ్రీ రంగా భారత కర్షకోద్యమనేత. ఆ ఉద్యమ చరిత్రను వ్రాసే గ్రామీణ రచయితను పొందగలిగినందుకు ఆంధ్రదేశం ఎంతైనా గర్విస్తుంది.

—శ్రీ వి.వి.గిరి

ఇబ్బంది పెట్టలేదు. మా పట్ల అభిమానంతోనే ఉన్నారు. ఆగిన ప్రతిస్టేషన్‌లో మేము రాయవెల్లూరు నుండి దామో జైలుకు తరలించబడిన విషయాన్ని తెలియజేయాలని మాలో ఆతృత ఉండినది. కాని అధికారులు మమ్ములను అడ్డగించారు. రైల్వే భోజనశాలలలో ఉన్న వ్యక్తులు మమ్మల్ని మర్యాదగా, అభిమానంగా ఆదరించారు. మాకొరకు ప్రభుత్వం ఇచ్చే డబ్బు తిండికే చాలదు! అయితే క్యాంటీను మేనేజరు, ఇతర సిబ్బంది చందాలు వేసికొని మాకు మంచి ఆహారాన్ని పెట్టారు.

రాయవెల్లూరు నుండి మార్చబడిన వారిలో ఒకరు నాకు అత్యంత అభిమానపాత్రుడయిన స్నేహితుడు. ముత్తు రామలింగథేవర్. ఆయన అప్పటికే శాసనసభ్యుడు, గొప్ప సంస్కరణాభిలాషి. ఇంకొకరు కేంద్ర శాసనసభలో నా సహచరుడయిన శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు. వారిద్దరేగాక నాకు బాగా తెలిసిన రాజమండ్రి మునిసిపల్ ఛైర్మన్ శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు, సుప్రసిద్ధ కాంగ్రెస్ సోషలిస్టు నాయకుడు శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య. మరొక సోషలిస్టు సభ్యుడు ఎల్.ఎస్. అయ్యంగార్. అప్పటిలో కమ్యూనిస్టు నాయకుడయిన అల్లూరి సత్యనారాయణరాజు. వీరందరితోపాటు అప్పటికే బాగా ఆర్జనపరుడయిన సుప్రసిద్ధ కళాకారుడు శ్రీ ఎమ్.ఆర్.చిత్రగారు ఉన్నారు.

చలికాలము అప్పటికే ఆరంభమయినది. దామో చేరేటప్పటికి మాలో చాలామందికి చలిజ్వరం పట్టుకొన్నది. బాగా నీరసించి పోయినాము. అదృష్టవశాత్తు దామో పోలీసు అధికారులు మమ్ములను తీసికెళ్లడానికి రైలుస్టేషనుకు రాలేదు. ఒక స్థానిక జర్నలిస్టు, మధ్య పరగణాల నుండి కాంగ్రెసు ఖైదీలు వచ్చి ఉంటారన్న ఉద్దేశంతో వచ్చిన ఒక స్థానిక కాంగ్రెస్‌వాది నన్ను గుర్తించారు. వారు మమ్మల్ని పట్నంలోకి తీసికొని వెళ్లి మంచి ఫలహారములు, తేనీరు ఇచ్చారు. వరుసగా 3 రోజుల పర్యంతము 1150 మైళ్లు అనేక బాధలతో కూడిన ప్రయాణము చేసినందువలన వారి సపర్యలు మహానందాన్ని కలిగించాయి. తరువాత జైలుకు తీసికొని పోబడినాము. అచటి అధికారులు మీరే స్వంతముగా మీ చేతనయినంతవరకు ఆహారములు వండుకోమని చెప్పటము జరిగినది. భగవంతుడా, ఏమిటీ బాధలు, మాకు అని అనుకొన్నాము. మరుసటి రోజు మాకు కేటాయించిన గదులు చూశాము. మా జైలు మొత్తము రెండు ఎకరాల విస్తీర్ణములో ఉన్నది. చిన్న ఉద్యానవనము, నీటి కుళాయి, స్నానాలగది, దానిమ్మచెట్లు, అప్పుడే నాటబడిన మామిడి, రేగుచెట్లు ఉన్నాయి. ఆ రోజు జనవరి 26, స్వతంత్ర ప్రతిజ్ఞ దినము. మేము దానిని జరుపుకోవాలి. మేమంతా పదిమందిమే. ఎముకలు కొరికే చలి. అయినప్పటికీ దేశ స్వాతంత్ర్య సంపాదనకు, పోరాటానికి మా సంసిద్ధతను తెలియజేసే ప్రతిజ్ఞ తీసుకొనటానికి నిర్ణయించుకొన్నాము.

అభిప్రాయం నాకు పెద్దగా కలుగలేదు. జాతీయ స్వాతంత్ర్య ఉద్యమము కొంతవరకు దీర్ఘకాలము సాగిన యుద్ధముతో అలిసిన ప్రపంచాన్ని మేలు కొల్పుతున్నదని తద్వారా దేశానికి స్వాతంత్ర్యము సాధించగలమనే అస్పష్టమైన అభిప్రాయం మాకు కలిగినది. గత మూడు సంవత్సరాల చేదు అనుభవము తరువాత ప్రపంచ ప్రజాభిప్రాయముపట్ల అతిగా ఊహించుకొన్నా మనిపించినది. బ్రిటీషు సామ్రాజ్య వాద దుర్గుణాలను తక్కువగా అంచనా వేశామేమోనని తెలిసికోగలిగాము.

## గాంధీజీ ఉపవాసము

దామో జైలులో మేము మా జైలు జీవితానికి అలవాటుపడే సమయంలో గాంధీజీ ఉపవాసవ్రతము ప్రారంభిస్తున్నాడనే వార్త విన్నాము. మరుసటి రోజు "హిందుస్థాన్ టైమ్స్" పత్రికలో గాంధీజీ, వైస్రాయిల మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు పూర్తిగా ప్రచురింపబడినవి. ఈ ఉత్తర ప్రత్యుత్తరాల వలన నాకు ఒక ఆశ్చర్యకరమైన విషయం తెలిసినది. గాంధీజీ అరెస్టు కాబడిన 5 రోజులకే అంటే 14 ఆగస్టు 1942 కాంగ్రెస్‌పై అనేక నేరారోపణలు చేయటము జరిగినది. రైలు, రోడ్డు రహదారులకు ఆటంకము కలిగించటము, పరిశ్రమలలో సమ్మెలు నిర్వహించటము, రక్షణ దళాలను నియమించుకొనుటలో జోక్యము ఇవి ఆరోపణలు. గాంధీజీ ఈ ఆరోపణలను ఖండించారు. వాస్తవాలను వక్రీకరించే ఇలాంటి ప్రకటనలను నిరసించారు. ప్రతి విషయము-చర్య బహిరంగముగానే చర్చించబడుతున్నది. ఇందులో రహస్యము ఏమీ లేదని స్పష్టీకరించారు. మహాత్ముడు వైస్రాయితో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు బ్రిటీష్ సామ్రాజ్యవాద కుటిలనీతి - పతనమై పోతున్న వారి నైతిక విలువలు తెలియజేస్తున్నాయి. బ్రిటీషువారితో పోల్చి చూసినపుడు భారతదేశం అహింస, సత్యం, న్యాయం మొదలైన నైతిక విలువలతో ప్రపంచము ముందు తలఎత్తుకో గలదు. ఇది నా నిశ్చితాభిప్రాయం. నా దేశం గురించి, నా నాయకుడిని గురించి నేను గర్వపడతాను.

ఉపవాసము చేస్తున్న గాంధీజీ జీవితము గురించి నాలో కలిగిన భయం నన్ను బాగా క్రుంగదీసినది. వారు జీవించగలరా. ఒకవేళ జీవించలేకపోతే భారతదేశానికి జరుగనున్న ప్రమాదం ఏరూపములో ఉంటుంది? వారి స్థానాన్ని పూరించగలిగిన నాయకుడెవరు? నెహ్రూ, సర్దార్‌పటేల్, రాజేంద్రబాబు, ఆజాద్, రాజాజీ లాంటి వారు ఉన్నారని నాకు తెలుసు. అయితే జాతికి, గాంధీజీ ఇచ్చిన స్ఫూర్తిని, ప్రోత్సాహాన్ని, విప్లవపథాన్ని, నిర్మాణాత్మక నాయకత్వాన్ని ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసాన్ని సాధించగలమా? గాంధీజీ నిర్మించిన చైతన్యవంతమైన ప్రజాసేవాతత్పరతగల జాతీయ ధర్మానికి అనువైన నాయకత్వాన్ని ఎప్పటికప్పుడు ఎదురయ్యే సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ తగిన నాయకత్వాన్ని ప్రసాదించలేదా? ఇలా నాలో ఆలోచనలు, ఆందోళనలు ముసురుకొన్నాయి.


అవకాశము కలిగినది. మా జైలు గోడ ప్రక్క రోడ్డు మీద రైతులు, కూలీలు, స్త్రీలు, పిల్లలు తమ ఎడ్లబండ్ల మీద ఊరేగింపుగా పోతూ ఉత్సాహముగా జానపద పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో కేరింతలు కొడుతుంటే చూస్తూ ఆనందించాము.

## సంగీతము

మేమంతా సంగీతానికి మొహము వాచిపోయాము. మమ్మల్ని చూడవచ్చిన ప్రతి సందర్శకునితో ఒక గ్రామఫోను రికార్డును పంపించమని ప్రాధేయపడినాము. చివరకు ఒక రిటైర్డు న్యాయమూర్తి బాగా అరిగిపోయి శిథిలావస్థలోనున్న ఒక గ్రామఫోను రికార్డును మాకు పంపించారు. నిప్పులు చెరిగే ఎండాకాలపు సాయం సమయాలలో ఆ గ్రామఫోను రికార్డు మాకు ఎంతో ఆనందాన్ని కలుగజేసినది. కె.సి.డే. రికార్డులలో ఒకటి నాకు ఎంతో నచ్చినది. ప్రతి వస్తువు దైవమేనని ఆ పాట యొక్క భావము. ఇంకా ఆ పాటలలోని గూడార్థము ఏమిటంటే మానవుడు తన పరిమిత జీవితము - అనుభవాలే కాకుండా ఇంకా మరెన్నో మధుర విషయాలను తలచుకొనేటట్లుగా చేస్తున్నది. సంగీతము లేకుండా ఏ మతమయినా బ్రతకగలదా అని ఆశ్చర్యపోతూ ఉండేవాడిని. కాళహస్తి దేవాలయములో ఉన్న పెద్ద ఇత్తడిగంట ధ్వనిని జ్ఞాపకము చేసికొన్నాను. ఆక్స్‌ఫర్డ్‌లో ఉన్నపుడు ఉదయం చర్చి గంటలు మధుర ధ్వనిని వింటూ ఆనందించేవాడిని. కాని ఇస్లాంమతం మాత్రము సంగీతము లేకుండానే ఉండగలిగేది. అది పూర్తిగా సంగీతాన్ని నిషేధించినది. ఔరంగజేబు తన ఆస్థాన సంగీత విద్వాంసులను బహిష్కరించడము, సంగీతాన్ని పూర్తిగా భూస్థాపితము చేయడము మనకు తెలుసు. దానితో బాధాపరితప్త హృదయాలయిన సంగీత విద్వాంసులు సంగీతము నశించేది కాదని, జీవితము సుఖప్రదముగా సాగడానికి సంగీతము సాధనమని చెప్పినప్పటికీ ఔరంగజేబు ససేమిరా అని దానిని భూస్థాపితం చేశాడు.

## దామో జైలులో గ్రంథ పఠనం

దామో జైలులో ఉన్నపుడు రామకృష్ణ శతజయంతి ఉత్సవ ప్రచురణలు, విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ గ్రంథాలను అధ్యయనము చేయడము జరిగినది. రామకృష్ణ శత జయంతి ప్రచురణలు గొప్ప ప్రసిద్ధి చెందినవి. కొన్ని అధ్యాయాలు ప్రధానంగా తమిళ సాహిత్యము, దక్షిణభారత సంస్కృతి, ప్రాచీన వృక్షశాస్త్రము, రామానుజుని ఆధ్యాత్మిక ప్రబోధాలు నాకు బాగా నచ్చాయి. ఇంకా రామాయణం, మహాభారతము చైతన్యుడు వ్రాసినది అంత సంతృప్తికరంగానూ, సందేశాత్మకంగానూ లేవు. ఇక రాజకీయపరమైన కారల్‌మార్క్స్, లెనిన్, స్టాలిన్, లియోటాల్‌స్టాయ్, ప్లేటో, స్లోన్, పి.బి. స్ట్రాచీ, నెహ్రూ, పి.బి.షా, సింగ్‌క్లేవ్, వెబిబ్, గాంధీజీ, టాగూర్ మొదలైన వారి రచనలు నిశితముగా పరిశీలించాను. అవి నాకు ఎంతో ఆనందాన్ని, స్ఫూర్తిని కలిగించి నూతన ఆలోచనలకు పునాది వేసినది. రెండు ప్రపంచ యుద్ధాల చేదు



డా. చిట్టూరి సత్యనారాయణ - రంగాజీ - శ్రీమతి భారతీదేవి



అమెరికాలో భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌తో ఆచార్య ఎన్.జి.రంగా
(1956,న్యూయార్క్).

## బినా వద్ద అనుభవము

బినా వద్ద మేము రైలు మారే సమయము. ప్లాటుఫారము అటు, ఇటు వచ్చిపోయే రైళ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణీకులను పరిశీలిస్తున్నాను. అచట ఆదిమజాతికి చెందిన 30 కుటుంబాలు ఉన్నాయి. వారు ఆ తేమనేల మీదనే కూర్చున్నారు. వారి పసిబిడ్డలు కొందరు చింపిరి గుడ్డలతోనూ, కొందరు దిశమొలలతోనూ ఉన్నారు. మగవారు సంస్కారము లేకుండాఉన్నారు. స్త్రీలు చింపిరి తలతో ఉన్నారు. అనుకొన్నాను! వీరే మన రైతుకూలి శ్రామికులు. ఇలాంటివారే దేశములో దాదాపు 5 కోట్ల మంది ఉన్నారు. వారందరూ వ్యవసాయ కూలీలమని చెప్పారు. ఉన్న ఊళ్లో పనిలేక మరొక ప్రదేశము వెళుతున్నారు. ఈ రోజులలో 3వ తరగతి పెట్టెలో ఎక్కడము చాలా కష్టం. సాధారణముగా రైళ్లలో ముందు ఎక్కినవారు తలుపులు బిగించుకోవడము ఆనవాయితి. మమ్ములను మాత్రం బండిలోనివారు కిటికీలగుండా చేయిఅందించి బండిలోనికి లాక్కొని వసతి కల్పించేవారు. మన స్త్రీలు క్రొత్త ప్రయాణీకులకు వసతి కల్పించారు. కాని ఆంగ్లో ఇండియన్‌లు యూరోపియన్‌లు మాత్రము రెండవ తరగతిలోఉండి గర్వంగా ప్రవర్తించేవారు.

## వింధ్య పర్వతాలు

రైలెక్కాము. కొంతసేపటికి వింధ్యపర్వత ప్రాంతానికి ప్రవేశించినది. పర్వత శ్రేణులు అన్నా, అడవులు అన్నా నాకు ఎంతోప్రీతి! భారతదేశాన్ని రెండుగా వేరుచేస్తున్న వింధ్యపర్వత శ్రేణిఅంటే నాకు మరింత అభిమానము. వింధ్యపై ఉండే ప్రతి చెట్టూ, ఆకు అలమూ ఒక్కమాటలో చెప్పాలంటే ప్రతి అణువు ఒక సందేశాన్ని ఇస్తున్నదా అనిపించేది. ఉత్తర భారతములోని ఆర్యులను దక్షిణభారతమునకు రాకుండా అడ్డుకొంటున్న వింధ్యపర్వతాలను మొదటిసారిగా అధిరోహించిన అగస్త్య మహర్షి యొక్క సాహసము నాకు స్ఫురణకు వచ్చినది. వారితో కలిసి ప్రయాణించినవారిలో ఎంతమంది ఎన్ని బాధలకు గురిఅయ్యారో, క్రూరమృగాల వాతపడినారో! జబ్బులకు గురిలయినారో ఊహించలేను. చివరకు ఎంతమంది బీదలు పీఠభూమి నాగపూర్ చేరినారో నాకు ఆశ్చర్యము కలిగినది. ఆ సాహస కృత్యాలు యుగయుగాలుగా మనమంతా మననము చేసికొంటూ ఉన్నాము.

## బీరార్ మైదానాలు

మరుసటిరోజు ఉదయానికి బీరార్ యొక్క విస్తారమైన నల్లరేగడి భూములను దాటుచున్నాము. ఈ భూములలో పొట్టి గింజప్రత్తి బాగా పండుతుంది. అదే ఈ ప్రాంతపు రైతుల అభివృద్ధికి కారణము. ప్రత్తి పండించే రైతులు తలగుడ్డలు ధరించి మంచిబలమైన పశువులను పోషించుకొంటూ పొలాలలో బాగా శ్రమపడుతుంటారు. యుద్ధము వలన మొదటి రెండేళ్ళు బాగా నష్టపడ్డారు. జపాన్ దేశము కూడా యుద్ధములో ప్రవేశించేసరికి మన రైతుల పరిస్థితి మరీ దిగజారినది. కేంద్ర

బంధించబడినాను. చిన్నగా వుంటే దామోజైలుతో దీనిని పోల్చినపుడు అది స్వర్గములా కనబడినది. జీవితములో ప్రతి వస్తువు మనకు సంబంధించినది. ఇలా నా జైలు జీవితం ఎన్నో మధుర స్మృతులతో సాగిపోయింది.

---

భారతదేశంలో పీడిత జాతుల కోసం ఆయన చేసిన, చేస్తున్న కృషిపట్ల నాకు మహోన్నతమైన ప్రశంసా భావం వున్నది.

**—జి.డి.హెచ్.కోల్**

ఆచార్య రంగా "నా రాజకీయ గురువు" అని చెప్పుకోడానికి నా కెంతో గర్వం. అంతేగాక ఆయన నాకు మిత్రుడు. సిద్ధాంతి, మార్గదర్శకుడు.

**—కె.ఆర్.కోష్టి (లండన్)**

మత వ్యామోహంలో, ఆచారాల అమాయకత్వంతో మేము ఎన్నో తప్పులు- ప్రమాద కరమైన తప్పులు చేయటం జరిగింది. అలాంటి సమయాల్లో రంగా, భారతీదేవిగార్లు ఎంతో ఓర్పుతో మమ్మల్ని ఆ తప్పు దారుల నుంచి సక్రమమైన మార్గంలో నడిపించి ప్రజలకుమేము సేవ చేయగలిగేటట్టు చేసేవారు.

**—మార్గరెట్ రౌండ్ (ఇంగ్లండ్)**

ఆచార్య రంగా నిష్కాపట్యవర్తనం వల్ల ఆయన హృదయం, ఆలోచనలు ఎల్లరకు సుస్పష్టంగా వుంటాయి. నిస్వార్థకృషికి, సత్ప్రవర్తనకు ఆయన జీవితమే మహోజ్జ్వల తార్కాణం. ఆరని ఉత్సాహం, తరగని దీక్షగల అంతరంగం ఆయనది.

**— శ్రీ కొత్త రఘురామయ్య**

మన స్వాతంత్ర్య యోధాగ్రేసరులలో ఆచార్య రంగా ఒకరు. దేశ కర్షకులకు ఆయన అమూల్యమైన సేవ చేశారు. నీతి, నిస్వార్థతతో, నిరాడంబరతతో, ఏకాగ్రతతో పనిచేసే పార్లమెంటేరియన్.

**—జి. ఎస్.ధిల్లాన్**

ఆచార్య రంగా నిస్వార్థ ప్రజాసేవకులు, గొప్ప దేశ భక్తులు. అరుదైన విశిష్ట నాయకత్వ లక్షణాలుగల వ్యక్తి, ఆయన వ్యక్తిత్వం నిజాయితీ, స్నేహ శీలం ఆయన కెందరినో విశ్వాస పాత్రులైన అనుచరులను సమకూర్చినవి.

**—బాబూ జగ్‌జీవన్‌రాం**

పెత్తనాన్ని రైతుల మీద మోపక దక్షిణాదిరాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని రైతువారీ పద్ధతిని దేశమంతటా అమలు జరపాలని సర్ థామస్ మన్రో బ్రిటిష్ ప్రభుత్వానికి సలహా యిచ్చారు. తక్కిన విషయాలెట్లా వున్నా రైతువారీ పద్ధతిని ప్రవేశ పెట్టినందుకు మనం విజయనగర రాజులకు ఋణపడి వున్నాం. అందువల్లనే ఈనాడు జాతీయ స్వాతంత్ర్యానికి తోడ్పడే స్వతంత్ర దృక్పథంగల, ఆర్థిక స్వాతంత్ర్యం కలిగిన కోట్లాదిమంది రైతుబిడ్డలు దక్షిణాదిన ఉన్నారు. తన పని ముగించిన తర్వాత విజయనగరం సామ్రాజ్యం పతనం కావటం నాకు సంతోష కారణమే. లేకుంటే వారి వారసులు తామరతంపరగా వృద్ధిచెంది దక్షిణ రాష్ట్రాలు గూడా జమీందార్ల గుంపుతో నిండిపోతే, గత 50 సంవత్సరాలుగా స్వాతంత్ర్యో ద్యమాన్ని నడపటంలో వింధ్యకు, దక్షిణ ప్రాంతం ఇంతగా సహాయపడేదిగాదు. జమీందార్లు లేకపోయినా ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలలో లక్షలాదిమంది రైతులు వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాలలో నలిగిపోతున్నారు. ఆ విషయం మనం గమనించక పోయినా వాస్తవం. వారు ఏదో ఒక ప్రాంతానికి, ఒక వర్గానికి పరిమితం అయి వున్నారనుకుంటే పొరపాటు. పట్టణాలలో, పల్లెలలో రైతు వేషం ముసుగులోగూడా వీరు దూరికూర్చున్నారు. వారు మన మధ్యలోనే వుండి మనని పీల్చి పిప్పిచేస్తున్నారు. ఉత్తరాదిన జమీందార్ల వలెనే, దక్షిణాదిన వీరే బ్రిటిష్ ప్రభుత్వానికి ఏజంట్లుగా పనిచేస్తున్నారు. స్వాతంత్ర్య సమరంలో ముందంజ వేయాలంటే వీరి ఆటలు కట్టించాలి. ఇక ఆంధ్రలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ జమీందార్లు వున్నారు. వారి ఆటలు ఏ క్షణంలో నయినా కట్టించవచ్చునని మనం భావించవచ్చు. సాధారణ ఎన్నికలలో ఏం జరిగిందని మీరు నన్ను ప్రశ్నించవచ్చు. కాని సామాన్యంగా ఈ జమీందారులను ఓడించడం తేలిక విషయం కాదు. వీరిని కూలద్రోసి వీరి సమాధులపై మనం జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని భావించటం సరికాదు. ఈ ఎన్నికల తరువాత ఎన్నో ఎన్నికలు జరుగుతవి. ప్రతి ఎన్నికలోనూ జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడ ప్రతిసారీ కాంగ్రెస్‌వారే గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగలమన్న నమ్మకంలేదు. వారే కాంగ్రెస్ పార్టీలో ప్రవేశించి నాయకత్వం చేపట్టి ప్రభుత్వపు పగ్గాలు చేతికి తీసుకోరని నమ్మకం ఏమిటి? జమీందారు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని చేతికి తెచ్చుకుంటే వడ్డీ వ్యాపారస్తులు, షావుకార్లూ మాత్రం కాంగ్రెస్‌లో చేరరని నమ్మకం ఏది? ప్రస్తుతం నిదానంగా అదే జరుగుతున్నది గూడా! వీరి ఆగడాలను మనం అరికట్టలేకపోతే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మనం వదిలించు కోగలమా! అసలు మూగ ప్రజలను మరింత మూగవారినిగాచేసి, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాన్ని హరించి సామ్రాజ్యాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలనే ఉద్దేశంతోనే బ్రిటిష్ ప్రభుత్వం జమీందారీ విధానాన్ని ప్రోత్సహించింది. ఆ ఉద్దేశంలోనే కారన్‌వాలిస్ ఒడంబడిక జరిగింది. 1958 తరువాత

విశ్వాసముంచడం. అది ఏమైనా శిస్తుచెల్లింపు నిరాకరణతో కళ్ళుమూసుకుని రాజకీయాల్లో మునిగిన పల్లెప్రజల్ని నట్టేట ముంచినట్లయింది. పెరిగిపోతున్న పన్నుల భారంతో తలమునకలవుతున్న గ్రామీణులకు ఇంతకన్నా రాజకీయాల్లో ప్రవేశింపచేయడానికి మంచిమార్గం లేదు.

కాంగ్రెస్ జండా కనబడితే వాలు దాని నీడకు చేరేవారు. ఎంతైనా త్యాగానికి సిద్ధపడేవారు. ఏవిధంగానైనాసరే పన్నుకట్టడం తప్పితే చాలనుకునేవారు. కాని జరిగిందేమిటి? ఉద్యమం ఒక తాలూకాకు మాత్రమే పరిమితమయింది. ఆ తాలూకాలో మనం విజయం సాధిస్తే దేశమంతటికీ స్వాతంత్ర్యాన్ని సాధించ గలిగేవారం. ఆ తాలూకాలో గూడా పూర్తిగా సఫలం కాలేదు. దానికి కారణం చౌరీచౌరాలో ఏవో హింసాత్మక సంఘటనలు జరగటం. ఆశ్చర్యమేముంది. ప్రజలంతా ఎవరిళ్లకు వారు వెళ్లారు. ఒకసారి ఆవేశం చల్లబడిపోయిం తర్వాత తిరిగి వారిలో ఆవేశాన్ని రగిలించడం ఎంతకష్టం! వారిలో కలిగిన నిరాశను తొలగించలేక పోయాం. ఈనాటికీ 1930-32 నాటికీ జాతీయోద్యమంలో వారు ప్రవేశించడానికి వెనుకాడుతున్నారు. 1930 దండి ఉప్పు సత్యాగ్రహంతో రైతులలో కొంత ఆశరేకెత్తి ఉత్తేజాన్ని కలిగించింది. కాని చివరికి జరిగిందేమిటి? పోరాటాన్ని ఆపుచేసిన వారిమీద నాకేమీ కోపం లేదు. కాని ఉద్యమం మీద నీళ్లుచల్లి 'గాంధీ-ఇర్విన్ ఒడంబడికకు దారితీయించి పన్నుల చెల్లింపుమీద ఒక్క పలుకులేకుండా ఏదో కొంత ఉప్పు స్వేచ్ఛగా తయారుచేయడంతో సరిపోయింది. 1930 ద్రవ్యోల్బణం ఇంకా గుర్తుంది. ధరలు పడిపోయాయి. వ్యవసాయదారులు ఋణభారంలో కూరుకుపోయారు. రైతులు సర్వనాశనమయ్యారు. ఒక రౌండు టేబుల్ సమావేశంతో, సముద్ర ప్రాంతాలలో ఎంతోకొంత భాగం స్వేచ్ఛగా తయారు చేసుకోవడంతో, ఫెడరల్ ప్రభుత్వం భారతదేశానికి వస్తుందన్న వాగ్దానంతో ప్రజల నిజమైన కష్టనిష్ఠురాలను ఆలోచించకుండా కళ్లుమూసుకోవడంతో ఈనాడు దేశప్రజలలో 75% రైతులు, వ్యవసాయ కూలీలు కాంగ్రెస్‌వంక కన్నెత్తి చూడడం లేదు. కొంతమంది మధ్యతరగతివారు, పట్టణాలలో అక్కడక్కడ కొన్ని పల్లెలలో మాత్రం బలపరుస్తున్నారు. మన నాయకులు ఎన్నోసార్లు చెప్పారు. కర్షకులు లేనిదే కాంగ్రెసేలేదని. నిజానికి కాంగ్రెస్ పార్టీ గ్రామీణులదే. లక్షలాది గ్రామీణులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నమాట వాస్తవమే. కాని వారికేమీ తెలియదు. స్వరాజ్యం గురించి అసలు తెలియదు. మనం ఎన్నో ఆకర్షనంతమైన నినాదాలు చేస్తే వాటికి ఆకర్షితులై వచ్చి వెనక్కిపోలేక మనతోనే కలిసి వున్నారు. ఆ నినాదాలేవీ వారి ఆర్థిక విధానాన్ని మెరుగుపరచేవిగా లేవు.

ఆర్థిక విధాన మొక్కటే రాజకీయానికి వెన్నెముక వంటిది కాదని మీరనవచ్చు. నిజమే. కాని ఆర్థిక ప్రయోజనాలు లేక్కుండా రాజకీయ విధానాలు, రాజకీయ జీవితం మనుగడ సాగించలేవు. లక్నో కాంగ్రెస్ వరకూ అసలు కాంగ్రెస్‌కు

యదాతథంగా పొందలేదు. ప్రజాసంపర్కాన్ని గురించి మాట్లాడవచ్చు. ఆర్గనైజింగ్ సెక్రటరీలను గురించి మాట్లాడవచ్చు. ప్రతి గ్రామానికి ఈ సెక్రటరీలు తిరగవచ్చు. కాంగ్రెస్ పార్టీలో సభ్యులుగా చేర్చిన రైతుల జాబితా చూపించవచ్చు. కాని స్వచ్ఛందంగా, సేవానిరతితో రైతులు కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొనేటట్లు చేయలేరు. మనమంతా బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఓడించాలని చూస్తున్నాము. అహింసలో సాధించాలని చూస్తున్నాం. ఏవిధంగా ఓడిస్తాము? ఒకే ఒక ఆయుధమున్నది. అది సాధారణ సత్యాగ్రహం. అది మనకు కొత్తేమీగాదు. మనం విజయం సాధించకపోయినా 1920-21-22లో సహాయ నిరాకరణోద్యమం నడిపాము. కాని దారి అదే. మనం ఏరోజునైనా ప్రభుత్వంతో సహాయ నిరాకరణ చేయవలసిందే. దేశవ్యాప్తంగా సత్యాగ్రహం నడపవలసిందే. కాని దీని వెనుక ప్రజాబలం అవసరం. రైతులు, కూలీలు మద్దతు యివ్వాలి. అతని త్యాగానికి ప్రతిఫలంగా మనం ఏమిచ్చేదీ తెలుపకుండా గ్రామీణులు వారి కుటుంబాలు సర్వాన్ని త్యాగంచేసి, ప్రాణాలను పణంగాపెట్టి, రంగంలో దూకుతారా? కూడు, గుడ్డ, కొంప మొదలైన నిత్యజీవితావసరాలను గూడా వదులుకొనేటంత సర్వసంగ పరిత్యాగులం కాదు మనం, ఎంత త్యాగాన్ని గురించి మాట్లాడినా! స్వరాజ్యాన్ని సాధించాలంటే ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చూపాలి. అటువంటి రాజకీయ కార్యక్రమం మన దగ్గరలేదు.

## జమీందార్లను గెంటాలి

రైతుల, రైతుకూలీల మధ్యతరగతి ఉద్యమంగా మారితేగాని కాంగ్రెస్ ప్రజా ఉద్యమం కాజాలదు. జమీందార్లనీ షావుకార్లనీ బయటికి గెంటాలి. వారు కాంగ్రెస్ పార్టీలో స్థానం సంపాదించడమేగాక రైతులను, కూలీలను బయటికి నడపటం కూడా చేయగలుగుతున్నారు. ఈ పద్ధతి పోవాలి. వారు బయటికి నడపక ఈ విధంగానే సాగించుకుంటే మేము గూడా పునరాలోచనచేసి బయటికిపోయి, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేరే పార్టీ పెట్టుకోవలసి రావచ్చు. మహాత్మాగాంధీ డొమినియన్ ప్రతిపత్తిలో సరిపెట్టుకుంటూ నంటున్నారు. దాని కారణం, ఆయన షావుకార్ల కుటుంబంలోనించి వచ్చాడు. ఆయన ఏమిమాట్లాడేదీ, ఎటువంటి వారితో సంబంధ బాంధవ్యాలు పెట్టుకోవలసి వున్నదీ పూర్తిగా తెలుసు. ఆయనకు ప్రస్తుత రూపంలో కాంగ్రెస్‌పార్టీ డొమినియన్ ప్రతిపత్తికన్నా సాధించగల్గిందిలేదని తెలుసు. 1935 వరకూ కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నాయకుడైన గాంధీజీ ఈవిధంగా ఆలోచిస్తే ఇక సంపూర్ణ స్వాతంత్ర్యం మనకు లభించేదెప్పుడు? కాని మనం అంతకాలం ఆగలేము. ఇంకో మార్గం వెతుక్కోవాలి, అందువల్ల కమలాదేవి మొదలైన వాళ్ళు కొంతమంది నాలుగుసంవత్సరాల నించీ కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ, తదితర వర్గాల ద్వారా కాంగ్రెస్ పార్టీలో మౌలికమైన మార్పులు తీసుకు రావాలని ప్రయత్నిస్తూ, రోజురోజుకూ బలం పుంజుకుంటున్నా ఆలస్యం జరుగుతున్నది.

ఆయుధం. ఒకే ఆయుధంతో మనం విజయం పొందలేక పోయాం. రెండో ఆయుధం గూడా ఉపయోగించాలి. అందుకుగాను ప్రజలలోకి చొచ్చుకుపోయి, వర్గచైతన్యాన్ని ఉత్తేజపరచి సంఘటితపరచి వర్గశత్రువులపై పోరాటానికి సమాయత్తం చేయాలి. బ్రిటిష్ ప్రభుత్వం వారికి వర్గశత్రువే. నీలగిరులు మనకు దూరంకాదు. అందులో యూరపియన్లు కాఫీతోటలు పెంచుతున్నారు. అస్సాం, బెంగాల్, బీహారులలో కొంతప్రాంతం ఇంతే. భారతదేశంలో ఆరో సారవంతమైన భాగం వారి చేతుల్లోకి పోయి కొల్లగొట్టబడటానికి సిద్ధంగా వున్నది. అది బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి మచ్చుతునక. వారికి తోడునీడ మన జమీందారులూ, పెట్టుబడిదారులూనూ, వారిని ఎదుర్కోవాలిగాని పారిపోకూడదు. ఇండో-బ్రిటిష్ చట్టాన్ని, లీస్-మోడీ ఒక్కట్టునీ గమనించకుండా మనం కళ్లుమూసుకోగూడదు, మోడీ మన భారతీయ పెట్టుబడిదారుడే. అసెంబ్లీలోకి దొడ్డిదారిని ప్రవేశించాడు.

## శిస్తు రద్దుకు పోరాటమే

మన రైతులనూ, కూలీలను కొల్లగొట్టి బ్రిటిష్ గవర్నమెంటుతో చేతులు కలుపుతున్న అదృశ్య శత్రువులను నిర్లక్ష్యం చేస్తూ ఒక వేపు మనం అహింస అంటూ వారి హింసాత్మక చర్యలను ఉపేక్షిస్తున్నాం. వీరికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలి. జమీందార్లతోనూ, నల్ల, తెల్ల పసుపు పెట్టుబడిదారులతో మరోవేపూ పోరాటం సాగించి వర్గచైతన్యాన్ని పెంపొందించాలి. అందుకే కార్మికులూ, కర్షకులూ కనీస కోర్కెల పత్రాన్ని తయారుచేస్తున్నారు. వారి కోరికలను తీర్చడానికి ఆందోళన అవసరంలేదని కాంగ్రెసు పార్టీవారు అంటున్నారు. కాని ఆందోళన చేయనిదే వారికి కనీస కోరికలను సాధించడం సాధ్యంకాదు. ఉదాహరణకు మీ రాష్ట్రంలో భూమి శిస్తు విషయం తీసుకోండి. మీరు కోరేది రీసెటిల్మెంటు ఉత్తర్వులు రద్దుచేయడం మాత్రమే కాదు. భూమి శిస్తులో హెచ్చుమొత్తం తగ్గింపు కోరుతున్నారు. ఆంధ్రలో చేసినవిధంగా చేస్తే మెట్టకు ఎకరాకు అర్ధరూపాయి, మాగాణికి ఒక రూపాయి శిస్తు వస్తుంది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం మనుగడ సాగించేదెలా? కాంగ్రెస్‌వారు జీతాలు రు.500/-కు తగ్గిస్తామంటారు. అంతమాత్రాన చాలదు, ఇది రైతుల, కూలీల కనీస కోరిక. దీన్ని అమలు పరచాలి. కరాచీ డిమాండు మాడండి. లాభసాటి గాని కమతాలకు శిస్తు పూర్తిగా రద్దుచేయాలి. ఇది ఇంతకన్నా కష్టం. దానికి ఇంకో ప్రభుత్వం కావాలి. వ్యావసాయక కార్యక్రమానికి అనుగుణంగా మారిటోరియం ప్రకటించాలి. అప్పుల పరిమితిని తగ్గించి 1829 నాటి ధరలకు రావాలి. అదేసాధ్యం కావచ్చు. కాని దానికి 50 శాతం అప్పుభారం తగ్గించాలి. అదీ సాధ్యం కావచ్చు. కాని వడ్డీ వ్యాపారులంతా కాంగ్రెస్‌కు ఎదురు తిరుగుతారు. ఇదివరకు అంతేచేశారు. ఈ పరిస్థితులలో కనీసపు కోర్కెలు తీర్చేదెలా? మీ డిమాండ్ల పరిమితిని పెంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి అసాధ్యం చేస్తున్నారు. మన రైతుల సంతృప్తికి ఈ కనీస కోర్కెలను అమలుపరచి తీరాలి. వారి బీదరికం అటువంటిది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా

మీరట్‌లో కిసాన్ వ్యవస్థ ప్రతినిధులు కలిసినప్పుడు తగునిర్ణయానికి రాలేని తరుణంలో శ్రీమతి కమలాదేవి చాతుర్యం వల్ల అఖిలభారత కిసాన్ ఉద్యమం విషయంలో ఒక నిర్ణయానికి రాగలిగాము. దాని ఫలితమే ఆలిండియా కిసాన్ వ్యవస్థలోనూ, అప్పటినుండి ఆమె ఈ వ్యవస్థలలో ఎంతో చురుకుగా పాల్గొన్నారు. మీ రాష్ట్రానికి చెందిన ఆమె సూచనల ననుసరించి అట్టి వ్యవస్థను ప్రారంభించి మిగతా దేశానికి మీ నాయకురాలిగా గొప్పదనాన్ని నిరూపించి మీరంతా ఆమెకు అండదండల నందించినట్లు ప్రకటించాలి. ఈ ఉద్యమాన్ని నడపటానికి మీ సహకారాన్ని కోరుతున్నాను.

భజనల ద్వారా, మానిఫెస్టో చదివి వినిపించడం ద్వారా గ్రామీణులకు విషయాలను సాకల్యంగా తెలియపర్చవచ్చు. వారితో చర్చలు జరపవచ్చు. వారి అప్పులను గురించి, సాధకబాధకాలను గురించి, నిర్లక్ష్యం చేయటం గురించి, భూమి శిస్తువిధింపు గురించి చర్చించవచ్చు. ఆ విధంగా గ్రామాలలో వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు.

శని, ఆది వారాలలో విద్యార్థులు గ్రామాలకు వెళ్లి వార్తాపత్రికలు చదివి వినిపించి కిసాన్ ఉద్యమం గురించి వివరించవచ్చు. తద్వారా వారికి రాజకీయ పరిజ్ఞానాన్ని కలుగచేయవచ్చు, వారికి చదువుపై ఆసక్తిని పెంచవచ్చు.

• ఫ్రంట్‌ను గురించి సభలో ఎవరో ప్రశ్నిస్తే రంగాజీ "ఫ్రంటులేవీ లేవు. ఒక్క కాంగ్రెస్ ఫ్రంట్ మాత్రమే వున్న దన్నారు. దాని వెనుకనే రైతులు, కూలీలు వున్నారన్నారు. కిసాన్ సంస్థ కాంగ్రెస్‌కు వ్యతిరేకమేమీ కాదన్నారు. కాని వారి మద్దతు గూడా లేకపోతే బొబ్బిలి, పిఠాపురం, వెంకటగిరి రాజ్యాలను ఓడించడం సాధ్యపడేది కాదన్నారు.


• వర్గం చైతన్యం గ్రామీణులలో రానిదే వారు కాంగ్రెస్‌లో చేరటం మంచిది కాదన్నారు. కాంగ్రెస్‌కూ, కిసాన్ వ్యవస్థకూ భేదాభిప్రాయం లేదన్నారు."

గాంధేయ ధోరణిలో స్వాతంత్ర్య సముపార్జనకు శ్రీ రంగా ఎంతగానో శ్రమించారు. అయితే దేశ స్వాతంత్ర్యం మాత్రమే చాలదని ఆయన గుర్తుచేశారు. నిజమైన 'దాస్యవిమోచన' అంటే అసమానతలనుండి, దారిద్ర్యం నుండి స్వాతంత్ర్యం పొందడమేనని ఆయన ప్రకటించారు.

**– శ్రీ ఫెన్నర్ బ్రాక్ వే (ఇంగ్లండ్)**

మన గొప్ప జాతీయ నాయకులలో ఆచార్య రంగా ఒకరు. ఆయనంటే నాకెంతో భక్తి, గౌరవాలు.

– శ్రీ కె.హనుమంతయ్య



ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న ఆచార్య రంగాజీ



విజయవాడ సర్వోత్తమ భవనంలో సి.ఎల్.ఎస్.సి.
విద్యార్థుల సభలో ప్రసంగిస్తున్న ఆచార్య రంగా.
ప్రక్కన రాష్ట్ర గ్రంథాలయ సంఘం ప్రధాన
కార్యదర్శి శ్రీ వెల్లంకి చంద్రపాల్

దాదాభాయ్ నౌరోజీ అధ్యక్షతన కలకత్తాలో కాంగ్రెస్ సమావేశమై భారతజాతి పరమాశయం స్వరాజ్య సాధనే అని ఉద్ఘాటించిన తర్వాత ఈలోగా రెండు ప్రపంచ మహాసంగ్రామాలవల్లా, మహాత్మాజీ నాయకత్వంలో నాలుగు సత్యాగ్రహోద్యమాల్లో పాల్గొనడంవల్లా ఈ దేశం ఎంతటి కష్టనష్టాలు భరించి, ఎంతమంది యోధానయోధులను స్వాతంత్ర్య సమరంలో త్యాగం చేసి, నలభై దీర్ఘ నిష్ఠుర సంవత్సరాలు గడిపి ఈనాటి కీమాత్రం స్వాతంత్ర్యాన్ని పొందగలిగిందో ఈ విముక్తి దినాన్ని చేరుకోగలిగిందో ఊహిస్తే మనోవేదన కూడా కలుగుతుంది.

## సత్యాగ్రహ సాధన ఉత్కృష్టత

ఈ విముక్తి దినాన్ని సమీపించడంకోసం భారతమాతను వికృతాకారిణిగా చేసి దారుణమైన అవయవ విచ్ఛేదానికి కూడా అంగీకరించవలసి వచ్చినందుకు మనలో చాలామంది తీవ్రంగా బాధపడుతున్న విషయం నాకు తెలుసు. అయినప్పటికీ మన మాదిరి దీర్ఘకాలికోద్యమంతో ప్రపంచంలో మరే దేశమూ స్వాతంత్ర్యాన్ని పొందలేదనీ, అవి తమ స్వాతంత్ర్యం పొందడానికి లక్షలకొలది ప్రజలను నిరంతర రక్తప్రవాహాలనూ ధారపోశాయనీ తెలుసుకుంటే, ఏ సామ్రాజ్యశక్తి ఈ దేశాన్ని ఇన్నాళ్లు బంధించి ఉంచిందో అదే దీనిని విముక్తి చెయ్యడానికి సంతోషిస్తూ పురోభివృద్ధికి ప్రోత్సహించేటట్లు చేసిన మహాత్మాగాంధీ ప్రసాదించిన నిరుపమాన సత్యాగ్రహ సాధనానికి ఈ జాతి తన కృతజ్ఞత తప్పకుండా తెలుపుకుంటుంది. స్వాతంత్ర్య సంపాదనకోసం నిరంతర రక్తపాతంతో ఎడతెరపి లేకుండా ఒక్క శతాబ్దంపాటు తీవ్ర ప్రతిఘటనోద్యమాలు సలిపినప్పటికీ ఐర్లాండువంటి అత్యల్ప దేశమే తుదకు విభజన కంగీకరించవలసి వచ్చిందన్న విషయం మనం మరచిపోవద్దు. అమెరికా కూడా బ్రిటిషువారితో తీవ్ర యుద్ధం జరిపి తనకు కాకుండా కెనడాను వదులుకున్న తర్వాతే స్వతంత్రసిద్ధి పొందగలిగింది. అందుచేత భారతదేశం నుండి పాకిస్తాన్ విడిపోవడం నిజంగా ఎంత బాధాకరమైనప్పటికీ సాధ్యమైనంత త్వరలో ఈ విముక్తి దినం సమీపించడానికి ఆ త్యాగం చెయ్యక తప్పిందికాదు. స్వక్షేమానికే భంగకారకమైన ఇటువంటి త్యాగం చెయ్యవలసి వచ్చినందుకు మనం సంతోషించలేము. కాని మనకు విముక్తి కలుగుతున్న రోజునే పాకిస్తాన్‌లో మన సోదరులకు కూడా విముక్తి కలుగుతోంది. డొమినియన్లుగా దేశం విభక్తమైనప్పటికీ, అవి రెండూ కూడా బ్రిటిషు సామ్రాజ్య ముష్టిబంధం నుండి విముక్తి పొందుతున్నాయి. దీనివల్లనే మనం పొందిన బాధావిజయాలు రెండూ నిరుపమానమని ఋజువవుతున్నది.

ఏదో ఒక విధంగా స్వాతంత్ర్యం పొందగలిగాం కదా అని సమాశ్వాసం పొందవలసిన రోజుకాదు ఆగస్టు 15. భిన్నమతవర్గాలకు చెందిన సమైక్యభారత కుటుంబానికి ఈదేశం ఏకమాత కాలేదే అని విచారించవలసిన రోజు కూడా కాదు. ఇది నిజంగా మనకేకాదు, ప్రపంచంలో అనేక దేశాలకు ఆశాభావాన్నీ, నూతన

కాగలదు. ముఖ్యంగా మన భారత జనసామాన్యం తమ తలలపైనుండి గురుతర రాజకీయ దాస్యభారం తొలగిపోయినందుకు ఈ విముక్తి దినాన్ని హర్షంతో ఆరాధిస్తుంది. మనదేశంలో హరిజనులు, నిమ్నజాతీయులు, కొండజాతులవారు, కార్మికులు, రైతులు సర్వపీడిత ప్రజలు కూడా తమ్ము బంధించిన ఆర్థిక-సాంఘిక పాశాలను తెగతెంచుకోవాలని ఎన్నిసార్లో ప్రయత్నించారు. కాని వీటన్నింటినీ మించిన బ్రిటీష్ సామ్రాజ్యపాశం వారిని కదలనివ్వలేదు. అందుకోసం ముందు దాని పని పట్టించవలసి వచ్చింది. ఆ సామ్రాజ్య పాశముతో దేశంలో పాతుకుపోయిన ఆర్థిక, సాంఘిక రాజకీయ సమస్యల కన్నింటికీ సంబంధం ఉండడంవల్ల సాంఘిక విప్లవము ఆరంభించడానికిగాని, పాక్షిక క్షేమప్రాబల్యాలను నిర్మూలం చేసి అభ్యుదయ మార్గంలో పురోగమించడానికి గాని అకాశమే లేకపోయింది. కాని యిప్పుడు బ్రిటీషు సామ్రాజ్యపాశం తుత్తునియలు కావడంతో ఉపపాశాలైన సంస్థాన సార్వభౌమాధి పత్యం, శాశ్వత భూస్వామ్యవిధానం, మత విషయాల్లో మేము జోక్యం కలిగించుకోమని ప్రభుత్వపక్షాన విక్టోరియా రాణి చేసిన ప్రకటనా మొదలైనవన్నీ కూడా అదృశ్యమైపోతాయి. ఈవిధంగా చూస్తే అజ్ఞాతవాసదీక్ష ముగిసిన తర్వాత దాస్యవిముక్తి పొందిన పాండవులకు విజయదశమి ఎటువంటిదో ఆగస్టు 15 మనకు కూడా అటువంటి పర్వదినం. 1917లో మహాత్మాగాంధీ నిర్మాణ కార్యక్రమం సూచించిననాటినుంచి స్వాతంత్ర్యోద్యమంతోపాటు సాగుతున్న సంఘ సంస్కారోద్యమం ఆగస్టు 15న నూతనోజ్జీవంతో పునః ప్రారంభమవుతుంది. గత ముప్పయి ఏళ్లలోనూ సాంఘిక విప్లవానికి ప్రాధాన్యం ఇవ్వలేకపోయాము. ఆ రోజుల్లో జాతీయస్వాతంత్ర్యోద్యమమే ప్రాధాన్యం వహించింది. ఆగస్టు 15 నుంచి భారతీయ విప్లవ జీవితములో సంఘ సంస్కారోద్యమమే ప్రాముఖ్యం వహిస్తుంది. అందుచేత పీడిత భారత ప్రజాసామాన్యం ఆ రోజున సాంఘికోద్యమం ప్రారంభమైందనీ, తాము సాంఘికంగా ఆర్థికంగా, స్వాతంత్ర్యాన్ని అధికారాన్నీ పొందేందుకు నిజమైన ప్రయత్నం ఆనాడే ప్రారంభమయిందనీ ఊహించి, ఆ రోజును కలకాలం పండుగగా ఆరాధిస్తారు.

## భవిష్యత్కర్తవ్యం

ఆ రోజున 40 కోట్ల భారత ప్రజలు ప్రపంచశాంతి అభ్యుదయాలకు తాము బద్ధకంకణులమై వున్నామనీ, తమ దేశములో పంచాయతీరాజ్యం (కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యం) స్థాపించడంద్వారా తమ్ముతాము ఉద్ధరించుకోబోతున్నామని ప్రపంచానికంతకూ ఉచ్చైస్స్వరంతో ప్రకటిస్తారు. ప్రపంచశాంతి సౌఖ్యాలు సాధించడానికి ఏకైకమార్గమని వారి ఈ ఆదర్శం 1942లోనే ప్రప్రథమంగా రూపుకట్టింది. ఆగస్టు విప్లవంలో విజృంభించింది. 1945లో మహాత్మాగాంధీ ఆశీర్వాదంతో సముచిత నామకరణం పొందింది. 1946 మీరట్ కాంగ్రెస్ తీర్మానంలో సుస్థిరాదర్శమయింది. ప్రపంచంలో మానవాభ్యుదయానికి సూచితమవుతున్న అనేకాభిప్రాయాలలో ఇది

రాష్ట్రంలో అధికారంలో నిమిత్తం లేకుండా తనకు దీటైన నాయకుడు మరొకడు లేడనిపించుకున్నారు. ఆయనకోసం ఆత్మహత్యకైన సిద్ధపడేవారు కొందరైనా వుంటారు! ఆయనకున్నంత మంది భక్తులు మరొక నాయకునికి లేరు!

ఆచార్య రంగాకు నమ్మిన ఒక ఆత్మవిశ్వాసం వుంది. ఇది నేడు ఎందరిలో వుంది? ప్రజాభ్యుదయానికి తన నిర్మాణపు పునాదులను, శాఖలను జనాలు మరచిపోని విధంగా పటిష్టంచేశారు. ఆయా సంస్థలకు సంబంధించిన విషయాల్లో యీ వ్యక్తిత్వమే ఆయనకు కీర్తి. అధికార రాజకీయాలకు నేడు అవసరమైన 'అవినీతి' గాని, 'కుట్ర'గాని ఆయనకు తెలియవు. అందుకే పదవులకు దూరంగా వుండిపోయారు.

గ్రామీణ రంగంలోని సమస్యల్ని మధించి ఆకళింపు చేసుకున్న గ్రామీణ వ్యక్తి శ్రీ రంగాజీ. బ్రిటిష్ పాలన పోయిన తరువాత 'కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య' నిర్మాణం జరగాలని ప్రథమంగా ప్రతిపాదించింది శ్రీ రంగాయే. ఇది ఆయన ప్రతిభకు తార్కాణం. స్వయంపోషక వృత్తులకు రక్షణ కావాలన్న సిద్ధాంతాన్ని లేవదీసిన మేధావి. గ్రామీణ ఆర్థికత, స్వేచ్ఛ చెడకుండా మనగలగాలని పట్టుబట్టారు. అది సంఘానికి ఆయన పెట్టిన భిక్ష. ఇచ్చిన దానం. ప్రభుత్వ, ప్రయివేటు రంగాలతోపాటు ఆర్థికరంగంలో స్వయం వృత్తుల పాత్ర కీలకమైనదిగా వుండాలన్నది రంగాజీ వాదన.

సిద్ధాంత ఘర్షణలోనే ఆయన రాజకీయాల్లో ప్రవేశించారు. గ్రామీణ ప్రజలలో చైతన్యాన్ని కలిగించిన ప్రథముడుగా కీర్తినందారు. బ్రిటిష్ వారితోను, జస్టిస్ పార్టీతోను, జమీందార్లతోను ఆయన జరిపిన పోరాటం చిరస్మరణీయం. వివిధ దృక్పథాలలో రంగాజీ సిద్ధాంతాల్ని లేవదీసిన మేధావి. ఆంధ్రలో వేలాదిగ్రామాలు సందర్శించిన కీర్తి యీ రాష్ట్రంలో రంగాజీకి మాత్రమే దక్కుతుంది. నిర్మాణ కర్తగా, స్వతంత్ర్య భావుకుడుగా, అసాదృశ్యమైన ఆందోళనకారుడుగా గాంధీజీచే కీర్తించబడ్డారు.

## బాల్యం

ఆచార్య రంగాజీ 1900వ సంవత్సరం నవంబరు 7వ తేదీన నిడుబ్రోలులో జన్మించారు. రంగాజీ మాతృమూర్తి శ్రీమతి అచ్చమాంబ, ముత్తాత తప్ప అటుకన్నవారు, ఇటు అత్తంటివారి తరపున కుటుంబంలో అంతా విద్యలేనివారే. అందుచే తన కుమారుడైన రంగాజీని తన ముత్తాత వంటి విద్యావంతుని చేయాలని ఆరాటపడేవారు శ్రీమతి అచ్చమాంబ. కాని కొడుకు విద్యాధిక్యతను చూడకుండానే 1910లో ఆమె పరమపదించారు. తన ముగ్గురు కుమారులను విద్యావంతులను చేయమని తన అక్క మంగమ్మగారి చేత ఒప్పించుకుని కన్ను మూశారు. పెదతల్లి మంగమ్మగారు రంగాజీకి వ్యవసాయ గురువు. ప్రకృతియందు రంగాజీకి ఎక్కువ మక్కువకు శ్రీమతి మంగమ్మగారే స్ఫూర్తి. తల్లి అచ్చమాంబ కోరిక తీర్చాలన్న పట్టుదలతో రంగాజీ తాను చదువుపట్ల శ్రద్ధ చేయడమేగాక, తన తమ్ములు శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ వెంకటప్పయ్యలను కూడ వెంట బెట్టుకుని బడికి వెళ్లేవారు. మా అమ్మ బ్రతికి వుంటే యీ దృశ్యం చూస్తూ ఎంతగా మురిసిపోతూ వుండేదో! అని రంగాజీ కళ్ల నీళ్లు పెట్టుకునేవారు. 1910లోనే రంగాజీకి గ్రంథాలయాల పట్ల ఆసక్తి కలిగింది. తన మేనమామ శ్రీ రామస్వామి నిడుబ్రోలులో స్థాపించిన గ్రంథాలయానికి వెళ్లి పుస్తక భాండాగారిగా వున్న శ్రీ ఆంజనేయులుగారిని అడిగి 'రాణీ సంయుక్త' నవల తీసుకుని పూర్తిగా చదివిన తర్వాత, ఆ గ్రంథాలయంలోని గ్రంథాలన్నింటిని చదవటం మాని మేనమామ రామస్వామిగారితోపాటు, భాండాగారి ఆంజనేయులుగారు కూడ ఆశ్చర్యపోయారు. 1913లో బాపట్లలో జరిగిన ఆంధ్రోద్యమ ప్రథమ సమావేశం వివరాలను గురువు ఆంజనేయులుగారు చెప్పగా, ఆ స్ఫూర్తితో స్వాతంత్ర్యోద్యమం పట్ల రంగాజీకి ఆసక్తి

ఆనాటితో వారందరూ పూర్వం జాతీయోద్యమ శకంలో తామవలంబించిన నినాదాలనన్నింటినీ మానివెయ్యాలి. అల్లా అయితే బాగుండేది, ఇల్లా అయితే బాగుండేది అని వాదించుకొంటూ వారు తమ అమూల్యకాలాన్ని వృధా చెయ్యకూడదు. గాంధీ సత్యాగ్రహోద్యమ మహానాయకుల సహాయంతో మనమంతా పురోగమించాలి. ఆగస్టు 15 మనకి నూతన మార్గాన్ని చూపిస్తోంది. ఆ మార్గమే సాంఘికాభ్యుదయానికీ, స్వాతంత్ర్యానికీ దారి. అదే ప్రజాసామాన్యం పురోగమించవలసిన మార్గము. అది ఆ ప్రజల కోసమే ఉద్దేశింపబడింది. ఆ మార్గం కేవలం ఆదర్శాలతోనేకాక యుగయుగాలుగా మానవలోకం సాధించని మహోన్నతాభ్యుదయ విజయరత్నాలతో ఖచితమవుతుంది.

## బాపూజీకి కృతజ్ఞతాంజలి

భారతదేశానికంతటికూ బాపూజీ అయి, ప్రజా సందోహానికి అగ్రగామియై ఈ పర్వదినం సమీపించడానికి కారకుడైన మహాత్మాగాంధీకి సౌఖ్యసంతోష మహాశాభవాలతో తొణికసలాడుతున్న హృదయాలతో మనమందరమూ కృతజ్ఞతాంజలు లర్పిద్దాము. ఈ సుదీర్ఘ సమరపథంలో అనేక యోధులు పడిపోయారు. ప్రియభారత జనయిత్రి పుత్రపుత్రీరత్నా లెన్నో ఈ స్వాతంత్ర్య పథంలో ఆత్మార్పణ చేశాయి. ఆయా యోధులు చేసిన త్యాగాలు చూచి కోట్లకొలది ప్రజలు చైతన్యం పొంది మహాద్భుత త్యాగాలు చేశారు. సుప్తభారత ప్రజానీకానికి మహాత్ముడు చైతన్యం ప్రసాదించి అర్జునుని మించిన ధైర్యవంతులనూ, కృష్ణుని మించిన రాజనీతిజ్ఞులనూ తయారుచేశాడు. ఆయన ఒక్క నిమిషమైనా తడబడలేదు. దేశానికొక్క నిమిషం కూడా విరామం ఇవ్వలేదు. ఆయన ప్రాయోపవేశం చేసి బాధపడ్డాడు. మనకు ఎన్నో బోధించాడు. అవసరమైతే లాలించాడు. మనకు ఉద్రేకం కలిగించి ముందుకు నడిపించాడు. చెయ్యవలసినవన్నీ చేసి మన జాతిని ఈనాటి మహత్తరస్థితికి తీసుకువచ్చాడు. నిజంగా ఆయన మనకు బాపూజీయే! ఆయన ఇప్పటికీ మనమధ్యనుండి సాంఘిక విప్లవంలో మనకు నాయకత్వం వహించి మార్గదర్శకుడై ఉండడానికి సిద్ధంగా ఉండడమే మనం సాధించిన మహత్తర విజయం. జాతీయ సాంఘిక విప్లవోద్యమ పితామహుడైన ఆ మహాత్మునికి 40 కోట్ల ప్రజానీకంగల ఈ జాతి యావత్తూ ఈ సమయంలో తన హృదయపూర్వక ప్రణామాలు అందిస్తుంది. మహాత్మునికి మనమర్పించే జాతీయాభివందనంలో ప్రపంచంలో అస్వతంత్రులైన ప్రజలందరూ మనతో కలుస్తారని మనం విశ్వసిస్తున్నాము. ఒక మహాజాతి తన మహానాయకునికి ఏకగ్రీవంగా అంజలించిన సుసమయానికి చిహ్నంగా ఆగస్టు 15 చిరస్మరణీయం కాగలదు.

ఆగస్టు 15ను మనం మన స్వతంత్ర ప్రజానీక పర్వంగానూ, స్వతంత్ర భారతపర్వంగానూ, వలసదేశ ప్రజల చరిత్రలో వినూతన శకారంభ దినంగానూ ఆరాధిద్దాము.

స్వాతంత్ర్య భావాలుగల ఆంగ్లదిన పత్రికలు మమ్ము ఆకాశానికెత్తి మా చర్యలను హర్షించారు. నాగపూర్ జండా సత్యాగ్రహంతో పోల్చారు. తక్కిన పత్రికలు పాత కాంగ్రెస్‌వాదులు దీన్ని ఏవిధంగా భావిస్తారని ఊహాగానాలు చేశారు.

కేంద్ర విధానసభ సభ్యులమై కూడా నాగపూర్ జెండా సత్యాగ్రహ పంథాలో ఎంతో ప్రతిష్ఠాకరమైన కేంద్ర విధానసభ భవనంమీద ఈ సాహసం చేయటానికి ఎంతో ఆనందించాము. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వావుదెబ్బ రుచి చూపించాము.

దీనికి బ్రిటిష్ ప్రభుత్వం ఏవిధంగా ప్రతిస్పందించనున్నదనే ఆలోచన కలిగింది. దేనికైనా సిద్ధపడి ఉన్నవారం మేము. దానికితోడు స్పీకరు అనుమతి లేకుండా మా పార్లమెంటు భవనంమీద మీ యూనియన్‌జాక్ ఎగురవేసే అధికారం మీకెవరిచ్చారని ప్రభుత్వాన్ని సవాలు చేశాము. దీనికి బాధ్యులైన అధికారులమీద చర్య తీసుకోవాలని డిమాండ్ చేశాము.

స్వర్గీయ భూలాభాయ్ దేశాయి, కాంగ్రెస్ హైకమాండ్ అనుమతి లేకుండా యిటువంటి పనులు చేయట మేమిటని మమ్ము మందలించారు. దానికి మాలో కొందరు భయపడ్డారు. ప్రభుత్వాన్ని ఎదిరించటం తెలిసేగాని మా నాయకులను ఎదిరించాలంటే భయం. మా క్రమశిక్షణ అటువంటిది.

అహింసాయుత పద్ధతుల ద్వారా సాధిస్తామని చెప్పేమీరు, మీ సహచరుల ఈ చర్యకు ఏమి సమాధానమిస్తారని వైస్రాయి గాంధీజీని ప్రశ్నించారు. బాపూజీకి యిది సరైన పద్ధతి కాదేమో ననిపించింది. అందువల్ల మేము చేసిన పనికి బ్రిటిష్ దృక్పథంతో కాకుండా మన అహింసాయుత దృక్పథంతో సమాధానం చెప్పమని ఆదేశించారు. మిత్రులిద్దరూ దేశభక్తిపూరితమైన మా చర్య సమర్థనీయమని జవాబిస్తూ ఈ విషయంలో నా సమాధానాన్ని కోరమని గాంధీజీకి తెలిపారు. నేను యిచ్చిన సమాధానానికి నా చర్యకు వారు కట్టుబడి ఉంటామన్నారు.

ఉభయుల అంగీకారం ద్వారా యూనియన్ జాక్ తొలగించే అవకాశం ఉన్నప్పుడు, శాంతియుత పద్ధతుల ద్వారా అధికారం హస్తగతం చేసుకునే అవకాశం ఉన్న సమయంలో మీ చర్యకు సంజాయిషీ ఏమిటని గాంధీజీ నన్ను ప్రశ్నించారు. భారత ప్రజల సహాయ నిరాకరణ పూర్తిగా దౌర్జన్యంతో బ్రిటిష్‌వారు మన మీద పెత్తనాన్ని పొందగలిగారన్న మీ వాదన మీద ఆధారపడి ఉన్నదన్నాను. అందువల్ల ప్రభుత్వం, పార్లమెంటు గూడా మన అంగీకారాన్ని అనుసరించి నడవాలని, అందువల్ల బ్రిటిష్ అధికారాన్ని ఎదిరించడం ద్వారానే యిది సాధ్యమని జవాబిచ్చాను. ఈ పంథా అనుసరించడంకోసమే మేము విధానసభకు ఎన్నుకోబడ్డామని జవాబిచ్చాను.

అయితే వైస్రాయి అనుమతి పొందకుండానే కాంగ్రెసు మంత్రి వర్గాలు యూనియన్ జాక్‌ను తొలగించవచ్చునా? అని సందేహించారు. మేము జాతీయ జెండాను గూడా ఆవిష్కరించాము గదా! అని సమాధాన మిచ్చాను. ముస్లింలీగు

# స్వయం ఉపాధి రంగానికి ప్రాధాన్యం

## (19-12-85న ప్రసంగం)

**-లోక్‌సభలో ఆచార్య రంగాజీ**

ఈ పంచవర్ష ప్రణాళికను మన ప్రధాని సభకు సమర్పించిన తీరును నేను ప్రశంసిస్తున్నాను. నేను ఆయనతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కాని అంతటితో చాలదు. ప్రణాళికలలో యింకా ఎన్నో విషయాలు పరిగణింపబడాలి. ప్లానింగ్ చేసేవారు, కేంద్ర ప్రభుత్వం, తరువాత రాష్ట్ర ప్రభుత్వాలూ జాగ్రత్తగా వీటిని దృష్టిలో ఉంచుకోవాలి.

## స్వయం ఉపాధి

ప్రభుత్వ రంగాన్ని గురించీ, ప్రయివేట్ రంగాన్ని గురించీ మనం ఎక్కువగా మాట్లాడుతుంటాం. కాని మన దేశంలో ఆర్థికరంగం ఈ రెంటితోనే సమగ్రంకాదు. స్వయం ఉపాధి రంగాన్ని గురించీ, సహకార రంగాన్ని గురించీ మన ప్రభుత్వం, ప్రజలూ ఎక్కువగా ఆలోచించాల్సిన సమయంవచ్చింది. ఈరోజే ఢిల్లీలో సహకార కాంగ్రెస్ సమావేశం జరుగుతున్నది. దేశవ్యాప్తంగా సహకార సంఘాలలో 12 కోట్ల సభ్యులున్నట్లు అధ్యక్షులు తెలియజేస్తున్నారు. కనీసం అందులో సగం 6 కోట్లమంది చురుకుగా పాల్గొంటున్నారని భావించినా, అదేం మన జనసంఖ్యలో తక్కువ భాగమేమీ కాదు. వారు ఉత్పత్తినీ, పంపకాన్నీ పరిగణలోకి తీసుకునేవారు. ఇప్పటికంటే వారి విషయంలో ప్రణాళికా సంఘం ఇంకెంతో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. అదీగాక కో-ఆపరేటర్లతో సహా ఎంతోమంది స్వయం ఉపాధి కల్పించుకున్నవారు ఉన్నారు. 10 ఎకరాలు మించి కమతంగల కొద్దిమందిని మినహాయిస్తే వ్యవసాయ దారులలో ఎక్కువమంది స్వయం ఉపాధి కల్పించుకున్నవారే. వారు ఎక్కువగా కూలీలను పెట్టుకోరు. అదీ ఎప్పుడోతప్ప. వారిలో దోపిడీ మనస్తత్వం లేదు. వారినిగూడ ప్రత్యేక రంగంలోవారిగా పరిగణించాలి. స్వయం ఉపాధిరంగంలో గ్రామీణులు, చేతివృత్తివారు ఎక్కువ. వీరిని ప్రైవేట్ రంగం, అంటే పెద్ద తరహా, మధ్యతరహా పరిశ్రమలవారిలో అంటే కార్పొరేట్ సెక్టార్, పబ్లిక్ సెక్టార్‌లతో తులతూస్తే వనరుల పంపిణీ విధానంలో మన ప్రభుత్వం ప్రణాళికాసంఘం పూర్తిగా పునర్ వ్యవస్థీకరణ చేసుకోవాలి. స్వయం ఉపాధి కల్పించుకున్న వారు దోపిడీదారులుకాదు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో

ప్రజాస్వామ్యంలో కొన్ని అవధులు ఉన్నాయి. ప్రజల మద్దతు మనకు తప్పనిసరి. విధానాల అమలును గురించి పార్టీల మధ్య వాదోపవాదాలు జరగవచ్చు. కాని మన గమ్యం ఏమిటి? కనీసం 75 శాతం ప్రజలు దారిద్ర్యరేఖను అధిగమించాలి. ఈ ప్రణాళికాంతానికి ఇంకా కనీసం 25 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువున వుంటారు. దీనికి బాధ్యులెవరు? అందరూనూ, ఎవర్ని అభినందించాలి? ఎవర్ని నిందించాలి? ప్రతిపక్షాలు అధికారంలోఉన్న రాష్ట్రాలలో ఈ 25 శాతం పేదలను సముదరించగలిగితే వారిని అభినందించ వలసిందే. మన పార్టీ కూడా అందుకు పాటుపడాలి. అందుకు సహకార రంగం పూర్తిగా దోహదం చేస్తుంది. గాబట్టి ఆ రంగాన్ని ప్రోత్సహించాలి. ప్రణాళికా సంఘం గూడా స్వయం ఉపాధి రంగాన్ని గుర్తించింది. కాని ఒక పొరపాటు చేసింది. విద్యాధికులైన ఇంజనీర్లనూ, డాక్టర్లనూ, పారిశ్రామిక శిక్షణ పొందినవారిని మాత్రమే స్వయం ఉపాధి కలిగినవారిగా గుర్తించింది. వారు చిన్న పరిశ్రమలను స్థాపించడానికి ప్రోత్సహించింది. మంచిదేకాని అది చాలదు. ఈశాన్య ప్రాంతం మినహాయించి దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో స్వయం ఉపాధి కలవారు కోట్లాదిగా ఉన్నారు. అది మన ప్రణాళికా సంఘం, ప్రభుత్వం గుర్తించాలి.

## కంట్రోళ్ళు పోవాలి

వీరికి ఏవిధంగా సహాయ పడాలి? కంట్రోళ్లు తగ్గాలి. లైసెన్సింగ్ విధానాన్ని సడలించాలి. పర్మిట్లు, కంట్రోళ్లు ఎత్తివెయ్యాలి. దీనికే నేను పోరాటం సాగిస్తున్నది. రాజాజీ అన్నట్లు పర్మిట్, కోటా, కంట్రోళ్ల రాజ్యం పోవాలి. కంట్రోళ్లు తగ్గినకొద్దీ ఉత్పత్తి పెరుగుతుంది. ఉత్సాహం పెరుగుతుంది. కంట్రోళ్లు ఎందుకు! వీటిని ఎలా అమలు చేయాలనే విషయం మనలో చాలామందికి తెలియదు. ప్రభుత్వంలో గూడా ఉన్నతాధికారులకు తెలియదు. చిన్న ఉద్యోగులకు మాత్రమే తెలుసు. వారి మీద ఉన్నతాధికారులకూ, మంత్రులకూ అదుపు లేదు. ప్రజలు మాత్రమే వారిని అదుపులో పెట్టాలి. అందుకు స్వచ్ఛంద సంస్థల సహాయం కావాలి. మన ప్రధాని వారి సమావేశానికి వెళ్లి స్వచ్ఛంద సంస్థలు సమర్థవంతంగా, ప్రభుత్వాన్ని, యంత్రాంగాన్ని అదుపు చేయాలని విజ్ఞప్తి చేయటం సమంజసం.

ప్రజల సహాయంలేనిదే ఏమీజరగదు. గ్రామ పంచాయితీలలో సహకార సంస్థలలో, ప్రజాహిత సంస్థలలో సంఘ సేవకులు తమంతతాము నైతిక విలువలు కాపాడుకోవాలి. గుమాస్తాలు మొదలైన అట్టడుగు పరిపాలనా వ్యవస్థ అదుపులోకి రావాలి. అప్పుడుగాని మన ప్రణాళికా రూపకల్పన చేసిన వారి ఆశయాలు సఫలంకావు. భారత సేవక్ సమాజ్ లాంటివి బలపడాలి. గాంధీ శాంతి సంఘం రాజకీయ వివాదంలో పడటం దురదృష్టకరం. రాయలసీమ సేవా సంఘంలాంటివి

కాదు. గాలివానలు వచ్చి పాకలు కూలిపోయే పరిస్థితిలో వారే ఇంటి బయటికివచ్చి వసతి చూసుకుంటారు. మనకు ముఖ్యంగా కావలసింది అందరికీ గృహ వసతి. పెద్ద పెద్ద పక్కా ఇళ్ళు కావాలని అసలు మానుకోవటం ఎందుకు! మనుష్యులలో ఆత్మాభిమానం, గౌరవం పెరిగినప్పుడు జీవన ప్రమాణం పెరుగుతుంది. అది అందరూ విద్యావంతులైనప్పుడు సాధ్యపడుతుంది. అందువల్లనే విద్యారంగానికి అన్నిటి కన్నా హెచ్చు ప్రాముఖ్యత నీయాలి. విద్యాధిక్యతను పెంచడం ఎలా? రష్యాలో జరిగింది, చైనాలో జరిగింది గమనించాలి. అందువల్లనే పార్లమెంటు లోనూ, అసెంబ్లీలలోనూ మేము ప్రజలను ప్రోత్సహించి వారి సహకారంతో నిరక్షరాస్యతను నిర్మూలించాలని ప్రయత్నం చేస్తున్నాము పది సంవత్సరాల్లో. కాని పదవిని పొందిన తరువాత మన కర్తవ్యాన్ని మనం మరచిపోతున్నాం. వాళ్ళని కలసికట్టుగా పని చేయమని మనం సలహాలిస్తూ మనం సోమరులంగా వుంటే 'మనం మాత్రం ఎందుకు చేయాలి, ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందిలే అని ప్రజలూ సోమరితనం అలవరచు కొంటున్నారు. దురదృష్టవశాత్తూ గాంధీజీ ఆ కాలంలో మరణించారు. ఆయన జీవించిఉంటే పరిస్థితు లింకోవిధంగా ఉండేవి. ఇందిరాజీ గూడా గతించింది. జరిగిన నష్టానికి బాధపడి ఉపయోగమేమున్నది? మన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలూ, ప్రజలూ, ప్రజా దృక్పథంలో ఆలోచించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంలో ఇందిరాజీ మన రాజ్యాంగంలో "ప్రజల బాధ్యతలు" అనే అధ్యాయాన్ని చేర్చిన విషయం గుర్తు చేస్తున్నాను. ప్రతివారూ హక్కుల కోసం పోరాడుతున్నారు.కాని పౌర బాధ్యతలను మాత్రం విస్మరిస్తున్నారు. మనం ప్రజల సహకారంతో పౌర బాధ్యతలను గురించి ప్రచారం చేయాలి. ఈ విషయంలో ప్రజల ఓట్లతో ఎన్నికైన అన్ని పార్టీల వారి సహకారం మనకు కావాలి. ప్రజల ఓట్లతో ఎన్నికైన మనమంతా గూడా బాధ్యతలను గుర్తించాలి. ప్రజల మన్నన పొందాలి. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ప్రతిపక్షాలతో పోటీ పడాలి. ప్రణాళికలో ప్రాథమిక విద్యకు, గృహనిర్మాణానికి ప్రాధాన్యత నీయాలి.

## నీటి సమస్య

ఇక మంచినీటి సమస్య ఉన్నది. ఎన్నో గ్రామాలు మంచి నీటికి కటకట లాడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. మంచినీటి సరఫరాలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తున్నది. కొన్ని రాష్ట్రాలలో మంచినీటి సమస్య పూర్తిగా పరిష్కరింపబడింది. కొన్ని రాష్ట్రాలలో మంచినీటి వసతి గణనీయంగా అభివృద్ధి చెందింది. కొన్ని గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా లేదు. అటువంటిచోట్ల గొట్టపు బావులు కావాలి. బావులు ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలి.

కాలుష్యాన్ని గురించి మనం మాట్లాడుతున్నాం. కాలుష్య నివారణకు మనం పోరాటం జరపవలసిందే. అదే సమయంలో కోట్లాదిమంది నీళ్ళు త్రాగుతూ జీవిస్తూనే ఉన్నారు. కాశీలో గూడా గంగాజలం కలుషితమైనదే. అది త్రాగిన

# ప్రజాస్వామ్య విలువలను కాపాడండి

**—లోక్‌సభలో ఆచార్య రంగా**

*(పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని 23-2-82న లోక్‌సభలో కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీపార్టీ డెప్యూటీలీడర్ ఆచార్య రంగా ప్రవేశపెడుతూ చేసిన ఉపన్యాస పాఠం ఈ క్రింద పొందుపరుస్తున్నాము. స్టేట్స్‌మన్ వంటి ప్రముఖ దినపత్రికల ప్రశంసలందుకున్న ఈ ప్రసంగం, మరెందరో ప్రముఖుల మన్నన అందుకున్నది.*
*—ఎడిటర్)*

కొలది నిమిషాల క్రిందట గౌరవనీయులైన నా మిత్రులొకరు ప్రశ్నిస్తూ, నేను చేయబోయే ప్రసంగం పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన పాఠంవలె ఉంటుందా! లేక యింతకుముందు వక్తల ఉపన్యాసాల ఆధారంగా, ముఖ్యంగా 28 రోజుల క్రితం విన్న ప్రసంగం ఆధారంగా ఉంటుందా అని అడిగారు. నా ప్రసంగానికి , ఇతరుల ప్రసంగాలకూ తేడా వుండవచ్చుకాని నా అంతరాత్మకు విరుద్ధంగా నేనెప్పుడూ మాట్లాడను. నాది ఎన్నడూ ఒకటేమాట. నేను ఎంతో ఆలోచించినమీదట దృఢమైన నిర్ణయాలు తీసుకుని ఆ నిర్ణయాల ఆధారంగానే ప్రవర్తిస్తాను. ఆ విధంగానే ప్రసంగిస్తాను కూడా! ఈ రోజు ఈ ప్రజాస్వామ్యంలో మనం ఉన్న పరిస్థితులలో, ప్రజాసామ్య జీవనవిధానంలో ఎంతో అనుభవం కలిగిన నేను కోట్లాది ప్రజల మెజారిటీ అభిప్రాయంతో ఎన్నికైన పార్టీకి, ప్రభుత్వానికి నా మద్దతును అందిస్తాను. అన్నివర్గాలనుండి కోట్లాది ప్రజలు నా పార్టీ నాయకురాలి మీద విశ్వాసంతో నా పార్టీకి ఓటువేసి మెజారిటీనిచ్చారు. అందువల్లనే నేను పది సంవత్సరాల కిందటనే శ్రీమతి ఇందిరాగాంధీతో కలసి పనిచేయడానికి నిర్ణయం తీసుకున్నాను. ఈమధ్యకాలంలో ఎందరో మిత్రులు చేరినట్లు నేను చేయలేదు. అందుకు వారిని తప్పు పట్టడంలేదు. ఎందువల్లనంటే ప్రజాస్వామ్యం మనుగడ కృతకృత్యం కావాలంటే ఆవిడకు మద్దతునీయడం అవసరం. ఇన్నినాళ్ళకు మన

సోషలిస్టులే అవుతారు. అందరూ సామ్యవాదులైనప్పుడు యింకా ఎందుకు ఈ 90 పేజీల సవరణల మహాగ్రంథం ప్రవేశపెట్టబడినట్టు! మనం ఏ విషయంలో విభేదిస్తున్నాం! వారినే ఈ ప్రశ్న అడుగుతున్నాను. దళితజాతులకు రక్షణకల్పించవలెనా? మేమూ అందుకు సంసిద్ధులమే! షెడ్యూలు కులాలవారికి రక్షణ కల్పించాలా! గ్రామీణ ప్రజలకు రక్షణ కల్పించాలా! స్త్రీలకు, వెనుకబడిన దళితవర్గాలకు, తదితరులకు వెనుకబడ్డవారికి వీరందరికీ రక్షణ కల్పింపబడాలని మీతో పాటు మేము కోరుతున్నాం. పెట్టుబడిదారీ విధానంమీద, ప్రైవేటు రంగ సంస్థలమీద వ్యతిరేకత తెలుపుతున్నారా! వారు మాత్రం గత రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగసంస్థలతో రాజీకి వచ్చారుగదా! వారి పెట్టుబడులను ఆకర్షించడానికి మీరు మాత్రం ఎన్నో ఆశలు కల్పించి మీ ప్రయత్నాలు మీరు చేయలేదా! ఈ టాటా, బిర్లాల సహకారాన్ని మీరు మాత్రం కోరలేదా! కేరళలో మీరేం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో ఏం చేస్తున్నారు. ఇంకొకచోట మాత్రం ఏమి చేస్తున్నారు? బొంబాయిదాకా తీర్థయాత్రలు చేసి గుత్త పెట్టుబడిదారులను ఆకర్షించి తమ కేరళ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టించి ఉపాధి సౌకర్యాలు పెంచుకోవాలని చూడలేదా! ఏదో చిలకపలుకులు చెప్పి పెట్టుబడిదారీ వ్యతిరేక విధానాన్ని గురించి ఉపన్యాసాలు చెప్పటం తప్పితే మీరు మాత్రం యదార్థంగా చేసిందేమిటి? ఎంతవరకు మాతో విభేదించారు? వారి అభిప్రాయ భేదాలకు ముఖ్యప్రాతిపదిక "అధికారం", అధికారాన్ని చేజిక్కించుకోవడం, ఉపయోగించడం, అనుభవించడం, కాని ఆ అధికారాన్ని హస్తగతం చేసుకుని మూడేళ్ళుపరిపాలించారు. ఈ పార్లమెంటరీ పద్ధతిలో ప్రభుత్వ అధికారాల పరిమితిని అవగాహన చేసుకున్నారు. ఇప్పటికైనా వారు తెలివితేటలు నేర్చుకోగలిగారని, కనువిప్పు కలిగి వుండాలని భావిస్తున్నాను. అందువల్ల మనం కలసి పనిచేయడం నేర్చుకుందాం. ఆ విజ్ఞాపన 2 రోజుల క్రితం ఈ సభలో చేయబడింది. ఆ వినతియే రాష్ట్రపతి ప్రసంగంలో పొందుపరపబడింది, ఆ కోరికయే శ్రీమతి ఇందిరాగాంధీ పదేపదే వెలిబుచ్చుతున్నారు. నా గౌరవనీయులైన మిత్రులు ఒక్కసారి ఆలోచించాలి. ఆ విజ్ఞాపనలో అసందర్భంగానీ, అనుచితంగానీ ఉన్నదా, మనం అందరం కలసి పనిచేయాలి. పబ్లిక్ రంగ సంస్థలలోనూ, ప్రైవేట్ రంగ సంస్థలలోనూ దిగుబడిని పెంచాలి. మన భారతమాతను అన్నపూర్ణచేయాలి. దానికి విరుద్ధంగా ప్రస్తుతం జరుగుతున్న దేమిటి? మూడు నాలుగు రోజుల క్రిందట "పార్లమెంటరీ ప్రాక్టీస్' నుండి ఉదాహరణలు యివ్వబడ్డాయి. కాని వారు ఇంగ్లీషు ప్రాక్టీస్ గురించిగూడా తెలుసుకోవాలి. లేబర్‌పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో కన్సర్వేటివ్ పార్టీ వారు సహకరించారా లేదా? వారు గూడా యీ విధంగానే ప్రభుత్వాన్ని పనిచేయనీయకుండా అడ్డుతగిలారా? లిబరల్ పార్టీ మద్దతుతో నడుస్తున్న లేబర్‌పార్టీ మైనారిటీ ప్రభుత్వాన్ని $4^1/_2$ సంవత్సరాల

చేయడంలో సహకరించాలి. పాలనా యంత్రాంగం ఆ విధంగా ప్రవర్తిస్తుందని నాకు పూర్తి నమ్మకం వున్నది.

కాని పాలనా యంత్రాంగంలో మనలో కొందరు ప్రవర్తించే తీరు నాకు నచ్చలేదు. పాలనా విధానంలో అనవసర జోక్యం కలుగ జేసుకునే ఎందరో మంత్రుల పనితీరు నాకు నచ్చలేదు. ఆ విధంగానే కొన్ని సమయాలలో ప్రతిపక్ష సభ్యులలో గూడా ఘర్షణ పడవలసి వచ్చినది. వారు పాలనా యంత్రాంగంలో జోక్యం కలుగజేసుకుంటున్న తరుణంలో మన ప్రధాన మంత్రి పాలనా విషయంలో ఈ మధ్య తీసుకుంటున్న శ్రద్ధకు హర్షిస్తున్నాను. ప్రజల ఆశలను నెరవేర్చడంలో యంత్రాంగం సక్రమంగా ప్రవర్తించాలని, మంత్రులు సహకరించి పార్టీ ప్రణాళిక ఆచరణలో పెట్టడానికి సహకరించ వలసిందిగా గట్టిగా కోరుతున్నారు.

పాలనా యంత్రాంగం విషయంలో అప్రమత్తత అవసరం. యంత్రాంగ బలం విపరీతమైన అదుపు తప్పుతున్నది. కమ్యూనిస్టు మిత్రులు వారు యింకా చేయూతనిస్తున్నారు. ఈ పాలనా యంత్రాంగాన్ని అదుపులోకితెచ్చి వారిచేత పూర్తిగా పనిచేయించుకోగలగడం అవసరం. రష్యా నుండి, చైనా నుండి నేర్చుకోవలసింది ఎంతైనా వున్నది. ఎందువల్లనంటే అక్కడ బ్యూరాక్రసీ తప్పితే మంత్రులులేరు. వారి అధికారులు వారి వారి దేశాలను ప్రపంచంలో అతి పెద్దదైన బలపత్తరమైన అమెరికాను ఎదుర్కొనే స్థితికి తీసుకు రాగలిగారు. ఆ బలాన్ని వారు ఏవిధంగా సంపాదించారు? వారి పరిపాలనా యంత్రాంగంలో దేశభక్తి వెల్లివిరుస్తున్నది. హిట్లరుకు వ్యతిరేకంగా స్టాలిన్ బలాలను సమీకరిస్తుంటే పాలనాయంత్రాంగం పూర్తి మద్దతు నిచ్చింది. రైతులూ, కార్మికులూ వెన్నుకాచా రనుకోండి. కార్మికులు, కర్షకులు ప్రజాబాహుళ్యంలో ఒక భాగమే. కాని పాలనావ్యవస్థ ప్రత్యేకమైనది. ప్రమాదమైనది. రాజకీయ బలాన్ని గూడా పుంజుకుంటున్నది. ఈమధ్య. నేను అందువల్లనే నా పార్టీ తరపున ముఖ్యంగా మంచి పాలనా వ్యవస్థను కోరుకుంటాను. మాతో సహకరించి నిజాయితీగా వ్యవహరించమని, ప్రతిపక్షాలను వేడుకుంటాను. ఆ వ్యవస్థతో ఆటలాడవద్దని మనవి.

నేను యింకా చెప్పవలసిందేమీలేదు. ఒక ముఖ్య విషయం గమనించాలి. అధికారులు ఏవిధంగా చేర్చుకోబడతారు? ఇకపై ఏవిధంగా రిక్రూటుమెంటు జరుగుతుంది. ఉద్యోగులు సమాజంలో ఒక వర్గానికి సహాయపడుతున్నారని ప్రచారం వున్నది. అందువల్లనే హరిజనులపైనా అల్పసంఖ్యాక వర్గాలపైనా అత్యాచారాలు జరిగినప్పుడు అన్నిపక్షాలవారూ పోలీసు ప్రవర్తనను గూర్చి విమర్శిస్తున్నారు. అందువల్లనే మన రాజ్యాంగ నిర్మాతలు నేను గూడా వారిలో ఒకడిని కావడం నా అదృష్టం. మహాత్మాజీచేత పరోక్షంగా నడుపబడి ప్రత్యక్షంగా శ్రీ జవహర్‌లాల్, సర్దార్ పటేల్, మౌలానా అజాద్ మొదలైనవారిచేత రాజ్యాంగంలో హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా రిజర్వేషనులు యివ్వబడ్డాయి. ఈమధ్యనే సుప్రీం కోర్టు అనుకుంటాను. ఈ రిజర్వేషన్లు కొనసాగాలని తీర్పు నిచ్చింది. అవి కొనసాగవలసిందే కాని అదే సమయంలో ఒక

మరుపురానివి. దళిత జాతులమీద దురాగతాలు జరిపేరోజులు గతించాయి. ఆ మాటలను అందరూ గమనించి ఆవిధంగా ఆమె చేయటంలో కృత్యురాలు కావడానికి అందరూ సహకరించాలి. పాతబడిన, దురాగతాలకు ఆలవాలమైన సనాతనఛాందస పద్ధతులు విడనాడాలి. మనం కులవ్యవస్థకు బానిసలం, మనస్సులో ఎప్పుడూ వర్గ బేదాలు మొదలుతూవుంటాయి. ఈ మాలిన్యాన్ని మనం విడనాడాలి. మహాత్మాగాంధీ తనచేతనైనదంతా చేశారు. మూడుసార్లు నిరాహారదీక్ష చేశారు. ఒక సారి 21 రోజులు, రెండవసారి కాలనియమం లేకుండా, మరల మూడవసారి 21 రోజులు చేశారు. కాంగ్రెస్ వాదులను ఎన్నోసార్లు కోప్పడ్డారు. మేము గ్రామాలలోనికి వెళ్లి అగ్రవర్గాలవారిని అంగీకరింపజేసి బావులు, దేవాలయాలు మొదలైనవానికి హరిజనుల ప్రవేశానికి ఆటంకం లేకుండా చేశాము. వారితో కలసి భోజనం చేశాం. మా బాధ్యత మేము నెరవేరుస్తున్నా మనుకొని చేశాము. మేము చేసింది చాలదు. చేయవలసిదెంతైనా వున్నది. ఎక్కడో ఏ పదవిలో వున్నా నా మిత్రులను ఈ కొండ చిలువ చుట్టుకుని వదలటంలేదు. మనచేతనైనంత చేస్తున్నాంకాని కృతకృత్యులం కాలేకపోతున్నాం.

వేలాది సంవత్సరాలుగా అమలులో వున్న యీ దురాచారానికి స్వస్తిపలకడానికి సన్నద్ధమైన మన ప్రధానికి చేయూతనీయండి. మనమంతా కలసి పనిచేసి కుల వ్యవస్థను నిర్మూలిద్దాం, దీనికి చాలకాలం పట్టవచ్చు. దీని స్థానంలో యింకొకటి అడుగుపెట్టవచ్చు.

మరల యింకో బుద్ధుడు ఎక్కడ, ఎప్పుడు జన్మిస్తాడో తెలియదు. మహాత్మాగాంధీ బోధనలకు రూపు ఎప్పుడు దిద్దుకొంటుందో తెలియదు. కుల వ్యవస్థనుండి మనకు విముక్తి ఏనాడు కలుగుతుందో తెలియదు. అంతవరకూ మన ప్రయత్నాలు మనం చేద్దాం. హరిజన, గిరిజన వెనుకబడిన దళితవర్గాలను జాగృతంచేసి పోరాటం సాగిద్దాం.

సువర్ణ హిందూ నాయకులు గ్రామాలలో వీరు జాగృతం కావడానికి యిష్టపడరు. వారికి భయం. ఈ పెత్తందార్లకు వీరంటే యిష్టంలేదు. ఇందిరాజీ అంటే యిష్టం లేదు. మీ వంటి ప్రగతిశీలురంటే యిష్టంలేదు, సామ్యవాదులంటే యిష్టంలేదు, వివేకానందులంటే యిష్టం లేదు. వీరితో మనం పోరాడాలి. అందువల్లనే మనందరం కలిసికట్టుగా వుందామని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ దళితజాతులు అల్పసంతోషులు. వీరికి జరుగుతున్న సహాయాన్ని మన గౌరవనీయమిత్రులు గుర్తించినట్లులేదు. మన ప్రధాన మంత్రి నేతృత్వంలో 5 లక్షలకు మించిన గ్రామాలలో లక్షలాదిమంది ప్రజాసేవకులు ఈ హరిజనులకు పంటభూములు 200, 300, 400 లేక 500 చ.గ. యిళ్ళ స్థలాలూ పంచు తున్నారు. అది సామాన్యమైన విషయంకాదు. నివేశస్థలాల పట్టాల పంపిణీ కొన్ని సమయాల్లో నా చేతులలో జరుపబడ్డప్పుడు నేను పొందే ఆనందం

త్వరపెడుతున్నారు. నేను వారిని గూడా అడుగుతున్నాను, పూర్వం రైతు లందరికీ ఒకటే సంఘం వుండేది. ఇప్పుడు రాజకీయ పార్టీలు ఎన్ని ఉన్నాయో రైతుసంఘాలన్ని! ఎన్ని ఎక్కువైతే అంతమంచిది. రైతులలో సంఘటనశక్తి అవసరం. వారిలోగూడా విబేధా లున్నాయి. కాని గిట్టుబాటుధర, కనీస మద్దతుధర, అవసరాలు తీర్చగల కనీస వేతనాలు అవసరం లేదు అనే కర్షక సంఘం వుండదుగదా! అందువల్లనే రైతు సంఘాలు దినదినాభివృద్ధి చెందాలి. వీరు గిట్టుబాటు ధరలను అడుగుతున్నారు. ఇందిరాగాంధీ వప్పుకుంటున్నది. దానిలో తప్పేమున్నది. నిర్ణయించిన ధరలలో విభేధాలుండవచ్చు. అవిడ మాత్రం డబ్బుని ఆకాశంనుండి దింపగలదా? లేదా అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి తెచ్చి యివ్వగలదా? అమెరికా నుంచో, రష్యానుంచో అప్పుతేవాలా? అది పద్ధతిగాదు. మన ఉత్పత్తుల ద్వారానే ద్రవ్యాన్ని రాబట్టాలి, దాని ద్వారానే రైతుకు గిట్టుబాటుధర, కార్మికులకు గిట్టుబాటు కూలీలభ్యంకావాలి. మన ఉత్పత్తి పెంచితే ఎక్కువ యివ్వవచ్చు, లోక్‌దళ్ మిత్రులకు యిదే నా సమాధానం.

కార్మికవర్గా లున్నాయి. కొంతమంది మిత్రులు ముఖ్యంగా కమ్యూనిస్టులు ఈ కార్మికులమీద గుత్తాధిపత్యం తమదే ననుకుంటున్నారు. నాకూ సంతోషమే. పూర్తికాలం పనివారి కష్టనష్టాలను కనిపెట్టేవర్గం వుండటం అవసరమే. మనమంతా పనివారి పక్షమే. సర్దార్ వల్లభాయిపటేల్ వారు సంఘటితం కావాలని కోరారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంస్థాపనకు దోహదము చేశారు. ఈనాడు అది ఆదుర్దా తప్పితే, ఆచరణలేని యువకుల చేతిలో వున్నది. వారు మన మిత్రులవలె స్లోగన్స్ యివ్వవచ్చు. కాని కాంగ్రెస్ మధ్యేమార్గమే. పనివారికి శ్రేయోమార్గం. నేను స్వతంత్ర పార్టీలో వున్నప్పుడు నామిత్రులు కార్మికుల డిమాండ్లను అంగీకరించటం నేనెరుగుదును. కురువృద్ధులు, గురుతుల్యులు శ్రీ రాజాజీ పనివారి హక్కుల పరిరక్షణకు ఎంతో కుతూహలం చూపేవారు. అదే పద్ధతిని ఈనాటి కాంగ్రెసు లోనికిగూడా తీసుకునివచ్చారు. ఇందిరాజీ గూడా వీరిపట్ల ఎంతో ఆసక్తి కలిగివున్నది. అందువల్ల వ్యవసాయక, పారిశ్రామిక కార్మికుల తరఫున మాట్లాడే హక్కు కాంగ్రెసుకు లేదని నిరాకరించకండి. నా కమ్యూనిస్టు మిత్రులకు ఒక విషయం చెప్పాలి. శ్రీ జ్యోతిర్మయిబసు కాలధర్మం చెందినప్పుడు ఆయనకు జోహారు అర్పించడానికి నాకు కుదరలేదు. ఆయనతో ఏకీభవించకపోయినా ఆయనంటే నాకు ఎంతో గౌరవం. నేనెన్నోసార్లు ఆయనను మందలించే చనువు తీసుకున్నాను. గురూజీ! కోపం వద్దండి! అని ఆయన అంటూవుండేవారు.

అంతటి అద్భుత వ్యక్తి ఆయన. పార్లమెంటేరియన్‌గా, నీమీద దుమ్మెత్తి పోయవచ్చు. మిత్రుడుగా నిన్ను నెత్తినపెట్టుకుంటారు. ఆయన పొగాకు, జనుము ఉత్పత్తిదారులకు అండగా నిలిచినాడనీ ఎవరూ చెప్పుకోరు. ఉత్పత్తి చేసేవారు పనివారేనని, పెంచేవారు కాదని వారు అనుకుంటారు. ప్రోలిటేరియట్ తప్పితే

తిరిగి వచ్చి, అప్పికట్లలో రైతుసభను, అదే సంవత్సరంలో నిడుబ్రోలులో వ్యవసాయ కూలీల సభను జరిపారు. 1923-1927 మధ్యకాలంలో మూడు పర్యాయాలు యూరప్ దేశాలలో పర్యటించారు. శ్రీమతి భారతీదేవిని గూడ తనవెంట తీసుకు వెళ్లి ఇంగ్లాండులో కొంతకాలం వున్నారు. ఆ సమయంలో శ్రీమతి భారతీదేవి ఆంగ్ల విద్య నేర్చుకున్నారు. ప్రసంగాలు చేయటం అలవరుచుకున్నారు. రంగాజీ తనకిచ్చిన స్వేచ్ఛను సద్వినియోగం చేసుకున్న పవిత్రవనితామూర్తి శ్రీమతి భారతి.

## వయోజన వోటింగ్

శ్రీ రంగా 1925లో ఇంగ్లండ్‌నుండి తిరిగి స్వదేశంరాగానే గాంధీజీని కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. గాంధీజీకి సన్నిహితుడైన మహ్మదాలీ నడుపుతున్న 'కామ్రేడ్' పత్రికలో అప్పటికే పలు వ్యాసాలు వ్రాసి వున్నందున శ్రీ రంగా పేరు గాంధీజీ దృష్టిలో పడింది. బ్రిటన్‌లోని గాంధీజీ సహచరులొకరు రంగాజీని గూర్చి పరిచయ లేఖ పంపించారు. ఆ సమయంలో శ్రీమతి అనిబిసెంట్, ఎం.ఎస్.అనే, సప్రూ, విఠల్‌భాయ్ పటేల్, మోతీలాల్‌నెహ్రూ, లాలా లజపతిరాయ్ మొదలగు జాతీయ నాయకులు ఢిల్లీలో సమావేశమై, వయోజన ఓటింగు పెట్టడం తగునా? అన్న విషయమై తర్జన భర్జన జరుపుతూ వున్నారు. ఆ సమయంలో ఢిల్లీ వెళ్లిన శ్రీ రంగా పై నాయకులందరిని విడివిడిగా కలుసుకుని 'వయోజన ఓటింగ్ ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకతను వివరించారు. శ్రీ రంగా గాంధీజీతో సమావేశమయ్యారు. వయోజన ఓటింగ్ భారత ప్రజలకు అందునా చదువు సంధ్యలు లేని మూగజనాలకు సద్వినియోగం చేసుకోగల శక్తి కలదా? అని గాంధీజీ ప్రశ్నించగా, చదువులు, ఆస్తులు లేని పేద ప్రజల రక్షణకే ఓటింగు హక్కుకవచంగా రక్షగా ఉంటుందన్నారు శ్రీ రంగా. ధనవంతులు, అగ్రకులాలవారు బలహీన వర్గాలవారిని ఓట్లు వేయనిస్తారా అని గాంధీజీ అనగా, ప్రస్తుతం పోటీ జరుగుతుందన్న ధనిక పెత్తందారుల మధ్య కాబట్టి వారి ఓట్ల కొరకు పోటీదార్లంతా ఎగబడతారని శ్రీ రంగా సమాధాన మిచ్చారు. వయోజన ఓటింగ్ అవసరం నాకు తెలుసు, నేను బలపరుస్తాను. అయితే అనీబిసెంట్‌గారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు, ఆమెతో కూడా చర్చించు అని గాంధీజీ సలహా యిచ్చారు. అనీబిసెంట్ శ్రీ రంగా సూచనలను తిరస్కరించినప్పటికీ తక్కిన ప్రముఖులంతా గాంధీజీ మద్దతువున్న రంగాజీ వాదనను బలపరచడంతో రంగాజీ కృషి ఫలించింది.

## విద్యార్థి ఉద్యమం

1923-26 మధ్య విద్యార్థి సంఘాల స్థాపనకు ఆచార్య రంగా కృషి చేశారు. 1927లో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘానికి ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా వున్నారు. 1935-1940 మధ్య వివిధ రాష్ట్రాలలో పలు విద్యార్థి సభలకు అధ్యక్షత వహించారు. విద్యార్థులు రాజకీయాల్లో వికర్ణునివలె ధర్మము పాటింతురని, అభిమన్యునివలె వీరులగుదురని, ప్రహ్లాదుని వలె భక్తులగుదురని ఆచార్య రంగా తన ప్రసంగాల్లో పేర్కొనేవారు. 1945 జనవరి 20,21 బందరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసుకు శ్రీ కాశీశ్వరరావు అధ్యక్షత వహించగా, ఆచార్య రంగా ప్రారంభించారు. 1945 జనవరి 24 మద్రాసు, జులై 21న బెంగుళూరు విద్యార్థి కాంగ్రెస్ సభలకు శ్రీ రంగా అధ్యక్షత వహించారు. 1947 లో ఢిల్లీలో అఖిల ఆసియా యువజనరైతు విద్యార్థిసభ శ్రీ రంగా అధ్యక్షతన జరిగింది.

ఆచార్య రంగాజీ తన 39వ ఏటనే విద్యార్థులకు సంబంధించి ప్రబోధాత్మక సూత్రాలను ప్రతిపాదించారు. కాలము యొక్క విలువను తెలుసుకుని విద్యార్థులు కాలమును వృధాచేయక దేశాభ్యున్నతికి శ్రమించాలి అని 10-1-39న మద్రాసులో విద్యార్థుల బహిరంగ సభలో రంగాజీ పిలుపు యిచ్చారు. విద్యా విధానం పూర్తిగామారితేనే మోక్షమని, నేటి పాఠశాలలు

ఆరాధించినవారు వ్యవసాయ కార్మికులుకాదు. నిరుపేద వ్యవసాయదారులు కారు. వెనుకబడిన తరగతులు, హరిజనులు, గిరిజనులు కాదు. అప్పటికీ వారిలో చైతన్యం రాలేదు. గత 35, 40 సంవత్సరాల కాలంలోనే వారు జాగృత మౌతున్నారు. అప్పట్లో మధ్యతరగతి మాత్రమే జాగృతులైనారు. వారిలో నేనొకడిని. కాని యిప్పుడు వీరిలో చైతన్యం రెక్కలు విప్పుకుంటోంది. అందువల్ల వారితో మనం చేతులు కలుపుదాం. వారి నమ్మకాన్ని ఆమోదించి గౌరవిద్దాం. దీనికి కారణమున్నది.

నేను విచారాన్ని వ్యక్తం చేయడం, మీరు అన్యధా భావించవద్దు. ఇందిరాగాంధీ పేరెత్తితే ఆమెకు యివ్వవలసిన గౌరవాన్ని యిచ్చి మీరు ఎవరూ మాట్లాడటంలేదు. ఎంతైనా మనం ప్రజాస్వామ్యంలో, భారత ప్రజాస్వామ్యంలో మనుగడ సాగిస్తున్నాము. మన హృదయాలలో ఎవరిని గురించైనా ద్వేషం తలఎత్తుతుంటుంది. అటువంటి ద్వేషాన్ని మనం సహించలేము. మనం ఒక్కసారి విదేశీప్రయాణం చేసిచూద్దాం. నా గౌరవనీయ మిత్రులు వారు మాత్రమే సామ్రాజ్యవాద వ్యతిరేకులుగా భావిస్తున్నారు. నేనూ అంతే. మహాత్మాగాంధీ నాయకత్వంలో మేమంతా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం సలిపాము. ఇప్పుడు మనం ఏదో ఒకవైపు మొగ్గుచూపవలసిన తరుణం ఆసన్నమైంది. మేము చాలాకాలం ప్రతిపక్షంలో వున్నాము. నేను, మిత్రులు వాజ్‌పాయ్ ఆ రోజుల్లో తటస్థవాదులం. అలీనవాదాన్ని సమర్థించాము. కాని కొంతకాలానికి రష్యా తగినంతగా సహాయం చేయడానికి ముందుకు వచ్చినప్పుడు మనం అమెరికాతో స్నేహసంబంధాల నెందుకు పెంచుకోగూడదని భావించాము. అప్పట్లో రష్యావారు భారతీయులు మా మిత్రులే, కాని చైనీయులు మా సోదరులన్నారు. చైనా మన దేశం మీద దురాక్రమణ జరిపిన రోజులవి. తరువాత పరిస్థితులలో మార్పువచ్చింది. ఒకసారి నా మిత్రులు వాజ్‌పాయ్ నాతో ఒక గ్రామంలో మాట్లాడుతూ "ఆమె దుర్గాదేవి. ఆమె గాబట్టే ఈ విజయం సాధించగలిగింది" అని పొగిడారు. నేనెంతో సంతోషించాను. ఆయనంటే గౌరవం పెరిగింది.

ఆమె ఆ పని చేయగలిగింది. కాని దాని వెనుక రష్యా అండదండ లున్నాయి. ఆపత్కాలంలో వారి సహాయం మరువలేనిది. అంత సహాయం చేసింతరువాత మనకు రష్యాతో సంబంధమేమిటని ఎవరనగలరు. నేను చెప్పలేను.

అమెరికా సంగతి ఏమిటి? అమెరికా ఎందుకు తప్పుదారి తొక్కింది? నేను చెప్పేదంతా కాంగ్రెస్‌పార్టీ అధికార పాలసీ అనుకోవద్దు. నేను చెప్పేమాటలలో లౌక్యం తక్కువ. నాకు అమెరికా వ్యవహారం నచ్చలేదు. ఇప్పటికీ ఆ దేశంలో నాకెందరో మిత్రులున్నారు. ఆ రోజుల్లో ట్రూమన్‌ను కలిసి ఆయన సహాయాన్ని కోరాను. తరువాత ఆయన సహాయపడ్డారు. నేను అప్పుడు మంత్రినికాదు. పేద రైతుల ప్రతినిధిని మాత్రమే. ఇప్పుడు వారు పూర్తిగా తెలివిహీనులుగా

అంతరార్థమేమి? మనం దీర్ఘంగా ఆలోచించాలి. మనం విశాలమైన దృక్పథం గలవారం. వారు మనకంటే కొంచెం ముందడుగు వేశారే అనుకోండి. మనం వారికంటే గూడా విశాలంగా ఆలోచించగలవారమే. ఈ ఒప్పందం కుదిరితే మంచిదే.

అమెరికావారు యిచ్చిన అస్త్రాలన్నీ మనమీద ప్రయోగింపబడవని మనకు గట్టి హామీకావాలి. ఇటువంటిదేమీలేదు. అంతేకాకుండా ఈ మధ్య ముఖ్య పదవిలో వున్న ఒక అమెరికన్, యీ సప్లయిలన్నీ భారతదేశంనుండి యుద్ధప్రమాదం నుండి రక్షించుకోవడానికే పాకిస్తాన్‌కు యిస్తున్నామని ప్రకటించారు. ఎంతటి దారుణమైన ఆరోపణ! అమెరికా వారికి మనబోటి శాంతికాముక దేశాలమీద యిట్టి నిందారోపణ వేయడానికి అంతరాత్మ ఎలా అంగీకరించింది? అమెరికనులే యింతటి సమర్థులు, వారి రాజ్యాంగనీతి ఏమిటి? వారి మీద మనం ఎందుకు గౌరవం చూపాలి?

మన దేశం సుసంపన్నం కావాలనీ, శక్తిసంపన్నం కావాలనీ, మన ప్రజలు ఎలాంటి యిడుములు లేకుండా సుఖజీవనం చేయాలనీ నేను కోరుకుంటాను. అదే మన ప్రధాని కోరిక కూడా. ఆమె కోరిక సఫలం కావాలి, అందుకు మన అందరి అండదండలు ఆమెకు కావాలి. ప్రస్తుత ప్రపంచం అగ్నిపర్వతం మీద నిలబడినట్లున్నది. నేను దీర్ఘకాలం, పూర్తికాలం జీవించాలని కోరుకుంటాను. ప్రతి నిమిషం సంతోషంగా గడపాలని కోరుకుంటాను. ఈ యుద్ధ మేఘాలవల్ల నాకు మనశ్శాంతి లభించటంలేదు, ప్రతి నిమిషం నాకు, నా ప్రజలకు, వెనుకబడిన తరగతులకు, హరిజన, గిరిజనులకు అందరికీ ఈ యుద్ధమేఘాలు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి.

అస్సాం సమస్యకు సమాధానంలేదని నా మిత్రులు ఫిర్యాదు చేస్తున్నారు. వారికి విసుగు పుడుతున్నది. ప్రతిపక్షం వారి సహకారాన్ని గూడా కోరాము. కాని ఉపయోగంలేదు. చైనా గోడకట్టాలని వాళ్లు కోరుతున్నారు. మన ప్రధాని ఈ విషయంలో వీలైన చర్యలన్నిటినీ తీసుకుంటున్నారు. అవతలివైపు నుంచి ప్రతిఘటన ఎక్కువైంది. అందువల్ల నిదానంగా పని జరుగుతున్నది. మనకు జాగ్రత్తగూడా అవసరం కదా.

మన పొరుగుదేశ స్వాతంత్ర్యానికి మనం కృషిచేశాం, సహాయపడ్డాం, ఆ దేశపు పుటకకే మనం మంత్రసానితనం చేశాం. అటువంటి దేశంతో మనం తగాదాపడటం ఆలోచనలేని పని. కొంచెం ఓపికపట్టాలి. అస్సాం యువజను లున్నారు. వారు యివాళ ఒకటి చెప్పి, రేపొకటి మాట్లాడతారు. అందువల్లనే వారికంటే వయసులో పెద్దది, ఆలోచనా పరిపక్వత కలిగినది, మన ప్రధాని వారితో ఓపికగా సంభాషణలు జరుపుతున్నారు.

నా కోరిక ఏమంటే, ప్రతిపక్షాలలో వున్న నా మిత్రులు బాధ్యతాయుతమైన, క్రమశిక్షణగల, పోట్లాటకుదిగినా సామరస్యం చూపే పద్ధతిగల ప్రతిపక్షంగా వ్యవహరించాలి.



1973లో రాష్ట్రపతి వి.వి.గిరితో రంగాజీ



రాష్ట్రపతి జైల్‌సింగ్‌తో ఆచార్య రంగాజీ

# వ్యవసాయ కూలీలకోసం కృషి

**–ఆచార్య రంగా అనుభవాలు (1979)**

వ్యవసాయ కూలి సంఘాలు వాటితోపాటే రైతు సంఘాలు స్థాపించడానికి నేను 1923లోనే ప్రథమ ప్రయత్నాలు ప్రారంభించాను. అప్పట్లో మా స్వగ్రామమైన నిడుబ్రోలులో ఏ సమావేశం జరపాలన్నా చాలా యిబ్బందిగా వుండేది. అందుకే భారతీదేవిగారు 'గో భూమి' (మా నివాసగృహం) నిర్మాణం మొదలుపెట్టారు. దీనితో పాటే కార్యకర్తల సమావేశాలకు అనుకూలమైన నిర్మాణం కూడా గ్రామీణ ప్రజా సహకారంతో కొనసాగింది.

1923 సెప్టెంబరులో నిడుబ్రోలుకు సమీపగ్రామమైన అప్పికట్లలో ప్రప్రథమ కర్షక మహాసభ జరిగింది. ఈ కృషి ఎక్కడివరకూ వెళ్ళిందంటే అఖిలభారత కిసాన్ కాంగ్రెస్, కిసాన్‌సభ, కిసాన్ సమ్మేళన్, రైతుసంఘం వగైరా వివిధ నామాలతో దేశవ్యాప్తంగా నెలకొన్నాయి.

కానీ, వ్యవసాయకూలీల సంఘాలు ఇలా పెక్కు విధాలుగా ఏర్పడలేదు. దీనికి కొన్ని కారణాలున్నవి. కూలీలలో ఎక్కువమంది క్రైస్తవ మిషనరీలమీద ఆధారపడటం, భూఖామందుల అజమాయిషీకి లొంగివుండలసిన స్థితిలో వుండటం, అప్పట్లో పంజాబ్, బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో బ్రాహ్మణేతరాధిపత్యంలో వుండిపోవటం మొదలయిన అడ్డంకులు ఎదురయ్యాయి. అయినప్పటికి నాతోపాటు కొందరు సాహసంతో నడుంగట్టి నెల్లూరులో యానాది సంఘం (అప్పట్లో యానాదులు అస్పృశ్యులుగా ఎంచబడకపోయినప్పటికి - హరిజనులవలె అణగారే ఉన్నారు.) స్థాపించారు. ఈ సంఘాల ద్వారా కూలి రేట్లు పెంచాలనీ, జీవన పరిస్థితులను మెరుగుపరచాలనీ సమ్మెలు కూడా చేశాం. అయితే ఎక్కువ సంఖ్యలో వున్న పాలెం కూలీలు భూఖామందులమీదనే ఆధారపడవలసి వుండటంవల్ల మా ఉద్యమం మే మాశించినట్టు పెరిగి శాఖోపశాఖలుగా విస్తరించలేదు.

అప్పుడు నేను పరిస్థితి అర్థం చేసుకున్నాను. కేవలం కూలీల సంఘాలను ఏర్పాటు చేయటమంటే వారి స్థితిగతుల దృష్ట్యా సాధ్యం కాదని, రైతాంగాన్ని కూడగట్టుకోవలసిన అవసరం వుందనీ అవగతం చేసుకున్నాను.

రైతు సంఘాల, కూలి సంఘాల సామరస్యమే నా ఆశయ సాధనకు మార్గమని అర్థమైంది.

జమీందారులకు వ్యతిరేకంగా రైతు సంఘాలను స్థాపించటంవల్ల కలిగే ప్రమాదాలేమిటో బీహారులోని కొందరు జమీందారులు గ్రహించి, అక్కడ వారే కొన్ని

స్వరాజ్యం వచ్చాక 1948లో కనీస వేతనాల బిల్లును శ్రీ జగ్‌జీవన్‌రాం తెచ్చారు. నేను, పార్టీ ద్వారా ఆ బిల్లుని నెగ్గించడానికి పోరాడాను. కానీ, కొన్ని రాష్ట్రాలు దాన్ని పూర్తిగా అమలు జరపడానికి వెనుకాడాయి. నెలసరి సాలుసరి కూలికి పనిచేసే వాళ్ళంతా ఈ పరిధికి లోబడటానికి వెనుకంజ వేయటంతో మా ప్రయత్న ఫలితం చాలా కొద్దిమందికే దక్కింది! అంతేగాక ఈ చట్టాన్ని గ్రామీణ ప్రాంతాల్లో అమలు జరిగే తీరును అజమాయిషీ చేసేందుకు ఇన్‌స్పెక్టర్లలాంటి వాళ్ళెవరూ లేరు.

ఫలితంగా గ్రామీణ శ్రామికులకు ప్రమాదాలు సంభవిస్తే నష్టపరిహారం చెల్లించే చట్టం, కనీస వేతనాల చట్టం, సక్రమ వేతన చెల్లింపు చట్టం మొదలైన సౌకర్యాలను వేటికీ నోచుకోలేక పోయారు - మేము 1928-29లో రాయల్ మిషన్ ఫర్ లేబర్ ముందెంత వివరించినా, అంతేకాదు 1946, 51, 57 ఆఖరికి 77 ఎన్నికల ప్రణాళికల్లో రాజకీయ వాగ్దానాలు చేయటంతోనే సరిపోయింది!!! కాగితాలమీద మాత్రం మిగిలిపోయాయి. ఈ రోజుకి (1979) ఆ రైతుల, కూలీల, కౌలుదార్ల సమస్యలు ఒక కొలిక్కి రానేలేదు. వారి గతి నిస్పృహాయంగా, నిరాశాజనకంగానే ఉండిపోయింది. తీరా ఫలితమంటూ లేకపోయినా తమకొక గుర్తింపు, సంఘం, హక్కులు, అవకాశాలు ఉన్నాయన్న సంగతిని మాత్రం గ్రహించి అవసరమయితే పోరాడటానికి సిద్ధపడగల స్తోమతును యిచ్చాయి.

1971 నుంచి 76 వరకు సాగిన కాంగ్రెస్ పాలనలో ఈ దళిత జనాల ఉన్నతికి దీర్ఘకాలిక కృషి జరగటం ప్రారంభమైంది. ఇది ఒక దృఢనిశ్చయంతో, నిర్మాణాత్మకంగా మొదలయింది. ఇండ్ల స్థలాల పంపిణీ సాగింది. సీలింగుకు మించిన భూముల పంపకం మొదలయింది. ముఖ్యంగా వెట్టిచాకిరీ రద్దయింది. పారంపర్యపు చాకిరీ పద్ధతి తొలగిపోయింది.

దీనితో దళిత, పేద, హరిజనులు తమ కోసం, తాము సమాజంలో తలెత్తుకోడానికి ఒక విప్లవాత్మకమైన కార్యక్రమం మొదలయిందని సంతోషించారు.

దురదృష్టం, ఇందిరమ్మ కాంగ్రెసు ఓడిపోయింది. ఉత్తరాదిన భూస్వామ్య కులాల్లో బలీయులు హింసాయుత చర్యలకు దిగారు. ప్రభుత్వం పేదలకు పంచిన భూములను స్వాధీనం చేసుకోడానికి!!! హరిజనులకు తదితరులకు మంజూరు చేసిన ఆ భూములను తిరిగి పెద్దలు స్వాధీనం చేసుకోవడానికి హింసాయుత ప్రయత్నాలకు ఉత్తరాది నాయకులు ప్రోత్సాహం యిచ్చారు.

కూలీలు సంఘాలను నెలకొల్పుకుని తమ హక్కుల కోసం ప్రయత్నాలు చేయడాన్ని ప్రోత్సహించాలన్న నలభై ఏళ్ల నా డిమాండును రైతాంగ విద్యాలయ పట్టభద్రుడు, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్ర వర్మ అమలు జరపాలని ప్రయత్నించినప్పుడు ఆయన జనతా మంత్రి అయినప్పటికీ నేను పూర్తిగా ఆయనకు సహకరించాను. ఇలాంటి కేంద్రాన్నే 1923లో నేను నిడుబ్రోలులో స్థాపించాగదా! మళ్ళీ ఆలాంటి కేంద్రాన్నే 24-10-1979న నిడుబ్రోలులో ప్రారంభించే అదృష్టం నాకు కలిగింది.

నేనూ, మాజీ ముఖ్యమంత్రి (కీ.శే.) రామస్వామి రెడ్డియార్ కలిసి 1948-49లో భూసంస్కరణల సంఘానికి సమర్పించిన నివేదికలో ఆనాడే స్పష్టంగా చెప్పాం. "జమిందారీ విధానం రద్దుకావాలి, పెద్దకులాలవారి బారినుంచి వ్యవసాయ కూలీలకు విడుదల జరగాలి, వీటికితోడు 'అంటరానితనం' నామరూపాలు లేకుండా పోవాలి, ఎంతో కొంత చిన్న భూఖండాన్నయినా యీ పేదలకు పంచనిదే, వారికి స్వయంవృత్తిని కల్పించనిదే వారి కోసం ఎన్ని యితర ప్రయత్నాలు చేసినా లాభంలేదు, ఫలించవు" అని ఖచ్చితంగా చెప్పాం.

1946-51లో ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా నేనున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయకూలీల కాంగ్రెస్‌ను నెలకొల్పటమే కాదు, జిల్లావారీ శాఖలను ఏర్పాటు చేసి వ్యవసాయ కూలీలయిన హరిజనుల సాంఘిక ఆర్థికగతులను మెరుగుపరచడానికి తీవ్రమైన కృషి చేశాను. అప్పటిలో శాసనసభ్యుడుగా ఉన్న శ్రీ బి.ఎస్. మూర్తి తర్వాత కేంద్రంలో కార్మిక మంత్రి అయి, ఈ వ్యవసాయకూలీల కమిటీకి ఛైర్మన్ అయినారు. పార్లమెంటుసభ్యులు శ్రీ అంజనప్ప అప్పుడు కార్యదర్శి, అప్పుడు మేమొక పథకం వేసుకున్నాం. మొట్టమొదటిసారిగా ఇళ్ళస్థలాలను, ప్రభుత్వ భూములను గ్రాంటుగా కొంత భూమిని సేకరించాలి. వీటిని హరిజనులకు పంచాలి. ఆవిధంగా చేరే ఆ చారెడు యింటి మీద, భూమి మీద అతనికి హక్కు కలుగుతుంది. లేబర్ కాంగ్రెసు కూలి సంఘాల నిర్మాణానికి దోహదం చేయలేదు.

ఇక యిప్పుడో!

ఇందిరమ్మ కలిగించిన ఉత్తేజంతో - ఆమె పార్టీవారుగానీండి, ఇతర పార్టీలవారు గానీండి రాష్ట్ర ప్రభుత్వాలు, నాయకులు, కార్యకర్తలు - శాసనసభలలో ఉన్నా, లేకపోయినా "హరిజనులకు ఇళ్ళ స్థలాలు యివ్వాలి, ఇళ్ళు కట్టాలి, భూములు పంచాలి. ప్రాథమిక అవసరాలు తీర్చాలి" అంటూ హరిజన, గిరిజన, దళితవర్గాలను గురించి మాటలు చెపుతున్నారు, కొందరు పనులూ చేస్తున్నారు.!!!

ఈ కూలీల కోసం ఏడాదికి లక్ష యిళ్ళు కట్టాలని కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రతిజ్ఞ చేసి, పథకాలు నడుపుతున్నాయి.

ఇక జరుగబోయే దేమిటి?

రైతులు కూలీలకు తగిన వేతనాలు చెల్లించటం, ప్రభుత్వ భూములలో అంతో యింతో కూలీలకూ అందితే వారిని కూడా స్వయం వృత్తివారుగా గుర్తించటం, సొంత ఇల్లున్న సంసారిగా భావించటం, ప్రమాదాలు జరిగినప్పుడు పారిశ్రామిక కార్మికులవలె వ్యవసాయ కూలీలకు గూడా నష్టపరిహారాన్ని యివ్వటం, అన్నిటికంటే ముఖ్యం రైతులు - కూలీలు సామరస్యంతో, సమరసభావంతో సహజీవనం చేయగలగటం - దీని ఫలితంగా అధికాహారోత్పత్తి జరగటం, గ్రామాల్లో హింసాకాండ నశించి, శాంతి, సౌభాగ్యం వర్థిల్లటం ఇదే నా అర్థశతాబ్దపు ఆకాంక్ష!

వీళ్ళంతా స్వతంత్రులుకారు. వీళ్ళ తిండి తిప్పలు, కష్టసుఖాలూ అన్నీ వాళ్ళు పండించిన పంటకి లభించే ధర మీద ఆధారపడి వుంటాయి.

కూలీల కూలి పెంచండని 1923లో నేను అడిగినప్పుడు "పంటల ధరలు పడిపోయి రైతే ప్రమాదంలో పడితే కూలి పెంచేదెలా? అన్నారు. 1933లో మన కార్యకర్తలు మళ్ళీ కనీస కూలీ అయినా యిమ్మని ఆందోళన చేస్తే "కూలీలు ఒప్పుకుంటే మామూలుగా ఎప్పుడూ యిచ్చే కూలే యిస్తాం" అన్నారు. సరే, కూలీలు ఆ మాత్రమైనా పొట్టనింపుకుంటారని తృప్తి పడ్డాం. కానీ రైతు మాటేమిటి? అందుకు మళ్ళీ మేము ప్రభుత్వంతో జగడానికి దిగాం. శిస్తులు, సెస్సులు, అప్పులు అన్నీ ఉత్పత్తుల రూపంలోనే రైతులు చెల్లిస్తారన్నాం. ఆఖరికి దీన్నలు ప్రభుత్వం, ఇటు రైతు కూలీలూ కూడా ఒప్పుకోలేదు. చివరికి తేలిందేమిటి? రైతులకు తగినంత ధర లభించినప్పుడే ఈ మొత్తం సమస్యలు తీరతాయని!!

ఆఖరికి మధ్యతరహా, చిన్నతరహా రైతాంగాన్ని కూడా సపోర్టు ప్రైసెస్ ద్వారా ఆదుకోవలసి వచ్చింది. మరోపక్క ఈ పంటల్ని సబ్సిడీ రేట్లకి వాడకందార్లకు అమ్మాల్సివచ్చింది.

వ్యవహారమంతా ధరలమీద ఆధారపడిందని తేలిందిగా!పంటరాగానే అమ్మాల్సి రావటం, తరువాత అవసరాలకి ఎక్కువ ధరలకి కొనడం మధ్యతరగతి రైతులక్కూడా తప్పలేదు. ఆఖరికి పనికి ప్రతిఫలంగా ధాన్యాన్నో, గోధుమనో తీసుకున్న కూలీలు వాటిని వర్తకుల కివ్వడానికి కూడా సపోర్టు రేటు అవసరమైంది.

అందుకే ఇన్ని దశాబ్దాల నుంచి నేను ఈ వ్యవసాయోత్పత్తుల ధరల గురించి ఆందోళన చేస్తూ వచ్చాను. ధరలను సక్రమపరిస్తే, రైతులు, కూలీలు కనీస జీవన ప్రమాణాన్ని నిర్వహించుకో గలుగుతారు.

ప్రపంచవ్యాప్తంగా వినిమయ వస్తువుల ధరలు చిక్కుల్లో పడినపుడు (1929-30) నేను రైతుల ఋణాలన్నిటినీ రద్దుచేసి అప్పులవాళ్ళ బారినుంచి, బ్యాంకు వత్తిడుల నుంచి బయటపడే ఏర్పాటు చేయాలని వాదించాను. దీనివల్ల భూములు రుణాలవల్ల అన్యాక్రాంతం కాకుండాను, వినియోగదారులకూ రక్షణ.

యుద్ధానికి ముందు రోజుల్లో (1935-39) రైతు రక్షణ సంఘాల్లో, రైతాంగ సమాఖ్యల్లో ఏండ్లతరబడి తిరిగి, అప్పటి బ్రిటిషు ప్రభుత్వంతో ఈ రక్షణల గురించే తీవ్రంగా పోరాడినాను. రాష్ట్రాలలోని కాంగ్రెసు - కాంగ్రెసేతర ప్రభుత్వాలచేత మొత్తంమీద "ఋణ విముక్తిచట్టాలు" చేయించగలిగాను. అప్పట్లో నాతోపాటు అఖిలభారత కిసాన్ ఉద్యమకర్తలు, కిసాన్ కాంగ్రెస్ సంస్థ ఎంతగానో పాటుబడ్డాయి.

అప్పులపాలై వున్న రైతులు వాటిని తీర్చటం కోసం భూముల్ని ఏదో ధరకి అమ్ముకు పోవలసిన దుస్థితి తప్పింది.

మరి పండించినవాటికీ ధరలు పలక్క, భూమికి ధరలేకపోతే రైతు ఏదో కాడికి ఉన్న భూముల్ని అమ్ముకోక చేసేదేముంది.

---

దీన్ని గమనించేసరికి నాకెంతో ఉత్సాహం కలిగింది. ఇదేవిధమైన తీవ్ర చర్యల్ని వెంటనే అమలుజరపమని ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చా. "విప్లవ రయితాంగం" (1947); "జాతీయ విప్లవ పథం" (1946); "ప్రపంచ కర్షకుల సవాలు" (1957) అనే నా మూడు గ్రంథాల ద్వారా కేంద్రాన్ని హెచ్చరించాను. నేటికీ మళ్ళీ మళ్ళీ హెచ్చరిస్తున్నా.

గ్రామీణ ప్రాంతాలలో కో-ఆపరేటివ్‌లు, తక్కావీ రుణాల సెంటర్లు తెరిచి తక్కువవడ్డీకి రయితులకు అప్పులిచ్చే పెద్ద పథకాన్ని అమలు జరపాలని 1923 నుంచి వాదిస్తున్నా. జాతీయ బ్యాంకులు, రిజర్వు పరిశ్రమల కోసం పెద్ద పెద్దగా అప్పులిస్తున్నట్టే రయితలకు్కూడా పెద్దయెత్తున రుణ సౌకర్యం కల్గించాలని నా వాదన. అయితే వ్యవసాయోత్పత్తుల ఆధిక్యతకి ఈ పథకం ఎంతగా సహకరిస్తుందో గుర్తించలేని స్థితిలోనే మన వాళ్ళింకా ఉన్నారు.

వ్యవసాయార్థిక సంస్థ (అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్)ను వెంటనే నెలకొల్పాలని 1956లో నేను రాజ్యసభలో చేసిన డిమాండ్ ఇంతవరకు అమలులోకే రాలేదు. వీళ్ళు పెట్టిన "అగ్రికల్చర్ రీ ఫైనాన్స్ కార్పొరేషన్" మన రయితుల అవసరాలలో కొద్దిభాగం మాత్రమే తీర్చగలదు.

కొన్ని బ్యాంకుల్ని జాతీయంచేశాక ఇవి కొందరు చిన్న రైతులకు, కూలీలకు కొంత డబ్బును మళ్ళించాయి. అయితే వీరంతా సుమారు 36 శాతం వరకు వడ్డీ చెల్లించాల్సిన కష్టదశలో ఉన్నారు!

కూలీల కనీస జీవన వేతనాల చెల్లింపును, స్వయం వృత్తిపరులైన రైతులకు పరిహారాలను, చౌక ధరలకు (సబ్సిడీ రేట్లకు) పేదలకు ఆహార ధాన్యాలను పంపిణీ చేయడానికీ, రైతు-కూలీల మధ్య సామరస్య సాధనకు ప్రయత్నం చేయడానికి పర్యవేక్షణ, అజమాయిషీ చేయగల ప్రభుత్వ యంత్రాంగం దురదృష్టవశాత్తూ లేనేలేదు!

కూలీలు, రైతాంగం దోపిడీకి గురి అవుతున్నారంటే, రైతాంగం ఋణదాతల, పై పెద్దల దోపిడీకి గురవుతున్నారు. ఈ దుస్థితి తొలగించాలని నేను 1926 నుంచి ఘోషిస్తున్నాను.

పారిశ్రామిక కార్మికులు పొందుతున్న రక్షణలవంటివాటిని రైతుకూలీలు కూడా పొందాలని నేను కేంద్ర శాసనసభలో, పార్లమెంటులో, ఆతర్వాత ప్రపంచ కూలీల మహాసభ (1948)లలో గోలపెట్టాను. ముఖ్యంగా పనిలో ప్రమాదాలు జరిగినపుడు పరిశ్రమలో కూలీలకిచ్చే నష్టపరిహారాన్నే వ్యవసాయ కూలీలకు కూడా యివ్వాలని నొక్కిచెప్పాను. ("కిసాన్ మరియూ కాంగ్రెసు" అనే నా గ్రంథంలో ఆ వివరాలు చూడవచ్చు)

నేను చేస్తూ వచ్చిన ఈ ఒత్తిడి మూలంగా ప్రపంచ కార్మిక సమాఖ్య తన దృష్టిని కూలీల దిశగా కొంత మార్చుకుంది. 1936లో నేనూ శ్రీ వి.వి.గిరి "దక్షిణ భారత రైతు - కూలీ - ఫెడరేషన్"ను లేవదీశాం. కూలీల కనీసావసరాలను గురించి మేమిద్దరం

# రైతులకోసం సత్యాగ్రహం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "పెడుక్కి, పిచ్చికి ఒకే మంత్రం" లా వ్యవహరించటం సరికాదు. ధాన్యం, చెరకు, గోధుమ పండించే రైతులు అప్పుడప్పుడు తమ ధరలలో తీసుకురావాల్సిన మార్పులను ప్రభుత్వం దృష్టికి తెస్తుండాలి. రైతులు నడిపే ఇట్టి ఉద్యమాల్లో, ఆందోళనలల్లో నేను ముందు నిలుస్తున్నా. పార్లమెంటులో నేను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించబడినా పంజాబు, హర్యానా రాష్ట్రాల్లో కాంగ్రెసు నడిపిన సత్యాగ్రహాల్లో పాల్గొన్నాను. 1969లో ఆ రాష్ట్రాల్లో చెరకు రైతులు స్థానిక కాంగ్రెసు నాయకుల నాయకత్వాన నడిపినాను, నేను పాల్గొని - మిల్లులవారు "చట్టరీత్యా పేర్కొన్న ధరలకు" చెరకుకొనే పర్యంతం పట్టు విడువలేదు.

"మీరు మాకు పంపిన చర్చనీయాంశాలు నాకేమీ సంతోషం కలిగించలేదు. క్రితంసారి మీరు ధాన్యంధర విషయంలో పంపిన 'సపోర్టు ధర' చాలా అసంతృప్తిగా వుంది. తగిన విధంగానూ లేదు. లోగడ నేనో విషయాన్ని చెప్పాను. దాన్నే మళ్ళీ యిప్పుడు చెపుతున్నా. రాష్ట్రాలు బాధ్యతాయుతమైన అధికారాలుగలవిగా నిర్ణయించబడినాయి. అవి ఇటు ఉత్పత్తిదారులకు, అటు వినియోగదారుల అవసరాలకు బాధ్యత వహించి నిర్ణయాలు చేయాలి. అవి ప్లానింగ్ కమిషన్ వంటి ముఖ్యమైన సంస్థలు. ఈ ధరల నిర్ణాయక సంఘం సిఫారసులు రాష్ట్ర ప్రభుత్వాలకు అసంతృప్తికరంగా ఉన్నాయంటే ఈ సంఘం ప్లానింగ్ కమిషన్ వైపు పక్షపాతం వహిస్తోందనిపిస్తుంది. "సుమారు 1964 నుంచి ఈ ధరల సభ నిర్ణయాలు రైతులకు వ్యతిరేకంగానే ఉంటున్నాయి. అందువల్ల కేంద్రప్రభుత్వం ధరల పెంపుదల విషయంలో అనుకూలంగా ఉండాలి".

ఆయన యిలా ఎందుకన్నారు? ఇలా ఎందుకు జరుగుతోంది? ధరల సభ ఆర్థిక విధానాలలో లోపమా? లేక ఈ సభ మీద ప్లానింగు కమీషన్ ప్రభావ ప్రాబల్యమా? ఈ సభ నిర్ణయించిన ధర 'ఎక్కువగా' ఉందని కేంద్రం కనీసం ఒకసారైనా అన్న పాపాన పోలేదు.

ధరల సభ నిర్ణయించిన ధరలమీద కొంత అధికంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాల్సి వుంది.

దీన్నిబట్టి నాకేమనిపిస్తోందంటే ఈ సభ 'తప్పు నిర్ణయాలు చేస్తోందనీ, ప్లానింగు కమిషన్ను, పట్టణాలలోని వాడకందారులనూ తృప్తిపరచటంకోసం వ్యవసాయదారులకు వ్యతిరేకంగా నిర్ణయిస్తోందని!

ఈ వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణాయక సభ ఆదర్శ, నిర్మాణ, నిర్వహణల వెనుకగల ప్రధానోద్దేశమేమిటి? పాత కాలపు మార్కెటింగ్ విధానాన్ని, ఉత్పత్తికి, అవసరాలకు మధ్యగల పోటీ, అర్హతలు లేకుండా అమలు జరపకుండా చూడటం! అయితే ఈ ధరల సభ ఇంతటి ముఖ్యాంశాన్ని అమలు జరపాలన్న ధ్యేయం దీని అమలు ధోరణిలో కనిపించటంలేదు. సమాజం వేగంగా పరుగెత్తుతోంది. కనీస వేతనాలు

ఇంతకీ నేను వినియోగదారులను దోపిడీకి గురిచేయమని కాదు చెప్పుతున్నది. నా మాటలు అర్థం అది కానే కాదు. వినియోగదారుల్లో సంపదగలవా రున్నారు. ఎక్కువ మంది పేదలున్నారు. అందువలన పేద వినియోగదారుల కోసం చౌకడిపోలు కావాలి. పబ్లిక్ పంపిణీ షాపులు వీరికోసం తెరవాలి. ఇంతకుముందటి ప్రభుత్వం ఈ షాపులు చాలా తెరిపించింది. ఇప్పటి ప్రభుత్వం, రాబోయే ప్రభుత్వం కూడా పార్టీ - కులం-తెగ -భాష వగైరా భేదాలు లేకుండా ఇలాంటి షాపులను ఎక్కువగా తెరిపించాలి. ఇప్పటికే ధాన్యాలను చౌకగా పేదలకు అమ్మే షాపులు చాలా పనిచేస్తున్నాయిగా!

నేను చెప్పేదేమిటంటే ఉత్పత్తిదారుల ప్రాథమికావసరాలమీద దృష్టిని కేంద్రీకరించం డని! ఇది మా దృక్పథమనే విషయమని కూడా ప్లానింగ్ కమిషనుకి మామాటగా చెప్పండి. అలాంటి సూచనను మీరు అందించకపోతే ఆ కమిషన్ తన పలుకుబడిని మంచో, చెడో ఇటు నిర్ణయ సభ మీద వినియోగదారుల దృష్టి నుంచే ప్రయోగిస్తుంది!

గత ఆరేళ్ళలో (1979 ముందు) పెట్రోలు గాని, దాని ఉత్పత్తి వస్తువులైనా గాని ఉత్పత్తుల ధరలు 400 శాతం పెరిగాయి. ఎందుచేత?

పశ్చిమ రాజ్యాలవారు తమను రాజకీయంగా బలపరుస్తూ, కొన్ని రాయితీలు కల్పించడం ద్వారా ఆ దేశాలకు చెందిన లోహాలను అమ్మకంలో దోపిడీ చేసి, అత్యధిక లాభాలు పొందుతున్నారన్న ఉద్దేశంతో చమురు ఉత్పత్తి దేశాలు తాము అత్యధికంగా ఉత్పత్తి చేసే చమురు ధరను పెంచేస్తున్నాయి. అందువల్ల ఆ దేశాలు కోరిన ధరకు చమురు సరఫరా చేయడానికి అవి అంగీకరించటం లేదు. ధరను నిలకడగా వుంచడానికి ఒప్పడం లేదు. ఎందుచేత?

ఇప్పుడు చమురుద్వారా ఆర్జించిన అధిక సంపదల ఫలితంగా వారు ఇతర దేశాల మీద ఆధారపడవలసిన అవసరం తీరిపోయింది. రాజకీయంగా, ఆర్థికంగా వారు స్వయం సమృద్ధిని సాధించుకోగలిగారు. కనుక చమురు ధరను నిలకడగా ఉంచాల్సిన, పెంచకుండా ఉండాల్సిన అవసరం వాళ్ళకేమిటి?

రైతులకిచ్చే గిట్టుబాటుధరవల్ల పేద వాడకందారులు కొనుగోలు చేయలేకపోతే దానికి పరిష్కారాన్ని పరిశీలించి అమలు జరపవలసిన బాధ్యత సమాజంమీద వుంటుందిగాని, పేద వినియోగదారులు కొనలేకుండా వున్నారు గనక తమ గతి ఏమైపోయినా పంటలు పండించి, ఆ ధరలకే ప్రజలకు అందించవలసిన అవసరం రైతుల మీద లేదు.

పంటలు ఎక్కువగా పండినా, తక్కువగా పండినా ఆ ధరలకే అమ్ముకుని రైతులు నష్టపడుతూ వుండాలా?

ధరలు ఒకలాగే వుండిపోవాలని ఓ సభ్యుడన్నాడు! ఇది తప్పు. పంట ఎక్కువ పండిందనుకుందాం. "అప్పుడు ధరలను పెంచవలసిన అవసరం వుండదు. అప్పుడు ఉత్పత్తి ఖర్చులు ఎంత అయ్యాయనే ప్రశ్నే రాదుగదా అని!" అసంతృప్తికరమైన ఈ ఆలోచనకు నేను బలమైన మినహాయింపు చెపుతాను. దీన్ని గురించి ఆలోచించండి.

ఆ తరువాత ఉపాధ్యక్షులుగా కూడా ఎన్నికైనారు. ప్రాథమిక విద్యా విధానంపై శ్రీ రంగా ఆధ్వర్యాన పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్, ఒరిస్సా తదితర ఉత్తరాది రాష్ట్రాలలో కూడా రైతాంగ విద్యాలయాలు స్థాపించబడ్డాయి. సోషలిస్టులు, కమ్యూనిస్టులు, రాడికల్స్ పార్టీవారు కూడా రాజకీయ పాఠశాలలు ప్రారంభించారు. రంగాజీ వయోజన విద్యావ్యాప్తికి చేసిన కృషికి గుర్తుగా 1987 ఏప్రిల్ 23న ఢిల్లీలో జరిగిన ఒక ప్రత్యేక సభలో "నెహ్రూలిటరసీ అవార్డు"ను ఉపరాష్ట్రపతి శ్రీ శంకర్ దయాళ్ శర్మ రంగాజీకి బహూకరించారు.

## చేనేతకు చేయూత

దేశ ఆర్థిక దుస్థితికి చేనేత పరిశ్రమను నిర్లక్ష్యం చేయడం కూడా కారణమని ఆచార్య రంగా గ్రహించారు. 1925-1926లో మద్రాస్ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించి చేతి వృత్తులవారి ఆర్థిక స్థితిగతుల గూర్చి పరిశీలించారు. అంతకుముందు శ్రీ రమేశచంద్రదత్తు, శ్రీ లాలాంజపతిరాయ్‌లు చేతి పరిశ్రమలపై చేసిన పరిశోధనలను శ్రీ రంగా పరిశీలించారు. ప్రత్యేకంగా చేనేత పరిశ్రమ, ఖద్దరు ఉత్పత్తి, ఆర్థిక పరిస్థితులపై పరిశోధనలు జరిపి, యీ పరిశ్రమల ఆర్థిక పునర్నిర్మాణ సూత్రాలను సూచించు గ్రంథము (థీసిస్) ను ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి నివేదించారు శ్రీ రంగా. భారతదేశ ఆర్థికాభ్యున్నతికి ఖద్దరు, చేనేత పరిశ్రమలు అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని వివరించారు. ఇవి భవిష్యత్తులో హెచ్చుమంది ప్రజలకు జీవన భృతి కల్పించే వృత్తులని పేర్కొన్నారు. 1925లో ఆంధ్రదేశమంతటా అన్ని జిల్లాలలోను చేనేత సంఘాలను శ్రీ రంగా స్థాపించారు. పారిశ్రామిక వేత్తల నుండి ప్రతిఘటన ఆయనకు ఎదురయింది చేనేత పనివారు కూడా వర్గ సంఘముల ఆవశ్యకతను అప్పట్లో గుర్తించలేక పోయారు. ఈ కారణంగానే ఆనాడు వారికి కేటాయించిన రెండు శాసనసభాస్థానాలనూ, మిల్లుల వారే హస్తగతం చేసుకున్నారు. ఈ విషయాలన్నింటినీ సభలు పెట్టి శ్రీ రంగా వివరించితేగాని ఆవర్గాలకు కనువిప్పు కలుగలేదు. ఆచార్య రంగా సలహా పెడచెవిని పెట్టినందుకు తమకు జరిగిన నష్టాన్ని గూర్చి మదనపడ్డారు. ప్రత్యేకంగా చేనేత పరిశ్రమ అను గ్రంథాన్ని వ్రాసి 1930లో ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. చేనూలు ఆర్థిక శాస్త్రాన్ని కూడా రచన చేశారు. శ్రీ పెండెం వెంకట్రాములు సహకారంతో 1936 జులై 17, 18 తేదీల్లో ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక మహాసభను శ్రీ రంగా ఉప్పాడలో జరిపారు. 1937 అక్టోబరు 30న కలకత్తా అఖిల భారత కాంగ్రెస్ మహాసభల సందర్భంగా ఆచార్య రంగా కాంగ్రెస్ అసెంబ్లీ సభ్యులను ఆహ్వానించి, శ్రీ సత్యమూర్తి అధ్యక్షతన అఖిల భారత చేనేత పరిశ్రమ సేవకుల సభ జరిపించారు. 1938 జులై 16న శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు అధ్యక్షతన గుంటూరులో మద్రాస్ రాష్ట్ర చేనేత పారిశ్రామిక సభను శ్రీ రంగా జరిపించారు. శ్రీ సి. రాజగోపాలచారి సభను ప్రారంభించారు. 1939 డిసెంబరు 18న ఆచార్య రంగా పట్టుదలతో మిల్లు యజమానుల పెత్తనం నుండి నేత పనివారి సహకార సంఘానికి విముక్తి కల్గించి, చేనేత కార్మికులకు అప్పగించగా, శ్రీ రంగానే ఆ సంఘానికి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. స్వలాభపరులు కొందరు చేనేత వారికి చేయూత నివ్వకపోగా, కంట్రోలు నినాదాన్ని లేవదీసి వారికి అన్యాయం చేయతలపెట్టగా, శ్రీ రంగాదానిని ప్రతిఘటించి కంట్రోలు ఆర్డరు ఆపించారు. శ్రీ రంగా కృషివల్ల జాతీయ స్థాయిలో చేనేత పరిశ్రమల గూర్చి ఒక విచారణ సంఘము, అఖిల భారత చేనేత బోర్డు ఏర్పడినవి. 1945 ఆగస్టు 10న శ్రీ రంగా అధ్యక్షతన నాగపూర్‌లో ఆలిండియా చేనేత పారిశ్రామిక కాంగ్రెస్ మహాసభ జరిగింది. వ్యవసాయ రంగానికి అనుగుణమైన చేతివృత్తులను ప్రోత్సహించాలని ప్రభుత్వంపై వత్తిడి తెచ్చిన ప్రథమ నాయకుడు శ్రీ రంగా.



1976లో శ్రీమతి ఇందిరాగాంధీతో ఆచార్య రంగాజీ, డా.ఎం.చెన్నారెడ్డి, శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి, శ్రీ వెల్లంకి చంద్రపాల్.

# మహాత్మాజీతో మధురక్షణాలు

## ఆచార్యరంగా అనుభవాలు

*(ఆచార్య రంగాజీ ప్రధమంగా 1925 సంllలో మహాత్మాగాంధీని సందర్శించి వయోజన వోటింగ్ విషయంపై చర్చించారు. గ్రామీణ పేదలు, చేనేత కార్మికులు, అస్పృశ్యతా నివారణ వంటి సమస్యల పరిష్కారానికి తాను చేసిన కృషిని మననం చేసుకుంటూ వ్రాసిన అనుభవాలతో కూడిన సమీక్షను ఈ దిగువ ప్రచురిస్తున్నాము...... ఎడిటర్)*

**1925**వ సంవత్సరంలో నేను మొట్ట మొదటిసారిగా మహాత్మాగాంధీతో సమావేశమైనపుడు వారు ఢిల్లీలో శ్రీ మహమ్మదాలీ నివాసంలో ఉంటూ ఉండేవారు. ఆ రోజు ప్రాతఃకాలంలో నేను ఎన్నో ఏండ్ల నుండి కలలుగన్న నా నాయకునిగా నిర్ణయించుకొన్న మహోన్నత మానవతామూర్తి, జాతీయ నాయకుడు మహాత్మాజీని కలుసుకోబోతున్నందుకు నా మనసు ఉప్పొంగిపోయింది. ఆ రోజులలో యూరోపియను పెట్టుబడిదారులు, పత్రికల్లో వారిని గురించి అవాకులు, చవాకులు వ్రాస్తూ ఉండగా, మహాత్ముని వ్యాసాలు ప్రత్యేక శ్రద్ధతో నేను చదువుతుండేవాడను. కుటీర పరిశ్రమలమీద మహాత్మునికిగల శ్రద్ధాసక్తులను అవహేళన చేస్తూ చరఖా గుర్తును ఎన్నికల తమాషాగా ఆ యూరపియన్ పెట్టుబడిదారీ పత్రికలు ఆరోపించేవి. యాంత్రిక మనస్తత్వంగల అతి నాగరికులైన వారు ఆవిధంగా భావించడంలో ఆశ్చర్యం కలుగదు. వారికి మహాత్ముని ఆదర్శాలంటే అవహేళన, అసూయ. వారి ఆర్థిక సూత్రాలంటే వ్యతిరేకత. కుటీర పరిశ్రమలను క్రమంగా రూపుమాపడం వారి లక్ష్యం. చేతివృత్తి పనివారిని తొలగించడం. వారి సంస్థలను విచ్ఛిన్నం చేయటం మొదలైన విషయాలకు ఆదరణ చూపిస్తూ క్రమంగా గ్రామీణవృత్తులను క్రమబద్ధంగా రూపుమాపుతూ పట్టణాల పెంపుదలను గురించి సమర్థిస్తూ, కుటీర పరిశ్రమలను నాశనంచేసి వాటి స్థానే గుత్తపరిశ్రమలు స్థాపించడాన్ని హర్షిస్తూ కన్నింగ్‌హామ్ నిప్సన్ యాష్లీ హెరెన్‌షా ఆల్‌ఫ్రెడ్ మార్షల్ నిక్సన్, మెకగ్రెగర్ వగైరా బ్రిటీష్ ఆర్థికవేత్తలు వ్యాసాలు వ్రాసేవారు. ఆ రోజులలోనే ప్రసిద్ధ భారతీయ ఆర్థిక శాస్త్రవేత్త కీ॥శే॥ ఆర్.సి.దత్, ఇంగ్లాండ్, యూరపియన్ దేశాలనుండి యంత్రాలను దిగుమతి చేయడం వల్ల కోట్లాది

నిరుద్యోగభృతి కల్పించడం మొదలైన సౌకర్యాలను ప్రభుత్వమే చేపట్టింది. దానికిగాను పనివారి నుండి, యజమానుల నుండి విరాళాలు వసూలు చేసి దానికి సరిపోయిన మొత్తాన్ని ప్రభుత్వం యిచ్చి నిరుద్యోగులకు భీమా సౌకర్యం కలుగజేస్తుంది. వృద్ధి చెందిన ఆర్థికవేత్తలు, కేంబ్రిడ్జికి చెందిన ఆచార్య డిగ్బీలండన్‌కు చెందిన విలియం బెవరిజ్ ఈ పద్ధతికి మద్దతునిచ్చారు. మన ప్రభుత్వంవారు "సంక్షేమరాజ్యం"లో ఈ సౌకర్యాన్ని కలుగజేయనపుడు, చరఖా ద్వారా నిరుద్యోగాన్ని కొంతవరకు తొలగించవచ్చుననే మీ సిద్ధాంతాన్ని పాశ్చాత్య ఆర్థిక శాస్త్రవేత్తలు ఆమోదించకపోవడానికి కారణంలేదు. చరఖావల్ల వచ్చే కొలది ఆదాయం జీవన వ్యయానికి సరిపోదని వారు అంటున్నారుగదా!" అన్నారు మహాత్ములు. "కాని ఇంగ్లండ్‌లో వారిచ్చే నిరుద్యోగ భృతి కూడా కనీస ఆదాయానికంటే తక్కువేగదా!?" అని జవాబిచ్చాను. "మీ ఆక్స్‌ఫర్డ్ దృక్పథంలో కూడా చరఖా సమర్థనీయమే నన్నమాట!" అని వారు ముగించారు. వారి సంతోషాన్ని వ్యక్తపరవారు.

తదనంతరం నేను వయోజన ఓటింగు హక్కును గురించి మాట్లాడుతూ పంచములని పిలువబడే అట్టడుగు వర్గానికి చెందిన హరిజనులకు కూడా ఓటింగ్‌హక్కు నివ్వాలని ప్రతిపాదించాను. దానికి సమాధానంగా వారు ముందు మనం స్వాతంత్ర్యాన్ని సంపాదిద్దాము. తరువాత ఈ విషయాలను గురించి శ్రద్ధ తీసుకోవచ్చును. ముందు అస్పృశ్యతను నివారించడం ముఖ్యంగదా" అన్నారు. ప్రజల మనస్తత్వాన్ని వయోజన ఓటింగ్ హక్కుకు అనుకూలంగా మార్చాలని సూచించాను. స్వతంత్ర దేశాలైన బ్రిటన్, ఫ్రాన్సులలో కూడా దీనికి చాలాకాలం పట్టిందని వారి దృష్టికి తెచ్చాను. అనిబీసెంట్ ప్రతిపాదించిన ఇండియా కామన్‌వెల్త్ బిల్లు గురించి మాట్లాడాను. ఆమె చాలా గొప్పవనితయనీ, ఆమె ధైర్యాన్ని, ఆశావాదాన్నీ మెచ్చుకోవాలనీ అన్నారు. ఆమె వయోజనులకు ఓటుహక్కును ప్రతిపాదించిరి గదా! అన్నారు. కాని విద్యాధికులకు ఆస్తిపరులకు మాత్రమే పరిమితం చేసిరి గదా అన్నాను.. వారు వెంటనే జవాబిస్తూ మనం దానికి అంగీకరించరాదు. ఓటుహక్కు అందరికీ ఉండాలి. ఆస్తిపరులకు మాత్రమే ఎందుకు పరిమితం కావాలి! అలాగైతే ఆస్తిలేనందువల్ల నాకు కూడా ఓటు హక్కు లేనట్లేగదా! విద్యాధిక్యతను గురించి ఆలోచిస్తే మనదేశంలో నిరక్షరాస్యులు కొల్లలుగా ఉన్నారు గదా! అంతమాత్రాన వారికి జ్ఞానం లేదనగలమా!" అన్నారు గాంధీజీ. నేనన్నాను గదా! "మహాత్మాజీ అస్పృశ్యతను నిర్మూలించాలంటే ముందు పంచములకు ఓటుహక్కు నివ్వాలి. అప్పుడు రాజకీయపార్టీలు పోటీలుపడి ఓటు కొరకైనా ఈ సామాజిక పిశాచి నిర్మూలనలో ముందుకు వస్తారు". వారు జవాబిస్తూ "అది కొంతవరకు నిజమేనన్నారు. కాని అమెరికా మాటేమిటన్నారు. అక్కడ వయోజనులందరికీ ఓటు హక్కు యివ్వబడింది. కాని నీగ్రోలకు ఓటు హక్కు యివ్వవలసివచ్చినపుడు అన్ని రాజకీయ పార్టీలూ ఏదో ఒక సాకు చూపించి

తేభిప్రాయాలతోనూ ఎంతో కాలంగా నాకు పరిచయమున్నందువలన ఆవిధంగా ప్రవర్తింప గలిగానేమో ననిపించింది. రాజకీయ, సాంఘిక, ఆర్థిక విషయాలలో ఎందరో పాశ్చాత్య మేధావులతో నాకున్న పరిచయం కూడా దోహదం చేసింది. వారితో సంభాషించిన ప్రతివ్యక్తిని వారి ఎత్తుకు లేవదీసి వారి ఆలోచనాధోరణికి అనుగుణంగా తయారుచేసి వారిని ఉన్నతులుగా తయారుచేస్తారని ఎంతోమంది నాతో అనడం గుర్తుకు వచ్చింది. నిజంగా ఈ పరిచయం నన్ను మంచి విద్యార్థిగా, దేశభక్తునిగా తయారుచేసింది.

కానీ అనీబిసెంట్‌తో నా పరిచయం ఈవిధంగా ఫలవంతం కాలేదు. ఆమె అందం నన్ను ముగ్ధుణ్ణి చేసింది! నిజమే వెండి తలకట్టుతో, రోమన్ దుస్తులతో ఆమె సౌందర్యం ఇనుమడించింది. వయోజన ఓటింగ్ హక్కును గురించిన నా అభిప్రాయాలతో ఆమె ఏకీభవించలేకపోయిరి. నిరక్షరాస్యులైన కోట్లాది ప్రజలు మహాత్మునికి నీరాజనాలివ్వడం ఆమె భరించలేకపోయిరి. కాని భారత స్వాతంత్ర్య సముపార్జనను గురించి ఆమెకు గల ఆకాంక్షలో సందేహాలకు తావులేదు. "వయోజన ఓటింగు హక్కు యివ్వబడనిదే మీ బిల్లు స్వాతంత్ర్యాన్ని సాధించలేదని నేను నిర్భీతిగా జవాబిచ్చాను. నేను సెంట్రల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రేక్షకునిగా హాజరయ్యేవాడను. ఎందరో మహానాయకుల ఉపన్యాసాలను వినే సదవకాశం నాకు లభించింది. కీ॥శే॥ మోతీలాల్ నెహ్రూ సాంఘిక భద్రతా బిల్లును తన నిశిత విమర్శలతో చిన్నాభిన్నం చేయడం నేను చూశాను. బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాలను విన్నాను. ఆయన బెంగాల్ విభజనోద్యమంలో ఎనలేని కృషి చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో మహోత్సాహంతో పాల్గొన్నారు. కాని ఆయన ఉపన్యాసం 1920లో విజయవాడలో నేను విన్నప్పటి అంతగా రాణింపుకు రాలేదు. పంజాబ్ కేసరి లాలాలజపతిరాయ్‌ని కలిసి మాకు ఆక్స్‌ఫర్డ్‌లో ఉపన్యాసం యిచ్చిన విషయం గుర్తు చేశాను. ఆక్స్‌ఫర్డ్ మజ్లిస్ వారిని, వేషభాషలలో సాంఘిక ప్రవర్తనలో పూర్తిగా భారతీయులుగా మనమని వారికి సలహా యివ్వడం వారిని ఎంత ఉత్తేజితులను చేసిందో వారికి తెలియజేశాను. నేను మోతీలాల్‌జీని కలిసి వారి అద్భుతమైన ఉపన్యాసాన్ని మెచ్చుకొన్నపుడు స్వరాజ్‌పార్టీ చీఫ్ విప్ కీ॥శే॥ టి.సి.గోస్వామి వారితో "రంగాజీ గొప్ప వక్త. ఆక్స్‌ఫర్డ్ యూనియన్ ఇండియన్ మజ్లిస్‌లలో గొప్పకార్యకర్త" అని తెలియజేశారు.

అది ఢిల్లీకి, సెంట్రల్ అసెంబ్లీకి నా మొదటియాత్ర. 1911-12 సం॥లో కింగ్‌జార్జి పట్టాభిషేకం జరిగినప్పటి నుండి విజ్ఞాన చంద్రికా మండలివారు ప్రచురించిన ఢిల్లీ దర్బారు చదివినప్పటి నుండి ఢిల్లీ నగరాన్ని సందర్శించాలని నాకు కుతూహలంగా ఉండేది. 1913-14లో ఆంజనేయులు యాత్రా లేఖలలో ఢిల్లీ సందర్శన తృప్తికరంగా లేదని వ్రాశారు. నాకు పుస్తక పఠనంలో కుతూహలం రేకెత్తించిన పృధ్వీరాజ్ కథ ఈ ఢిల్లీ నగరంలోనే జరిగింది. నా దేశాన్ని సాధ్యమైతే

నేను ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన తరువాత చేనేత కేంద్రాలుగా గణుతికెక్కిన కోయంబత్తూరు, మధురై, మద్రాసు నగరాలేకాక అన్ని చేనేత కేంద్రాలను సందర్శించి విస్తృతమైన పర్యటన జరిపాను. మద్రాసు రాష్ట్రంలో నా పర్యటనకు ఐదు నెలల కాలం పట్టింది. ముఖ్యమైన ప్రతి చేనేత కేంద్రాన్ని సందర్శించాను. వెయ్యిమందికి పైగా చేనేతపని, వ్యవసాయం ఇతర చేతివృత్తులు జీవనాధారంగాగల కుటుంబాల సాంవత్సరిక ఆదాయ వ్యయాల వివరాలను సేకరించాను. ఎన్నో వేల కుటుంబాలతో సంభాషణలు జరిపాను. నికృష్ట స్థితిలోనున్నవారి నివాస గృహాలను, మురికివాడలను పరిశీలించాను. వారితో ఎన్నో రోజులు కలిసి మెలిసి జీవించి వారి కష్టసుఖాలను సాకల్యంగా అవగాహన చేసుకున్నాను. వారి సాంఘిక సమస్యలు, ఆచార వ్యవహారాలు, మత సంబంధమైన కట్టుబాట్లు అర్థం చేసుకున్నాను. నేను 1920లో బ్రిటన్‌కు వెళ్లడానికి పూర్వమే వీరి స్థితిగతులు తెలిసినప్పటికీ నా యూరప్ దేశాల పర్యటనానుభవంతో వినూత్న కృషితో అవలోకించగలిగాను. పాశ్చాత్య శ్రామికుల ఆశలు, ఆశయాలు, ఆలోచనలు, వారు సాధించిన విజయాలు పూర్తిగా తెలుసుకున్నందున మనవారి కష్టనష్టాలు నూతన దృక్పథంతో ఆలోచించగలిగాను, మన శ్రామికులది కష్టజీవనం, నిరుద్యోగం, సరియైన ఆరోగ్యం, ఆహారం లేకపోవడం, బీదరికం, భద్రతారాహిత్యం గమనించినకొద్దీ పాశ్చాత్య యాంత్రికీకరణ మనకు పనికిరాదని దృఢ నిర్ణయానికి వచ్చాను. వారి ధైర్యాన్ని పరిశీలించినకొద్దీ మనదేశానికి గాంధేయ ఆర్థిక విధానం ఎంత అవసరమో తెలుసుకోగలిగాను. నా సదవగాహనతో, నా వినూత్నానుభవంతో నేను తీసుకున్న నిర్ణయాలూ, విధానాలూ పురాతనమైన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో నాకు రీసెర్చి డిగ్రీని తెచ్చిపెడతాయా? అనే సందేహం కలిగింది. నేను దినదినమూ కనిపెడుతున్న నూతన విషయాలు మధ్యయుగానికి చెందిన యూరోపియను పట్టీల సాంఘిక, ఆర్థిక ప్రమాణాలకు, వానికి కన్నిష్‌హామ్, విప్సన్ వర్ణించినవానికి వక్రభాష్యం కల్పించిన బ్రిటిష్, ఫ్రెంచ్ ప్రభుత్వ విధానాలకూ, వారి యాంత్రికీకరణకూ ప్రస్తుత భారత ఆర్థిక విధానానికి ఎంతో పోలిక కనిపించింది. గాంధీజీ భారతీయ జనత పునరుజ్జీవనానికి తగిన మార్గాలన్వేషించిన కొలదీ ఆయన మీద భక్తిప్రపత్తులు నాలో ఇనుమడించాయి. రాయలసీమలో పావలా బేడా కూలీ కోసం అబాల వృద్ధులు రోజల్లా కష్టించి పనిచేసి తమ ప్రాణాలు మాత్రం నిలుపుకోగలుగుతున్నారు. జనాభా పెరుగుతున్నదేగాని జీవన ప్రమాణాలు పెరగడంలేదు. భారత ప్రజలకు తెలివితేటలకు, కాయకష్టానికి లోపం లేదుగాని తగినంత శాస్త్రీయ విజ్ఞానం పరికరాలు లోపించాయి. అందువల్ల గాంధీజీ తలసరిగా లెక్కిస్తే తక్కువైన మొత్తంమీద అపారమైన సంపద ఆర్జించిపెట్టగల కుటీర పరిశ్రమలను, చేతివృత్తులను ప్రోత్సహించారు. చేనేత పని కష్టతరమైన వృత్తికాదు. నేతపనివారు తమ వృత్తులు వదిలి పెట్టాలని కోరుకోవడం లేదు. ప్రజలలో వీరి ఉత్పత్తులకు గిరాకీ ఉన్నది. అందువల్ల కాలదోషం పట్టిన ఆక్స్‌ఫర్డ్ ఆర్థిక విధానాలను

శక్తి, పన్నులు కట్టగలగడం ఆధారపడి ఉన్నాయి.

19వ శతాబ్దపు మొదటి మూడు దశాబ్దాలలో సర్‌థామస్ మన్రో, దళారీ వ్యాపారాన్ని రద్దు చేసి రైతులకు సర్వసత్తాక ప్రతిపత్తి నివ్వగలిగాడు. ఈవిధంగా చేయడం వల్ల పంటలలో పెరుగుదల కనిపించింది. ఉపాధి కల్పనకు అవకాశాలు హెచ్చినవి. గిట్టుబాటు ధరలలో మెరుగుదల కనిపించింది. నేను జన్మించిన ప్రాంతమైన గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల డెల్టా ప్రాంతంలో ఈ పద్ధతి వల్ల రైతులలో సామర్థ్యం, స్వాతంత్ర్యం, ఆర్థికాభివృద్ధి కనిపించాయి. అందువల్ల ఈ రైతుల శక్తిసామర్థ్యాలను పెంపొందించడానికి ప్రథమ సోపానంగా ఆంధ్ర ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘాన్ని రూపొందించాను.

రాయలసీమలో చేమగ్గాలు, రాట్నాలు కుటుంబ ఆదాయాన్ని పెంచడంలో బహుళార్థసాధకంగా పనిచేశాయి. ఆవిధంగా గాంధీజీ ప్రవచించిన ఖాదీ కార్యక్రమం గ్రామీణుల హృదయాల నేవిధంగా చూరగొన్నదీ గ్రహించాను.

హరిజన నివాసాల్లో నా నివాసం. ఆ రోజులలో నేను వీలైనంతవరకు హరిజనుల, ఇతర బలహీనవర్గాలవారి ఇండ్లలో వారితో కలిసిమెలసి రోజుల తరబడి గడిపాను. ఒకరోజు నేను ఆదోనిలో ఒక హరిజనుని ఇంట బసచేశాను. అర్థరాత్రి నా గృహస్తు కడుపునొప్పితో అల్లాడసాగాడు. నేను వెంటనే అతని కాళ్లు, పొత్తికడుపు మర్దన చేస్తూ కాపుకాయడానికి వేడినీళ్లు పెట్టమని కుటుంబసభ్యులను ఆదేశించాను. గంటల తరబడి ఈవిధంగా సేవ చేశాను. తెల్లవారిన తరువాత అతని తల్లీ, భార్యా చెప్పిన మీదట చుట్టుప్రక్కల వారంతా చేరి ముక్కున వేలు వేసుకొన్నారు. ఆ రోజులలో సవర్ణ హిందువు హరిజనుని ఇంట నివశించడమే ఆశ్చర్యం. అందులో అతనికి సేవ చేయడం విడ్డూరం.

1923లో నేను ఒక హరిజనుని వీపుమీద ఎక్కించుకొని కాలిపోతున్న అతని ఇంటిలోని వస్తువులు బయటకు చేరవేసుకోవడానికి సహకరించినందుకు వార్తాపత్రికలు విశేషంగా ప్రచురించాయి. 1924-26 మధ్య హరిజనవాడలలో నా విశేష పర్యటనలతో వారి హృదయాలు చూరగొనగలిగాను.

ఒక సందర్భంలో నేను ఒక హరిజనుని ఇంట ఆతిథ్యం కోరితే అది తమకు పాపమని భావించి అతడు వెనుకంజ వేశారు. ఆ ప్రాంతంలో సవర్ణ కాంగ్రెసువాదుల వల్ల గాంధీజీ అస్పృశ్యతా నివారణోద్యమం గురించి, అందులో నా చురుకైన పాత్రను గురించి విన్నాడు గాని, ఏనాడూ ఆ ప్రాంతాల్లో సవర్ణ హిందువు హరిజన గృహాల్లో బసచేసి విందారగించడం జరగలేదు. ఎంతో నచ్చచెప్పిన మీదట నాకు ఆతిథ్యమీయడానికి అంగీకరించాడు. వారిలో హెచ్చుమంది కటిక బీదవారైనా వారిచ్చిన ఆతిథ్యానికి ప్రతిఫలమివ్వజూపితే గట్టిగా తిరస్కరించారు. అందువల్ల వారి నిరాడంబర జీవనానికి అనుగుణంగా వారు ఏది పెడితేఅది వారితో పాటు తిని రోజులు గడిపాను. 1928లో ఈ విషయాలు వివరాలతో తెలుగు సమదర్శినిలో

త్రాగుబోతులు కలహకారిణులైన మహిళలు ఒకటేమిటి అన్నీ సమస్యలే! నేను యౌవ్వనంలో ఉన్నపుడు నెలలతరబడి ఈ ప్రదేశాలలో నివశించాను. ఈ నరకంలో నివసిస్తూ గూడా నవ్వుతూ జీవించేవారిని చూస్తే ఆశ్చర్యం కలిగేది. ఈనాటికి మురికివాడల పరిస్థితి ఆవిధంగానే ఉన్నది. స్థానిక సంస్థలు ఈ మధ్యనే పారిశుద్ధ్యాన్ని గూర్చి కొంచెం శ్రద్ధ తీసుకుంటున్నవి. ఈ కలుషిత వాతావరణం యిప్పటికీ లక్షలాది ప్రజలను అసహాయులను చేస్తూనే ఉన్నది. నేను యూరప్, అమెరికా దేశాల పర్యటనల సందర్భంగా ఎన్నో మురికివాడలను సందర్శించాను. అవి గూడా ఈవిధంగానే ఉన్నా మన మురికివాడల్లో నివసిస్తున్నవారుపడే బాధలు అంతకు పదిరెట్లు. దారుణంగా మానవతా రహితంగా లేవు. 1945-46 సంవత్సరంలో గాంధీజీ చర్మకారుల వాడలో ఢిల్లీలోనూ, బాంబేలోనూ నివశించడానికి నిశ్చయించినపుడు నేనెంతో హర్షించాను. ఆవిధంగా మనదేశానికి కనువిప్పు కలిగి మురికివాడల నిర్మూలనకు పూనుకోగలదని భావించాను.

"భారత గ్రామీణ సాంఘిక విధానాల" మీద నేను వ్రాసిన పరిశోధనా వ్యాసంలో ఇంకా ఎన్నో అనుభవాలు పొందుపరచాను. వారి స్థితిగతులను గురించి తెలుసుకున్నకొలదీ వారి పరిస్థితులను మెరుగుపరచడానికి ఏమి చేయాలన్న ఆకాంక్ష నాలో పెరిగిపోసాగింది. నేను మురికివాడలలో వారి మధ్య ఉన్నపుడు గౌతమబుద్ధుని గూర్చి, రామకృష్ణ పరమహంసను గురించి ఆలోచించటానికి, వారి కష్టాలను తీర్చడానికి కన్నీరు తుడవడానికి కృష్ణ భగవానుడన్నట్లు "పత్రం, పుష్పం, ఫలం తోయం" ఏదో నాకు చేతనైన చిన్న సహాయం వారికి చెయ్యాలి అని అల్లాడిపోయేవాడను. బుద్ధుడిచ్చినట్లు చిన్న అశ్వద్థ పత్రాన్నో తాను గరళాన్నిసహించి ప్రపంచాన్ని రక్షించిన పరమశివునికి ప్రియమైన పున్నాగ, నంది వర్ధన, మల్లికా పుష్పాలనో అర్పించినట్లు ఏదో ఒక చిన్నపని చేసే వారిని సంతోషపెట్టాలని తాపత్రయ పడేవాడను.

1924లో నా వివాహమైనా, యూరప్ వెళ్లే ముందు 1925లో మాత్రమే నేను మద్రాసులో కాపరం పెట్టాను. ప్రమాదభరితమైన సముద్రయానం నాతోబాటు భారతీదేవి చేయడానికి ఆమె తల్లిదండ్రులు అంగీకరింపరని మాకు తెలుసు. అందువల్ల వారికి తెలియకుండానే మేము భారతదేశాన్ని వదలి పెట్టాము. విద్యాభ్యాసంగానికి విదేశయానం చేసిన మొదటి రైతు బిడ్డలము మేమేనేమో! నాకు సంతోషంగా ఉండింది. పిన్న వయస్కురాలైనా భారతీదేవి నాతో సముద్రయానం చేయడానికి అనన్యమైన ధైర్యసాహసాలు ప్రదర్శించింది. నాతో ఆమెను కూడా తప్పనిసరిగా తీసుకువెళ్లడానికి కారణం ఆమె యూరప్ దేశాలు సందర్శించి అక్కడి స్థితిగతులను అవగాహన చేసుకుని యూరోపియన్లలోగల హేతువాదాన్ని, వాస్తవిక దృష్టిని అలవరచుకోవాలని నా కోరిక. ఆమె ఈ యాత్ర వల్ల చాలా లాభించగలదని నా ధైర్యం. నేను అప్పటికే నా జీవితాన్ని ప్రజాసేవకు వినియోగించాలని నిశ్చయించాను.

# కారుచీకట్లలో కాంతిరేఖలు

## –ఆచార్య యన్.జి.రంగాజీ అనుభవాలు

ప్రాచీనకాలంనుండి ప్రజాసేవల్లో కాలం గడిపేవారు తమ ఉన్నతాశయాలను పరిపూర్ణం చేసుకొనేటందుకు ముఖ్యమైన నిర్ణయాలను తీసుకునేముందు ఎంతో కార్యదీక్షతో, కృత నిశ్చయంతో ముందుకు సాగి చెప్పనలవిగాని కష్టనష్టాలను ఎదుర్కొనవలసి వచ్చింది. అనుకున్నదానికి వ్యతిరేకంగా గూడా తరుచుగా ఫలితం రావటంకద్దు. అట్టి ప్రజా నాయకులు తమ గత జీవితాన్ని సింహావలోకనం చేసుకుంటే కొన్ని రంగాలలో వారు సాధించినవి గణనీయంగా గుర్తించగలుగుతారు. అదేవిధంగా నా గత జీవితాన్ని సింహావలోకనం చేసుకుంటే ప్రజాసేవ నా జీవితంలో ప్రముఖపాత్ర వహించినట్టు తెలుస్తుంది. ముఖ్యంగా 70 సంవత్సరాల నా ప్రజాసేవలో నేను స్వయం ఉపాధి కల్పించుకున్న రైతులు, పనివారు, బుద్ధిజీవుల స్వాతంత్ర్యాన్ని విస్తృతం చేయడానికి నా శక్తికొలదీ పాటుపడ్డాను.

నేను జన్మించిన వంశానికి మూల పురుషులు క్రీ.శ. 1310-1325 స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖంగా పాల్గొన్న కాకతీయ యుద్ధవీరులు, నాయకులు శ్రీ గంగయ సాహిణి, ఆయన కుమారులు త్రిపురాంతకదేవ, మహాదేవులు. కాకతీయ నాయకులు హంపి రాయలు, హైవాయ వీర భల్లాలుడు కలసికట్టుగా ఢిల్లీ సుల్తానుల ఇనుప కోరలనుండి, దక్షిణదేశాన్ని విముక్తం చేయడానికి చేసిన యుద్ధం విజయవంతంగా ముగిసింది. మా గ్రామాలలో రైతులు, కళాకారులు పూర్తి స్వాతంత్ర్యంతో జీవించేవారు. నేను గూడా అటువంటి వాతావరణంలోనే పెరిగాను. మా తండ్రి నాగయ్యగారు, తాతగారు రమణయ్యగారు స్థానిక పరిపాలనా వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉండేవారు. మా పెంపుడు తల్లి మంగమ్మగారు నాకు అందజేసిన విజ్ఞానంలో ఆ పోరాటాన్ని ఎంతో సంతృప్తితో హర్షించగలిగాను. రైతులందరివలెనే నేను వ్యవసాయం చేసి వరి, జొన్న, కాయధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, పండ్లు, గొడ్డమేత వగైరా పంటలు పండించడంలో కృషిచేస్తూ నాకు ఇరవై సంవత్సరాలు వచ్చేవరకూ వ్యవసాయంలో గడిపాను.

## చేనేతవారితో అనుబంధం

నా బాల్యంలో గ్రామీణ జీవితం, రైతుల కళాకారు లనుభవించే ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యాలపట్ల ముగ్ధుడను కావటంవల్ల యూరప్ దేశాలలో వ్యవసాయదారులు శాస్త్రీయ సాంకేతిక పద్ధతులలో వ్యవసాయం చేయడం, ఆర్థిక స్వాతంత్ర్యానికి

విషయంలో నా అంతట నేనుగా అధ్యయనం చేశాను. నా అధ్యయన ఫలితాన్ని పుస్తకరూపంలో ఇకనమిక్ ఆర్గనైజేషన్ ఇన్ ఇండియన్ విలేజస్-2, ఇకనమిక్స్ ఆఫ్ హాండ్‌లూమ్ ఇండస్ట్రీ లేబర్ ఇన్ సౌత్ ఇండియా" అనే గ్రంథాలుగా విడుదల చేశారు. మద్రాసు విశ్వవిద్యాలయం ఒక పేరు పొందిన కళాశాలలో ఆచార్యునిగా గౌరవించింది. మదరాసు ప్రభుత్వం మొదటి గౌరవ ఆర్థిక సలహాదారునిగా ఆహ్వానించింది. నేను ఆరు జిల్లాలలో విస్తృతంగా పర్యటించి అధ్యయనంచేసి, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు సూచనల నందజేశాను. కాని ఆ నివేదికలలో భారతదేశ దుర్భర దారిద్ర్యస్థితిని బహిరంగ పరచటంవల్ల, ప్రభుత్వం నా సూచనల అమలుకు సుముఖంగా లేకపోవటంవల్ల, నా పదవికి రాజీనామా చేశాను.

## ప్రజాసేవకు అంకితం

1930లో ఉప్పు సత్యాగ్రహం దేశవ్యాప్తంగా సమస్యను సృష్టించింది. నాతో బ్రిటన్‌లో కలిసి చదివిన ఎంతోమంది మన దేశానికి తిరిగివచ్చి తమ పదవులను అంటిపెట్టుకుని ఉండగలిగారు. నేను ఆ పని చేయలేక పోయాను. బ్రిటిష్ ప్రభుత్వం మన దేశం నుండి వైదొలగితేగాని మన గ్రామీణుల సాంఘిక, ఆర్థిక వ్యవస్థ చక్కబడదనే గట్టి నమ్మకంతో ఉన్న నేను సామాజిక రంగంలో సేవ చేయదలచినవారు ప్రభుత్వ సర్వీసులో చేరరాదని గట్టిగా భావించాను. నేను కళాశాలలో ఆచార్య పదవిలో ఉండడంవల్ల రైతులకు తగిన నాయకత్వాన్నందీయ గల సత్తా నాకు ఉన్నట్లుగా పరిగణింపబడటంతో కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లయింది. వారిలో సహకారాన్ని పెంపొందించడానికి నా కృషి అవసర మయింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులను సమీకరించడం మొదలు పెట్టాను. ప్రభుత్వం వత్తిడివల్ల కాలేజీ పాలకవర్గం నన్ను రాజీనామా ఇవ్వమని కోరింది. కాలేజీ ఉద్యోగానికి స్వస్తి చెప్పి పైసా ప్రతిఫలం ఆశించకుండా పూర్తికాలం ప్రజాసేవలో అడుగుపెట్టాను. కాలేజీలో పదవియా? ప్రజాసేవా? అన్న రెంటిలో రెండవదాన్నే నేను ఎన్నుకున్నాను. ప్రతిఫలంలేని పూర్తి కాలపు ప్రజాసేవలో గూడా నేను యువకులకు గల ఉత్సాహాన్నీ, శక్తినీ కోల్పోలేదు.

గత నాలుగు దశాబ్దాలుగా నా పదవియా? ప్రజాసేవయా? అనే సందిగ్ధస్థితిలో పడటం, ప్రతిసారీ నా మిత్రుల, శ్రేయోభిలాషుల కోరిక ప్రకారం ప్రజారంగాన్నే ఎన్నుకోవడం ఎన్నోసార్లు జరిగింది.

బ్రిటిష్ ప్రభుత్వం, వడ్డీ వ్యాపారులూ, మార్కెట్లూ రైతులను తమ గుప్పెట్లో పెట్టుకుని ఆడిస్తుంటే వారిని ఏ విధంగా పూర్తిగా విముక్తులను చేయగలనా అనే ఆలోచనలతో సతమతమయ్యాను. అందువల్ల బ్రిటిష్ ప్రభుత్వాన్నీ, వారి తాబేదారులను, వారి సామ్రాజ్యవాదాన్నీ, కాపిటలిజాన్నీ ఎదుర్కొన్నాను. 1939లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభంకాగానే నేను, నా సోదరుడు లక్ష్మీనారాయణ రైతులపై ప్రభుత్వ కంట్రోళ్ల మీద దండయాత్ర చేశాం. ఇండియా భద్రతా చట్టాన్ని

మళ్ళా ఏంచేయాలని మీమాంస వచ్చింది. నెహ్రూకు వ్యతిరేకంగా ఉంటూ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చాను. నేను అప్పుడు ప్రతిష్టాకరమైన పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీకి చైర్మన్‌గా కూడా ఉన్నాను. నా ఆలోచనా సరళికి అనుకూలంగా చాలామంది ఆలోచించినా నెహ్రూతో విభేదించడానికి ముందుకు రావడానికి జంకు కలిగింది. నేను చేయగలిగిందేముంది? గ్రామీణ వ్యవసాయదారులపై ఎంతో వైశాల్యంగల దేశానికి నాయకత్వం వహిస్తూ సర్వ సమర్థత కలిగిన కాంగ్రెసు పార్టీ వేసే గొడ్డలిపెట్టును ఆపేదెలా?

## స్వతంత్రపార్టీ

అప్పటికి రాజాజీ కాంగ్రెసుపార్టీ తప్పుడు పాలసీలమీద ధ్వజమెత్తి దండయాత్ర చేస్తూ ఉన్నారు. 4-6-59వ తేదీన మమ్మల్నందరినీ రాజాజీ మదరాసులో సమావేశంకమ్మని పిలిచినప్పుడు ఏదో చరిత్రాత్మకమైన విశేషం జరుగుతుందని ఆశించాను. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పూర్తి ప్రజస్వామ్య దృక్పథంగల ప్రతిపక్షాన్ని స్థాపించాలని ఆయన సూచించినప్పుడు రైతుల స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి ఆశారేఖ ఆకాశంలో తళుక్కున మెరిసిందని నేను, భారతీదేవీ సంతోషించాం. నన్ను స్వతంత్ర పార్టీ అధ్యక్షునిగా రాజాజీ పేర్కొన్నప్పుడు జయప్రకాష్ నారాయణ్, యన్.వి.నాయుడు, పి.రాజన్న, దాదూభాయి అమీన్, భోలాభాయ్ పటేల్ మొదలైనవారంతా హర్షించారు. ప్రధాని వెనుక గుమిగూడిన నిరంకుశ ముఠాకు వ్యతిరేకంగా పోరాడటానికి నాకు నైతిక బలం దొరికింది.

ఒక దశాబ్దంగా స్వతంత్ర పార్టీని కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రజాస్వామ్య ప్రతిపక్షంగా మలచడానికి నేను, రాజాజీ, మసానీ, బాయీకాకా, రత్నస్వామి, హరిద్వారీలాల్, వైస్‌చాన్సలర్లు, సర్దార్‌లు, యు.పి., బీహార్, కిసాన్ నాయకులు మేమంతా కలసి అవిరళ కృషి చేసినా కృతకృత్యులం కాలేకపోయాం. పార్లమెంటులో స్వతంత్ర పార్టీకి నాయకత్వం వహించవలసి వచ్చింది. 1959లో మేము ఏడుగురమే. 1962లో 22కి, 1967లో 45కి పెరిగింది. అప్పట్లో వారిలో రిటైరైన ప్రభుత్వ సివిల్ సర్వెంట్లు, వైస్‌చాన్సలర్లు, లెజిస్లేటర్లు, రైతులు, హరిజనులు, వ్యవసాయ కూలీలు, గిరిజనులు, మాజీ మహరాజులు, పెట్టుబడిదారులు ఉండేవారు. వారిలో ఎవ్వరూ ఆ పది సంవత్సరాలలో నన్ను పన్నెత్తి వ్యక్తిగతంగా విమర్శించలేదు.

ఎన్నికలలో స్వతంత్ర పార్టీబలం 7 నుండి 45కు పెరగడంవల్ల రైతులు, స్వయం ఉపాధి కల్గినవారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పార్లమెంటులో స్వతంత్ర పార్టీ ఎంతగానో సహాయం చేసింది. సహకార వ్యవసాయం ప్రవేశపెట్టే ప్రతిపాదనను జయప్రదంగా వ్యతిరేకించగలిగింది. జమీందారీలలా కాక సీలింగుకు లోబడిన కమతాలను "ఎస్టేట్ల" నిర్వచన పరిధిలోకి తీసుకురాకుండా జాయింట్ సెలెక్టు కమిటీని, పార్లమెంటును ఒప్పించగలిగింది. స్వతంత్ర పార్టీ

బొంబాయి క్రానికల్, ఆంధ్రపత్రికలు శ్రీ రంగా ప్రకటనలను ప్రచురించాయి. ఇండియా తిరిగి రాగానే అరెస్టు చేయబడ్డారు. ఆ తరువాత (1930) గాంధీజీ ఆశీస్సులతో కాంగ్రెస్‌లో చేరారు.

## బర్మా యాత్ర

1939 జులైలో జరుగనున్న బర్మా అఖిలభారత కూలీ మహాసభకు ఆచార్య రంగాను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. బర్మా ఆంధ్రులలో కూలీలు అధికము. కేంద్ర శాసనసభ్యుడుగా అక్కడికి వెళ్లేందుకు ప్రభుత్వం ముందు ప్యాస్‌పోర్టు నిరాకరించింది. అక్కడి కూలీలు ఆందోళన చేయగా, చివరికి అనుమతించారు. శ్రీమతి భారతీదేవితో కలసి రంగాగారు 1939 జులై 12న రంగూన్ చేరారు. అక్కడ జరిగిన సభలో బర్మా కూలీలు, భారతీయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారిరువురికి సామరస్యం కల్గించి, కోర్కెల పరిష్కారానికి కొన్ని సూత్రాలను తయారు చేశారు శ్రీ రంగా. బర్మాలోని వివిధ ప్రాంతాలలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన ఉత్తేజపూరితమైన ఉపన్యాసాలు చేశారు. బర్మా పతనానంతరం భారతీయులు కష్టాలపాలయ్యారు. 1945 జులై 30వ తేదీ బారువలో జరిగిన బర్మా కాందిశీకుల ద్వితీయ సభకు శ్రీ రంగా అధ్యక్షత వహించారు. కాందిశీకుల పునరావాసానికి కృషి చేసి విజయం సాధించారు. వెట్టి చాకిరి నుండి అమాయకులకు విముక్తి కల్పించాలని, అంతర్జాతీయ లేబర్ కమీషన్ సిఫార్సులను ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## మహిళాభ్యుదయం

ఆచార్య రంగా పెంపకానికంతా వారసులు స్త్రీలే. తల్లి, పెత్తల్లి, ముత్తవ తల్లి, అక్కయ్యలు ఆయనను 20 ఏండ్ల వరకు తీర్చిదిద్దారు. అందువల్ల స్త్రీలపట్ల ఆయనకు గౌరవం, వారి స్వాతంత్ర్యానికి, సమానహక్కుల కొరకు శ్రమించారు. 1923లో ఉన్నవ లక్ష్మీనారాయణ దంపతులు శారదానికేతనం నడుపుటలో శ్రీ రంగా వారికి సహకరించారు. ఆచారాల అడకత్తెరలో చిక్కుకున్న స్త్రీల సముద్ధరణకు ముందుగా తన అర్థాంగి భారతీదేవి గారికి స్వేచ్ఛ నిచ్చారు. ఆమెను, చెల్లెళ్లను శారదా నికేతనానికి పంపారు. ఆయన ప్రియ సోదరిణి శ్రీమతి పుష్కరాంబ ప్రసిద్ధ చిత్రకారిణిగా పేరు గడించారు. రైతాంగస్త్రీలు ఘోషా పద్ధతి వదలి భర్తలతోపాటు, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనవలసిందిగా 1929లో ఒక రైతు మహాసభ వేదిక నుండి పిలుపు యిచ్చారు. ఆంధ్రరాష్ట్ర మహిళా రాజకీయ శిక్షణ శిబిరాన్ని శ్రీ రంగా ప్రారంభించారు. పార్లమెంటరీ కమిటీలో ఒక స్త్రీ సభ్యురాలు ఉండాలని సూచించారు.

## సాహితీవేత్త

గ్రామీణ ప్రజల సమస్యలను, ప్రజాస్వామ్య ఆశయాలను, పేదల కష్టాలను వారి, వారి భాషల్లో రచించేదే ఉత్తమ సాహిత్యమని ఆచార్య రంగా నిర్వచనం. పూర్వాంధ్రములోను, నవ్య సాహిత్యమందుకూడ ఆయన నిష్ణాతుడే. మహాభారతంలోని సంఘటనలను ఆయా సందర్భములలో చక్కటి ఉదాహరణలుగా చెప్పటంలో శ్రీ రంగా దిట్ట. పోతన కవిత్వంతో పొంగిపోతారు. ప్రబంధాల పోకడలన్నీ ఆయనకు కరతలామలకాలు. ఉన్నవ లక్ష్మీనారాయణ 'మాలపల్లి'ని మాణిక్యంలా గౌరవించుకున్నారు. తన చిన్నతనంలో వ్రాసిన 'హరిజన నాయకుడు' నవల అస్పృశ్యతా నివారణ ప్రచారానికై వ్రాయబడ్డ పల్లెటూరి నవల. దానిలోనూ సాహిత్యం పాకం వుంది. వాహిని, క్రాంతి పత్రికలు పెట్టి రైతూ, కూలీ, దేశ సేవయేగాక భాషాసేవ కూడా చేశారు. శ్రీ రంగా లేఖిని నుండి వెలువడ్డ 'దేవీజీ స్మృతులు" పుస్తకం భారతీయ సంస్కృతికి దర్పణం. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు అన్ని ముఖ్యప్రాంతాలను రమణీయంగా, ఆహ్లాదకరంగా వర్ణన చేశారు. రైతు గ్రంథమాల పెట్టి తద్వారా సాహిత్య సేవ చేరాడు. ఆయనచే ప్రచురించబడ్డ రైతు భజనావళి,

# సాంఘిక న్యాయం–ఆర్థిక విధానం

–లోక్‌సభలో ప్రొఫెసర్ ఎన్.జి.రంగా

(1-12-85న లోక్‌సభలో సాంఘిక న్యాయం సాధించటం కోసం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానం మీద కాంగ్రెస్(ఐ) డిప్యూటీ స్పీకర్ ఆచార్య రంగాజీ ప్రసంగం)

చాలామంది ఆర్థిక శాస్త్రవేత్తలు అంచనా వేసినట్లుగానే, ఆర్థికమంత్రి ఆశించినట్లుగానే పన్నుల రేట్లతగ్గింపువల్ల రెవిన్యూ ఎక్కువగా రావటం సంతోషకరమే! కాని సభలో అందరూ ఆందోళన చెందినట్లు ధరల పెరుగుదల ప్రమాదకర మేమీకాదని హామీ ఇవ్వవలసివుంది. లోటు ఆర్థిక విధానంలో నడుస్తున్న మన దేశం లాంటి దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లోటు బడ్జెట్టు కూడ హెచ్చు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో లోటు బడ్జెట్ మీద పోరాటం జరగవచ్చు. వాళ్ళ పన్నులవల్ల అదనపు ఆదాయం రావటం కద్దు. మన దేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాలకు ఎప్పుడూ అదనపు నిధులు అవసరమవుతూ ఉంటాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తూ ఉంటాయి. అదనపునిధుల కోసం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి అధికమవుతుంది. వాళ్ళ డిమాండ్లలో పదోవంతుగూడా కేంద్రం సమకూర్చలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వు బ్యాంకుని చిక్కులో పడేస్తున్నంతగా డిమాండులు పెరిగి పోతున్నాయని కేంద్ర ప్రభుత్వం వాదిస్తుంది. అందువల్ల ఓవర్ డ్రాఫ్టులమీద నిషేధం వస్తుంది. దీన్లోంచి బయటపడేదెట్లా! అదో విషవలయం. బయటపడే మార్గాల్లో ఒకటి లోటు బడ్జెటు విధానం. రాష్ట్ర ప్రభుత్వాలు లోటు ఆర్థిక విధానంలోకి పోయే అవకాశం లేదు. కేంద్ర ప్రభుత్వం చేయవచ్చు. దీనికూ్కడా ఒక పరిమితి ఉన్నది. ఆ విషయంలో పరిధి దాటకుండా అమలు జరుపుతున్న కేంద్రాన్ని అభినందించాలి. పరిపాలనా రంగంలో ఖర్చును అదుపుచేయటం ఒక మార్గం.

ఖర్చులమీద ఒక కమిటీ వేయాలని ఎన్నాళ్ళనించో ఆందోళన జరుపుతూనే ఉన్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం ఒక కమిషన్‌ని వెయ్యడం సంతోషించదగ్గ విషయం. అంతకన్నా సంతోషించదగ్గ విషయం నిర్వహణ ఖర్చులో వందలాది కోట్ల రూపాయలు పొదుపుచేసి అభివృద్ధి కార్యక్రమాల్లో వినియోగించటం. దాని బాధలు దానికే ఉన్నాయి. ఉదాహరణకి పోస్టల్ శాఖని తీసుకోండి. ఎంతోమందికి ఉద్యోగాలు పోయి ఆందోళన పెరుగుతోంది. ఇవి తప్పనిసరి.

వ్యవసాయదారుల్లో భూస్వాము లున్నారనుకోటం పొరపాటు. ప్రస్తుతం లాండ్ సీలింగు చట్టం అమల్లో ఉంది. ఎందరో కొందరు బినామీ లావాదేవీల్లో చట్టాన్ని అతిక్రమించి ఉండటం కద్దు. ఎక్కువమంది భూగరిష్ట పరిమితి చట్టం పరిధిలోకే వస్తారు. వారిలో ప్రతి ఒక్కరికన్న బ్యాంకు ఉద్యోగులు మొదలైనవారు ఎక్కువ ఆర్జిస్తున్నారు. వారి సాంఘిక స్థాయిని గురించి మనం ఈర్ష్యపడటం దేనికి? వారి స్వాతంత్ర్యానికే వారు తృప్తి పడుతున్నారు. అంతేగాని ధనికులై పోవటం వల్లకాదు. వారు స్వయం ఉపాధిని సగర్వంగా స్వీకరించారు. జీతాలమీద ఆధారపడలేదు. వారు ఇతరుల భాగస్వామ్యాన్ని అంగీకరించరు. ఆర్థిక స్వాతంత్ర్యం వారి ఊపిరి. పల్లెల్లో వారి ఆర్థిక పరిస్థితి నిజానికి సంతృప్తికరంగా లేదు. వారు జమీందార్లకు వారసులేమీ కాదు. చాలామంది నాలుగో తరగతి ఉద్యోగులకన్న కనాకష్టంగా బతుకుతున్నారు. వారు ఇంటి అద్దెని పెద్దగా చెల్లించనవసరం లేదు. అదొక్కటే వారికి అనుకూలం. ఉద్యోగాలుచేసే వాళ్లకి మల్లే వారు కాఫీ, టీలు, మత్తు పదార్థాలూ ఎక్కువగా తీసుకోరు. దాంతో వారు ఆరోగ్యంగా ఉంటారు. మెడికల్ బిల్లుల ఖర్చు పెద్దగా ఉండదు.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కేంద్ర ప్రభుత్వం వారికి తగినంతగా సహకరించటం లేదు. ఈ విషయంలో నేను ఎన్నో దశాబ్దాలుగా వారి హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నాను. అందుకుగాను వారికి జాతీయ స్థాయిలో రివాల్వింగ్ నిధి ఏర్పాటు కావాలి. ప్రతి సంవత్సరం ఎంతో కొంత ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మనం ఖర్చు చేస్తూనే వున్నాము. దాంతోపాటు కొంత ఈ రివాల్వింగ్ నిధికి ఇవ్వటం అవసరం. ప్రపంచ నిధుల నుండి గూడా దీనికి విరాళాలుకావాలి. దీన్లో రాజకీయాలు మాత్రం చోటు చేసుకోకూడదు. ప్రస్తుతం నేను ఇది వెంటనే జరగాలని వత్తిడి చేయటంలేదు. డి.యం.కె., ఎ.డి.యం.కె. సభ్యులు సూచించినట్లుగా వ్యక్తిగత ప్రమాద బీమా నిధి గూడా ఏర్పాటు చేయటం చాలా మంచిది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ నిధి ప్రశంసనీయం. వ్యవసాయ కూలీలకు, పారిశ్రామిక కార్మికులకు ఇంకా ఎంతో ఎక్కువగా సహాయం కల్పించాలి. ప్రమాదాలవల్ల ఉపాధి కోల్పోయినవారికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

చౌక ధర దుకాణాల విషయంలోకి వద్దాం. అవి సరిగా పనిచేయటం లేదన్న ఆరోపణ వాస్తవమే. కాని ఎంతో కొంత మంచి జరుగుతున్నది. వాటి సంఖ్యని ఎంతో పెంచాలి. వాటితోపాటు పల్లెల్లో, పట్టణాల్లో సహకార సంఘాల సంఖ్య గూడా గణనీయంగా పెరగాలి. వినియోగదారులు వారంతట వారే సహకార సంఘాలు ఏర్పాటు చేస్తారని చేతులు ముడుచుకు కూర్చోకుండా ప్రభుత్వం గూడా ప్రోత్సహించాలి. వారికి చవుక ధరలకు ఆహార ధాన్యాలు, నూనెలు, వస్త్రాలు సరఫరా చేయాలి. సంచార దుకాణాలు గూడా ఏర్పాటు కావాలి. ఇదంతా చెయ్యకుండా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయటం కష్టం. ఈ దళితులకు, అట్టడుగు



రంగాజీకి రూపంలో దీపం, మహిళా ఉద్యమ నాయకురాలు, రైతు కూలీ ఉద్యమ కార్యకర్తలకు మాతృమూర్తి అయిన శ్రీమతి భారతీదేవి రంగా



శ్రీ గోగినేని వెంకటప్పయ్య



శ్రీ గోగినేని లక్ష్మీనారాయణ

# విలువలకు స్ఫూర్తి విద్యాభవన్

**(1988లో న్యూయార్క్, టొరంటోలలో రంగాజీ పర్యటన; భారతీయ విద్యాభవన్‌లో సర్దార్ పటేల్ వర్ధంతి.)**

భారతీయ విద్యాభవన్ సంచాలకులు శ్రీ రామకృష్ణ, అమెరికా, కెనడాలలో భవన్ సంస్థల నిర్వాహకులు శ్రీ జయరాం నన్ను 1988 నవంబర్ 4 నుండి 12 వరకూ అమెరికాలో జరుగుతున్న సర్దార్ పటేల్ వర్ధంతి సభలకు హాజరు కమ్మని ఆహ్వానించటం నన్ను హర్షాశ్చర్యాలలో ముంచెత్తింది. ఈపది రోజులూ నేను మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్‌లకు నా శ్రద్ధాంజలి సమర్పించే అవకాశం లభించిందని సంతోషించాను.

వారం రోజుల నా పర్యటనకు అంకురార్పణ నవంబరు నాలుగున న్యూయార్క్‌లో ప్రసిద్ధి చెందిన హోటల్ షెరటన్‌లో చక్కని విందుతో కూడిన సమావేశంతో జరిగింది. అందులో లోక్‌సభ స్పీకరు శ్రీ బలరాం జాఖర్ కూడా పాల్గొన్నారు. శ్రీ బలరాం జాఖర్, నేనూ గూడా దేశ విభజన కాలంలో మత సంఘర్షణలను అణచి వేయడానికి శ్రీ పటేల్ తీసుకున్న వజ్ర కఠిన సంకల్పం, ఉత్తేజకరమైన, సాహసోపేతమైన ఆయన నాయకత్వం గురించి ప్రసంగించాము. ఆయనకు నివాళులర్పించాము. ఆయన తిరుగులేని దేశభక్తికి మత ప్రసక్త రహిత రాజ్యాంగంలో ఆయనకున్న దృఢ విశ్వాసానికి కాంగ్రెసు కార్యవర్గంలో సభ్యుడుగా ఉన్న నేను ప్రత్యక్ష సాక్షినిగా అభివర్ణించాను. ప్రజాస్వామ్య, సెక్యులర్ విధానాలలో ఆయనను మౌలానా అజాద్‌తో సరిసాటిగా పేర్కొన్నాను.

అక్కడ సన్మానాలతో మమ్ము ముంచెత్తిరి. వారిలో అంతర్జాతీయ భారతీయ విద్యాభవన్ సంచాలకులు శ్రీ సి.సుబ్రహ్మణ్యం, మాజీ కేంద్రమంత్రి మనూభాయ్ పంచోలీ, అలహాబాద్‌లోని సర్దార్‌పటేల్ మ్యూజియం సంచాలకులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ బాబూ భాయి జోషీ భాయి పటేల్, లండన్ స్కూల్ ఆఫ్ ఇకనామిక్స్ శ్రీ ఐ.జె.పటేల్ (ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త గూడా), మహాత్మాగాంధీ, రాజాజీల మనుమడు రాజ్‌మోహన్‌గాంధీ, వాషింగ్టన్‌లో గాంధీ మెమోరియల్‌కి చెందిన శ్రీమతి కమల "భవన్" సంపాదకులు శ్రీ రామకృష్ణ, అమెరికాలో భవన్ ఛైర్మన్ ఆచార్య రాబర్ట్ ఎఫ్.గోహీన్, శ్రీమతి పూర్ణిమా పటేల్ ఉన్నారు.

ఆ ఉత్సవానికి అమెరికాలో భారత రాయబారి, శ్రీ పి.కె.కౌల్, ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధి శ్రీ గరేఖాన్ వచ్చారు. డా.సి.సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ సర్దార్ పటేల్‌ను గొప్ప ఏకతావాదిగా, పరిపాలకుగా ప్రస్తుతించారు. ఆ సందర్భంలో

నివసించే స్థాయికి సామాన్య భారత ప్రజలుచేరుకోవాలని ఆకాంక్షించారు. స్వయం ఉపాధికి ప్రయత్నం ప్రగతికి మూలకందమని గాంధీజీ అనేవారు.

నవంబరు 7వ తేదీన ఇండియన్ కాన్సల్ జనరల్ శ్రీ వి.పి.సింగ్, 1960 నుండీ నా స్వతంత్ర పార్టీ సహచరుడూ, ప్రాతికేయుడూ శ్రీ అజిత్‌జైన్ మా దౌత్య బృందాన్నీ, యితర ప్రముఖ అతిధులనూ సత్కరించారు. వారంతా నా 89వ జన్మదిన సందర్భంగా నన్ను అభినందించారు. వారి మధ్యలో నేను నా ఇరవైయవ ఏట ఆక్స్‌ఫర్డ్‌లో ఉన్నట్లు భావించినట్లు వారికి చెప్పాను. 1980లో ఐక్యరాజ్య సమితికి వచ్చిన భారత బృందంలో ఒకరైన శ్రీ సవ్రేకర్ నా జన్మదినోత్సవం జరిపారు. 1942లో ప్రచ్ఛన్నంగా నేనూ, ఆయన, సూర్యంగుప్త, అరుణా అసఫాలీ, ఢిల్లీలో జరిపిన చర్చలను గురించి ప్రచురించబడిన న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఫొటోస్టాట్ ప్రతిని, ఆ పత్రిక ఎడిటర్ నాకు అందజేశారు. ఈ "భవన్" ద్వారా ఈనాడు స్వతంత్ర భారతం యొక్క సంస్కృతిక సందేశాన్ని అందజేస్తున్నాం.

టొరంటోలోనూ న్యూయార్కులోనూ వెలసిన గాంధీజీ విగ్రహాలకు పుష్పాంజలి సమర్పించినందుకు నాకెంతో సంతోషం వేసింది. కెనడాలో గాంధీజీ విగ్రహం దండి సత్యాగ్రహంనాటి ఉత్సాహం కలిగి ఉంటే, న్యూయార్కులోని విగ్రహం బెంగాల్ బీహారులలో జరిగిన మతకల్లోలాల పట్ల ఆయన బాధనూ, విషాదాన్నీ తెలుపుతున్నట్లుగా ఉన్నది. అమెరికాలో గాంధీ జయంతిని జాతీయ సెలవు దినంగా పరిగణించాలని కాంగ్రెస్‌లో ఒక బిల్లు ప్రవేశ పెట్టబడి ఉన్నదని విని సంతోషించాను.

అంటోరియో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో అందులో కరస్పాండెంటుగా ఉన్న శ్రీ అజిత్‌జైన్ నన్ను తీసుకుపోయి అక్కడి లెజిస్లేటర్లకు పరిచయం చేశారు. అక్కడ నన్ను ప్రముఖ అతిధుల గ్యాలరీలోనికి ఆహ్వానించి కూర్చోబెట్టారు. ఆశ్చర్యకరమైన విషయం అసెంబ్లీ స్పీకరు నన్ను సభకు పరిచయం చేస్తూ నన్ను ప్రపంచంలోకెల్లా ఎక్కువ పార్లమెంటు సర్వీసు గల వృద్ధ తమ నాయకునిగా అభివర్ణించడం జరిగింది. అప్పుడు ప్రధాని లేచి "రంగాజీకున్న అనుభవం రావాలంటే ఈ సభలో అందరికంటె ఎక్కువ అనుభవంగల సభ్యుడు గూడా యింకా 25 సంవత్సరాలు ఆగవలసి ఉంటుందని" చమత్కరించారు. కెనడాలోని రాష్ట్రాలలో గూడా అంత ప్రజాస్వామ్యం విస్తరించి ఉన్నది.

12వ తేదీ ఉదయం న్యూయార్కులో భారత కాన్సల్ జనరల్ శ్రీ ఆలెన్ నాజరత్ దంపతులు నాకు విందుచేశారు. న్యూయిండియా హౌస్‌లో వారి మాసపత్రిక భారతీయులకు, అమెరికన్‌మిత్రులకు అందుతున్నట్లు, దాని చందాదారుల్లో రాజమోహన్‌గాంధీ గూడా ఒకరనీ ఆయన తెలిపారు.

న్యూయార్క్‌లో సూర్యప్రకాశరావు, లింగం దంపతులు, ఆయన కుమారుడు శరత్‌బాబు భార్య ఉమ (యిద్దరూ డాక్టర్లే), డా. మోహన్‌కుమార్ కాసరనేని, ఆయన భార్య దేవిక నాకు, యితర భవన్ మిత్రులకూ సత్కారం చేశారు. ఆ వారం రోజుల

భేదాలు బాగానే పని చేస్తున్నాయి. టి.వి.కి ప్రచారంలో ప్రాధాన్యత ఎక్కువ. నేను పర్యటించిన పది రోజులలోనూ ఇటు అమెరికాలోనూ, అటు కెనడాలోనూ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతస్థితిలో చూడడం తటస్థించింది. అధ్యక్షుని ఎన్నిక అక్కడ శాంతియుతంగా జరుగుతుంది. పూర్వ మంత ఉధృతంగా లేకపోయినావర్ణవివక్ష బాగానే కనిపిస్తుంది. కెనడాలో మన దేశంలో వలె ఎన్నికలకు గోడలు మాత్రం ఖరాబు చెయ్యరు. ఏమైనా ఎన్నికలలో మనకన్న అక్కడ పరిణతే ఎక్కువగా కనిపిస్తుంది, స్పందన ఎక్కువగా కనిపిస్తుందన్న మాట వాస్తవం.

– ఆచార్య రంగా

# రైతు పాలగలవాడు

– "అభినవ తిక్కన" శ్రీ తుమ్మల సీతారామమూర్తి

నెవ్వలు పైచిపైచి ధరణీ ప్రజయాఁకలి దీర్చు కర్షకుల్
గవ్వకు రువ్వకేని కొఱగాక తపింమతటిన్ ద దాపదల్
దవ్వులు సేయ నిల్చిన యుదాత్త చరిత్రుఁడ వీవు – నీకథల్
కవ్వము పాటలై శ్రుతి సుఖంబు నొసంగును రంగనాయకా!

తెలుఁగుంగడ్డనె కాదు భారతమునందే కాదు సర్వక్షమా
వలయంబందును "రైతు పాలఁగలఁ డెవ్వం"డన్న నిన్నేకదా
తొలుతం జెప్పెద – రిట్టినీవు తెనుఁగుందోఁబుట్టువె మా తపం
బులు పండించితె! వాసికిన్ దగిన కాపుం జూపె నీ సేద్యముల్

ఎకరా లేఁబదిలేవు ముప్పదియు లేవే యంచు నిట్టూర్చు క
ర్షకులారా! చిరుదోఁటతో ఁబదుగురన్ రక్షించుపూరింటి హా
లికునిం జూడుఁడు చెమ్మటల్లురిసి వెల్లిందీర్చు నేర్పున్న ఖం
డ్రిక లేలా తలవ్రేఁగఁగటందు విధి ధాత్రిం దేర్చు సూత్రమ్మురా

ఆచార్యుండన నీవ! నిన్గొలిచి విద్యాచాతురి న్గన్నవా
రేచాయం గనుఁగొన్న సుందురుకదా యీ సీమ; నీ శిష్యకుల్
సాచివ్యమ్మున గ్రామ పాలనమునన్ సామర్థ్యముల్ నింపి చాం
ద్రీ చారు స్థిరకీర్తికిం గుదురులై దీపింతు రీప్రొద్దులన్

వర్గాలు గూడా చేపడుతున్నాయి. కాని అది ఒకటి రెండు ఎన్నికలకు మాత్రమే పరిమితంగా వుంటున్నాయి. వారు స్త్రీలకు ఓటుహక్కు లేదా ఓటింగ్ వయస్సు తగ్గింపు, యూరోపియన్ కామన్ మార్కెటులో ప్రవేశం వంటి ఒకటి రెండు సమస్యలను మాత్రమే ప్రముఖంగా చేపట్టుతున్నాయి. అటువంటి అన్ని పార్లమెంటరీ కార్యక్రమాలలో సామాన్య ప్రజానీకానికి రాజకీయ పార్టీల ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అందువల్ల ఓటర్లు తమ ఎన్నికలో సరియైన అవగాహన పొందటానికి తగిన అవకాశం వుంటుంది.

రాజకీయ పార్టీలు ఎక్కువగా వుండటంవల్ల కొయలిషన్ ప్రభుత్వాలుగానీ, ప్రతిపక్షంగానీ ఏర్పడడంలో అంతరాయం కలుగుతున్నది. ఒక రాజకీయ, లేదా భాషాపరమైన, లేదా మతపరమైన సమస్య ప్రధానంగా ప్రధాన అధికార లేదా ప్రతిపక్షంపై ఒత్తిడి తేవడానికి తాత్కాలికంగా ప్రభావం చూపడం జరుగుతున్నది. కాని యూరపియన్ ప్రజాస్వామ్య దేశాలలో అటువంటి సంఘటనలు అరుదు. ప్రజాస్వామ్య యుతమైన శాసనసభల ఎన్నికలకు, శాంతి యుతంగా తమ ప్రతిపాదనలను ప్రవేశపెట్టడానికి, నిర్మాణాత్మక రాజకీయ, ఆర్థిక, సాంఘిక, ధార్మిక సమస్యలను, సంస్కరణలను చర్చించడానికి వీలు కలిగించడం అనేది రాజకీయపార్టీల ప్రాథమిక బాధ్యత. ప్రజాస్వామ్య దేశాలలో వీటి మనుగడ సులభసాధ్యమేగాని నియంతృత్వ దేశాలలో యిది చాటుమాటుగా అంతర్వాహినులుగా గూడా పనిచేయటం మనం చూస్తునే వున్నాం. అటువంటి చోట్ల ఆందోళనలు, హింసాయుత పద్ధతులు గూడా చేపట్టబడుతున్నాయి.

పశ్చిమ యూరప్ రాజ్యాలలో తమ సంఖ్యా ప్రాతిపదికపై మంత్రి వర్గంలో స్థానాలు అన్ని రాజకీయ పార్టీలూ పొందే పద్ధతి గూడా మనకు కనపడుతుంది. దాని వల్ల పార్టీలు, పార్లమెంటరీ వర్గాలు పెరిగి పోతున్నాయి. సంఖ్యా ప్రాతిపదికపై (Proportional Representations) మంత్రి వర్గాలు ఏర్పడినపుడు ప్రజల ఎంపికలో ముఖ్యోద్దేశ్యం నెరవేరినట్లే. కాని దానివల్ల రాజకీయ పార్టీల సంఖ్య గణనీయంగా పెరిగిపోతున్నది. అందువల్ల ఒకే ఆలోచనా ధోరణిగల పార్టీలు కలసి తమ ప్రణాళికను సక్రమంగా అమలు చేయడానికి వీలుకలగటంలేదు. బెల్జియంలోనూ, నెదర్లాండ్స్‌లోనూ, స్విజర్లాండ్‌లోనూ మిశ్రమ ప్రభుత్వాలు అటు వామపక్ష కూటమిగానూ ఇటు రైట్ వింగ్ కూటమిగానో ఏర్పడి ఎక్కువ కాలం మనుగడ సాగించగలుగుతున్న మాట నిజమే. వారిలో వారికి అభిప్రాయ భేదాలు వచ్చినప్పటికీ ఏదో ఒక విధంగా రాజీపడి నెగ్గుకు రాగలుగుతున్నాయి. ఇటువంటి సంఘటనలు నెదర్లాండ్స్‌లోనూ, బెల్జియంలోనూ మనం గమనించవచ్చు. ఈనాడు భారతదేశంలో అతిపెద్ద పార్టీయైన భారతీయ జాతీయ కాంగ్రెసులోనేగాక కొత్తగా వచ్చిన జనతా లేక లోక్‌దళ్ పార్టీలలో గూడా చీలికలు ఏర్పడి కొన్ని ప్రత్యేక వర్గాలుగా కొన్నాళ్లు మనుగడ సాగించి తిరిగి తమ మా తృ వర్గంలో విలీనంకావడం చూస్తూనే ఉన్నాము. ఇటువంటి పరిస్థితులలో పశ్చిమ యూరప్ దేశాలలోవలె భారతదేశంలో గూడా దక్షిణ, వామ పక్షాల కూటమి ఏర్పడవచ్చు. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ (1946 - 66) మధ్య రెండు దశాబ్దాల కాలంలో మాదిరిగా కాంగ్రెస్ ఏకచ్ఛత్రాధిపత్యం సాగించే అవకాశం కనపడటం లేదు. అందువల్ల భారత పార్లమెంటేరియన్లు పశ్చిమ యూరప్ దేశాలలోని ప్రజాస్వామ్య విధానంలో మిశ్రమ మంత్రి వర్గాల మనుగడను జాగ్రత్తగా పరిశీలించాలి.

ఈనాడు పూర్వం కాంగ్రెస్ పాలనలో ఉండి యితర పార్టీల పాలనలోనికి పోయిన తమిళనాడు, కర్నాటక, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాలలో తిరిగి కాంగ్రెస్ అధికారంలోనికి రాగలుగుతుందా అనేది అందరి మనసులలోనూ మెదిలే ప్రశ్న! నెదర్లాండ్స్, బెల్జియం, స్విజర్లాండులలో పలుభాషలు; మతాలు, జాతులు కలిసిమెలిసి ఉంటున్నారు. భారతదేశంలో పంజాబ్, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే అన్ని వర్గాలూ సర్దుబాటు చేసుకుని సం తృప్తిగా మనుగడ సాగించటం కష్టం. ఒరిస్సా, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో గిరిజనులు, నక్సలైట్లు ఆందోళనా కార్యక్రమాలను, దుండగాలను

ఎవరోఒకరిని ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యమని (రాణి) ఆహ్వానించటం జరిగింది. 1977లో ఢిల్లీలో జనతాపార్టీ నాయకుని ఎంపికలోనూ, 1988లో మద్రాసులో అన్నా డి.యం.కె. నాయకుని ఎన్నికలోనూ యిద్దరి మధ్యపోటీ ఏర్పడినప్పుడు ఒకరిని ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానించటం భారత దేశంలో కూడా జరిగింది. అటువంటి పరిస్థితిలో పార్టీ మార్పిడి నిషేధం బిల్లు ప్రభుత్వం పటిష్టంగా మనుగడ సాగించటానికి వీలుకలిగిస్తుంది. ఈ విధమైన చర్చలన్నీ 1985లో బ్రిటిష్ రచయిత పాట్రిక్ వెల్లర్ రచించిన "ఫస్ట్ అమాంగ్ ఈక్వల్స్" అనే గ్రంథంలో విశదంగా వివరింపబడినాయి.

"ప్రధాన మంత్రులు, పార్టీ ప్రభావం," "స్థితి, మెతకదనం" అనే రెండు అధ్యాయాలలో వెల్లర్ ప్రధాన మంత్రికి, పార్టీకి మధ్యగల సంబంధాలను చక్కగా అధ్యయనం చేసి వివరించారు. నూతనంగా ఏర్పడిన ప్రజాస్వామ్యాలలో జాలి లేక మత కులప్రీతి, పదవీకాంక్ష ఎక్కువగా ఉన్న సామాజిక పరిస్థితులలో పార్టీమార్పిడి నిషేధం బిల్లు క్రమశిక్షణ, విశ్వాసాలను పెంపొందించడానికి ఎక్కువగా ఉపకరిస్తుంది. అందువల్ల పార్టీలలో సుస్థిరత్వం కలుగుతుంది.

మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఈ గ్రంథంలో చర్చింపబడ్డ ప్రజాస్వామ్య దేశాలు భారత దేశంలో రాష్ట్రాలు ఉత్తర ప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, కర్నాటక, మధ్యప్రదేశ్, తమిళనాడుల కన్న వైశాల్యంలోనూ, జనాభాలోనూ చిన్నవి. అందువల్ల ఆ దేశాలలో వలె రిఫరెండం, యినిషియేటివ్, రీకాల్ అనేవి పెద్ద దేశాల విషయంలో కుదరదు. యూరోపియన్ ఓటర్లు ధనికులు, విద్యాధికులు, ప్రపంచ జ్ఞానం కలిగినవారు. భారత దేశంలో ఓటర్లు ఎక్కువగా నిరక్షరాస్యులు, బీదవారు, ప్రెస్, రేడియో, టి.వి. లాంటి ప్రచార సాధనాలు ఎక్కువ మందికి అందుబాటులో ఉండవు.

యూరప్ దేశాలలో గూడా జరిపిన సర్వేలను బట్టి ప్రచారసాధనాలు అనుకున్నంతగా ఉపకరించటంలేదని తెలుతున్నది. యూరోపియన్ కామన్ మార్కెట్‌లో ప్రవేశం జాతీయతా సమస్యల వంటి విషయాలలో మాత్రమే రిఫరెండం వినియోగింపబడింది. ఒక్క స్విట్జర్లాండ్‌లో మాత్రమే ఈ విధానాలు సమర్థవంతంగా ఉపయోగింపబడ్డాయి. హిట్లర్ బలవంతం మీద ప్లెబిసైట్ రూపంలో రిఫరెండం అనేది జర్మనీలో ఉపయోగింపబడి సర్వనాశనానికి దారితీసింది. భారతదేశంలో అటువంటి పద్ధతులు ఉపయోగింపబడక పోవటంలో ఆశ్చర్యంలేదు. యుద్ధానంతరం ప్రచారసాధనాలు విద్యారంగంలోనూ, పార్లమెంటులో ఆందోళనలకూ ఉపయోగింపబడ్డాయి. కొన్ని సందర్భాలలో మంత్రివర్గాల పనితీరును ప్రభావితం చేసి ప్రణాళికలలో మార్పులు తీసుకురావటానికి ఉపకరించాయి. వీటి ప్రభావం నెదర్లాండ్స్, బెల్జియం, ఆస్ట్రియాలలో బాగా కనిపిస్తుంది. బిల్లులు, కాల్ అటెన్షన్లు, స్పెషల్‌మెన్షన్లు, పిటీషన్లు పెద్దగా ప్రభావం చూపటంలేదు.

భారతదేశంలో కూడా కార్మికులు, కర్షకులు, వ్యవసాయకూలీలు మాత్రమే గాకుండా విద్యావంతులైన ఉపాధ్యాయులు, పరిశోధకులు, ఉద్యోగులు అందరూ గూడా సమ్మెలు చేయటానికి అలవాటు పడ్డారు. పార్లమెంటు ముందు శాసనసభల ముందు ధరణాలు చేస్తున్నారు. మంత్రులను, డైరెక్టర్లను, మానేజర్లను ఘెరావ్ చేస్తున్నారు. ప్రెస్ వారు ఎప్పుడూ గవర్నమెంటుకు వ్యతిరేకంగానే ఉంటున్నారు. ప్రభుత్వం అజమాయిషీ క్రింద ఉన్న టి.వి., రేడియోలకు వ్యతిరేకంగా కొన్ని పత్రికలు పెట్టుబడిదారులకు అనుగుణంగా వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వాన్ని రెచ్చగొట్టి బలప్రయోగం చేయిస్తున్నాయి. శాసనసభల పనికి అవరోధం కలిగిస్తున్నాయి. ఈ విధంగా ఆందోళనను రోడ్ల మీదికి తీసుకురావటంతో ఏ సమస్యనైనా లేవనెత్తి పరిష్కారానికి కృషి చేయడానికి రాజకీయ పార్టీలకు అవకాశం క్షీణిస్తున్నది.

కేంద్రంలోని అధికారపార్టీ యిస్తుందా? భారతదేశంలో సుస్థిర ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే వీటికి జవాబులు కావాలి.

మిశ్రమ మంత్రి వర్గాల ఏర్పాటులో రాష్ట్రాలలో రాజకీయ పార్టీలు తలమునకలు గానీ. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాలలో తమ పార్టీకి ఆధిక్యతలేని చోట్ల యితర పార్టీలతో మిశ్రమ ప్రభుత్వాల నేర్పాటు చేయటానికి చొరవతీసుకోవాలి. అంతేగాని ఏదో తాత్కాలిక ప్రయోజనాలకు ప్రాకులాడి. తమలోతామే కీచులాడుకనేస్థితికి రాకూడదు. యుద్ధానికి పూర్వం ఫ్రాన్సులో వలె ఉన్నరు పూర్తయ్యే లోపల మూడు ప్రభుత్వాలు మారే స్థితి రాకూడదు.

రాజకీయ పార్టీలకు గల అతిసున్నితమైన, ముఖ్యమైన సమస్య నిధుల సేకరణ, నిర్వహణకూ, ఎన్నికలకూ గూడా. ఒక్క దేశంలో తప్ప పశ్చిమ యూరోపియన్ ప్రజాస్వామ్యాలలోనూ రాజకీయ పార్టీల ఎన్నికల ఖర్చును ప్రభుత్వాలే సమకూరుస్తాయి. అన్ని ప్రభుత్వాయా ధనం కోసం ప్రభుత్వేతర మార్గాలనే అన్వేషిస్తాయి. వారి జమా ఖర్చులు బహిరంగ ఆడిట్‌కు గురికావు. వారి వసూళ్లు రహస్యంగా ఉంచబడతాయి. రాజకీయ పార్టీల అభ్యర్థులు కొంతభరిస్తే పారిశ్రామిక వేత్తలు హెచ్చు భాగాన్ని భరిస్తారు. భారతదేశంలో గూడా పరిస్థితి ఆ విధంగానే ఉన్నది. ఎన్నికలు వచ్చేటప్పటికి రాజకీయ పార్టీలకు ఏ మూలనుండో ధనం కుప్పతిప్పలుగా వచ్చిపడుతూనే ఉన్నది. ఈ గ్రంథంలో ఈ విషయానికి యివ్వవలసిన ప్రాముఖ్యత యివ్వబడలేదు.

భారతదేశంలో ఎన్నికలలో పార్టీలకు ధన సహాయం ప్రభుత్వమే చేయాలని వాదన ఉన్నది. కాని, పాలకపక్షం లెజిస్లేటర్లు ఈ సున్నితమైన బాధ్యతను పక్కకు తప్పిస్తున్నారు.

దామాషా ప్రాతిపదికపై మంత్రి వర్గాలను ఏర్పాటుచేసిననాడు రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఎంపిక చేసుకోవటంలో ప్రాముఖ్యత పెరుగుతుంది. కాని, ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యం తక్కువగా కనిపిస్తున్నది. భారత ప్రజాస్వామ్యవాదులు, భారత ప్రజాస్వామ్యం మనుగడకు రాబోయే ఈ ఆపదను గమనించాలి.

ఈ మంచి పుస్తకంలో సమగ్రంగా విచారించి, ఎందరితోనే చర్చించి పొందుపరచిన సమాధానాలున్నాయి. 86 పట్టికలలో వివరింపబడ్డాయి. సమగ్రమైన, వాస్తవమైన సమాచారం సేకరించటం జరిగింది. నోట్సు, రిఫరెన్సులు చక్కగా యివ్వబడ్డాయి. కంప్యూటర్ కాలిక్యులేషన్, స్టడీ సామర్థ్యానికి యిది మచ్చుతునక. భారత దేశంలో పార్లమెంటు, శాసనసభల పనితీరును అధ్యయనం చేసే రాజకీయ పరిశోధకులు దీన్ని చూచి చాలా నేర్చుకోవచ్చు. స్పీకరు డా. ఈశ్వరరెడ్డి ఈ విషయంలో ఎంతో కృషి చేశారు. ఈ గ్రంథాన్ని ఎడిట్ చేసిన వారికి డా. హాన్స్ డాల్డర్ ఆయన మిత్రులు, సహచరులు మోగెన్స్ పీడరేసన్, పీటర్‌గెర్లిచ్, హెన్రీకెర్, విల్‌ఫ్రెడ్ డివాక్టర్‌లను నేను అభినందిస్తున్నాను.

శ్రీ రంగాతో నా స్నేహాన్ని అమూల్యమైన అనుభవంగా భద్రపరచుకొంటాను. ప్రజా జీవితంలో ఆయనొక తిరుగుబాటు దారుడు. ఉన్నత లక్ష్యాలకు అంకితమైన మహోజ్జ్వల దేశభక్తుడు.

—ప్రొ॥ హీరేన్ ముఖర్జీ

రష్యా తిరిగి పార్లమెంటరీ విధానంవైపు మొగ్గుచూపుతోందని అంటూ శ్రీ రంగా మన పార్లమెంటరీ విధానాన్ని శ్లాఘించారు. అసలైన ప్రజాస్వామ్యం ఏమిటో తెలుసుకుని మెలగవలసిందిగా ఆయన కాంగ్రెస్ నాయకులకు సూచించారు. స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెస్‌లోని ఒక వర్గానికి చెందిన సుభాష్ చంద్రబోస్, జయప్రకాష్ నారాయణ తదితరులు కలిసి లెఫ్ట్‌ఫ్రంట్ ఏర్పాటు చేయగా, స్వర్గీయ నెహ్రూకు ఫ్రంట్‌తో వుండాలని వుండేదని, అయితే ఆదే సమయంలో గాంధీజీని వదులుకోవడానికి నెహ్రూ అంగీకరించలేదని శ్రీ రంగా గుర్తు చేశారు. తన అభిప్రాయంతో మిగతా వారు ఏకీభవించలేదని పార్టీలో చిచ్చు పెట్టటానికి ఆనాడు ఎవరూ ప్రయత్నించలేదనీ, ఆనాటి నాయకుల ప్రవర్తనుంచి నేటి తరం వారు నేర్చుకోవలసింది ఎంతో వుందని ఆయన చెప్పారు. అన్ని పక్షాలను గౌరవించడం, ప్రేమించడం నేర్చుకోవాలని ఆయన హితవు చెప్పారు. ఫ్రాన్స్‌వంటి దేశాలలో విభిన్న సిద్ధాంతాలుగల పార్టీలు సంయుక్తంగా ప్రభుత్వాన్ని నడుపుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, మనం కూడా అటువంటి వైఖరిని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.

దేశ పౌరులందరూ దేశం గురించి ఆలోచించాలనీ, దేశానికి మనం ఏమి చేయగలం అన్న విషయమై దృష్టి కేంద్రీకరించాలని శ్రీ రంగా కోరారు. 60 ఏళ్ల పాటు పార్లమెంటుకే ఎందుకు ప్రాధాన్యత యిచ్చారని తనను ఎవ్వరైనా అడగవచ్చుననీ, "నేను తెలుగు వాడిని అయినా దేశ సమస్యలకు ప్రాధాన్యత ఇస్తాను" అనేది అటువంటి వారికి నా సమాధానం అని ఆయన అన్నారు. దేశం గురించి ఆలోచించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అంటూ శ్రీనగర్, పంజాబ్‌లలో ఏమి జరుగుతున్నదీ ఒక్కసారి ఆలోచించాలని ఆయన కోరారు. మన మాతృదేశం అనేక యిబ్బందులను ఎదుర్కొంటున్నదనీ, మనమంతా దేశ సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా కృషి చేయాలని ఆయన సూచించారు. కులాలు పోవాలనీ, అయితే కులాలు ఇప్పట్లో పోతాయన్న నమ్మకం లేకపోయినా ఆ దిశగా కృషి జరగాలని ఆయన కోరారు. కులాల పరిధినుంచి మనం బయటపడాలనీ, అందరినీ కలుపుకుపోగల ఓపిక నాయకుడికి వుండాలనీ, అప్పుడు ఐక్యత సాధించవచ్చునని ఆయన చెప్పారు. ప్రస్తుత విద్యా విధానాన్ని మార్చాలని ఆయన సూచించారు. తొలుత భాషా ప్రముఖ రాష్ట్రాలు కావాలని తానుకూడా కోరినప్పటికీ, అప్పటి నుంచి తాను దేశానికి ప్రాధాన్యత యిస్తున్నానని ఆయన చెప్పారు. నేటి నుంచి దేవుడి దగ్గరకు పోవడానికి తాను ఎదురు చూస్తానని, మనతో పాటు పని చేసిన చాలా మంది దేవుడి దగ్గరకు పోయారని ఆయన చెప్పారు. గాంధీజీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, శ్రీమతి ఇందిరా గాంధీ వంటి వారు మృత జీవులని రంగాజీ అన్నారు.

## పి. శివశంకర్

రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. శివశంకర్ మాట్లాడుతూ 60 సంవత్సరాల పార్లమెంటరీ జీవితం పూర్తిచేసి ప్రపంచ చరిత్రలోకి రికార్డు సృష్టించిన ప్రొఫెసర్ రంగాను సన్మానించడానికి అన్ని పక్షాలు, ప్రభుత్వం కలిసి కట్టుగా ముందుకు వచ్చి వుంటే బాగుండేదని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో దేశంలో గాంధీజీతో పోల్చదగిన వ్యక్తి శ్రీ రంగా ఒక్కరేనని, పదవీకాంక్ష లేకుండా ప్రజాసేవ కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు శ్రీ రంగా అని ఆయన శ్లాఘించారు. తెలుగు వాడిగా పుట్టడంవల్ల శ్రీ రంగాకు కావలసినంత ఖ్యాతి రాలేదని, మన వాళ్ళకు స్వాభిమానం లేకపోవడమే ఇందుకు కారణమని ఆయన అన్నారు. శ్రీ రంగా కుల,మత వర్గాలకు అతీతుడనీ ఆయన అన్నారు. శ్రీ రంగా ప్రారంభించిన భూపోరాటాన్ని కొనసాగించడంతోపాటు, 1951 నుంచి భూ సంస్కరణల నష్టాన్ని పటిష్టంగా అమలు చేసే వుంటే నక్సలైట్ల సమస్య ఉత్పన్నమై వుండేది కాదని శివశంకర్ అన్నారు.

కోరుతూ, ఆచార్యరంగా ఇంగ్లీషు, తెలుగు పత్రికల్లో అనేక వ్యాసాలు వ్రాశారు. ఆచార్య రంగా జమీందారీ విధానం రద్దు కావాలన్న నినాదం కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో చేర్చబడింది.

రైతాంగం తమ ఆర్థిక, రాజకీయ, సాధన విషయమై నిరాశ చెంది వున్నారని కాని, వారు కార్మికులతో చేతులు కలిపి తుట్టతుదకు బ్రిటిష్ వారి నుండి రాజ్యాంగమును వశపరచుకునే ఉద్దేశంతో పూనిక కోల్పోయారని కాని అనటానికి అసలు అవకాశమే లేదని రంగాజీ 1939 అక్టోబరులో గుంటూరు ఎ.సి.కాలేజీలో చేసిన ఉపన్యాసంలో పేర్కొన్నారు. రైతు ఉద్యమం అహింసాతత్వం మీదనే ఆధారపడి వున్నదని, రైతు కూలీ ప్రజాస్వామ్య రాజ్యాన్ని కూడా అహింసవల్ల సాధించవచ్చునని ఆయన ప్రచారం చేశారు. జమీందారీ, గుత్తపెట్టుబడిదారీల దౌర్జన్యాలను నిర్మూలించటమే రైతాంగ ఉద్యమ ఆదర్శమని, ఇందుకు అహింసా సిద్ధాంతాన్ని, సత్యాగ్రహ ఉద్యమాన్ని ఆదర్శంగా నిలుపుకుని మీకు కృతజ్ఞతలమై యుండగలమని గాంధీజీకి, రంగాజీ లేఖ వ్రాశారు.

కాంగ్రెస్ ఆశయాలకు విరుద్ధమైన సివిల్ లిబర్టీసు తీర్మానం ప్రకారం రైతు సంఘాలను రాష్ట్ర ప్రభుత్వాల దయాధర్మాలకు వదలి వేయదలచుకుంటే మేము ఆ సవాలుకు గట్టిగా జవాబు ఇవ్వగలమని రంగాజీ ప్రకటించారు. ఉక్కు సంకెళ్లనుండి రైతు సంఘాలకు విముక్తి కల్గించటమే నా జీవిత ధ్యేయమని రంగాజీ ప్రతిన పూనారు. రాజకీయ స్వాతంత్ర్యంతోపాటు రైతులకు ఆర్థిక స్వాతంత్ర్యం కూడా రావాలని, అదే నిజమైన దేశ స్వాతంత్ర్యమని రంగాజీ ప్రచారం చేశారు.

జమీందార్లను ప్రతిఘటించి చైతన్యాన్ని రైతు సంఘాలకు కలిగించేందుకు 1938లో శ్రీమతి భారతీదేవి రంగా వివిధ జిల్లాలలో విస్తృతంగా పర్యటించి, శిక్షణా శిబిరాలు, పాఠశాలలు నిర్వహించారు. రైతులు అహింసా సిద్ధాంతానికి విరుద్ధంగా యేపనీ చెయ్యరాదని గాంధీజీ ఎంత దృఢంగా నమ్ముతున్నారో నేను కూడ అంతటి దృఢదీక్షతోటే అహింసను భంగపరచకుండా రైతాంగ కార్యకర్తలు శిక్షణ యిస్తున్నాను అని ఆమె ఒక పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు.

## రైతు భజనావళి

1933-36 మధ్య రాష్ట్ర వ్యాప్తంగా ఆచార్య రంగా ఉధృతంగా రైతు యాత్రలు, సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భజనావళి పాటల ప్రాధాన్యత విస్మరించలేము. సాధారణ ప్రజలకు ఉత్తేజం కల్గించేందుకు పాటలు, గీతాలు, గేయాలు అత్యవసరమని భావించి 22-4-1934న రైతు భజనావళి ప్రథమ ముద్రణ చేశారు. రైతు భజనావళి పుస్తకంలో అనేక మంది కవులు వ్రాసిన విప్లవగేయాలు పొందుపరచటం జరిగింది. రైతు భజనావళిలోని ఒక్కొక్కపాట, పది గంభీరోపన్యాసాలతో సమానమని రంగాజీ అభిప్రాయం. ఈ పుస్తకానికి ఆంధ్రదేశంలోనేగాక దేశమంతటా విస్తృత ప్రచారం అందినది. 30 పేజీల నుండి 125 పేజీలకు పెరిగింది. "అన్యాయ కాలంబు దాపురించిందిపుడు, అందరము మేలుకోవాలండి" అన్న గరిమెళ్లవారి పాట, "రైతు సత్తా దెల్ప రణభేరి మ్రోగింది, రండోయి, రైతులు రణరంగమునకు" అని ఆహ్వానిస్తూ, "ఆగునా జీవాలు సాగునా లోకాలు" అన్న విప్లవ కవి శెట్టిపల్లి గేయాలు, 'మా కొద్దీ జామీందార్ల పొందు" అన్న నెల్లూరి వెంకట్రామానాయుడు పిలుపు మొదలగు అన్నిపాటలు, గీతాలు, గేయాలు కల్గిన రైతు భజనావళి చరిత్రలో కీర్తిశిఖరాలనందుకున్నది. నెల్లూరి వెంకట్రామానాయుడు, న్యాయపతి నారాయణమూర్తి, గౌతు లచ్చన్న, మల్లంపాటి వెంచురామయ్య, తిమ్మారెడ్డి, నన్నపనేని వెంకట సుబ్బయ్య, అల్లూరి అప్పారావు, నాదెండ్ల వెంకటేశ్వర్లు ప్రభృతుల కంఠానినాదాలతో, రైతు భజనావళి తత్వము ప్రకటితమైనది. ఆనాధ బ్రహ్మలు శిలలు కూడా పరవశమై కరిగి ప్రవహించునట్లుగా అమర గానం చేసేవారు. ఆనాడు

ప్రయత్నించాలని ఆయన అన్నారు. శ్రీ రంగా ఈనాడు ఈ స్థాయికి చేరడానికి ఆయన అర్ధాంగి శ్రీమతి భారతీదేవి సహకారం ఎంతో వుందని శ్రీ పున్నయ్య అన్నారు.

జనతాదళ్ నాయకుడు శ్రీ గౌతులచ్చన్న మాట్లాడుతూ, పార్లమెంట్ సభ్యుడుగా శ్రీ రంగా వలె చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తి మరొకరు లేరని అన్నారు. మహా మనిషి శ్రీ రంగా అనీ, ఆయన జీవిత చరిత్ర గిన్నిస్ బుక్‌లోకి ఎక్కవలసి వుందని, నీతి నిజాయితీకి ప్రతీక అయిన శ్రీ రంగా ఎన్నడూ పదవులను ఆశించలేదనీ, పదవులే ఆయనను వరించాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి అన్నారు.

## శ్రీ ధర్మారావు

సాధారణ జీవితం గడుపుతూ ఉన్నతంగా ఆలోచించాలన్న మహాత్మ గాంధి సూక్తిని అమలు పరుస్తున్న వ్యక్తి శ్రీ రంగా అని డిప్యూటీ స్పీకర్ శ్రీ ఆలపాటి ధర్మారావు ప్రశంసించారు. శ్రీ రంగాకు వున్నది మహోన్నత శీల సంపద అనీ, సుదీర్ఘ వ్యక్తిగత, రాజకీయ జీవితాలలో మచ్చ లేకుండా గడిపిన వ్యక్తి ఆయన ఒక్కరేనని శ్రీ ధర్మారావు అన్నారు. శాసన వ్యవస్థ ఔన్నత్యాన్ని, గౌరవాన్ని, స్థాయిని గౌరవించడంలో ఈ తరానికి చెందిన లెజిస్లేటర్లు శ్రీ రంగాను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీమతి నన్నపనేని రాజకుమారి, కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ ఎస్. సాంబయ్య, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ పి తిరుమలరావు ప్రభృతులు శ్రీ రంగా గుణగణాలను శ్లాఘిస్తూ ప్రసంగించారు. కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ డాక్టర్ బండ్లమూడి సుబ్బారావు తొలుత స్వాగతం పలికారు. కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ శ్రీ పి. ఉమారెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు.

తొలుత ప్రొఫెసర్ ఎన్.జి. రంగాకు దుశ్శాలువ కప్పి శ్రీ పి. శివశంకర్ సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ రంగాకు ఒక జ్ఞాపికను బహుకరించారు. 1930 జూలై 11 వ తేదీన కేంద్ర శాసనసభలో శ్రీ రంగా చేసిన తొలి ప్రసంగ పుస్తకాన్ని మాజీ కేంద్ర మంత్రి శ్రీ భజన్‌లాల్ ఆవిష్కరించారు. "రంగాయిజం" పేరిట శ్రీ ఆర్.బాచిన వ్రాసిన పుస్తకాన్ని మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు ఆవిష్కరించారు. కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ పి. చెంగల్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన పలువురు అభిమానులు శ్రీ రంగాను పూలమాలలతో ముంచెత్తారు.

నేను, నా భార్య శ్రీమతి దుర్గాబాయి ఆచార్య రంగాను ఎల్లప్పుడూ మహోన్నతమైన భక్తి ప్రపత్తులతో గౌరవిస్తూ వుంటాము.

**–శ్రీ సి.డి.దేశ్‌ముఖ్**

భారత గ్రామీణ ప్రజానీకానికి దీర్ఘకాలంగా ఆచార్య రంగా సన్నిహిత మిత్రులు. ప్రయోజన కరమైన ప్రబోద్ధ

**- శ్రీ ఎం.ఎస్. అన్వికర్, –డా॥ డి. భోలే**
***(భారత క్రిషిక్ సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు, న్యూఢిల్లీ)***

ఇదే సమయంలో మోతిలాల్ నెహ్రూ నాయకత్వంలో "స్వరాజ్యపార్టీ" స్థాపనజరిగింది. స్వరాజ్యపార్టీ శాసనసభలను బహిష్కరించాలని తీర్మానించింది. కేంద్ర శాసనసభ సభ్యులుగా వున్న ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు స్వరాజ్య పార్టీలో చేరి శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ స్థానానికి ఆచార్య రంగాను ఎంపిక చేసింది కాంగ్రెస్. ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.

1930లో ఆచార్య రంగా కేంద్ర శాసనసభలో ప్రవేశించారు. భారత స్వాతంత్ర్య సమరచరిత్రలో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్నది ఆ సభ. ప్రసిద్ధులు, రాజనీతిజ్ఞులు, త్యాగధనులు, మేరు నగధీరులయిన మేధావులెందరో సభ్యులుగా వున్నారానాటి సభలో. ఆ మహామహుల మధ్య, వారి ప్రశంసలనందుకుంటూ, బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన అనేక ప్రసంగాలు చేయడంతోపాటు, ఎన్నో విషయాలపై చర్చలు సాగించారు రంగాజీ.

'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రిసెర్చి' వారు "స్వాతంత్ర్య సమరంలో కేంద్ర శాసనసభ పాత్ర" అనే చారిత్రక గ్రంథం రచించి, అన్ని భారతీయ భాషలలో దానిని ప్రచురించారు. ఆ గ్రంథం ఆధారంగా, కేంద్ర శాసనసభలో ఆచార్య రంగా పాత్రను ఒకమారు పరిశీలిద్దాం. ఆ పుస్తకంలో పేర్కొన్న మాటల ప్రకారం-

అయిదవ శాసనసభ పూర్తిగా కొత్త రకమైనదిగాను, చర్చలలో ఆసక్తి, ఆలోచనలు రేకెత్తించే విధంగాను వుండేది. కేంద్ర శాసనసభకు ఒక విశిష్టత చేకూరింది. కాంగ్రెస్ పార్టీకి నాయకులుగా బొంబాయికి చెందిన ప్రతిభాశాలి బులాబాయ్ దేశాయి, ఉప నాయకుడిగా ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల సభ్యుడికి పక్కలో బల్లెంగా తయారయిన గోవింద వల్లభ్ పంత్; కార్యదర్శిగా దక్షిణాది మహామేధావి శ్రీ ఎస్. సత్యమూర్తి; మరొక కార్యదర్శిగా శ్రీ నీలకంఠదాస్; చీఫ్ విప్‌గా జనాబ్ ఆసఫాలీ; సభ్యులుగా శ్రీయుతులు శ్రీ టి.ఎస్.ఎస్. రాజన్, ఎన్.వి. గాడ్గిల్, వివి. గిరి, ఎన్.జి. రంగా, ఎస్.ఎం. జోషి, మోహన్‌లాల్ సక్సేనా వుండేవారు. అందులో శ్రీ గిరి, రంగా, జోషి, సక్సేనాలు కార్మిక కర్షక శాసనాల చర్చలలో విశేష శ్రద్ధాసక్తులు చూపించేవారు.

1930 జులై 10-12 తేదీలలో కేంద్ర శాసనసభ రౌండ్ టేబుల్ సమావేశాలకు అయ్యే అదనపు ఖర్చుల నిమిత్తం బడ్జెట్ కేటాయింపులపై చర్చ జరిగింది. దానిపై ఆర్థిక వ్యవహారాల సభ్యుడు ప్రవేశపెట్టిన తీర్మానానికి జనాబ్ మియా మహమ్మద్ షా నవాజ్ నూరు రూపాయల లాంచనపు కోత విధిస్తూ సవరణ ప్రతిపాదించారు. ఇందుపై మూడు రోజుల రసవత్తర చర్చ కొనసాగింది. కోత తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ రంగా జాతీయ కాంగ్రెసు ప్రతినిధిగా మహాత్మాగాంధి వంటి ప్రజా నాయకుడు ప్రతినిధిగా లేని రౌండ్ టేబుల్ సమావేశం భారతదేశానికి ప్రాతినిధ్యం వహించజాలదని, దానికి ప్రపంచ ప్రజలు హర్షించరని, అందువలన రౌండ్ టేబుల్ సభకు అదనపు ఖర్చులను ఈ సభ మంజూరు చేయడం ఉచితం కాదని పేర్కొంటూ సుదీర్ఘ ప్రసంగం చేశారు. సభ యావత్తూ రంగాజీ ప్రసంగాన్ని ఆసక్తితో విన్నారు. అయితే, మహమ్మదాలి జిన్నా, సర్.సి.పి.రామస్వామి అయ్యర్ ప్రభృతులు కొందరు ప్రభుత్వానికి అండగా నిలిచారు.

అదే సమావేశంలో శ్రీ రంగాజీ సైమన్ కమిషన్ నివేదికను తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఈ నివేదిక గురించి ప్రసంగిస్తూ వినాశకరమైన, దురుద్దేశ పూరితమైన ఈ నివేదిక గురించి ప్రభుత్వం యింత పెద్ద యెత్తున ప్రచారం సాగించడం పొరపాటని హెచ్చరించారు.

దానిపై యింకా మాట్లాడుతూ, ప్రజా ఉద్యమం బ్రిటిష్ ప్రభుత్వానికి నచ్చచెప్పలేకపోయిన విషయాన్ని రౌండ్ టేబుల్ సమావేశంపై, సైమన్ కమిషన్ నివేదికపై ఒక స్థిర అభిప్రాయంతో వున్న బ్రిటిష్ ప్రభుత్వానికి ఆయన (జిన్నా) నచ్చచెప్పగలరా!అని జిన్నాను రంగాజీ నిలదీసి ప్రశ్నించారు. ఈ సందర్భంలో మరొకమారు హెచ్చరిస్తున్నానంటూ గాంధీజీ వంటి ప్రజా నాయకుడు ప్రతినిధిగా లేని రౌండ్ టేబుల్ సమావేశం విఫలం కావడం తథ్యం!అన్నారు.



శ్రీమతి గాంధీ నిడుబ్రోలులో గోభూమిని సందర్శించినప్పటి చిత్రం - ఈ చిత్రంలో శ్రీమతి అనసూయాదేవి, శ్రీ గోగినేని నాగేశ్వరరావు, (దేవాదాయశాఖ మంత్రి) శ్రీమతి గాంధీ, రంగాజీ, శ్రీమతి విజయలక్ష్మి (శ్రీ నాగేశ్వరరావు భార్య), శ్రీ ఆపనేందుబాబు, శ్రీమతి మంగమ్మ. (గాగినేని వెంకటప్పయ్య భార్య) (1976)




1982లో ఢిల్లీలో జరిగిన సన్మాన సభలో ఆచార్య రంగాజీని అబినందిస్తున్న శ్రీమతి ఇందిరాగాంధీ.

# చరిత్ర రంగాజీ వైపే మొగ్గింది

– శ్రీ కె. రోశయ్య
హైదరాబాద్,
తేది : 07–11–1990

90 ఏళ్ళ జీవితంలో ఏమి సాధించారు అని ఆలోచించి, సింహావలోకనం చేసి చూస్తే మన ఆచార్య రంగాను గురించి గర్వించదగింది చాలా ఉన్నది. ముఖ్యంగా రైతులోకం ఈ దేశంలో ఆయన భావాలనూ, చేసిన సేవలనూ 21వ శతాబ్దంలోకి కూడా తీసుకెళతారనటంలో సందేహం లేదు. జాతీయోద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజులలో రైతుల, కూలీల సమస్యలను అధ్యయనం చేసి ఆక్స్‌ఫర్డ్ వరకూ తీసుకెళ్ళి ఆలోచనను పురికొలిపింప చేసిన రంగాజీ అసమాన్యుడు.

1930 ప్రాంతాలలో ప్రత్యేకించి రైతుల సమస్యలను వామపక్షాలతో సహా అందరికీ నచ్చచెప్పటము అనన్య సామాన్య విషయం. ఆచార్య నరేంద్రదేవ్, ఇందూలాల్ యాగ్నిక్ వంటి వారితో కలసి అఖిల భారత స్థాయిలో కిసాన్ సమస్యలను ఆందోళనాపూరితంగా అందరి దృష్టికి తీసుకొచ్చిన ఖ్యాతి రంగాజీదే. గ్రామీణ జనాల ఆర్థిక స్థితిని ఆకళింపు చేసుకున్న రంగాజీ రైతులు, కూలీలు, ఇతర చేతివృత్తుల వారి కొరకు "కిసాన్–మజ్‌దూర్ ప్రజారాజ్యం" సిద్ధాంతాన్ని లేవదీశారు. దేశవ్యాపితంగా పర్యటించి గ్రామీణ ప్రజలను ఉద్యమోన్ముఖులుగా తీర్చిదిద్దేందుకు ఎంతగానో శ్రమించారు.

ఒకవైపున రాజకీయాలలో ముఠాలు, కలహాలూ, పార్టీల సిగపట్లు స్వాతంత్ర్యానికి పూర్వమూ, తరువాత కూడా సాగిపోతున్నా రైతుల సమస్యలను మాత్రం రంగాజీ విడనాడలేదు. అందుకే కాబోలు "రంగాజీ వున్నంతకాలం రైతులకు తిరుగులేదని". పార్లమెంటులోనూ, బయటకూడా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

"స్వయంపోషక వృత్తుల" వారికి రక్షణ కావాలన్న సిద్ధాంతాన్ని ప్రబోధించి ప్రైవేటు, పబ్లిక్ రంగాలతోపాటు స్వయంపోషక వృత్తుల వారికి కూడ ఆర్థికరంగంలో హెచ్చు ప్రాధాన్యత వుండాలని పట్టుబట్టి ఈ విషయంలో గాంధీజీ ఆశీస్సులు పొందారు. ఈ గ్రామీణ జనాల అభ్యున్నతికి రంగాజీ చేసింది కృషి కాదు! తపస్సు. 60 సంవత్సరాల క్రితం ఆయన పెట్టిన దీక్ష. దానం వల్లనే తాను రాజకీయంగా ఎదురుదెబ్బలు తినవలసి వచ్చినప్పటికి తాను నమ్మిన "రైతు కూలీ" క్షేమ సిద్ధాంతాన్ని విస్మరించ లేదు. కాంగ్రెస్ రైతుకూలీ ప్రజారాజ్య సంస్థగా పరివర్తింప చేసేందుకు, ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లొంగక, "మంత్రి పదవులు, గవర్నర్ గిరీలు" నా లక్ష్యాన్ని వమ్ము చేయజాలవని స్పష్టం చేసిన వజ్ర సంకల్పుడు ఆచార్య రంగాజీ.

ఆంధ్రరాష్ట్రంలో వామపక్షాల వారి కంటే ముందే రైతాంగ విద్యాలయాన్ని స్థాపించి కుల, మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా ఎందరో కార్యకర్తలను ఆకర్షించి, శిక్షణ ఇవ్వటంలో అగ్రతాంబూలం కూడా రంగాజీకే దక్కింది. గాంధీజీ, సుభాస్‌చంద్రబోస్‌లు సందర్శించి, ఆశీర్వదించిన "రైతాంగ విద్యాలయం" మెరికల వంటి కార్యకర్తలను తయారు చేయటానికి ప్రముఖ స్థానాన్ని ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ శిక్షణా శిబిరాల నుండి నేర్చి బయట పడినవారు ఉత్తరోత్తరా నాయకులుగా, మంత్రులుగా, భిన్న రంగాలలో నిష్ణాతులుగా దశదిశలా వ్యాపించారు. వారి పేర్లన్నీ వ్రాసుకుంటూ పోతే ఒక చిన్న గ్రంధమే అవుతుంది. వారంతా తరువాత వివిధ

# ఆచార్య రంగా

"శ్రీ ఉన్నిపాటి"

విజయవాడ,

తేది : 07-11-1990.

అవి స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజులు. అప్పటి పార్లమెంటు భవనంపై బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వం జెండా ఎగరడం అంతకు పూర్వమేఆ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన కొందరు యువకులకు నచ్చలేదు.

పార్లమెంటు భవనంపై బ్రిటిష్ పతాకం ఎగరడానికి స్పీకర్ అనుమతి వున్నదా? అని ఆ యువకులలో ఒకరు ప్రభుత్వాన్ని అడిగి, లేదని సమాధానం పొందారు.

అయినప్పటికీ, పార్లమెంటుపై ఆజెండా ఎందుకు వుండాలి? దాన్ని ఎలాగైనా తొలగించాలని ఆ యువకులు పట్టుపట్టారు. అయితే, అందుకు బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించదు. అందువల్ల, తామే ఆ పని చేయాలి. ఎలా?

కాపలా వారి కనుగ్రామి, ఆ యువకులు రహస్యంగా పార్లమెంట్ భవనం పైకి ఎక్కారు. అక్కడకి ఎక్కడం ఎలా చూసినా ప్రమాదమే. పోలీసులుచూస్తే ఏమైనా జరగవచ్చు; కాలుజారి క్రిందపడితే, ఏదైనా జరగవచ్చు!

అయినా, ఆ యువకులు లెక్క చేయలేదు. భయపడలేదు. వారిలో ఒకరు జెండా స్తంభం పైకి ఎక్కి జెండాను పీకి వేశారు!

ఆ నాడు - బహుశా ఇప్పటికి 55 సం॥ల క్రిందట (1935) భారత పార్లమెంట్ భవనంపై యూనియన్ జాక్‌ను తొలగించిన ఆ యువకుడే ఆ పార్లమెంట్‌లో 60 సంవత్సరాల సభ్యుడుగా వున్నందుకు గత సంవత్సరం హైదరాబాద్‌లో పార్లమెంటరీ జీవితం వజ్రోత్సవం జరుపుకున్న ఆచార్య ఎన్.జి. రంగా!

అప్పటి వైస్రాయి ఈ యువకులపై గాంధీజీకి ఫిర్యాదు చేశాడు. వారు దౌర్జన్య పద్ధతులలో యూనియన్‌జాక్‌ను తొలగించారని, ఇది గాంధీజీ ప్రబోధించే దౌర్జన్యరహిత సాత్వికోద్యమ లక్ష్యానికే విరుద్ధమని వైస్రాయి ఎత్తిపొడిచాడు.

దానిపై గాంధీజీ చిరుకోపంతో ఆ యువకులను పిలిపించి, సంజాయిషీ అడిగారు, మొదట గాంధీజీ ఒప్పుకోకపోయినా, తరువాత ఆచార్యరంగా చేసిన వాదంతో - యువకులు తమకు జరిగే అవమానాన్ని చైతన్యంతో ఎదుర్కోవాలని గాంధీజీ అంతకు పూర్వమే అన్న మాటను పేర్కొంటూ చేసిన తర్కంతో - గాంధీజీ ఏకీభవించారు.

ఆచార్య రంగాగారిది చిన్ననాటి నుంచి స్వతంత్ర ప్రవృత్తి. ఆత్మగౌరవానికి విరుద్ధమైన పనిని చేయడానికి ఆయన ఎన్నడూ అంగీకరించేవారుకారు.

ఆ రోజులలోనే ఒకసారి అప్పటి వైస్రాయి లార్డ్ ఇర్విన్ అప్పటి పార్లమెంటు సభ్యులకు సిమ్లాలో విందు యిస్తున్నారు. దానికి పార్లమెంటు సభ్యులందరిని

# గల్ఫ్‌లో యుద్ధోన్మాదం

–ఆచార్య ఎన్.జి.రంగా

తేది : 19.02.1991

సింధుశాఖలో యుద్ధం మానవ చరిత్రలో మరో నెత్తుటి అధ్యాయం అయింది. ప్రపంచ దేశాలన్నీ కంపించి పోయాయి. గల్ఫ్ యుద్ధానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా వ్యతిరేక ప్రదర్శనలు, ర్యాలీలు, శాంతి ప్రార్థనలు జనవరి మొదటి వారంలోనే ప్రారంభమయ్యాయి. "రణం" గుప్పిట నుండి ప్రపంచాన్ని రక్షించమని లక్షలాది ప్రజలు నిర్వహించిన శాంతి ప్రదర్శనలు అటు ఇరాక్ ఇటు అమెరికా దాని మిత్ర దేశాలు పట్టించుకోలేదు. "కువైట్ నుంచి ఇరాక్ ఉపసంహరించుకుంటానని హామీనిస్తే పాలస్తీనాతో సహా పశ్చిమాసియా సమస్యలన్నింటి పరిష్కారానికి కృషి చేయగలనన్న" ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ప్రతిపాదనపై ఇరాక్ అధ్యక్షుడు స్పందించి, అంగీకరించివుంటే యుద్ధ గండం తప్పి వుండేది. ఫ్రాన్స్ చివరి క్షణంలో రూపొందించిన ఆరు సూత్రాల పథకాన్ని అమెరికా, ఇరాక్‌లు రెండూ తిరస్కరించినప్పుడే, సభ్య ప్రపంచం మనుగడపట్ల వారికి ఆసక్తి లేదని తేలిపోయింది. సోవియట్ అధ్యక్షుడు కూడ ఫ్రాన్స్ అధ్యక్షుడు యుద్ధానికి ముందుచేసిన ప్రతిపాదనల గూర్చి "ఇవి సరైన సమయంలో చేసినవికావని, సమయం మించి పోయిందని" వ్యాఖ్యానించటాన్ని బట్టి ఆ సమయంలో సోవియట్ వైఖరి స్పష్టమవుతుంది. ఎవరినుండి ఎలాంటి శాంతి ప్రతిపాదనలు వచ్చినా త్రోసి పుచ్చటమే తన ధ్యేయమన్నట్టు ఇరాక్ నేత మొదట్లో వ్యవహరించారు. ఐ.రా.స. సూచనను, హితుడైన సోవియట్‌నేత సలహాను శ్రీ సద్దాం తృణప్రాయంగా జనవరి 15న త్రోసి వేశాడు. సామరస్య సహజీవనానికి బలప్రయోగం మాత్రమే ప్రత్యామ్నాయంగా నమ్మేవారిని ఏమని పిలవాలి? ఏకపక్ష నిర్ణయాలతో మొత్తం ప్రపంచాన్ని శాసించాలన్న మూర్ఖత్వమే గల్ఫ్‌ను రక్తపుటేరుల్లో ముంచింది. మానవాళి మనుగడ యుద్ధోన్మాదం తలకెక్కిన వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వుండటం దురదృష్టకరం.

ఇప్పటికే గల్ఫ్ యుద్ధంవల్ల పెద్ద విధ్వంసకర పరిణామాలు జరిగాయి. యుద్ధంవల్ల ఒరిగేది ఎవరికీ ఏమీ లేదన్న ఇంగిత జ్ఞానాన్ని, సహనాన్ని ఎవరూ వ్యక్తం చేయలేదు. ఈ ఆధునిక యుగంలో యుద్ధంలో గెలుపోటముల గూర్చి చెప్పుకోవటం వివేకం కాదు. యుద్ధానంతర పరిణామాలే అత్యంత భీతావహమైనవి. ఒక్క కువైట్‌లోనే వెయ్యి ఆయిల్ బావులు వున్నట్టు చెబుతున్నారు. అలాగే సౌదీ అరేబియా, ఇరాక్‌లలోను విస్తారంగా ఆయిల్ బావులు వున్నవి. ఇవి పేలిపోయిన తరువాత వెలువడే కలుషితంవల్ల జరిగే నష్టం గూర్చి శాస్త్రం తెలిసిన వారు ముందే హెచ్చరికలు చేశారు. మానవాళిపై ఈ విషప్రభావం సంవత్సరాల పర్యంతం వుంటుంది.

ఇజ్రాయిల్, అరబ్ దేశాల మధ్య రగడ 40 సంవత్సరాలపైగా రగులుతూనే వుంది. పాలస్తీనియన్లు తమ మనుగడకోసం కోరుతున్నకోర్కెల్లో తప్పేమీ లేదని ఐక్యరాజ్య సమితి, ప్రపంచ దేశాలు తీర్మానించాయి. ఇజ్రాయిల్ తన సైన్యాన్ని ఆక్రమిత ప్రాంతాలనుండి ఉపసంహరించుకోవాలన్న భద్రతా మండలి తీర్మానం అమలు కాకపోవటానికి అగ్ర రాజ్యాల మధ్య అనైక్యతకూడ కారణం. ఇటీవల కాలంలో అంతర్జాతీయ రాజకీయాల్లో పాలస్తీనా శరణార్థుల సమస్యల పరిష్కారం పట్ల ప్రాధాన్యత పెరిగింది. పాలస్తీనా విమోచనోద్యమాన్ని ప్రపంచ దేశాలు

ఇప్పుడు ఒప్పుగా కనిపించింది కొన్ని సంవత్సరాల తరువాత తప్పుగా కనిపించవచ్చు! ఇప్పుడు 'హీరో'గా కీర్తించబడ్డవ్యక్తి, భవిష్యత్తులో 'ద్రోహి'గా చిత్రించబడవచ్చు. ఒకవేళ 'మహాత్ముడు'గా చరిత్రకెక్కినా ఆశ్చర్యంలేదు! అంతా కాలమహిమ!

ఇంతటి ఘోర విపత్కర సమయంలో 'నామ్' దేశాలు పటిష్టంగా వ్యవహరించలేక పోవటం దురదృష్టం. యుద్ధ నిర్మూలనకు 'నామ్' దేశాలు ఉద్యమ స్థాయిలోకృషి చేయలేదు. కొన్ని దేశాలైతే, యుద్ధానికి కొమ్ముకాచాయి.

గల్ఫ్ విషమ పరిస్థితిపై మన ప్రభుత్వం సరైన సమయంలో నిర్దిష్టమైన వైఖరి వ్యక్తం చేయలేదు. గల్ఫ్ దేశాలతో మనకున్న సంబంధాలు విలువైనవి. ఆ దేశాలకు మనపట్ల గౌరవ భావం వున్నది. కాని, మనం "పెద్దరికం" కనబడరచలేకపోయాము. ప్రధాన కారణం స్థిరమైన, బలమైన ప్రభుత్వం లేకపోవటమే! అన్నింటికి మించిఆత్మహత్యా సదృశ్యమేమంటే "అమెరికా యుద్ధ విమానాలకు ఇంధనం నింపుకునేందుకు" అనుమతించటం. చివరికి శ్రీరాజీవ్ గాంధీ హెచ్చరికకు కూడా ప్రభుత్వం స్పష్టంగా స్పందించలేకపోయింది. అమెరికా ప్రభుత్వమే తాము ఇంధనం నింపుకునేదిలేదని చెప్పుకోవలసివచ్చింది. భారత దేశంఆర్థికంగా చిక్కుల్లోవుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి మన ప్రభుత్వం నిధులు అందుకుంటుంది. అందువల్ల అమెరికాకు మనపై అసంతృప్తి కలగకుండా జాగ్రత్త పడుతుంది! ఈ పై కారణం వల్లనే మనదేశం అలీన దేశంగా కీలకపాత్ర వహించలేకపోయిందన్న విమర్శలను కొట్టిపారవేయలేము. ఇరాక్‌ను బహిరంగంగా ఖండించలేదు. కాబట్టి మనపై ఇరాక్‌కు కోపంవుండదు! ఐ.రా.స. తీర్మానానికి అనుగుణంగా కువైట్ నుండి ఇరాక్ వైదొలగాలని చెప్పి అమెరికాను తృప్తిపరచారు! ప్రస్తుత మన విదేశాంగ నీతి ఈ విధంగావుండవలసిన స్థితి ఏర్పడటం దురదృష్టకరం!

కువైట్ ఆక్రమణలో సద్దాం ఆశించిన రాజకీయ, సైనికలక్ష్యాల ఉద్దేశాలు మొత్తం ప్రపంచానికి తెలుసు! దాపరికమేమిలేదు! 1967లో ఇజ్రాయిల్ అరబ్, పాలస్తీనా భూభాగాలను ఆక్రమించటాన్ని అంగీకరించినవారు, ఇప్పుడు కువైట్ విషయమై మాపై యుద్ధం చేయటం సబబేనా? అని ఇరాక్ నేతల వాదన. ఈవాదనతోనే ప్రపంచ ప్రజల అభిప్రాయాన్ని అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించారు.

ఏది ఏమైనా 'నెత్తుటి కూడు' సిద్ధాంతాన్ని అన్ని పక్షాలు వదులుకోలేదు! సంకీర్ణ దళాలు మా జనాలను చంపుతున్నారు. కాబట్టి తాము 'ఆయిల్ స్లిక్' కు పాల్పడటంలో తప్పులేదని ఇరాక్ వాదన! ప్రతీకారేచ్ఛతో రేగిపోతూ ఇరువర్గాలు మానవాళికి, పర్యావరణకు తీవ్రహాని కల్గించాయి. చివరికి ఇరాక్ దిగివచ్చినా ఫలితంలేక పోయింది. పెంటగన్ ఆకాంక్షలు నెరవేరటానికి, జనవరిలో 'సద్దాం' వ్యక్తంచేసిన మొండివైఖరీ కారణం! యుద్ధం ముగింపు మిత్రదేశాల అభీష్టం మేరకు జరిగితే జరుగుతుందిగాని, 'గల్ఫ్ నెత్తుటి ముద్దగా' మారటానికి కారకులైన వారి చరిత్ర చెరిగిపోదు! గల్ఫ్‌లో జరిగిన యుద్ధం కేవలం చమురు కొరకేనన్న యదార్థం చరిత్రలోమిగిలిపోతుంది.

ఈ యుద్ధనేరంలో ప్రధాన ముద్దాయి సద్దాం! ఆయన మొండి వైఖరివల్ల ఇరాక్, కువైట్‌లు శిధిలమై పోయినవి. ప్రజల భవితవ్యం దుర్భరమవుతుంది. యుద్ధానంతరం సద్దాం వునికిని గూర్చిన రాద్ధాంతాలు అనవసరం. దెబ్బతిన్న అక్కడి ప్రజల మనోస్థైర్యం గూర్చి శ్రద్ధ చేయాలి. కువైట్ తిరిగి స్వతంత్ర దేశమవుతుంది! కాని ఇరాక్‌పై కఠిన వైఖరితో అక్కడి ప్రజలను ఇబ్బందుల పాలు చేయరాదు. ఆర్థికంగా అతలాకుతలమై పోయిన ఆ ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికపై నిర్దిష్టమైన శాంతిపథకం అమలు చేయాలి.

# సమతామూర్తి రంగాజీ

**– శ్రీ ఆర్.వి. చౌదరి**

రాజకీయ నాయకులలో కొందరు సిద్ధాంతస్రష్టలు. కొందరు నైతిక రాజకీయవేత్తలు. కొందరు ఈ రెండును! మరికొందరు తద్భిన్నముగా కుటిల రాజకీయవేత్తలు ఉంటారు. బాలగంగాధర తిలక్ లాలాలజపతిరాయ్, బిపిన్‌చంద్రపాల్, గోఖలే, మహాత్మాగాంధీ, ఎమ్.ఎన్.రాయ్, ప్రభృతులు రాజకీయ సిద్ధాంతస్రష్టలు, నైతికరాజకీయవేత్తలే గాక మహామనీషులు. వారు మానవవిలువలకు ప్రతీక వారందరూ ప్రతిభావంతులూ, విజ్ఞాన తేజోవిరాజితులు. దేశభక్తి పరాయణులు, నాయకత్వ దక్షత, ధైర్యం, స్థైర్యం, నైతికశక్తిగల నాయకశ్రేష్ఠులు, మానవతావాదులు, నూటికి నూరు పాళ్ళు రాజనీతివేత్తలు, నైష్ఠికజీవనులు. ఈవిశిష్టత రంగాజీకి అబ్బినది.

పండిత నెహ్రూ, వల్లభాయ్‌పటేల్, బాబు రాజేంద్రప్రసాద్, శ్రీ రాజగోపాలాచారి ,రంగాజీ ప్రభృతులు మహాత్మాగాంధీజీ నాయకత్వంలో ఆరితేరిన అగ్రనాయక శిఖామణులు మేధాసంపన్నులు, ప్రతిభాశీలురు' వీరి నాయకత్వంలో స్వతంత్ర భారతదేశం ప్రగతిపథంలో సవ్యంగా పురోగమించింది.

నెహ్రూ, పటేల్‌కోవకు చెందినవారు ఆచార్య రంగాగారు, కాని వారి వలెగాక వీరు రైతుకూలీరాజ్యస్థాపన, శ్రమజీవులు, వృత్తి పనివారల ఉద్ధరణ మొదలగు ఉత్తమాదర్శములను తనరచనలు, ఉపన్యాసముల రాజకీయ పాఠశాలల ద్వారా విస్తారముగా ప్రచారము చేసిరి. అందుకు కావలసిన రాజకీయార్థిక సిద్ధాంతములను స్వయంగా ప్రతిపాదించిరి, ఆ సిద్ధాంతముల, రచనలద్వారా రూపకల్పనచేసిన సిద్ధాంతస్రష్టగా రంగాజీ ప్రముఖుడు. మహాత్మ మెప్పుమన్నన పొందిన ధీశాలి.

రాజకీయ సిద్ధాంత రచనా దురంధరులలో అగ్రేసరుడు ఆచార్య రంగాజీ•మానవతావాదం పునాదిగా రాజకీయాదర్శములను రూపొందించిన ప్రతిభాశాలి వీరు. మేధావులకు మేధావి, రాజనీతి వేత్తలకు రాజనీతివేత్త, మానవతా వాదులకు మానవతావాది•గ్రామాభ్యుదయ, సంఘ ఔన్నత్యానికి ప్రధానమైన సామాన్యజనుల స్థాయి పెంపొందచేసే రాజకీయార్థిక సిద్ధాంతములను రచించారు రంగాజీ.

మానవానుభూతికి, ఆచరణకు నిలయం మహాత్ముని సిద్ధాంతమని, సిద్ధాంత సృష్టి మానవుని ఆదర్శాలకు మెట్లువేసేది, ఆలోచనలకు అనంతత్వాన్ని ఇచ్చేది రంగాజీ సిద్ధాంతసృష్టి. వీటికి సందినికూరుస్తూ రైతుకూలీ తదితర సామాన్య మానవుల జీవితవిధానం ఆలంబనగా పెరిగేది రంగాజీ సిద్ధాంత సృష్టి.

అనుకరణ రాజకీయాలు రంగాజీకి గిట్టవు. వ్యక్తిత్వం, స్వీయాలోచన స్వేచ్ఛాయుత జీవనం, విజ్ఞానాసక్తి, దేశసేవాతత్పరత, సంఘసేవాపరాయణత్వం, నిస్వార్థవర్తనము, నైతికజీవనం గల నాయకులలో రంగాజీ ప్రముఖులనుట నిర్వివాదాంశం.

# భారతీదేవి రంగా స్మృత్యంజలి

- శ్రీ గొరిజవోలు పాండురంగారావు

భారతిరంగా ప్రాపయి
పోరున రంగాకు నింద్ర మాతలిపోలన్
సారథియౌ చును నిలచెగ
ధీరుడు రంగాకు జయము ధ్యేయము గూర్చన్

శ్రీమతి రంగాభారతి
ధీమతియై రైతుసేవ ధీరతనెఱప
స్త్రీమెకు సాటెవరంచును
భామతిఁ గాంధీజి పొగడె భవ్యచరిత్రన్

రాజాజీ కొండాడగ
తేజితమై భారతమ్మ తీక్షణమతియై
సాజంబుగ సేవసల్పి
విజయమ్మును గాంచె సమరవీరుని పోలన్

కారాగారములోపల
పారాయణచేసె రైతు పారణకొఱకై
ఆరాటము మిక్కిలియై
పోరాటముకూడ సల్పె పేడిమి కొఱకై

కలదందురు రైతులెడలఁ
కలదందురు గ్రామయువత కన్నులయందున్
కలదందురన్ని దిశలను
కలిఁ భారతీదేవివెల్గు కర్షక జగతిన్

భారతిరంగా వెలుగై
తీరుగ చరితార్థమయ్యె ధీపతిమెచ్చన్
వేరుగ చెప్పంగనేల
ధీరయె రంగాను నిల్పి దివమునుఁ బొందెన్

మలచిన రంగా బొమ్మను
పొలిమేరన వేయనుండ పొన్నూరందున్
కలుగదె భారతిదేవికి
కలిమెచ్చుం సంతసంబు గాంధికి కూడన్

# ఆచార్య రంగా

**— కవిసామ్రాట్ శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి**

రంగా! యంచును, రైతు లోకమది, నోరారంగ నించిబ్బుటల్
సంగీతమ్మయి పోవ – జాతకమునన్ సంపత్తి లేకుండ, నా
రంగత్తుంగ తరంగమౌ పదవి, దూరానందునే నిల్చె పో!
హంగా! నీకును సర్వముం గలదు, వహ్వా! శక్తియున్ గాఢమే.

తెలుగుం గడ్డనే కాదు – దేశమున – నా దేశమ్మనే కాదు, నా
వార్థుల దాటెన్ భవదీయ కీర్తి – యిదియే దోసమ్ము నౌనేమొ! శి
ష్యులు పెక్కండ్రు మహాపదమ్ము గనుమన్ శోభింతురౌ నీవువా
రల దీవింతువు, స్వచ్ఛమైన యెడదన్, రంగా! మహాయోగివై.

కాంతా కాంచనముల్ దురాశలకు నిక్కంబైన కాణాచు, లా
వంతైనన్ మఱి లొంగ నట్టిరు కదా! న్యాయమ్ము పాలింతు, రా
యంతస్థున్ నిలుసట్టి వారలను, రంగా! నీవు నొక్కండు గా
సంతుం గాంచితి, ధన్యజీవివి కదా! మాన్యుండ వేనాటికిన్

# చిన్ని కాన్క

**— శ్రీ శివారెడ్డి**

రైతు ఆత్మబంధు రంగన్న చారిత్ర
వినని కననివాడు తెనుగునాట
లేడు, సంగ్రహంగ లేటెస్టు మాడల్లొ
విన్న విస్తు చెవికి విందుజేస్త.

స్వాతంత్ర్య సమరయోధుడు,
జాతికి తలమానికమ్ము, జగమెఱిఁగిన వి
ఖ్యాత చరిత్రుడు, మిగుల పు
నీతుడు ఆచార్య రంగ నేమని పొగడన్

ఎగబడడు పదవుకోసము,
దిగజారడు స్వార్థమునకు దినబత్తెముకై
మొగమాటపడడు యిప్పటి
యుగ పురుషుడు రంగ సైర వృకున్న లేమెుగురా

నాయకులు రైతు కూలి సమస్యల గూర్చి ఓనమాలు దిద్దుకున్నది అక్కడే. రైతు కూలీ ఉద్యమాన్ని గూర్చి రంగాజీ వారికి రంగరించి పోశారు.

ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో రైతాంగ సమస్యల పట్ల చిత్తశుద్ధితో కృషిచేసేవారు ఎవరైనా కొద్ది మంది వున్నారంటే, వారు రంగాజీవద్ద శిష్యులుగా స్ఫూర్తి పొందినవారు మాత్రమే.

అగునా జీవాలు, సాగునా లోకాలు
రాజుగా మనమెంచి రైతు జూడక పోతే
దేశాలు తలలెత్తునా, దాస్యపున్ పాశాలు తావీడునా.

—శెట్టిపల్లి వెంకటరత్నం

నిర్వీర్యమైన రైతాంగంలో చైతన్యము, జాగృతి కలిగించేందుకు శెట్టిపల్లివారిపై గేయాన్ని వివిధ రైతుల ఉద్యమ పాదయాత్రల్లో ఆలాపిస్తూ కర్షక ఋషిగా రైతులపాలిటి కల్పవృక్షంగా కీర్తి నార్జించారు; ఆచార్య రంగాజీ, రైతాంగానికి శిక్షణ అవసరాన్ని గ్రహించిన ఆయన 1934 ఏప్రిల్ నెలలో నిడుబ్రోలులో "ఆంధ్రరైతాంగ విద్యాలయాన్ని' ప్రారంభించారు. రైతులను సంఘటిత పరచి, రైతు ఉద్యమాన్ని పటిష్టం చేసేందుకు రాజకీయార్థిక విషయాలు బోధించి విజ్ఞానాన్ని పెంపొందింపజేసేందుకు యీ విద్యాలయాన్ని వేదికగా నిర్మాణం చేశారు ఆయన. రాయలసీమలో కరువు రక్కసి విలయతాండవం చేసినప్పుడు శ్రీమతి భారతీ దేవి నాయకత్వం క్రింద యిక్కడి విద్యార్థులు చేసిన శ్రమదానం చిరస్మరణీయం. ఇక్కడ శిక్షణ పొందినవారంతా రైతు రక్షణ యాత్రలు నిర్వహించారు. ఈ యాత్రలవల్ల ప్రజలలోచైతన్యం తప్పక కలుగుతుందని శ్రీ జవహర్‌లాల్ పేర్కొన్నారు. ఇక్కడ శిక్షణ పొందినవారు కార్మిక, కర్షక విప్లవవీరులుగా ఖ్యాతి నార్జించారు. పట్టణాల్లోని విశ్వవిద్యాలయాల్లో లభించని విజ్ఞానం యీ విద్యాలయంలో బోధింపబడింది. శ్రీయుతులు శనివారపు సుబ్బారావు, న్యాపతి నారాయణమూర్తి, పండితారాధ్యుల నాగేశ్వరరావు యీ విద్యాలయ నిర్వహణలో శ్రీ రంగాకు అండగా నిలిచారు. శ్రీ రంగా దేశం మొత్తానికి ఆదర్శప్రాయుడయ్యారు. దేశవ్యాప్తంగా యిలాంటి విద్యాలయాలు విస్తరించాయి.

## రైతు రక్షణ

రైతు కార్యకర్తలతో 1931లో ఆచార్య రంగా రైతు రక్షణ సంఘం ఏర్పాటు చేశారు. ఈ సంఘం ద్వారా ఉద్యమాన్ని తీవ్రం చేసి భారతదేశం అంతటా వ్యాపింపజేశారు. ఉద్యమ ప్రచారానికిగాను వెయ్యిమందికిపైగా శిక్షణ యిచ్చారు. మహాత్ముడు కాంగ్రెస్ వెనుకవుండి ఏ విధంగా నడుపుతూ వున్నారో, అలాగే ఆచార్య రంగా యీ రైతు ఉద్యమాన్ని నడిపారు. జమీందారీ రైతు సంఘం వలెనే, రైతు రక్షణ సంఘం కూడా ఆంధ్రరాష్ట్ర రైతు సంఘానికి అనుబంధ సంస్థగా పనిచేసింది. అలాగే రైతు కూలీల మధ్య సామరస్యం సాధించేందుకు 1935 ఏప్రిల్ 28న దక్షిణభారత కర్షక కార్మిక సమ్మేళనము ఏర్పాటు చేశారు. దీనికి కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు అధ్యక్షులు, ఆచార్య రంగా కార్యదర్శిగా వుండిరి. వ్యవసాయ కూలీల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని, బంజరు భూములన్నీ సాగులోకి తేవాలని, జమీందారీ పెత్తనాన్ని పూర్తిగా రద్దు చేయాలని, యీనాందారులు మొదలగు దళారులను తొలగించాలని, వ్యవసాయ ఋణాలను, శిస్తులను రద్దు చేయాలని కోరుతూ ఒక ప్రణాళిక రూపొందించి 1935 అక్టోబరులో కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్న శ్రీ రాజేంద్రప్రసాద్‌కు సమర్పించారు. తిరిగి 1936లో కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్న జవహర్‌లాల్ నెహ్రూకు కూడా ఆ ప్రణాళికను అందజేశారు. ఈ

వారసత్వమైన కంట్రోళ్లు, రేషనింగ్‌లు దేశంలో తొలగించాలని జవహర్‌ను రంగాజీ కోరగా, జవహర్ తిరస్కరించడంతో శ్రీ రంగా, గాంధీజీని కలిసి తన వాదనను వివరించగా, గాంధీజీ శ్రీ రంగా వాదనను బలపరచడమేగాక, ఇక ముందు తన ప్రార్థనా సమావేశాల్లో కూడా వాటిని తొలగించాలని కోరగలనని హామీ యిచ్చి, ఆ తరువాత జాతీయ కాంగ్రెస్ మహాసభలో శ్రీరంగాచే కంట్రోల్ రేషనింగ్ రద్దు చేయాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టడం కాంగ్రెస్ మహాసభ ఆ తీర్మానాన్ని బలపరచగా, వాటిని తొలగించేందుకు నెహ్రూ అంగీకరించడం జరిగింది. (గాంధీజీ మరణానంతరం తిరిగి వాటిని ప్రవేశపెట్టారు.)

# కిసాన్ కాంగ్రెస్

1930-31 సహాయనిరాకరణోద్యమంలో రంగాజీ చూపిన ధైర్యసాహసాలవల్ల ఆయన జాతీయనాకులయ్యారు. 1933లో పూనాలో జరిగిన ఏ.ఐ.సి.సి. సమావేశం సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ, జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య నరేంద్రదేవ్, ఆచార్య రంగాజీ తదితరులు గోఖలే హాలులో సమావేశమై కాంగ్రెస్‌లో అంతర్భాగరిగా రైతు-కార్మికుల సంక్షేమ సాధనకు ఒక సోషలిస్టు సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ నిర్ణయం ఫలితంగా 1934లో కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం నిర్మాణం జరిగింది. శ్రీ రంగా దానికి కన్వీనరుగా వ్యవహరించారు.

1935లో ఆచార్య రంగాజీ, మోహన్‌లాల్ గౌతమ్ మొదలైన రైతు శ్రేయోభిలాషులు భారతీయ కిసాన్‌ల కొరకు ఒక సంస్థను స్థాపించడం ఆ తరువాత దీనిని జాతీయకాంగ్రెస్ ప్రయోజనాలదృష్ట్యా "కిసాన్ కాంగ్రెస్"గా మార్పు చేయటం జరిగింది. 1936 లక్నో కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా ఆచార్య రంగాజీ "కిసాన్ కాంగ్రెస్"కు గాంధీజీ ఆశీస్సులు అర్థించేందుకు వారిని సందర్శించడం జరిగింది. అప్పుడు గాంధీజీ రంగాజీతో "జవహర్‌లాల్ తదితరులు కొందరు నిన్ను సోషలిస్టుగా ఎందుకు భావించటం లేదు?" అని ప్రశ్నించటం జరిగింది. రంగాజీ ఈ ప్రశ్నకు దాదాపుగా నిర్ఘాంతపోయారు. రంగాజీ తిరిగి తేరుకుని సమాధానమిస్తూ "నేను చాలా యూరప్‌దేశాలు సందర్శించాను. చాలా మంది సోషలిస్టు నాయకులను కలుసుకున్నాను. వారి సోషలిస్టు కార్యకలాపాలను పరిశీలించాను. అలాగే ఇక్కడ కాంగ్రెస్ సోషలిస్టులతో కలిసి పనిచేశాను. కాని భారతీయ కర్షకుల స్వభావానికి ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఈ సోషలిస్టు నాయకుల విధానాలు లేవు" అని యింకా పలు విషయాలను రంగాజీ వివరించగా, ఆయన వాదనాపటిమను గాంధీజీ హర్షించారు. రైతు సంఘాలు, కిసాన్ కాంగ్రెస్ నిర్మాణానికి సంబంధించి రంగాజీ దూరదృష్టిని గాంధీజీ అభినందించారు. "కాంగ్రెసు నాయకత్వం రైతు సంస్థలను పటిష్టం చేయగలదన్న నమ్మకం సడలుతున్నది. ధనికవర్గం మాపై వారి శక్తిని ప్రయోగిస్తుందన్న భయం మాలో వుంది" అని రంగాజీ పేర్కొనగా, "మీ ఉద్దేశ్యం ఏదైనప్పటికీ, ఏ సంస్థ స్థాపించినప్పటికీ కాంగ్రెస్ బలహీనపడకుండా చూడాలంటూ, కిసాన్ కాంగ్రెస్‌కు గాంధీజీ తన దీవెనలను అందజేశారు.

ఆచార్య రంగాగారు అఖిల భారత కిసాన్ సంస్థను ఏర్పాటు చేసినప్పటి నుండి ఆ సంస్థ లక్ష్యాలను వివరిస్తూ ప్రజానీకంలో ప్రచారం జేశారు. కర్షకులకు "కిసాన్-మజ్దూర్ రాజ్యం" (కార్మిక, కర్షక రాజ్యం) మీద విశ్వాసం పెంపొందించేందుకు తీవ్రంగా కృషి జేశారు. దేశంలో కిసాన్ కాంగ్రెస్ విస్తరణను గ్రహించిన జవహర్‌లాల్ మార్క్సు కాంగ్రెస్ సోషలిస్టులు, క్రమక్రమంగా కిసాన్ సంస్థలో ప్రవేశించగలిగారు. వీరి ప్రభావంతో కిసాన్ కాంగ్రెస్, "కిసాన్‌సభ"గా మారిపోయింది. రంగాజీ తదితర కిసాన్ కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర్య సముపార్జనధ్యేయంతో సత్యాగ్రహాలు జేసి జైళ్ళకు వెళ్ళిన తరుణాన్ని కమ్యూనిస్టులు, కాంగ్రెస్ సోషలిస్టులు "కిసాన్ సంస్థలు"ను తమ రాజకీయాలకు ప్రతిరూపంగా తయారుజేశారు. కాని ఈ కిసాన్‌సభ ఎంతో కాలం ఐకమత్యంగా

భాగస్వాములుగా చేయాలన్న సంకల్పంతో ఆచార్య రంగాజీ ప్రైవేటు వాణిజ్యానికి ఎదురవుతున్న సవాళ్ళను ప్రతిఘటించి, స్వేచ్ఛావ్యవస్థకు రక్షణ కల్పించే దృష్టితో శ్రీ ఎం.ఆర్. మసానీ శ్రీ దండేకర్, పీలూమోడి, తదితరులు పార్లమెంటులో బలమైన ప్రతిపక్షాన్ని స్థాపించాలనీ, కేంద్రంలో నియంతృత్వాన్ని అంతమొందించాలనీ పూజ్య రాజాజీ సంకల్పించుకున్నారు. వీరు స్వతంత్రపార్టీని సమిష్టిగా స్థాపించినప్పటికీ ఎవరి ఆశయాల సాధనకు వారు పార్టీని తమ అదుపు క్రింద వుంచుకునేందుకు కృషి చేశారు. స్వతంత్రపార్టీ వివిధ సదస్సుల్లో రంగాజీ అనేక హెచ్చరికలు చేశారు. పార్టీ పాలసీస్, ప్రోగ్రామ్స్‌కు సంబంధించి చాలా మార్పులు సూచించారు. కాని పార్టీ అధిష్ఠానవర్గం మొండివైఖరి కారణంగా, రంగాజీ వారితో కలిసి పనిచేయ లేక పోయారు. రంగాజీకి మొదటి నుండి కాంగ్రెస్ సంస్థపై భక్తి విశ్వాసాలున్నాయి. 1952లో కాంగ్రెస్ మనుగడకు ప్రమాదం వాటిల్లగా ఏ ఉద్దేశ్యంతో రంగాజీ రాజాజీ నాయకత్వాన్ని బలపరచినారో, 1955 శాసనసభల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి సహకరించి "ఐక్య కాంగ్రెస్‌ను" ఏ ఉద్దేశ్యంతో గెలిపించారో, ఆ ఉద్దేశ్యంతోనే 1972లో రంగాజీ కాంగ్రెస్‌పార్టీలో తిరిగి ప్రవేశించారు. రంగాజీ నిజమైన సోషలిజానికి ప్రతిరూపం. ఆయన్ను అర్థం చేసుకోగలిగినవారికి రంగాజీ నిజమైన సోషలిజం లభ్యం కాగలదు. రైతాంగ వ్యవస్థను రక్షించుకునేందుకు కాంగ్రెస్‌తో కలిసి పనిచేయక తప్పదన్న దృఢనిర్ణయం రంగాజీలో ఏర్పడింది.

కొన్ని సిద్ధాంతాలకోసం, ఆశయాలకోసం పోరాడే ఉద్యమనాయకులు అప్పుడప్పుడూ ఉదయిస్తూ వుంటారు. అట్టివారిలో రంగాజీ ఒకరు. గాంధీజీ నిర్మాణ కార్యక్రమాల్లో ఆయనకు అచంచలమైన విశ్వాసం కలదు. పెక్కు గాంధేయ సంస్థలతో రంగాజీకి సన్నిహిత సంబంధం కలదు. కర్షకునిలో వుండే మౌలికమైన గుణగణాలు చిన్ననాటి నుండి ఆయనలో జీర్ణించుకుపోయాయి. దేశాన్ని ప్రగతి పథంలో నడిపించగల శక్తి తన సిద్ధాంతాలకు కలదన్న ప్రగాఢవిశ్వాసం రంగాజీలో వుంది. ఆయన రాజకీయ కార్యకలాపాలు జాతీయస్థాయికి విస్తరించి వున్నాయి. ఆయన ఆశయాల లక్ష్యసాధనకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడే అనుచరులు పెక్కుమంది రంగాజీకి వున్నారు. గౌరవనీయుడైన సహచరుడుగా, ఆదర్శ సత్యాగ్రహిగా రంగాజీ, గాంధీజీనుండి నేటి నాయకులవరకు కీర్తించబడుతున్నారు. నేటికి రంగాజీ అన్ని జాతీయ వ్యవహారాల్లోను ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నిత్యం ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తెస్తూనే వున్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి ఆయన చేసింది కృషికాదు "తపస్సు".

## గ్రామీణుల మనిషి

ఆచార్య రంగా పార్టీలు మారలేదు. పార్టీలు స్థాపించారు. ఇందుకు ఎంతటి సాహసం కావాలో రాజకీయపరిజ్ఞానం కలవారికి మాత్రమే తెలుస్తుంది. గ్రామీణ వ్యవస్థకు ముప్పువాటిల్లిన సందర్భాల్లో రక్షించుకునేందుకు కాంగ్రెస్ నుండి వెలుపలికి వచ్చారేగాని, అందులోనే వుండి ఆ ఆపార్టీకి వెన్నుపోటు పొడవాలన్న ద్రోహచింతనతో ఎప్పుడూ వ్యవహరించలేదు. ఆయన ఎప్పుడూ ఎవరితో విభేదించినా అది సిద్ధాంత పరంగానే! 1959-69 మధ్య కాలంలో అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షులుగా, పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడుగా రంగాజీ నిర్వహించిన సమరోచిత పాత్ర చిరస్మరణీయమైనది. ముఖ్యంగా 17,18 రాజ్యాంగ సవరణలను వ్యతిరేకిస్తూ 18-9-1963వ తేదీన, 2-6-1964న లోక్‌సభలో రంగాజీ చేసిన ఉపన్యాసాలవల్ల, సభ వెలుపల దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల ద్వారా గ్రామీణ రైతాంగ వ్యవస్థకు జీవం పోశారు. ఆయా పార్టీలలో తనకున్న ప్రాముఖ్యమైన ప్రతిపత్తిని వ్యక్తిగత స్వార్థం కొరకు అంటిపెట్టుకొని వుండక, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితమై ఎన్నో అవకాశాలను, పదవులను తృణ ప్రాయంగా వదలిపెట్టారు.

# రంగాయిజం గెలిచింది

ఈ 1990వ సంవత్సరం సోవియట్ నయా ఇంపీరియలిజం, కమ్యూనిస్టు నియంతృత్వాల వెనుకంజకు, విచ్ఛిత్తికి సాక్షిగా నిలిచింది. కామ్రేడ్ గోర్బచేవ్‌ను పూర్వపు పాశ్చాత్య ఇంపీరియలిస్టు అపాలజిస్టులు, డెమోక్రాటిక్ సోషలిస్టులు (ప్రజాస్వామ్య వాదులూ) ప్రోగ్రెసివ్ సోషలిస్టు సోవియట్ల నాయకునిగా స్తుతించటం హర్షణీయమే.

నిష్పాక్షికంగా లిబరల్ సోషలిస్టులూ, చరిత్రకారులూ ఒక విషయాన్ని గమనించాలి. సోవియట్ యూనియన్లో జరిగిన చరిత్రాత్మక సంఘటనల వెనుక ప్రజాహక్కుల కోసం కృషి సాగించినవారూ, శాంతికాముకులూ, గాంధేయ వాదులూ, గ్రామీణ ఉద్యమ నాయకులూ ప్రపంచ వ్యాప్తంగానూ, ముఖ్యంగా భారత పార్లమెంటేరియన్లూ, ప్రజాస్వామ్యవాదులూ చేసిన కృషి ఎంతగానో వున్నది.

సోవియట్ నియంత స్టాలిన్ తన నియంతృత్వ విధానాలతో తన వ్యతిరేకులపై సాగించిన అణచివేత, దమనకాండలపట్ల నిరసన వ్యక్తంచేసి, ప్రపంచ ప్రజలను హెచ్చరించిన ప్రముఖ సామ్యవాది, మానవతావాది బెర్ట్రెండ్ రసెల్‌కు అందుకు ఘనత దక్కుతుంది. సోవియట్ గ్రామీణ ప్రజానీకంపైన స్వయం ఉపాధికై ప్రాకులాడిన వారిపై స్టాలిన్ సాగించిన దమనకాండకు ప్రత్యక్ష సాక్షియైన కృశ్చేవ్ స్టాలిన్ దురాగతాలను బయటపెట్టటం జరిగింది.

స్టాలిన్ ఇంపీరియలిస్టు ఆదేశాలను మొట్టమొదట ధిక్కరించి చెకోస్లవేకియా, హంగరీ, పోలండ్‌లకు దారిచూపింది యుగోస్లావ్ కమ్యూనిస్టునేత మార్షల్ టిటో. యూరోపియన్, చైనీస్ పరిధులను వదలితే సోవియట్ నయా ఇంపీరియలిజంను, అమెరికన్ సామ్రాజ్యవాదాన్నీ అలీనవేదిక మీద మూడోప్రపంచాన్ని సృష్టించి, అదుపులో పెట్టగలిగింది, అడ్డుకట్టవేయగలిగిందీ జవహర్‌లాల్ నెహ్రూ.

యుద్ధానంతరం మూడుదశాబ్దాలలో గ్రీన్ ఇంటర్నేషనల్ అనేపేరుతో రైతు ఉద్యమాలు నడిపిన కొందరు తూర్పు యూరోపియన్ నాయకులు సోవియట్ కమ్యూనిస్టు నియంతల ఆగడాలకు భయపడి అమెరికా, మరికొన్ని యితర పశ్చిమ దేశాలలో తలదాచుకోవలసి వచ్చింది. న్యాయం కోసం వారి ఆక్రందన చెవిటి వానివద్ద శంఖం ఊదిన చందాన విఫలమయింది. వారు స్టాలిన్ నియంతృత్వాన్ని గురించీ, రైతుల అణచివేతను గురించీ, రాక్షసకృత్యాలను గురించీ చేసిన విజ్ఞప్తులు నెహ్రూగారి ప్రణాళికా రచయితల చెవులకు వినిపించలేదు.

అందువలన రంగాజీ సమరశంఖారావం చేశారు. యుద్ధానంతర రాజకీయ నాయకులు, పశ్చిమదేశాల నాయకులూ సోవియట్ నాయకులు చేపట్టిన రైతుల



శ్రీ వి.కె.కృష్ణమీనన్ - ఆచార్య రంగాజీ



ఫెరెన్స్ ఇమినాగి - ఆచార్య రంగాజీ (1954)

కలిగించింది. గాంధీజీ మరణంవంటి దురదృష్టకర సంఘటన జరిగిన తర్వాత, ఆయనకు రైతాంగ స్వావలంబనలో చేదోడు సమసిపోయింది. శక్తివంతుడైన ప్రజాభిమానం విశేషంగా చూరగొన్న ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, ఆయన చిరకాల మిత్రుడైనప్పటికీ సోవియట్ విధానాలను సమర్థించే ప్రణాళికా రచయితలవల్ల ప్రభావితులైనారు. రంగాజీ ప్రెస్ పబ్లిసిటీ, గ్రంథాలు, రచనలు, ఆయన మాట చెవినిపెట్టే మేధావులు, రైతుల స్వావలంబన గురించీ, ఆర్థిక స్వాతంత్ర్యం గురించీ రంగాజీ చేసిన ప్రసంగాలు జవహర్‌ను కలవరపరచాయి.

పాస్టర్‌నాక్, సారఖోవ్, సోల్జెనిట్సిన్ మొదలైనవారి రచనలు ప్రజాసామ్యవాదుల, మేధావుల దృష్టికి రావటానికి చాలాకాలం పట్టింది. వాటిని గ్రహించిన వెంటనే కల్లోలం పుట్టింది. సోవియట్ దౌర్జన్యాన్ని గురించి వారు తెలిసికొని దిగ్భ్రాంతులైనారు. ప్రతిష్టాకరమైన నోబుల్ బహుమతులు వారి కివ్వబడ్డాయి. ఇది జరగటానికి ఎంతోకాలానికి ముందుగానే ప్రపంచ మేధావుల, రచయితల, ప్రచురణకర్తల అంతరాత్మకు సోవియట్ సామ్రాజ్యవాదం, రైతుల అణచివేతల గురించి ఆవేదన నందజేస్తూనే వున్నారు. జవహర్‌లాల్ ప్రధానమంత్రిగా కొనసాగినంత కాలం రంగాజీ కేంద్రంలోగానీ, రాష్ట్రంలోగానీ మంత్రివర్గంలో స్థానం పొందకపోయినా, భారత దౌత్యవర్గాలు వేటిల్లోనూ ప్రముఖసభ్యుడు కాకపోయినా, ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ ఛైర్మన్ శ్రీమతి ఎలియనార్ రూజ్‌వెల్టు దృష్టిలో పడటం, మద్దతు పొందటం ఆశ్చర్యకరం. ఆయన ప్రోద్బలంతో ఆమె అమెరికన్ పబ్లిషర్లను, పాత్రికేయులను పిలిచి సమావేశాన్నేర్పాటుచేసి సోవియట్ నయా సామ్రాజ్య వాదాన్ని గురించీ, రైతుల హక్కుల అణచివేతను గురించీ, స్టాలిన్ దురాగతాలను గురించీ రంగాజీ ఆవేదనను వినిపించటం జరిగింది.

1948 నుండీ శ్రీమతి రూజ్‌వెల్ట్‌తో ఆయనకు పరిచయం వుంది. సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, వర్ణ వివక్షణకు వ్యతిరేకంగా ఆమె ప్రచారంలో భాగంగా ఢిల్లీయాత్ర చేసినప్పుడు జవహర్లాల్‌జియే స్వయంగా ఆమెను రంగాజీకి పరిచయం చేశారు. బెనెగల్ రావు సోదరులు (బి.యన్.రావు, శివరావు) ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి వెళ్లినప్పుడు రంగాజీ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంతటి శక్తివంతమైన ప్రత్యర్థినో, తెలంగాణాలో జరిగిన కమ్యూనిస్టు దురాగతాలను ఎంతగా ఎదిరించారో ఆమెకు తెలియచెప్పటం జరిగింది. రంగాజీ ఆమెను ఢిల్లీలోనూ, న్యూయార్కులోనూ కలిశారు. సోవియట్ సామ్రాజ్యవాదంలో తూర్పు యూరప్ దేశాలలో రైతుల, వారి సంఘాల అవస్థలను గురించి ఆమెకు తెలియచెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా సోవియట్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించవలసిందిగా ఆమెకు విజ్ఞప్తి చేశారు.

కొద్దిమంది ముఖ్యులైన పాత్రికేయులను సమావేశపరచి శ్రీమతి రూజ్‌వెల్టు వారికి రైతులకు, కూలీలకు ప్రపంచ వ్యాప్తంగా తానెంత సహాయపడిందీ సోవియట్

భారత్ , ఆసియా, ఆఫ్రికా దేశాల భాషలలో ప్రెసిడెంట్ ఉడ్రోవిల్సన్ "సెల్ఫ్‌డిటర్మినేషన్ ఆఫ్ నేషన్స్", రూజ్ వెల్ట్ వ్రాసిన "అట్లాంటిక్ ఛార్టర్" మానవ హక్కుల మీది ఛార్టరు, "న్యూయికనామిక్ డీల్" శ్రీమతి ఎలియనార్ రూపొందించిన "యు.యన్.ఛార్టరాఫ్ హ్యూమన్ రైట్స్", "ఇండియాస్ డిమాండ్ ఫర్ ఇండిపెండెన్స్" వంటివి ఎందుకు అనువదించి ప్రచురించటంలేదని నిలదీశారు. బ్రిటిష్, అమెరికన్ పాత్రికేయులు ఎంతసేపూ డబ్బు చేసుకోవటానికే ప్రాధాన్యత నిస్తున్నారనీ, వారిలో రాజ్యాంగ వేత్తలూ, మేధావులూ, ప్రజాస్వామ్యవాదులూ కూడా ఉన్నారనీ విమర్శించారు. ఆసియా అంతటా "చెస్టర్ బౌల్సు, జెల్లాస్, ఇర్వింగ్ షిషర్" వంటి వారి రచనలు తక్కువ ధరకు అందింపబడాలని విజ్ఞప్తి చేశారు. లాభాల కోసం పాశ్చాత్య ప్రచురణ సంస్థలు ప్రజాస్వామ్యానికి న్యాయం చేయటం లేదని రంగాజీ విమర్శించారు.

అదృష్టవశాత్తూ చాలామంది ప్రజాస్వామ్యానికి, వ్యక్తి స్వాతంత్ర్యానికి రంగాజీ చేస్తున్న కృషికి మద్దతునివ్వాలని శ్రీమతి రూజ్‌వెల్టు చేసిన విజ్ఞప్తికి ప్రతిస్పందించారు. అమెరికన్ ప్రచురణ సంస్థలు మెంటార్, పెలికన్, బ్రిటిష్ ప్రచురణ సంస్థ పెలికన్ యికనుండీ చదువరుల, విద్యార్థుల ఎడిషన్‌లను చౌక ధరలకు అందించటానికి నిర్ణయించటం గొప్ప విశేషం. శ్రీమతి రూజ్‌వెల్ట్ రంగాజీకి పంపిన కేబుల్‌లో " మీ స్కీము ఆచరణలో పెట్టబడింది, అభినందనలు" అని సంతోషం వ్యక్తం చేశారు. ఇది 1967 (ఐ.పి.యు) "ఎగోనీ అండ్ సోలేస్" లో పేర్కొన్నారు శ్రీ రంగా.

అమెరికాలోనూ, యూరప్‌లోనూ అంతర్జాతీయ రైతుల సదస్సులు మూడింటిలో శ్రీ రంగా పాల్గొన్నారు. మాజీ పోలెండ్ ప్రధాని మికొలీసెక్, మాజీ హంగరీ ప్రధాని ఫెరిన్స్‌నాగీ, యుగోస్లావియా, చెకొస్లవేకియా, రుమేనియా, ఆస్ట్రియా, లాట్వియా, లిథువేనియా, ఎస్తోనియా వంటి యూరపియన్ దేశాల రైతు సమాఖ్యల ప్రధాన కార్యదర్శులు ప్రపంచ వ్యాప్తంగా రైతు స్వాతంత్ర్యం కోసం, ముఖ్యంగా సోవియట్ రష్యాలోనూ, సోవియట్ ప్రాబల్యంలో ఉన్న తూర్పు యూరప్ దేశాలలో రైతుల కడగండ్లు నివారించటం కోసం శ్రీరంగా జరిపిన పోరాటాన్ని విస్తృతంగా అభినందించారు. స్వావలంబన అనే ప్రజల హక్కుకోసం, రైతుల ఆస్తిహక్కుకోసం ఆయన గొంతెత్తి పిలిచి ఆందోళన జరపటం మహాత్మాగాంధీ ఐరోపా, ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని అణగద్రొక్కపడిన గ్రామీణులకు యిచ్చిన వరంగా అభివర్ణించారు. 1956, 1957లలో హంగరీ మాజీ ప్రధాని ఫెరెన్స్ నాగీ బల్గేరియా రైతు సంఘ కార్యదర్శి శ్రీ జార్జి డిమిట్రోవ్ భారతదేశం రావటమేకాక నిడుబ్రోలులో రైతు సంస్థను సందర్శించి భారత గ్రామీణ ప్రజలు కలలుకనే కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యానికి తమ పూర్తి మద్దతును తెలియజేశారు. (దానికి గాంధీజీ ఆశీస్సులు గూడా వున్నాయి కదా!) ప్రజాస్వామ్యం

కోవలసి వచ్చింది. ఆయన సహచరులు కొందరు ఎంతో శక్తివంతులైనప్పటికీ కాబినెట్ హోదాలు వదలు కోవలసి వచ్చింది. ప్రతిపక్షంలో వుండిపోవలసి వచ్చింది. కె.యల్.పి. నాయకులుగాగానీ, స్వతంత్ర పార్టీ సభ్యులుగాగానీ ఎందరో మంత్రి పదవులను వదలుకొని ఆర్థికంగా గూడా ఎంతో యిబ్బంది పడవలసి వచ్చింది. రైతుల స్వాతంత్ర్యం విషయంలో వృద్ధ కాంగ్రెస్‌వాది, గాంధీజీ కుడిభుజం అయిన రాజాజీ గూడా నెహ్రూతో కత్తులు దూయవలసి వచ్చింది. ఎందరో రైతులు ఆస్తిహక్కులకోసం, స్వావలంబన కోసం త్యాగాలు చేశారు.

వారి త్యాగాలు వృధాకాలేదు. ఆస్తిహక్కును వదలుకోకుండానే, స్వావలంబన తోనే, సహకార వ్యవసాయంతో నిమిత్తం లేకుండానే రైతులు భారతదేశాన్ని స్వయం సమృద్ధం చేయగలిగారు. జవహర్‌లాల్ అనవసరపు భయాన్ని దూరం చేశారు. వారు పంచాయతీ ప్రజాస్వామ్యాన్ని గూడా ఏర్పాటు చేసుకోగల శక్తిని సంపాదించారు. అది రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా కూడా రూపొందింది. కాని గ్రామ పంచాయతీలు, సహకార సంస్థలు గుత్తపెట్టుబడిదార్లకు, కులరాజకీయాలకు తాబేదారులుగా మారకుండా చూడవలసిన బాధ్యత భారత ప్రజాస్వామ్యవాదులపైనా, రైతుసంఘాలపైనా వున్నది.

భారత జాతీయ నాయకులు 1917లో లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్ విప్లవం వల్ల ప్రభావితులైనట్లుగానే నేడు సోవియట్ పౌరులు గూడా ప్రెస్ ప్రాబల్యం పెరగటం వల్లగానీ, రేడియో, టి.వి.ల వల్లగానీ ప్రభావితులైనారు. వారిని సోవియట్ నియంతృత్వం నివారించలేకపోయింది. రైతుల స్వావలంబనకు ఉషోదయమయింది. వారిలో వారు కోల్పోయిన స్వావలంబన, స్వాతంత్ర్యం, ఆస్తిహక్కు తిరిగి తెచ్చుకోవాలనే ఆవేదన శ్రీ గోర్బచెవ్‌లో నానాటికి పెరిగిపోతున్న శక్తియుక్తుల వెనుకగల అపరిమిత శక్తి కావచ్చు. "పెరిస్త్రోయికా" సిద్ధాంతానికి అది ప్రాతిపదిక కావచ్చు.

ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులూ, వారి మేధావి నాయకులూ, మానవ హక్కులపై విశ్వాసం కలవారూ కలసి భారత రైతులు ఆహార రంగంలో సాధించిన అద్భుత విజయాలను గురించి విస్తృతంగా ప్రచారంచేస్తే సోవియట్ నాయకుడు గోర్బచెవ్ పని చాలా తేలికవుతుంది.

ప్రపంచ ప్రజాస్వామ్యవాదులు, స్వాతంత్ర్య ప్రియులూ, ప్రజాస్వామ్యవాదులు మానవహక్కుల కోసం పోరాడిన వారూ అయిన ఈ క్రింది వారికి రుణపడి వున్నారు. వారిలో రాజాజీ, మున్షీజీ, మసానీ, నాగోకీ, దాదూభాయి అమీన్, భాయీ కాకా, బి.ఆర్.రెడ్డి, సర్దార్ లచ్చన్న, ఒరిస్సాదేవీలు, వి.పి. మేనోన్, ఓబులరెడ్డి, భారతీదేవి, గాయత్రీదేవి, పల్లీవాల్, జి. వెంకటసుబ్బయ్య, రాజన్న, జె.హెగ్డే, జి.కె.సుందరం, దహ్యాభాయి పటేల్, లోబోప్రభు, దండేకర్, మారిస్వామి, భానుప్రతాప్, హరాహరదాస్ మొదలైనవారు వున్నారు. వీరంతా రైతుల స్వాతంత్ర్యం

# పార్లమెంట్ చరిత్రకే గర్వకారణం

ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ నాయకులు, రైతు-కూలీ ఉద్యమ నిర్మాత, లోక్‌సభలో కాంగ్రెస్ (ఐ) ఉపనాయకులు ఆచార్య రంగాజీ తన యాభై సంవత్సరాల పార్లమెంటరీ సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా, లోక్‌సభ స్పీకర్ శ్రీ బల్‌రాం జక్కార్ అధ్యక్షతన 1982 ఏప్రిల్, 28వ తేదీన న్యూఢిల్లీలోని ఎనెగ్జీహాలులో గొప్పసభ జరిగింది. ఈ సభకు ప్రధాని శ్రీమతి గాంధీ, పలువురు మంత్రులు, శ్రీ రాజీవ్‌గాంధి, పలువురు పార్లమెంట్ సభ్యులు, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల నుండీ హాజరైనారు. హాలు పూర్తిగా నిండిపోవటంతో హాలు వెలుపల రెండు వందలమంది కూర్చోవ టానికి ఏర్పాట్లు చేయటం జరిగింది. ఆరోజు సా॥ గం. 6-15 ని. శ్రీ రాజీవ్‌గాంధీ, శ్రీ జక్కార్, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, శ్రీ జైల్‌సింగ్ తదితర ప్రముఖులతో కలసి శ్రీమతి గాంధీ సన్మానసభ హాలులోకి ప్రవేశిస్తూ "శ్రీ రంగా సేవలకు ఇంతమంది హాజరుకావటమే నిదర్శనమని" వ్యాఖ్యానించారు.

సభలో స్పీకర్ శ్రీ బల్‌రామ్ జక్కార్, ప్రధాని శ్రీమతి గాంధీ, శ్రీ యం. సత్యనారాయణరావు, శ్రీ ఆర్. వెంకట్రామన్, శ్రీ జైల్‌సింగ్, ప్రతిపక్ష నాయకులు శ్రీ హెచ్.వి. కామత్, శ్రీ భాయ్‌మహావీర్, ప్రొఫెసర్ మధుదండావతె, డా॥ కరణ్‌సింగ్, శ్రీ రాంబిలాస్ పాశ్వాన్, శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ ఇంద్రజిత్‌గుప్తా, శ్రీ పి.తిమ్మారెడ్డి తదితరులు చేసిన ప్రసంగాలను క్లుప్తంగా ఈ దిగువ ప్రచురిస్తున్నాము.

-ఎడిటర్

## శ్రీ బల్‌రాం జక్కార్

సన్మాన సభకు అధ్యక్షత వహించిన లోక్‌సభ స్పీకర్ ప్రసంగిస్తూ, గౌరవనీయులైన పార్లమెంటు సభ్యులారా, పెద్దలారా, అర్థ శతాబ్దిగా పార్లమెంటరీ జీవితాన్ని సుసంపన్నం చేసుకున్న శ్రీ రంగాజీని అభినందించడానికి ఏర్పాటైన ఈ మహాసభకు అధ్యక్షతవహించడం నా అదృష్టంగా భావిస్తున్నాను.



1936లో రైతు మహాసభ సందర్భంగా సమావేశమైన నేతాజి సుభాస్ చంద్రబోస్, ఆచార్య రంగాజీ. స్వామి సహజానంద, హెచ్.వి.కామత్, యం.యస్.అనె, శంకర్ లాల్, దేవర్ శ్రీ శీల భద్రయాజి తదితరులు.

సేవకు విలువకట్టలేము. జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో వారి సలహాలు అమూల్యమైనవి. రాజకీయ వ్యవహారాల్లో ఆయన గొప్పవేదాంతి.

ఇంతకుముందు రంగాగారికి సమర్పించిన అభినందన పత్రంలో చెప్పినట్లు ఆయన యువకులందరికీ మార్గదర్శకులుగా ఉన్నారు. కొన్నాళ్ళు పార్టీకి దూరంగా ఉన్నప్పటికీ గూడా, ఆయా సందర్భాల్లో తన అమూల్య సలహాలతో ఎల్లప్పుడూ సహాయపడుతూనే ఉండేవారు. తిరిగి పార్టీతో కలిసిన తరువాత, మీరందరూ చూస్తూనే ఉన్నారుగదా! ఏ సమస్య పార్లమెంటులో చర్చకు వచ్చినప్పటికీ వెంటనే నాతో సంప్రదించి సంప్రదిస్తూనే ఉన్నారు. నేనుగూడా సాధ్యమైనంత వరకు ఆయన సూచనలను ఆచరణలో పెడుతూనే ఉన్నాను. స్వాతంత్ర్యానికి పూర్వం తొలిరోజులలో ఎంతో ఉన్నతమైన ఆయన గుణగణాలు పూర్తిగా వెలుగులోనికి రాలేదు. దానికి కారణం ఆరోజులలో నాయకుల సంఖ్య ఎక్కువగా ఉండటం కావచ్చు. ఆయనవంటి ప్రముఖులు దేశానికి అవసరం.

పార్లమెంటేరియన్‌లలో శ్రీ రంగాజీ ప్రముఖులు. రైతులు, తాను బలహీనవర్గాలుగా భావించిన ఇతర దళిత వర్గాల సమస్యలను పార్లమెంటు దృష్టికీ, ప్రజల దృష్టికీ తేవటానికి ఆయన నిరుపమానమైన సేవ చేస్తున్నారు. సాంఘిక న్యాయానికి దూరమైన అభాగ్యులకు రంగాజీ అండగా నిలిచారు. రైతులు, వ్యవసాయకూలీల సమస్యలను తరచు ప్రభుత్వ దృష్టికి తెస్తూవుంటారు. అంతేగాక తన దృష్టిలో అభివృద్ధికి నోచుకోని ఇతరుల సమస్యలనూ, ప్రభుత్వదృష్టికి రాని యితర సమస్యలను కూడా శ్రీ రంగాజీ వెలుగులోకి తీసుకురావటానికి శ్రమిస్తున్నారు. ఎందరో మహానేతలకు సమకాలికులు అయిన రంగాజీ మనందరికీ మార్గదర్శకులు.

భారతదేశం ఎందరో మహనీయులకు తరతరాలుగా జన్మనిచ్చింది. ఇకముందుకూడ యిస్తుంది. రంగాజీవంటి మహామనిషి తమకు మిత్రులుగా, సహచరులుగా, సలహాదారుగా ఎంతో సహకరిస్తూవున్నారు.

పార్టీలో ఉన్నా, లేకపోయినా ఆయన సూచనలు, సలహాలు దేశానికి ఎంతగానో ఉపకరించాయి.

దేశప్రజలకూ, పార్లమెంటుకూ రంగాజీ చేస్తున్న సేవ గణనీయమైనది.

మన దేశానికి గణనీయమైన చరిత్రవున్నది. అనూచానమైన ఆచార వ్యవహారాలున్నవి. విశాలదృక్పథంతో కొత్త భావాలకు విలువనిస్తూ కొత్తదనాన్ని నింపుకుంటూ ఉపయోగకరమైన ప్రతి విషయాన్నీ గ్రహిస్తూవస్తున్నాం. అందువల్లనే అనంతమైన కాలప్రవాహంలో కొట్టుకుపోకుండా మన సంస్కృతిని నిలబెట్టుకో గలిగాము.

ఈ విధమైన దూరదృష్టి గల్గిన మన సంస్కృతి భవిష్యత్తులోకూడా అవినాశిగా నిలువబడగలుగుతుంది. ఎన్ని అవాంతరాలు వచ్చినా గట్టెక్కగలం.

సంతోషిస్తున్నా. ఇదేవిధంగా వజ్రోత్సవాలు గూడా జరుపుకుంటారని ఆశిస్తూ భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఇంకా శతవర్ష జీవితాన్ని పూర్తిచేసుకొని ఈశోపనిషత్తులో చెప్పిన "కుర్వన్నే వేహకర్మాణి" "జీవిషేత్ శతం సమాః" అన్న సూక్తిని నిజం చేయాలని ప్రార్థిస్తున్నాను.

## శ్రీ భాయ్ మహావీర్

బి.జె.పి. నాయకులు శ్రీ భాయ్ శుభామహావీర్ ప్రసంగిస్తూ "స్పీకరుగారూ! లోక్‌సభలో మమ్మల్ని కూర్చుని మాట్లాడనీయరు మీరు. కాని యిక్కడ అల్లాగాదు. 82 సంవత్సరాల యువకుడు, రంగాగారి అర్థశతాబ్ది పార్లమెంటరీ జీవితాన్ని అభినందించటానికి మనమంతా సమావేశమైనాము. నాకు గుర్తు చర్చిల్‌గారు 75 సంవత్సరాల వయస్సులో వున్నప్పుడు ఒక కుర్రఫొటో గ్రాఫరు ఆయన ఫొటో తీసి, మీ శతజయంతికిగూడ ఈ విధంగా ఫొటో తీసే అవకాశం కలిగించమని కోరితే, "చర్చిల్‌గారు" అప్పటిదాకా నీవు జీవించగలిగితే అలాగే, తీయమన్నారట. రంగాగారిని చూచి మనమంతా తలలు వంచుకోవాల్సి వస్తున్నది. ఆయన యిప్పటి యువకునివలె ప్రవర్తిస్తున్నారు. శ్రీ రంగా ఉపన్యసించినపుడు ప్రభుత్వ పక్షమేకాదు. ప్రతిపక్షాలవారుగూడా హర్షధ్వానాలు చేస్తుంటారు. ఆయన ప్రధానమంత్రిని అభినందిస్తూ "హియర్" "హియర్" అంటున్నప్పుడు ప్రతిపక్షాలవారిని మమ్మల్నిగూడా 'విను' 'విను' అని చెప్పుతున్నట్లు భావిస్తాము. నాకు 18 సంవత్సరాల వయస్సులో మేము విద్యార్థి కాంగ్రెసులో రాజకీయ పాఠాలు నేర్చుకునేప్పుడు మాకు ఒక యువ ప్రొఫెసర్ ఉండేవారు. ఆయనే ఆచార్య రంగా. ఆయన వద్ద మేము పొందిన శిక్షణకు గర్విస్తూ ఉంటాము. ఒకప్పుడు పార్లమెంటులో పాతిక సంవత్సరాల పార్లమెంటరీ జీవితాన్ని పూర్తిచేసినందుకు ఒక సభ్యునికి అభినందనలు తెలియజేస్తూ జరిగిన సభలో కాశ్మీర్ సభ్యులు అహమద్‌షమీమ్ ప్రసంగంలో ఒకసారి నిలబడ్డ లోక్‌సభ స్థానానికి రెండవసారి నిలబడి గెలవడం కష్టం. అట్లాంటిది ఈయన ఇన్ని సంవత్సరాల పార్లమెంటు జీవితం గడపటం అభినందనీయం అన్నారు. అట్లాగే శ్రీ రంగాగారు 50 సంవత్సరాల పార్లమెంటు జీవితం గడపడం అంటే మన ప్రజాస్వామ్యం గత ఐదు దశాబ్దాలుగా పటిష్టంగా నిలబడగలిగిందన్న సత్యాన్ని చెప్పక చెప్పుతున్నది. ఆయన మంచి పార్లమెంటేరియనేకాదు, మంచిమనిషి గూడా. ఆయన ఇంకెన్నో సంవత్సరాలు మనకన్నా ఎక్కువగా జీవించి- ఎందువల్లనంటే యిప్పటికీ ఆయన మనకన్నా యువకులుగా కనబడుతున్నారు- ఎందరో యువకులకు స్ఫూర్తినిస్తారని ఆశిస్తున్నాను. 1942 నుండీ వారిని నేనెరుగుదును. ఆయన నిజాయితీగా రైతులకు, దళిత జాతులకు సహాయపడుతున్నారు. వెనకటికి ఒక గురువు గారు ఒక శిష్యుడిని ఎప్పుడూ నేషనల్ రివల్యూషన్, మహాత్మాగాంధీ గురించి వ్రాయటమేనా! 'ఆవుని' గురించి వ్యాసం వ్రాయమన్నారట. అప్పటినుంచీ ఆ శిష్యుడు

విషయాలు చరిత్ర గ్రంథాలలో చదవవలసిందే. ఆనాటి మహత్తర స్వాతంత్ర్యోద్యమం నాకు కళ్ళకుకట్టినట్లు కనబడుతుంది. ప్రపంచ చరిత్రలోనే ఆ ఉద్యమం సాటిలేనిది. మహాత్మాగాంధీ, పటేల్, రాజాజీ, నేతాజీ మొదలైన ఉజ్జ్వల తారలు తారాపథంలో ప్రకాశించారు. ఆ మహోన్నత లక్ష్యసాధనకోసం వారిని ఏశక్తి ప్రేరేపించింది? ఏ ఆశయం ప్రేరేపించింది? ఈ 35 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి జరిగింది. నిజమేకాని ప్రజలలో ఆనాడు ఉన్న ఉత్తేజం, విశ్వాసం ఈనాడులేవు. మహాత్మాగాంధీవంటి మహర్షులు నిర్మించిన ఈదేశం ఈనాడు "చవిటి భూమిగా" మారిపోయింది. నైతిక, ఆధ్యాత్మిక సూత్రాలకు కట్టుబడేవారు లేరు. 50 సంవత్సరాల రంగాజీ పార్లమెంటరీ జీవితం శ్రమ, లక్ష్యసాధనకోసం, దృఢనిర్ణయం అన్న సూత్రాలమీద నిలబడిఉన్నది. ఆయన ఏ పదవులనూ కోరలేదు. ఈనాడు ఏ చిన్న అవకాశం దొరికినా పదవికోసం ప్రాకులాడే ప్రజలమధ్య రంగాజీ 50 సంవత్సరాలు అత్యున్నత స్థానంలో ఉండగలిగి గూడా పదవికోసం ప్రాకులాడ లేదంటే ఆయన మహోన్నత వ్యక్తిత్వం విదితమౌతుంది. ఈనాడు కూడా రైతు సమస్యల కొరకు పోరాడుతున్న శ్రీ రంగా తనలో సేవా ధర్మమనే సువాసన గుబాళింపజేస్తూ ప్రవర్తిస్తూ ఉంటారు. ఆ సువాసనను మనమూ, మన తరువాతి తరం వారూ గూడా కొంత ఎరువు తెచ్చుకుంటే బాగుంటుందేమో! నేను స్వాతంత్ర్యం తరువాతి తరంలో వాడిని. అయినా శ్రీ రంగా వంటి మహామనుషులు మనమధ్య జీవించి ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన కంటె చిన్నవాడినైన నేను ఆయనను ఆశీర్వదించలేను గాన ఆయనకు భగవంతుడు ఆయురారోగ్య సేవాశక్తి నీయాలని ప్రార్థించవచ్చు. అందువల్లనే ఈ చిన్న వేద ప్రవచనంతో ముగిస్తాను.

"యాసా పద్మాసనస్థా! విపులకటతటీ పద్మ పత్రాయతాక్షి
గంభీరావర్తనాభిస్తన భరనమితా శుభ్రవస్త్రోత్తరీయా
లక్ష్మిర్దివ్యైర్గజేంద్రైర్మణిగణ ఖచితైస్స్నాపితాహేమ కుంభైః
నిత్యంసా పద్మహస్తాతవ వసతుగృహే సర్వమాంగల్య యుక్తా!

## శ్రీ రామ్‌విలాస్ పాశ్వాన్

లోక్‌దళ్ నాయకులు శ్రీ రామ్‌విలాస్‌పాశ్వాన్ మాట్లాడుతూ శ్రీ రంగా రాజకీయ జీవిత స్వర్ణోత్సవాలను ఏర్పాటుచేసినందుకు నేషనల్ ఫెలిసిటేషన్ కమిటీని అభినందిస్తున్నాను.

స్వాతంత్ర్య సంగ్రామంలోనేమీ, పార్లమెంటరీ చర్చలలో నైతేనేమీ ఎంతో దీక్షతో పోరాడిన శ్రీ రంగా వంటి మహోన్నత మనీషి మనమధ్య ఉండటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన ఏ పార్టీలో ఉంటేనేమి, ఏ పార్టీలోకి మారితేనేమి, దేశ ఐక్యత కోసం, సెక్యులరిజం కోసం, అభ్యున్నతికోసం పాటుపడిన మహానేత.

రాష్ట్రంలో వారంతా ఒకటే మద్రాసీలనే భావంతో ఉండేవారు. ఆనాడు మేమంతా కలసి కష్టసుఖాలు పంచుకుంటూ గాంధీజీ ప్రారంభించిన అన్ని ఉద్యమాలలోనూ భాగస్వాములుగా, సోదరులుగా ఉన్నాము. నేటికీ ఆయన పూర్తి వెలుగులో ఆనాటి ఉత్సాహంతోనే ఉన్నారు. గోల్డెన్ జూబిలియే గాకుండా, డైమండ్ జూబిలీ, సెంటినరీ ఉత్సవాలు గూడా జరుపుకోవాలి. బాయి మహావీర్ చెప్పినదానికి కొద్దిసవరణ తెలియజేస్తున్నాను. చర్చిల్‌ను అభినందించడానికి వచ్చిన ఫొటోగ్రాఫరు మీ శతజయంతికి గూడా ఫొటోతీసే అవకాశం నాకు లభించాలని కోరినప్పుడు చర్చిల్ నవ్వుతూ యంగ్‌మన్! నీవు ఆరోగ్యంగానే కనబడుతున్నావుగదా! నీకు అవకాశం ఎందుకురాదు. అంత చిరకాలం ఎందుకు జీవించవు అన్నారు. "రంగాజీ! మీరు ఆరోగ్యంతో, సంపదతో, ఉజ్జ్వలభవిష్యత్తు కలిగి మీరు అడుగుపెట్టిన అన్ని రంగాలకు సుసంపన్నత చేకూరుస్తారని" ఆశిస్తున్నాను.

## శ్రీ చంద్రజిత్ యాదవ్

ప్రతిపక్షనాయకులు శ్రీ చంద్రజిత్‌యాదవ్ ప్రసంగిస్తూ, ఈమధ్య నేనొక గ్రంథం చదివాను. అందులో ఆ ప్రొఫెసర్, యువరంగాను గురించి ప్రస్తావిస్తూ ధనిక కుటుంబంలో నించి వచ్చిన ఈ యువకుడు ఏ విధంగా బీదకర్షకుల జీవన విధానాలను గురించి పరిశీలనజరిపి కృషిచేసిందీ వివరించారు. ఈ విధంగా శ్రీ రంగా కర్షకనేతగా చరిత్ర పుటలలో చిరకాలం జీవిస్తారు. ఈనాడు పార్లమెంటులో మాబోటివారందరం రంగాజీని తండ్రిగా చూచాము. ఆయనను తాతగాకూడా చూస్తాము. ఇంకా ఆయన ఎంతోకాలం జీవించి మన రాబోయేతరాలవారికి ముత్తాతగా పార్లమెంటులో దర్శనమిస్తారని ఆశిస్తున్నాను. కామత్‌జీ రంగాజీని గురించి చెపుతూ రంగాజీ ఎప్పుడూ హియర్, హియర్ అంటూవుండేవారని ప్రస్తావించారు. నా అనుభవంమేరకు శ్రీ రంగాజీ "హియర్ హియర్" అని ముఖ్యంగా కర్షకులగురించీ, బీదలగురించీ, దేశసమస్యలగురించీ ప్రస్తావనకు వచ్చినపుడు ఎక్కువగా అంటూఉంటారు. నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. మన తరమంతా రంగాజీని ఆదర్శంగా పెట్టుకొని జీవించాలని భావిస్తున్నాను. ఆయన ఎంత నిర్విరామంగా కృషిచేశారో అలా ప్రవర్తించటం నేర్చుకోవాలి. పార్లమెంటులో బహుకొద్దిమంది కూర్చునిఉన్నప్పుడు గూడా రంగాజీ ఓపికగా కూర్చుని వింటుంటారు. పదిమందిమాత్రమే ఉంటే అందులో రంగాజీ తప్పనిసరిగా ఉన్నట్టే! కర్షకుల ప్రతినిధిగా అది ఆయన ధర్మంగా భావించి ఉండవచ్చు. లేదా యువకులకు ఆదర్శంగా ఉండాలని భావించి ఉండవచ్చు. ఈనాడు రంగాజీ ఎంతో సంతోషించి ఉండాలి. భారతమంతా గ్రామీణ భారతంగా మారుతోంది. పార్లమెంటు సభ్యులలో నూటికి అరవైమంది రైతుకుటుంబాలనుండి వచ్చినవారే. శ్రీ రంగాజీ ఇంకెన్నో సంవత్సరాలు ఆరోగ్యంతో, ఆనందంతో జీవించాలని నా ఆకాంక్ష. భారతదేశం

# శ్రీ జైల్‌సింగ్

అప్పటి హోంమంత్రి శ్రీ జైల్‌సింగ్ ప్రసంగిస్తూ, రంగాజీ అలంకరించని స్థానం లేదు. ఆయనకు పరిచయంలేని రంగంలేదు. విధానసభ సభ్యులుగా, లోక్‌సభ సభ్యులుగా, ప్రతిపక్షనాయకులుగా ఆయన నిర్మాణాత్మక సేవ చేశారు. కిసాన్ సమ్మేళన్ అధ్యక్షులుగా వ్యవహరించారు. రంగాజీని మేము చాలా గౌరవంగా చూస్తాము. రాజకీయాల ద్వారా మేము పైకివస్తే రంగాజీ రాజకీయాలకి, పదవికి అలంకారంగా మేము గౌరవిస్తాము. చంద్రజిత్‌భాయి చెప్పినట్లు ఆయన మాకు, చాలామందికి తాతగారితో సమానం. నేడు నాయకులకు లోటులేదు. నీతికిగూడ లోటులేదు. చైతన్యానికి మాత్రం లోటు. కిసాన్‌లలో గూడా యిదే పరిస్థితి. ఆయనవంటివారి అడుగుజాడల్లో ప్రయాణం చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. నేను వినమ్రతతో మనవిచేస్తున్నాను. శ్రీ రంగాజీ ఇంకెన్నో సంవత్సరాలు మాకు మార్గదర్శకులుగా మనుగడ సాగించాలని.

## ఆచార్య రంగాజీ సమాధానం

తనకు జరిగిన సన్మానానికి ఆచార్య రంగాజీ ఉచితరీతిని సమాధానమిస్తూ "తన దీర్ఘకాల రాజకీయ జీవితంలో ఎన్నడూ అధికారంలో లేనసీ, అధికార పదవులకు దూరంగా ఉండడమే ప్రజాసేవకు ఉత్తమమార్గమని భావించాను."

అధికార పదవులలో ఉన్న రాజకీయ నాయకులు తమకోసం కాకుండా ప్రజలకోసం సేవచేయాలి.

నేడు ఇది ఒక తీర్పు. నేను మీకందరికీ కృతజ్ఞుడను. నేను చాలా ఆనందిస్తున్నాను. శ్రీ కరణ్‌సింగ్ కాబోలు అన్నారు. ఈ పార్లమెంటరీ జీవితాన్ని పదవులను ఆశించకుండా ఏవిధంగా గడిపారూ! అని. నేను సునరైతులకోసం పనిచేశాను. వ్యవసాయ కార్మికులకోసం పనిచేశాను. లెనిన్ ఇటువంటి పొగడ్తలకు అర్హుడే ఇంద్రజిత్ గుప్తాగారు అన్నట్లు. కాని గాంధీజీ, లెనిన్‌ల మార్గాలువేరు. నేను గాంధీజీ మార్గాన్ని అనుసరించాను. గాంధేయులంతా గాంధీగారి అంతటి గొప్పవారుకాలేదు. అక్కడే తేడా వున్నది. శంకరన్ నంబూద్రిపాద్ మంత్రివర్గానికి ఉద్వాసన చెప్పడం జరిగింది. నేను దాన్ని ప్రతిఘటించాను. కమ్యూనిస్టు మిత్రులకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంమీద విశ్వాసంలేదు. అక్కడే నాకూ, వారికి విభేదాలు వచ్చాయి. అధికారాన్ని సరియైన పద్ధతిలో ధర్మమార్గాన, న్యాయ సమ్మతంగా, గాంధేయమార్గాన సరైనపద్ధతిలో ఉపయోగించాలి. నేను "శంకరుడు మూడవ నేత్రాన్ని విప్పడం" యిష్టపడటంలేదు.

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన్ని ఆమోదించటానికిగాను దీర్ఘకాలం పట్టింది. ప్రజలు ఇప్పుడు సిద్ధాంత ఘర్షణలపట్ల విసుగెత్తిపోయారు. నిర్మాణాత్మకమైన ఫలితాలను వారు కోరుతున్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాల కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. ప్రజలు శ్రీమతి గాంధీపట్ల ప్రేమాభిమానాలు, విశ్వాసం కలిగి ఉన్నారు.

ఇరవైసూత్రాలు రూపొందించబడ్డాయి. అందువల్లనే నేను ఇందిరాజీని ప్రోత్స హిస్తున్నాను. మహాత్మాజీ అధికారంకోసం ప్రాకులాడలేదు. నేను అధికారంకోసం అధికారపక్షంతో చేతులుకలపలేదు. ప్రజలకోసం, ప్రజల సంక్షేమంకోసం ప్రభుత్వం కృషిచేస్తే మద్దతునిస్తాం. లేదా వ్యతిరేకిస్తాం. అంతేగాని భయపడికాదు. పదవికోసం కాదు. నేను ఎప్పుడూ ఏ పదవినీ కోరలేదు. అలంకరించలేదు. ఆఫ్రికాలో, లాటిన్ అమెరికాలో ఎన్నో దేశాలలో ప్రజాస్వామ్యం వచ్చింది. కంటికి కనిపించకుండా అంత రించింది. కాని మనదేశంలో మాత్రం ప్రజాస్వామ్యం చిరంజీవిగా వర్ధిల్లుతున్నది. పార్లమెంటు సభ్యునిగా నాకు గౌరవం లభించడం నా అదృష్టం. ఇన్నాళ్ళుగా మనదేశం ప్రజాస్వామ్యంలో మనుగడసాగించబట్టే, ఈ రోజున నామిత్రులమధ్య నిలబడి ఈవిధంగా మాట్లాడగలుగుతున్నాను. ఈరోజున ఈ గౌరవాన్ని నాకు కలుగజేసినందుకు మీ అందరికీ నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

# రెండుతరాలకు వారధి రంగా

*(ఆచార్య ఎన్.జి.రంగా 50 సంవత్సరాల పార్లమెంటరీ సేవాజీవితం పూర్తిచేసుకున్న సందర్భంగా వివిధ సాంస్కృతిక, విద్యాసంస్థలు 1981 డిశంబరు 25న ఢిల్లీలో సన్మానం చేశాయి.)*

ప్రొఫెసర్ ఎన్.జి.రంగా "నైతిక విలువలు ఆదర్శంగాగల కోవకు" చెందిన వ్యక్తియనీ, స్వాతంత్ర్య పూర్వకాలానికీ, స్వాతంత్ర్య అనంతరకాలానికీ మధ్య వారధిగా నిలిచే విశిష్టవ్యక్తులకోవకు చెందినవాడని పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కరణ్‌సింగ్ ప్రస్తుతించారు.

ప్రొఫెసర్ రంగా అర్ధశతాబ్ది పార్లమెంటరీ జీవితాన్ని పూర్తిచేసుకున్న సందర్భంగా దాదాపు 12కు పైగా సాంస్కృతిక విద్యాసంస్థలు ఢిల్లీలో ఆయనకు సన్మానసభ ఏర్పాటుచేశాయి. ఈసభకు స్వాగతం పలికిన విదేశాంగమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు తాను ఎన్నో రకాల ఉత్సవసభలను చూశానుగానీ నేటి సభ మాత్రం అసాధారణ మైనదని అన్నారు. "ప్రొఫెసర్ రంగాకూ, భారత పార్లమెంటుకూ మధ్య పోటీనడుస్తున్నట్లుగా కనిపిస్తున్నదని" ఆయన అన్నారు. తాను వేరొకసభకు హాజరుకావలసివున్నందున శ్రీ నరసింహారావు, తరువాత డాక్టర్ కరణ్‌సింగ్‌ను ఈ సభకు అధ్యక్షత వహింపవలసిందిగా కోరారు. సభకు ఆలస్యంగావచ్చిన కేంద్ర సమాచారమంత్రి శ్రీ వసంతసాఠే, ప్రొఫెసర్ రంగాకు వయసు మీరుతున్నప్పటికీ ఆయన బుద్ధికిమాత్రం ఎన్నడూ వార్ధక్యంరాదని ప్రశంసించారు. ఈ అభి నందనలకు సమాధానం చెపుతూ ప్రొఫెసర్ రంగా పార్లమెంటేరియన్లు ఓర్పు,

ఇరవైసూత్రాలు రూపొందించబడ్డాయి. అందువల్లనే నేను ఇందిరాజీని ప్రోత్స హిస్తున్నాను. మహాత్మాజీ అధికారంకోసం ప్రాకులాడలేదు. నేను అధికారంకోసం అధికారపక్షంతో చేతులుకలపలేదు. ప్రజలకోసం, ప్రజల సంక్షేమంకోసం ప్రభుత్వం కృషిచేస్తే మద్దతునిస్తాం. లేదా వ్యతిరేకిస్తాం. అంతేగాని భయపడేకాదు. పదవికోసం కాదు. నేను ఎప్పుడూ ఏ పదవినీ కోరలేదు. అలంకరించలేదు. ఆఫ్రికాలో, లాటిన్ అమెరికాలో ఎన్నో దేశాలలో ప్రజాస్వామ్యం వచ్చింది. కంటికి కనిపించకుండా అంత రించింది. కాని మనదేశంలో మాత్రం ప్రజాస్వామ్యం చిరంజీవిగా వర్ధిల్లుతున్నది. పార్లమెంటు సభ్యునిగా నాకు గౌరవం లభించడం నా అదృష్టం. ఇన్నాళ్ళుగా మనదేశం ప్రజాస్వామ్యంలో మనుగడసాగించబట్టే, ఈ రోజున నామిత్రులమధ్య నిలబడి ఈవిధంగా మాట్లాడగలుగుతున్నాను. ఈరోజున ఈ గౌరవాన్ని నాకు కలుగజేసినందుకు మీ అందరికీ నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

# రెండుతరాలకు వారధి రంగా

*(ఆచార్య ఎన్.జి.రంగా 50 సంవత్సరాల పార్లమెంటరీ సేవాజీవితం పూర్తిచేసుకున్న సందర్భంగా వివిధ సాంస్కృతిక, విద్యాసంస్థలు 1981 డిశంబరు 25న ఢిల్లీలో సన్మానం చేశాయి.)*

ప్రొఫెసర్ ఎన్.జి.రంగా "నైతిక విలువలు ఆదర్శంగాగల కోవకు" చెందిన వ్యక్తియనీ, స్వాతంత్ర్య పూర్వకాలానికీ, స్వాతంత్ర్య అనంతరకాలానికీ మధ్య వారధిగా నిలిచే విశిష్టవ్యక్తులకోవకు చెందినవాడని పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కరణ్‌సింగ్ ప్రస్తుతించారు.

ప్రొఫెసర్ రంగా అర్ధశతాబ్ది పార్లమెంటరీ జీవితాన్ని పూర్తిచేసుకున్న సందర్భంగా దాదాపు 12కు పైగా సాంస్కృతిక విద్యాసంస్థలు ఢిల్లీలో ఆయనకు సన్మానసభ ఏర్పాటుచేశాయి. ఈసభకు స్వాగతం పలికిన విదేశాంగమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు తాను ఎన్నో రకాల ఉత్సవసభలను చూశానుగానీ నేటి సభ మాత్రం అసాధారణ మైనదని అన్నారు. "ప్రొఫెసర్ రంగాకూ, భారత పార్లమెంటుకూ మధ్య పోటీనడుస్తున్నట్లుగా కనిపిస్తున్నదని" ఆయన అన్నారు. తాను వేరొకసభకు హాజరుకావలసివున్నందున శ్రీ నరసింహారావు, తరువాత డాక్టర్ కరణ్‌సింగ్‌ను ఈ సభకు అధ్యక్షత వహింపవలసిందిగా కోరారు. సభకు ఆలస్యంగావచ్చిన కేంద్ర సమాచారమంత్రి శ్రీ వసంతసాఠే, ప్రొఫెసర్ రంగాకు వయసు మీరుతున్నప్పటికీ ఆయన బుద్ధికిమాత్రం ఎన్నడూ వార్ధక్యంరాదని ప్రశంసించారు. ఈ అభి నందనలకు సమాధానం చెపుతూ ప్రొఫెసర్ రంగా పార్లమెంటేరియన్లు ఓర్పు,

# ఆత్మగౌరవాన్ని అణచవద్దు

*(1930 జులై 11వ తేదీన సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో (సంపుటి 4-పేజీ 137-142) ఆచార్య యన్.జి. రంగాజీ ప్రసంగపాఠం)*

నేను ఏమి మాట్లాడాలో, నా కెంతకాలం కేటాయించబడిందో తెలియని స్థితి. ఇప్పటికే కాలాతీతమైంది. ఏది ఏమయినప్పటికీ మొదట నాకు ముందు మాట్లాడిన వారి వాదాన్ని ఖండించి నా విషయానికి వస్తాను. ప్రస్తుతం మన దేశంలో సాగుతున్న ఉద్యమం విఫలంకాక తప్పదన్నారు. నేను దాన్ని ఖండిస్తున్నాను. వాస్తవానికి మన దేశంలో రెండు పార్టీల పోరాటం సాగుతున్నదని ఒప్పుకోక తప్పదు. ఒకటి ప్రభుత్వం, రెండవది కాంగ్రెసు. ఎవరు గెలుస్తారనేది తెలియదు. ఇద్దరూ చివరివరకూ పోరాడాలనే నిశ్చయంతోనే ఉన్నారు. మేం మాత్రం యిరుపార్టీలూ ఒక వేదికపైన చర్చలు జరిపి సమాధానపడాలనే కోరుకుంటున్నాం. శాంతి, సామరస్యం కావాలనే కోరుకుంటున్నాం. ఒకరు గెలుస్తారనీ, రెండవవారు ఓడిపోతారనీ అనుకోవటం ప్రమాదకరం, అవాంఛనీయం కూడాను.

ఇక రౌండు టేబుల్ సమావేశం విషయానికివస్తే, అక్టోబరు 31వ తేదీన వైస్రాయి చేసిన ప్రకటనకు హర్షం వెలిబుచ్చినవారిలో నేనూ ఉన్నాను. సైమన్ కమిషన్‌ను బహిష్కరించకపోవటమే లాభదాయకమని గూడా భావించాను. కాని యిప్పటి వరకూ సాధించిందేమిటి? సైమన్ కమిషన్‌కు ఎంతమందిచేత ఎంత సహాయ సంపత్తు అందించబడినప్పటికీ వారు ద్రోహులుగా ముద్ర వేయించుకున్నప్పటికీ సైమన్ కమిషన్ భారతదేశం ముఖాన విసిరిన నివేదిక ఏ దృష్టితో చూచినప్పటికీ అసమంజసంగానే ఉన్నది. రౌండు టేబుల్ కాన్ఫరెన్సు విషయంచూస్తే మేమంతా ఎంతో ఆశాభావంతో ఉన్నాము. వైస్రాయిగారి ప్రకటన భారతదేశం డొమినియన్ ప్రతిపత్తి పొందటానికి దోహదపడుతుందని ఆశించాము. ఆరు నెలలు గడిచి పోయాయి. ఈనాటికీ అక్టోబరు 31 నాటికి తేడా ఏమీ కనిపించటం లేదు. మేము వైస్రాయి నుండీ, భారత సెక్రటరీ ఆఫ్ స్టేటు నుండీ ఎంతో గొప్ప సందేశాలు అందుతాయని భావించాం. నిన్న గాక మొన్న గౌరవనీయులైన వైస్రాయి మహాశయులు భారతీయులూ, ఆంగ్లేయులూ సామరస్యాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో ఆంగ్లేయ ప్రభుత్వంగానీ, భారత ప్రభుత్వంగానీ, దేశంలో హెచ్చుమందిని నిజాయితీని గురించి సంతృప్తిపరచలేక పోయినాయి. సమభావంతో, నమ్మకంతో, సంతోషంగా భారతీయులూ, ఆంగ్లేయులూ పరస్పరం సహకరించుకోవటం అవసరం. అతి ముఖ్యమైన సామరస్యం కనిపించటంలేదు.

వినటం మంచిది. ఈనాడు కోరమాండల్ తీరంలో, ఉత్తర సర్కారులలో, ముఖ్యమైన పట్టణాలలో ఎక్కడైనా ఒక్క సమావేశం పెట్టుకునే అవకాశం ఉన్నదా? అది సహకార ఉద్యమానికి సంబంధించినదైనా, సహాయ నిరాకరణకు సంబంధించిందైనా, ప్రభుత్వ వ్యతిరేకంగా నిర్వహించబడిందైనా పోలీసులు జరగనిస్తున్నారా? లేదు. ఈ మధ్యనే గుంటూరులో సహకార ఉద్యమానికి సంబంధించిన సమావేశం ఏర్పాటు చేయబడితే, 144వ సెక్షను అమలులో ఉండగా మీటింగు జరపకూడదని పోలీసు అధికారులు అడ్డగించారు. ఈ 144వ సెక్షను అనే పెనుభూతం దేశమంతటా వ్యాపిస్తున్నది. అది మహామారి వంటిది. అదీగాక గాంధీ టోపీ మీద నిషేధం ఒకటి!

నేను ఈ సభకు గాంధీ టోపీ పెట్టుకురావచ్చు. కాని గుంటూరులో పెట్టుకో గూడదు. ఈ అసెంబ్లీ సభ్యుడనయినా నేను రేపు గుంటూరు వెళ్ళి గాంధీ టోపీ పెట్టుకుంటే కటకటాల వెనక ఉండటం తప్పదు. ఇదేనా ప్రభుత్వం ప్రవచించే ఆత్మగౌరవం? ఇదేనా నాగరికత. ఈ ప్రభుత్వమే నా భారతీయుల సహకారాన్ని అర్థించేది.

స్థానిక స్వపరిపాలన ఈ దేశంలో మనుగడ సాగిస్తున్నదని చాటుకుంటున్నారు. సైమన్ కమిషన్ రాష్ట్రీయ స్వయంప్రతిపత్తిని రికమెండ్ చేసిందనీ, అందువల్ల రౌండు టేబుల్ కాన్ఫరెన్సుకు రమ్మనీ ఆహ్వానిస్తున్నారు. కాని అయ్యా! నాజన్మ స్థలమైన, గుంటూరు సంగతి ఏమిటి? కలెక్టరుగారు ఒక ఆదేశాన్ని జారీ చేశారు. పురపాలక సంస్థలోని ప్రతి సభ్యుడూ క్రిందటి నెల 21వ తేదీలోగా జాతీయ జెండాను తొలగించటానికి ప్రతి సభ్యుడూ ఓటు వేయకపోతే అరెస్టు వేయ బడతారట. అది ఒక రాజ్యాంగబద్ధమైన సభ. ప్రజలచేత ఎన్నుకోబడ్డ ప్రతినిధుల సభ. ఆ సభ పురపాలక సంఘ కార్యాలయంలో జాతీయ జెండా నెగుర వేయాలని తీర్మానించింది. కాని ఆ సభ సభ్యులను అరెస్టు చేస్తామని బెదిరింపు. వారందరినీ దేశద్రోహులనుగా తయారు చేయాలనా మీ భావన? లేదా మీకు సహకరించాలనీ, రాజభక్తులుగా ఉండాలనీ, సౌమ్యంగా ప్రవర్తించాలనీ మీరు వాంఛిస్తున్నారా? ఇది నా జిల్లాలో జరిగింది. జెండా నెగుర వేయాలని వారు నిర్ణయించుకుంటే వారంతా జైలుకు వెళ్లేవారు. మీరు వారిని బాధ్యతారహితమైన వారినిగా, పిచ్చివారినిగా నేరం మోపే వారు. ఒకరిద్దరు సాహసవంతులు మినహా మిగిలినవారంతా మా ఆదేశాన్ని శిరసావహించి జండా ప్రతిష్టను విరమించుకున్నారు. ఆ విధంగా తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.మీరంతా వారిని అభినందించటానికి సిద్ధంగా ఉన్నారను కుంటాను. నిజంగా ఈ గడ్డమీద పుట్టి ఆత్మగౌరవం కలిగినవారు వారిని అభినందించలేరు. అదే సమయంలో వారిని చూచి నేను జాలిపడ్డాను. వారు తెలివి తక్కువవారుగా, పిచ్చివారుగా ప్రవర్తించ నేను సమర్థించలేదు. ఎక్కడ చూచినా పోలీసుల దురాగతాలు హద్దు మీరిపోతున్నాయి. చాలాచోట్లకు నేను స్వయంగా వెళ్లాను. కొందరి తలలు పగలడం చూచాను. కొందరి ఎముకలు విరగటం చూచాను.

నాకెంతో గౌరవం వుంది. వారితో నేను సంవత్సరాల తరబడి కలసి మెలసి ఉన్నాను. కాని మన ప్రభుత్వం, బ్రిటన్‌లో ప్రభుత్వాన్ని సమర్థించేవారూ ప్రవర్తించే తీరుతెన్నులు నాకు నచ్చటంలేదు. ఈ దేశంలో తగిన వాతావరణాన్ని సృష్టించటంలో వారి చిత్తశుద్ధి నాకు కనిపించటంలేదు. ఈనాడు ఈ రెండు బృహత్ దేశాల మధ్య శాంతి, సామరస్యాలు పెంపొందాలంటే స్వాతంత్ర్యాన్ని, మానవ హక్కులనూ కాలరాయాలని ప్రయత్నిస్తున్న ప్రతీపశక్తుల ఆట కట్టించాలి. అక్టోబరు 31నాడు మేమందించిన స్నేహహస్తాన్ని అందుకో నిరాకరిస్తున్న మూర్ఖులను అదుపులోకి తెచ్చే దెలాగని మీరు ప్రశ్నించవచ్చు. ఐర్లండ్‌లో బ్రిటిష్ ప్రభుత్వం ఏం చేసింది? మరణ శిక్ష గూడా వేయబడ్డ కొందరు విప్లవవాదులను చర్చలకు ఆహ్వానించలేదా? అదేవిధంగా మీరు ఇక్కడ కాంగ్రెసువాదులను కోరవచ్చు. ఈ ఆందోళనను ఆపమనీ, రేపు జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశంలో భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తి యివ్వబడుతుందని ఆశ్వాసించవచ్చు.

ఇంకొక ప్రశ్న! ప్రజల సహాయనిరాకరణ ద్వారా సంక్రమించిన ప్రతిష్టంభన తొలగించడానికి మీరేం చేయదలచారు? తలలు పగులగొట్టటమా? వారి చర్యలలో వివేకాన్నీ, బాధ్యతనూ పెంపొందించటం ద్వారానా? మనకు డాక్టరు అన్సారీ ఉన్నారు. ఆయన గొప్ప కాంగ్రెసువాది. మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు. మీకూ, గాంధీ, మోతీలాల్ నెహ్రూలకూ మధ్య రాజీకి ప్రయత్నించగల సమర్థుడు. ప్రభుత్వానికి చిత్తశుద్ధుంటే డెయిలీ హెరాల్డ్ ప్రతినిధి శ్రీ సోకోంబ్ ఈ మధ్య గాంధీ, మోతీలాల్ నెహ్రూలతో జరిపిన ఇంటర్వ్యూ ద్వారా వచ్చిన సువర్ణావకాశాన్ని వినియోగించుకోండి. వారు పిచ్చివారు కాదనీ, బ్రిటిష్ వారితో సామరస్యాన్ని కోరుతున్నారనీ అతడు తెలియజెప్పటానికి ప్రయత్నించాడు. లిబరల్ నాయకులు శ్రీ జయకర్ లాంటివారు భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తి కావాలని కోరటం లేదా? అంతకన్నా మించి మహాత్మాగాంధీ, పండిత మోతీలాల్ అడిగింది మాత్రం ఏముంది? డొమినియన్ ప్రతిపత్తి అంటే డొమినియన్లలోగానీ, ఇంగ్లండ్‌లోగానీ రాజకీయ నాయకులు భావించేదేమిటి? 'స్వతంత్రభావన' అనేగదా! అందరూ అదే కావాలని కోరుకుంటున్నారు. వారి ఆత్మగౌరవానికిగానీ, వారి ఆశయాలకుగానీ భంగం కలగకుండా రౌండు టేబుల్ కాన్ఫరెన్సులో ఈ నాయకులు పాల్గొనవచ్చుననీ వారికి నచ్చజెప్పటానికి ఈ ప్రభుత్వానికి వచ్చిన బాధ ఏమిటి? ఎందుకు చొరవ తీసుకోకపోవాలి? పిచ్చివారి పిచ్చి నయం చేయనక్కరలేదా? భారత జాతికి డొమినియన్ ప్రతిపత్తి యివ్వలేని ఈ భారత ప్రభుత్వం, ఈ బ్రిటిష్ ప్రభుత్వం, వివిధ వర్గాల ప్రజలలో సామరస్య భావన కలుగజేయలేని ఈ ప్రభుత్వం ఆత్మ గౌరవంగల ఏ భారతపౌరునీ రౌండు టేబుల్ సమావేశంలో పాల్గొనేటట్లు చేయటం అసంభవం, అది ఎంత ఉపయోగకరమైనా ఎంత ప్రలోభాన్ని కలిగించినాగానీ! నాకు ఇండిపెండెంట్ పార్టీ నాయకుడు జిన్నా గురించి తెలుసు.

# భారతీయాత్మ మహాత్మ

## –1930లో కేంద్ర శాసనసభలో ఆచార్య ఎన్.జి.రంగా

*(మహాత్మాగాంధీని లండన్‌లో రౌండ్‌టేబుల్ సభకు ఆహ్వానించాలని కోరుతూ, భారతీయుల మహానాయకుడైన ఆయన పాల్గొనని ఆ సభ సమగ్రం కాజాలదని వివరిస్తూ ఆచార్య ఎన్.జి.రంగాజీ ఆనాటి కేంద్ర శాసనసభలో 1930 జులై 17వ తేదీన చేసిన ప్రసంగాన్ని ఈ దిగువ ప్రచురిస్తున్నాం....ఎడిటర్)*

ఈ సభలో సభ్యులొకరు నా సవరణ ప్రకారం ఇతర పార్టీలవారిని లండన్‌లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు ఆహ్వానించవచ్చునా? లేదా? అని సందేహం వెలిబుచ్చారు.

నా సవరణ పాఠాన్ని సక్రమంగా చదివిన వారందరికీ నా ప్రతిపాదన అర్థమౌతుంది. నేను యితర పార్టీల ప్రతినిధులతోపాటు కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులకు కూడా తగిన ప్రాతినిధ్యాన్ని రౌండ్‌టేబుల్‌కాన్ఫరెన్సులో యివ్వాలని మాత్రమే కోరాను. రెండురోజులుగా జరుగుతున్న చర్చ ఆధారంగా కాంగ్రెస్ పార్టీ వారిని, మహాత్మాగాంధీని ఆహ్వానించినా, ఆహ్వానించకపోయినా వారు వచ్చినా, రాకపోయినా రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్సు జరిగి తీరుతుందని, కొన్ని రాజకీయ పార్టీలవారు దానిలో పాల్గొనడానికి సిద్ధంగా వున్నారని విదితమౌతున్నదంటే, ఈ పరిస్థితులలో గాంధీజీని, మరి కొందరు కాంగ్రెస్ నాయకులను రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో పాల్గొనవలసిందిగా కోరడానికి నేను ఈ సవరణ ప్రతిపాదించవలసిన అవసర మేమిటనే ప్రశ్న ఉదయించవచ్చు.

ఈ ప్రశ్నకు జవాబు చెప్పడానికి ముందు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఆశయాలు, చర్చనీయాంశాలను గురించి మనం తెలుసుకోవాలి.

### రౌండ్‌టేబుల్ సభ లక్ష్యం

మిత్రులు శ్రీ ఎం.కె.ఆచార్య నిన్న పేర్కొన్నట్టు, ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ప్రతిపాదన ఈనాటిదికాదు. ఈ సభలోను, వెలుపలా కూడా ఈ ప్రతిపాదన కొన్ని సంవత్సరాల క్రితం చేయబడింది. అదృష్టవశాత్తు, ప్రస్తుతం

## గాంధీజీ పాల్గొనకపోతే

సరే? ఈ సమావేశానికి మహాత్మాజీ ఆశీస్సులు లేకపోతే ఆయన సమావేశంలో పాల్గొనకపోతే ఆయన సమావేశ నిర్ణయాలకు ప్రతికూలంత వ్యక్తం చేస్తే జరిగేదేమిటి? ఇతర పార్టీల నాయకులు సభా సభ్యులు దేశసేవ చేయాలని సదుద్దేశంతోనే రౌండ్ టేబుల్‌కాన్ఫరెన్సులో పాల్గొనవచ్చు. వారి కోరికలు అంగీకరించబడకపోతే ఏమి జరుగుతుంది? రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొని విఫలులై ఏ ముఖం పెట్టుకొని స్వదేశానికి తిరిగి రాగలరు? ప్రజలకు ఏమని సమాధానం చెప్పగలరు? ఈ దేశ సౌభాగ్యాన్ని ఆశిస్తున్నామని వారు చెప్పినా ఎవరు నమ్ముతారు?

తద్విరుద్ధంగా రాజ్యాంగం తారుమారు చేయబడితే బిల్లు తయారై బ్రిటిష్ పార్లమెంట్ ముందుంచబడితే ఆ సంస్థలను ఎవరు నడపగలుగుతారు? 1921 నుంచి అమలుపరచిన సంస్కరణలు ప్రజలకు తృప్తి కలిగించలేకపోవడంవల్లనే వారిలో అసంతృప్తి రేకెత్తి, అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నాయి. అప్పటికే ప్రజల చైతన్యం పెరిగింది. పూర్వంవలె పడివుండరు. వారి ఆత్మగౌరవానికి భంగం కలిగితే సహించరు.

అట్టి పరిస్థితులలో మహాత్మాగాంధీ వ్యతిరేకించిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు వెళ్ళి ప్రజల ఆమోదాన్ని పొందని రాజ్యాంగాన్ని ఎవరు ప్రతిపాదిస్తారు. ప్రస్తుతం ఊహించజాలని విపత్కర పరిస్థితులలోనికి మా దేశాన్ని నెట్టవద్దు. నిజంగా ప్రజా శ్రేయస్సును కోరేటట్లయితే ప్రభుత్వం వెంటనే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో ఎన్నుకోబడ్డ నిర్ణయాలు బ్రిటిష్ పార్లమెంట్‌లో ఆమోదించబడేటట్టు చూడాలి. వాటిని ఈ దేశ ప్రజలు అంగీకరించేటట్టుగా వుండాలి. మహాత్మాగాంధీ, ఆయన సహచరులు ఈ సమావేశంలో పాల్గొనకపోతే ఆ సంస్కరణలకు ఇక్కడి ప్రజల అండదండలు ఏవిధంగా సమకూరుతాయి?

మహాత్మాగాంధీని ఆహ్వానించినందున మాకు ఒరిగేదేమిటని ప్రశ్నించవచ్చు. కొందరు సభ్యులు మహాత్మాజీకి న్యాయశాస్త్రాన్ని గురించి ఏమీ తెలియదని ప్రచారం చేస్తున్నారు. ఈ అసెంబ్లీలో గుమికూడిన సభ్యులందరికన్నా హెచ్చుగా గాకపోతే సమానంగానైనా ఆయనకు న్యాయశాస్త్ర పాండిత్యం వున్నది. ఆయన సన్యాసి కాబట్టి భావాలు తప్పితే ఆచరణ పూజ్యంఅని కొందరు ప్రచారం చేయవచ్చు. నిలచిన చోట నిలవకుండా పయనించే సన్యాసులకే ఈ దేశంలో పూజ్యత, గౌరవం మిక్కుటం. మహాత్మాజీ ఆచరణశీలి, గొప్ప రాజకీయవేత్త, ఆయన రాజకీయ విజ్ఞతకు మన సభ్యులందరూ తలలు వంచాలి. ఈ వ్యక్తి రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాలి. ఆ సమావేశానికి హాజరైతే ఆ సమావేశానికే గౌరవం లభిస్తుంది. మహాత్మాజీ రాజకీయదక్షత విజ్ఞతలకు మాత్రమే కాంగ్రెస్ నాయకులు ఈ సమావేశానికి ఆహ్వానింపబడాలని నేను కోరడం లేదు.

వారి నాయకుని నైతిక ఆధ్యాత్మిక విలువలకు గౌరవమిచ్చి వారిని పిలవాలి. బ్రిటిష్ ప్రజలు నాకు బాగా తెలుసు. గాంధీజీ ఇంగ్లండ్‌ను సందర్శించి

# జైలు జీవితం – నా అనుభవాలు

–ఆచార్య రంగా

అది 1933 సంవత్సరం. అప్పుడు దేశవ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొని వున్నది. ప్రజల్లో భయోత్పాతములు కూడా నెలకొల్పారు. అదే సమయంలో ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ మహాసభలను నిషేధించినట్లుగానే కలకత్తాలో జరగబోవు అఖిలభారత కాంగ్రెస్ సమావేశమును గూడా ప్రభుత్వం నిషేధించవచ్చుననే అనుమానం వున్నది. సామ్రాజ్యవాద ప్రభుత్వం తన దమననీతితో ఎన్ని అవరోధాలు క[illegible]చినప్పటికీ, భీతావహము సృష్టించినప్పటికీ ప్రజల్లో, ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఇనుమడించిన ఉత్సాహంతో, ధైర్యసాహసాలతో పోరాడేందుకు సిద్ధంగా వున్నారు. మచ్చుకైనా లొంగుబాటుతత్వం కన్పించడం లేదు. తన స్వాతంత్ర్యానికి ఎదురయ్యే సవాలును ధైర్య సాహసాలతో ఎదుర్కొనడానికి దేశం సిద్ధంగా వుంది.

భారత స్వాతంత్ర్యోద్యమం కాంగ్రెస్ నాయకత్వంలో, బాపూజీ సారధ్యంలో, ముందుకు, మునుముందుకు, మహోజ్వలంగా సాగిపోతుంది. ఏ శక్తీ దాన్ని అణచి వేయడానికిగాని, నాశనం చేయడానికి గాని సాధ్యంకానంత బలవత్తరముగా రూపొందుతుంది. జాతీయ కాంగ్రెస్‌కు, బాపూజీకి జాతియావత్తూ అండగా ఉన్నామని ఋజువు చేయవలసిన బాధ్యత కలదని, అట్టి బాధ్యతను స్వీకరించడానికి జాతి యావత్తూ సంసిద్ధముగా వున్నదని ప్రకటించాము. "రండి–మనము మన మహోజ్వల నాయకులకు తగిన అనుచరులమని, సామ్రాజ్య వ్యతిరేక పోరాట పథములో ముందుకు సాగుతున్నామని ఋజువు చేద్దాము!!. ఇదే జాతియొక్క నినాదం. అట్టి స్థితిలో నేను జైలునుండి విడుదలై 3 నెలలు, భారతదేవిగారు విడుదలై 2 నెలలు. తరువాత, కలకత్తా కాంగ్రెస్‌కు వెళ్ళే ఆంధ్రప్రతినిధులకు నాయకత్వం వహించడానికి అంగీకరించి బయలుదేరాను. అందుకు నా తల్లిగాని, నా సోదరిగాని నా నిర్ణయాన్ని మార్చ ప్రయత్నించలేదు. ఇదంతా నా కుటుంబం యొక్క కర్మ. నా పూర్వీకులు బాధలు పడినట్లుగానే నేను కూడా పడాలని వుంది" అని మా అమ్మ బాధా, నిస్పృహ వ్యక్తం చేసింది. అంతేగాని నా కలకత్తా ప్రయాణాన్ని నిరోధించలేదు.

నా కలకత్తా ప్రయాణంలో ఖరగ్‌పూర్ చేరగానే కలకత్తా కాంగ్రెస్ అధ్యక్షులు పండిట్ మదన్‌మోహన్ మాలవ్యగారు అరెస్టు చేయబడినారని తెలిసింది. వందలాది ప్రతినిధులు మాళవ్యాజీ స్థానంలో తాత్కాలిక అధ్యక్షునిగా యం.యస్.అనే గారు ఎన్నుకోబడ్డారు. వారిని కూడా అరెస్టు చేయడం జరిగింది. వారందరిపై లాఠీఛార్జి చేసి హింసించారని వార్తా పత్రికలద్వారా తెలుసుకొన్నాను. హౌరా స్టేషన్ వద్దకు మేము చేరేటప్పటికి అక్కడి భీతావహ వాతావరణం చూసి పెద్ద కష్టంలో

తరువాత ఇక్కడ కూడా అలా చేయడానికి అంగీకరించాడు. తాళాలు తీసివేయబడి, ద్వారాలు తెరువబడిన జైలులోని ఖైదీలంతా స్వేచ్ఛగా ఒకరినొకరు కలుసుకోవడానికి అవకాశం కల్గింది. ఇది నాకు ఒక మంచి సదవకాశము. అందరితో అతి సన్నిహితంగా, స్నేహితంగా మెలగడానికి, వారితో పరిచయానికి అవకాశం కల్గింది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆదర్శాలు గురించి ఉమ్మడిగాను, వ్యక్తిగతంగాను, గోష్టులు, చర్చలు అనేకసార్లు జరిపాము. కాంగ్రెస్ రాజకీయాలను సామ్యవాదంవైపు మళ్ళించడానికి ఇదొక మహదవకాశంగా భావించాము. సామాన్య ప్రజలతో కార్యకర్తలు సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలని, రైతుకూలి సంఘాలను నిర్మించాలని చేసిన నా ప్రబోధాలు ఫలించాయి. నాతో అనేకమంది సోదర స్వతంత్రయోధులు ఏకీభవించారు. రచనా కృషి తరువాతి కాలంలో, రైతు కూలీ సంఘాల నిర్మాణములో మాకు తోడ్పడటానికి దోహదం చేసింది. అప్పట నాతో కలసివుండి, నాకు సహకరించిన వారెందరో, నా ఉద్యమాలలో అండదండలుగా వున్నారు.

డమ్‌డమ్ జైలులో మేము నిర్వహించిన రాజకీయ బోధనా తరగతులలో రెండు ముఖ్యమైన ఉపన్యాసాలు ఇచ్చాను. అందులో ఒకటి రౌండ్ టేబుల్ సమావేశము - గాంధీజీ పాత్ర, రెండవది - బ్రిటిషు సామ్రాజ్యవాద విధానంలో మన దేశ ఆర్థిక ఫలితాలు. ఇక యితరులు తమతమ స్వరాష్ట్రాలలో కాంగ్రెస్ నిర్మాణపు కార్యకలాపాల గురించి మాకు వివరించారు.

ప్రతిరోజు సాయంకాలం సూర్యాస్తమయం సమయంలో మిత్రులతో జైలు ఆవరణలో కలసి తిరుగుతున్నపుడు, ఇదే జైలులో దీర్ఘకాలం శిక్షననుభవించి, తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా దేశానికి అర్పించిన యోధుల గురించి చర్చించుకుంటూ వుండేవాళ్ళము. వారి మహోన్నత త్యాగాలు మమ్మల్ని పులకింపజేసేవి. మేము బంధించబడిన జైలుగది ప్రముఖ బెంగాలు విప్లవకారులు జైలు జీవితము గడిపినదని తెలుసుకొని అమితానంద భరితులమయ్యాము. ఆ జైలు ఆవరణలోని ప్రతి చెట్టు, చేమ, తలుపు, ద్వారబంధం ఒక్కమాటలో అచటి ప్రతి అణువు బెంగాల్ విప్లవవీరుల వీరోచితగాథలను ప్రబోధిస్తున్నాయా అన్నట్లుండేది. ఏ దేశంలోనైతే తమ దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాటాలు సాగించే వారుంటారో ఆ దేశాలలోనే గణనీయ సంఖ్యలో ధైర్యవంతులు వుంటారని గొప్ప అనుభూతి పొందాను. ఆ అనుభవమే మాలో ఆత్మవిశ్వాసానికి దోహదం చేసింది. మేము తక్షణ విజయం సాధించలేకపోయినా ఆద్యతన భావిలో తరువాతి తరమువారు పోరాటాలు సాగించి విజయం సాధించగలరని తృప్తి చెందాను.

తలవని తలంపుగా ఒకనాటి సాయంత్రం జైలు అధికారి మావద్దకు వచ్చి మిమ్మల్ని విడుదల చేస్తున్నామని చెప్పాడు. ఒక్క నెల ఖైదుతో బయటపడటం ఆశ్చర్యం కల్పించింది. అదొక అదృష్టంగా భావించాము. నాకు కొంత విశ్రాంతి అవసరం అనిపించింది. కలకత్తాలో చదువులు సాగిస్తున్న నా సోదరుడు

ప్రభుత్వానికి నివేదిస్తూ వుంటారు. నా వెంట ఒకరుగాదు. ఒక సి.ఐ.డి. ఇన్‌స్పెక్టరు, కానిస్టేబులు, ఒక స్టైనో వుండేవారు. నేను చేసే ఉపన్యాసాలను పూర్తిగా రికార్డు చేసేవారు.

అయితే నేను కూడా నేరనిరూపణకు వీలులేని ఉపన్యాసాలను దేశీయ సాంఘిక ఆర్థిక పరిస్థితులను కథలు గాథలుగా ప్రబోధిస్తుండేవాడిని. అయినా ఏ నిముషములోనైనా నన్ను జైలుకు పంపించే ప్రయత్నం జరుగవచ్చునని అనుకుంటూ వుండేవాడిని.

అదేకాలములో రాజకీయ ఉపన్యాసాలకు తోడుగా "రైతు, కూలి సంఘాలను" నిర్మిస్తూ వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో సంప్రదింపుల ద్వారా, పోరాటాలద్వారా పరిష్కరించే కృషి చేసేవాడిని. ఇలా నా నిత్యజీవితం కత్తి మీద సాములాగా జరిగిపోయేది. నా ఉపన్యాసాలు, నా దైనందిన చర్యలు దేశద్రోహ నేరం క్రిందకు రాకుండా మూమకోవడానికి నేనేమీ న్యాయవాదిని కాను గదా. రైతు, కూలి ప్రజాసమస్యల పరిష్కార కృషిలో ప్రభుత్వాన్ని తీవ్ర పదజాలంతో విమర్శించడమనే క్రొత్త ప్రక్రియను అలవాటు చేసుకున్నాను.

జైలు జీవితం ఎంత బాధ కలిగించిందో, ప్రతిక్షణం సి.ఐ.డిల బెడద కూడా అంతకుమించిన బాధ కలిగించింది. జైలులో కంటే అన్యాయంగా, నిర్దయగా నా మీద ఈ కాపలా కొనసాగింది. ఈ బాధలు అనుభవించిన వారికే అర్థం కాగలవు.

అనేక సందర్భాలలో నేనీనాడో, రేపో అరెస్టు అవుతానేమో అని అనుకునేవాడిని. 1934లో మలబారు సందర్శించినపుడూ, అదే సంవత్సరం కేంద్ర శాసనసభ ఎన్నికల ప్రచారం సందర్భంగా (నేనే ఆనాటి అభ్యర్థిని) లోనూ, రాయలసీమ కరువు నివారణ యాత్రలలోనూ, రైతాంగ విద్యాలయ కార్యకలాపాలలోనూ ఎప్పటికప్పుడు అరెస్టు అవుతాననే అనుకునేవాడిని. అయితే నేను ఏ నిమిషములోనైనా జైలుకు వెళ్ళడానికి సిద్ధంగా వున్నాను. భారతదేశములో ఎక్కడ ఏ మారుమూల ప్రాంతాలలోనైనా రైతులు, కూలీలు, కష్టాలలో, నష్టాలలో వున్నారని తెలుసుకుంటే హుటాహుటిగా అక్కడికి వెళ్ళేవాడిని. వారి సమస్యలపై చర్చలు జరిపేవాడిని. ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేవాడిని. వారికి తగిన న్యాయం జరిగేవరకు పోరాటం సాగించేవాడిని.

ఈ నా పర్యటనలు, అప్పటి నా ప్రబోధాలు ప్రజల్లో చైతన్యం కల్గించడానికేకాక, స్వతంత్ర పిపాసులుగా వారిని తీర్చిదిద్దడానికి ఉపయోగపడ్డాయి. స్వతంత్ర పోరాటంలో వారు భాగస్వాములు కావడానికి ఉత్సుకతను రేకెత్తించాయి. బ్రిటీషువారు తమ శత్రువులని వారిపై పోరాటానికి దిగాలని భావించేటట్లుగా నా కృషి సాగింది. అయితే కొన్ని వెనుకబడిన ప్రాంతాలలో నా చుట్టూ ఈ సి.ఐ.డి. పోలీస్ కాపలా వారిలో భయోత్పాతాన్ని కల్గించేవి. ప్రజలు నా సభలకు రావలసిన భయపడేవారు. మొదటిసారి జరిగిన సభలకు పోలీసుల భయంతో అతితక్కువ

అన్నది. మమ్మల్ని కలుసుకోవడానికి వస్తున్న రైతు కూలీ ప్రజలు అని అర్థం అయింది.

మేమక్కడ బంగళా దగ్గరకు చేరేసరికి అక్కడ పెద్ద జనసమూహము మమ్మాహ్వానించారు. వారంతా గ్రామీణ కూలీలు. వారికేదో కొంత సహాయము అవసరమై వుంది. అనేక సమస్యలున్నాయి. స్థానిక రాజకీయ నాయకులు వారి సమస్యల విషయంలో విఫలమైనారు. ఆ గ్రామాలలో రహదారి సౌకర్యాలు శూన్యము. వారి ఉత్పత్తులు మార్కెట్లకు తీసుకుని వెళ్ళడానికి చాలా యిబ్బందులు పడుతున్నారు. మేమొచ్చామన్న సంగతి తెలుసుకుని పొలాల్లో చేస్తున్న పనులు వదలి పరుగెత్తుకుంటూ వచ్చారు. మా పట్ల వారికున్న ప్రేమకు, విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుకున్నాను. వారి సమస్యలు విన్నాను. సహాయం చేస్తానని మాట యిచ్చాను. అదృష్టవశాత్తూ నేను వారికి సహాయం చేశాను. తరువాత కొద్ది కాలానికే అక్కడ మంచి రహదారులు ఏర్పడ్డాయి.

రైతాంగ సమస్యలపైన జాతీయోద్యమ లక్ష్యాలను వివరిస్తూ ఒక గంటకుపైగా ఉపన్యసించాను. సి.ఐ.డి.లు నాపై నేరారోపణచేసే అవకాశం లేనివిధంగా రాజకీయంగాని-రాజకీయోపన్యాసము చేశాను. ఆ రోజు గడచిపోయింది. మరుసటి రోజు ప్రాచీన బౌద్ధ విశ్వవిద్యాలయపు స్మృతి చిహ్నాలను చదువుతూ గడిపాము. జన్మచే చేనేత కార్మికుడైన శ్రీ గుఱ్ఱం మల్లయ్యకు ఆ స్మృతి చిహ్నాలను కాపాడి అభివృద్ధిపరచినందుకు భారతజాతి ఎంతో ఋణపడి ఉన్నది. ప్రాచీన శిథిలాల రక్షణపట్ల ప్రభుత్వ దృష్టిని మరలించిన వ్యక్తి ఆయనే. బౌద్ధ స్థూప శిథిలాలను జాగ్రత్త పరచడానికి, భద్రపరచడానికి, ఒక చిన్న మ్యూజియం నిర్మించడానికి, దాని చారిత్రక ప్రాధాన్యాన్ని కాపాడటానికి, పురావస్తు శాఖ ఒక చిన్న పుస్తకాన్ని ప్రచురించడానికి 1937లో భారత ప్రభుత్వాన్ని ఒప్పించాను.

మరొకమారు 1955లో ఈ ప్రదేశం యావత్ ప్రపంచాన్ని ఆకర్షించింది. అక్కడొక ఒక పెద్ద ప్రాజెక్టు నిర్మించ తలపెట్టారు. దానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుగా నామకరణం చేయడం జరిగింది. "మంచిదే" అయితే అచట ప్రాచీన బౌద్ధ శిల్పాలు నీట మునిగే ప్రమాదం ఏర్పడింది. స్వతంత్ర భారత ప్రభుత్వం శిథిలాలు నీట మునిగేలోగానే సాధ్యమైనంత హెచ్చుప్రాంతాన్ని తవ్వకాలు సాగించి అందు నిక్షిప్తమైయున్న అపూర్వ శిల్పాలను వెలికి తీయడానికి నిర్ణయించారు. అలా వెలికి తీసిన శిల్పాలను సాగరు మధ్యగల కొండపై మ్యూజియం ఏర్పాటు చేసి ప్రజల కందించారు. అదొక చిన్న దీవిగా అందచందాలలో వెలుగొందుచున్నది. ఆ మ్యూజియం నిర్మాణ సంఘంలో నేనొక సభ్యునిగావుండే గౌరవం లభించింది. 1968లో నేను, భారతీదేవిగారు ఆ నూతన మ్యూజియంను సందర్శించినాము. అదొక గొప్ప అనుభూతి. బుద్ధ భగవానుడు రాజభోగాలను త్యజించినందుకు మరణించిన తల్లి దండ్రులకు సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసే శిల్పాలను

# జైలు జీవితము–నా అనుభవాలు

**–ఆచార్య రంగా**

**1943** జనవరిలో నన్నూ, మరికొందరు రాజకీయ ఖైదీలను రాయవెల్లూరు జైలునుండి మధ్యపరగణాలలోని "దామో" జైలుకు మార్చనున్నట్లు ఉత్తర్వులను జైలు అధికారులు అందుకొన్నారు. నేను అప్పట్లో అనారోగ్యంతో ఉన్నాను. బలహీనంగాకూడ ఉన్నాను. మధ్యపరగణాలలోని నిప్పులు చెరిగే ఎండలు, మరొక వైపు ఎముకలు కొరికే చలి, అది అచటి వాతావరణము. అది నాకు సరిపడదన్న కారణములో ఆ నిర్ణయాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకించాను. అమొలొతిలో వచ్చిన 30మంది మద్రాసు రాజకీయ ఖైదీలు అచటి అతివేడి, అతి చలి వాతావరణము సరిపడక అనేక బాధలకు, జబ్బులకు గురయిన విషయము నాకు తెలుసు. అందు వలననే నేను తీవ్రముగా అభ్యంతరము చెప్పాను. కాని ఫలితము లేకపోయినది. 1943 జనవరి 23వ తేదీ సాయంత్రం వెల్లూరు జైలునుండి మమ్మల్ని బయటికి తీసికొని వచ్చారు. అచటఉన్న 600 మంది రాజకీయ ఖైదీలలో 7గురిని మాత్రము "దామో" జైలుకు మార్చడానికి ఎంపిక చేయడము మాకు ఆశ్చర్యము కలిగించినది. మద్రాసు చేరే వరకు మేము ఎచటికి పంపబడుచున్నామో మాకే తెలియదు. అమొలొతికి తీసుకుపోబడుచున్నామనే భావనలో ఉన్నాము. మదరాసు దాటగానే మాతో ఉన్న పోలీసులలో ఒకడు మనము "దామో" జైలుకు వెళుతున్నామని చెప్పారు. ఆ పేరు మాలో ఏ ఒక్కరూ ఆనాటివరకు ఎక్కడా వినలేదు. అది భోపాల్‌కు కొద్ది దూరములో ఉన్నట్లు మాకు తెలిసినది. గూడూరు రైల్వే స్టేషన్‌లో మాకు రైల్వే గైడు లభించగా అందు "దామో" గుర్తించాము. అది జబ్బల్‌పూర్ నుండి బినాకు వెళ్ళే రైల్వే లైను మీద ఉన్నది. మధ్యపరగణాలలో ఉన్న 30మందిని మద్రాసు ఖైదీలనుండి ఎందుకు వేరు చేయబడ్డాము? మేము ఎంత తల బ్రద్దలు కొట్టుకొన్నా మాకు అర్థం కాలేదు. ఏమిటి? ఈ కొత్త తరహా అదనపు హింస. మా ఏడుగురికి ఎందుకు విధించారు? ఇలా మాలో మేము తర్జనభర్జనలు చేసుకొంటూ ఉండగా, రాజమండ్రి నుండి తీసికొని రాబడిన మరో ముగ్గురు బెజవాడ జంక్షన్‌లో మాకు కలిశారు. మేము ఒకరికొకరము తోడు కావడంతో కొంతవరకు ఊరట చెందాము. ఆ ఉత్సాహము నెలలు, సంవత్సరాల కొలది ఉండగలదా? ఇక మా ప్రయాణమా? మూడవ తరగతి రైలు పెట్టె. అప్పటికే ప్రజలతో క్రిక్కిరిసిపోయి ఉన్నది. మా 20 మందితో, మా సామానులతో క్రిక్కిరిసి పోయినది. ఇక ఆ బాధలు వర్ణనాతీతం. మా వెంట ఉన్న పోలీసు సిబ్బంది

మాకు కేటాయించబడిన రెండు పెద్ద గదుల వెనుక ఒక చిన్న యిరుకయిన ప్రదేశంలో వృత్తాకారములో ఉన్నాము. శ్రీ అయ్యంగార్ జాతీయగీతాన్ని ఆలాపించారు. మాలో ఒకరు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వందనం సమర్పించాము. విప్లవం వర్ధిల్లాలి. భారతమాతకు జై, మహాత్మాగాంధీకి జై నినాదాలతో ఆ ప్రదేశాన్ని అంతా మార్మోగించాము. ఆ ఉత్సాహములో మా చలిబాధలు కూడా పోయాయి.

నాలో ఎన్నో ఆలోచనలు మెదిలాయి. 1930లో మొదటిసారి జరుపుకొన్న స్వాతంత్ర్య దినోత్సవము కూడా అందులో ఒకటి. ఆ తరువాత ఒక నెల రోజులు తరువాత లాహోరులో జరిగిన కాంగ్రెస్ మహాసభలలో డొమినియన్ స్టేటస్ కావాలన్న మహాసభలలో కాంగ్రెసు వెనక్కు మళ్లినదేమో ననిపించినది. ఆ సమయములో నేను పచ్చయప్ప కళాశాల వేతన ఆచార్యులుగా ఉన్నాను. మదరాసు ప్రభుత్వానికి ఆర్థిక విచారణ సంఘ కార్యదర్శిగా కూడా ఉన్నాను. అయినప్పటికీ ఇతర ఉత్సాహవంతులయిన విద్యార్థులవలె భారతమాత పిలుపుకు స్పందిస్తూ సంతోషముగా భారతమాతపట్ల మా విశ్వాసాన్ని చరిత్రాత్మకమైన మదరాసు బీచ్ వద్ద భారతమాత విగ్రహాన్ని ప్రతిష్ట చేశాము. దేశమంతటా జరిగిన అటువంటి ప్రదర్శనలు 1930 మార్చిలో దండి సత్యాగ్రహానికి మహాత్మాగాంధీ గొప్ప ఉత్తేజాన్ని కలిగించారు. 1940లో చేసిన జాతీయ ప్రతిజ్ఞ వలన వచ్చిన వివాదాస్పద విషయాలపై నేను మరోసారి ఆలోచించాను. అప్పట్లో మహాత్మాగాంధీ ఒక విషయాన్ని స్పష్టంగా ప్రకటించారు. అది ఏమిటంటే మన జాతీయ నాయకులు తమంతతామే సుశిక్షితులయిన కార్యకర్తలమని తెలుసుకొని కొన్ని మార్పులు చేసికొనవలసిన అవసరము ఉన్నదని చెప్పారు.

రైతు నాయకులు, ఫార్వర్డు బ్లాక్ నాయకులు మాత్రము అంతకుముందు ఉన్న వామపక్ష భావాలపట్ల తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు. మార్పుకు నిరాకరించారు. 1930 నాటి స్వాతంత్ర్యదిన ప్రతిజ్ఞపట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ నిర్ణయాన్ని తీసికొన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీ విధానాన్ని ఖండిస్తున్న మాటలను, సత్యాగ్రహ సమరానికి ప్రజలను ప్రోత్సహిస్తున్న పదాలను తొలగించాలని నూతన ప్రతిజ్ఞాపత్రము తెలిపినది. మనము సంపాదించబోయే స్వాతంత్ర్యము రైతు కూలి ప్రజారాజ్య స్థాపనకు మార్గము సుగమం చేయాలని మేము ప్రకటించాము. 1940 నాటికి మహాత్మాగాంధీ రైతు-కూలి ప్రజారాజ్యమే కాంగ్రెసు ధ్యేయమని ప్రకటిస్తారని నేను పెద్దగా ఆశించలేదు. దేశవ్యాప్తంగా జాతీయ ఉద్యమము ప్రారంభించటానికి సంశయిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానముపట్ల వామపక్షపార్టీలు విసిగిపోయినాయి. మేము అంతా అలాంటి ఉద్యమము కొరకు మార్గాన్ని సుగమం చేయటానికి పూనిక వహించాం. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని మార్చడానికి, కనీసము లొంగదీయడానికి ఒక కార్యక్రమాన్ని కాంగ్రెస్-సోషలిస్టులు కలిసి సమిష్టిగా చేపట్టగలమన్న

ఫిబ్రవరి 20వ తేదీ నాటికి దామోలో ఉన్న మాకు భరించలేని బాధ, ఆందోళన చోటు చేసికొన్నది. ఈమధ్య ఒకటి, రెండుసార్లు మేము ఆశలు వదులుకొన్నాము కూడా. మాలో కలిగిన భయసందేహాలను, ఆందోళనలను సరిగా వ్యక్తం చేయలేకపోతున్నాను. ఒక రోజంతా మేము ఉపవాసము ఉన్నాము. అందరం కలిసి సమిష్టిగా గాంధీజీ జీవితము కొరకు దైవప్రార్థన చేశాము. గాంధీజీ ఆరోగ్యాన్ని గురించిన వాస్తవిక విషయాలు మాకు సరిగా అందటం లేదు. ఈ దశలో 24వ తేదీ గాంధీజీ ఆరోగ్యంగానే ఉన్నారని విన్నప్పుడు మాకు కలిగిన సంతోషం ఏమని వర్ణించగలము. ఎట్టకేలకు మార్చి 4వ తేదీ గాంధీజీ ఉపవాసవ్రతము విజయవంతమైనదన్న వార్త అందటంతో మేము, మాతోపాటు జాతి యావత్తూ ఆనందోత్సాహాలు చేసికొనిరి.

## జైలులో నా సహచరులు

శ్రీ ముత్తు రామలింగదేవర్ నాకు అత్యంత ప్రేమపాత్రుడయిన స్నేహితుడని మొదటనే చెప్పాను. వారు జాతీయవాదులలో అతివాది. దేశభక్తాగ్రేసురుడు ఆయన 1940 సెప్టెంబర్ నుండి జైలులో వున్నారు. జైలు జీవితము ఆయనపై ఎలాంటి దుష్ప్రభావము కలగకుండా నిర్వహించగలిగారు. ఆయన ఒకరకమైన అతీంద్రియ శక్తులను అభివృద్ధి చేసికొన్నారు. ఆయన మన ప్రాచీన యుద్ధ వీరులయిన పాండ్య వంశము నుండి వచ్చినారు. ఆ వంశానికి చెందిన క్షత్రియుడు ఆయన. ఆయనకు గాంధీజీ పట్ల, వారి విధానాల పట్ల సదభిప్రాయం గాని, భక్తి విశ్వాసాలు గాని లేవు. గాంధీజీ ఎపుడూ తన చుట్టూ వున్న సందేహాస్పదులయిన దేశభక్తుల ప్రభావానికి లోబడి ఉంటాడని ఆయన నమ్మకము. ఆ కారణముగా కాంగ్రెస్ నాయకత్వముపట్ల బాగా అసంతృప్తి చెంది గాంధీజీ అన్నా, కాంగ్రెస్ అన్నా మండిపడుతూ వుండేవారు. ఇక శ్రీ చిత్రాగారు. మా పరిమిత జీవితములో చాలా ముఖ్యపాత్ర వహించారు. సహృదయులు. మంచి మాటకారి. స్వభావరీత్యా గొప్ప కళాతపస్వి. ఆయన దామో జైలులో విభిన్నమయిన, ఆహ్లాదకరమైన చిత్ర నిర్మాణాన్ని గావించి మమ్ములను ఆనంద డోలికలలో ముంచెత్తినాడు. మా జైలుగది సుందరమైన చిత్రములతో అలంకరించేవారు. వారు రచించిన "హిమాలయ చిత్రం" నన్ను ఎంతో ఆలరించినది. వారు చిత్రించిన బుద్ధుని పటాన్ని నాకు అంకితము చేశారు. వారు జపాన్‌లో ప్రదర్శించిన గొప్ప ప్రకృతి సౌందర్య చిత్రలేఖనము ద్వారా బహుముఖ ప్రశంసలందినట్లు నాకు తెలిసినది. చిన్న పరిశ్రమల నిర్మాణములో ఆయన గొప్ప ప్రతిభావంతులుగా ప్రతిష్ట పొందారు.

## జైలులో హోళీ

మార్చి నెలలో హోళి పండుగ వచ్చినది. హోళి పండుగ ముందు 2 రోజులు, తరువాత 2 రోజులు మాకు ఎంతో ఆనందాన్ని కలిగించే దృశ్యాలు చూసే

అనుభవాల తరువాత భయంకరమైన సమస్యల వలన బాధలు, మానవ మారణహోమం, నిర్దాక్షిణ్యమైన బ్రిటిషు సామ్రాజ్యవాద నిరంకుశ విధానము నాకు ఎన్నో ఆలోచనలను కలిగించినది. అయితే పై రః గ్రంథాల పఠనము వలన నా సొంత ఆలోచనలను, పథకాలను అమలుపరచే దానికి, ప్రజలకు సేవ చేసే దానికి నాకు ఎంతో సహాయపడ్డాయి. అపుడే "కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యము" సిద్ధాంతాన్ని రచన చేశారు.

## దామో జైలు నుండి విడుదల – ప్రయాణము

ఒక రోజు తలవని తలంపుగా మమ్ములను ఆఫీసుకు పిలిచి మీరు, తిరుమలరావుగారు అమలోతి మార్చబడినారని చెప్పారు. నాకు అత్యంత ప్రేమాస్పదమయిన స్నేహితులను, ఇతర వస్తువులను విడిచిపోవలసి వచ్చినది. గుబురుగా, ఆకర్షణీయముగా, ఆకాశాన్ని ముద్దుడికొంటుందా అనే వెదురు పొదలు, దగ్గర్లో వున్న మసీదులోని తెల్లని పావురాల సముదాయము, పాపిటా పిట్టల సంగీతం జ్యోతి వృక్షము నాకెంతో ప్రీతిపాత్రమయినవి. భగవాన్‌దాస్ అనే పల్లెటూరి కావలి మనిషిని ఓదార్చటము కష్టమయినది. అతను పాపిటా పాటలను అత్యంత మధురముగా పాడుతుండేవాడు. సాధారణముగా ఖైదీలను ఒక చోటినుండి మరొక చోటు మార్చటమంటే ఆహ్వానించదగినదే. ఉత్సాహకరముగా కూడా ఉంటుంది. 6 నెలల తర్వాత అలా కోరుకొన్నాను కూడా. 12, జులై 1943న మేము దామో విడిచిపెట్టినాము. మధ్యపరగణాల మీదుగా 3 రోజుల ప్రయాణ మిది. సాయంత్రము 4 గంటలకు దామో వద్ద రైలెక్కాము. మమ్ములను చూడటానికి ఎంత జనసమూహమో? మేము మార్చబడుచున్నామన్న వార్త పట్టణములో అంత త్వరగా ఎలా వ్యాపించిందో ఆశ్చర్యకరమైన విషయమే. దుకాణాలవాళ్లు, ఇతర పనులలో నిమగ్నమయిన ప్రజలు పనిపాటలు వదిలిపెట్టి జాతీయ నాయకుల ఉపన్యాసాలు వినడానికి ఖైదీలుగా వచ్చినపుడు వారినొక్కసారి దర్శనము చేసికోవాలనే ఉబలాటము పడేనారు. పశ్చిమ ప్రాంతాలలో సినిమా నటులకు అటువంటి ఆకర్షణ వుండేది. అలానే భారతదేశమంతటా స్వాతంత్ర్య సమరయోధులకు అలాంటి ప్రజాకర్షణే వుండేది. వెంటనే బండిలోని వారంతా మా గురించి తెలుసుకోవాలని ఉబలాటపడినారు. మాకు కూడా వారి గురించి తెలుసుకోవాలనే శ్రద్ధ కలిగినది. నేను జైలు మారినపుడల్లా ఇలా జరుగుతూనే ఉన్నది. అలా కాసిన్ని మేమంతా విడుదల చేయబడేనాటికి నిస్పృహ, నిరాశలతో నిర్వీర్యము అయిపోయేవాళ్లము. తోటి ప్రయాణీకుల దయ, అభిమానము, వారి ఆతిథ్యములో మాకు ఎంతో ఆనందము కలిగినది.

శాసనసభలో నా సహచర సభ్యుడు, రైతుసంఘము శాసన సభ్యుల కార్యదర్శి శ్రీ జి.వి.దేశ్‌ముఖ్ రైతుల కోసము గట్టిగా పోరాటము నడిపి ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రత్తిపంటకు కనీసమద్దతు ధర ఇప్పించగలిగాడు. 1943 నాటికి దేశీయ ప్రత్తి మార్కెట్ తిరిగి మామూలు పరిస్థితి కొచ్చింది. అపుడే భారత ప్రభుత్వము ప్రత్తి పంటపై ఆంక్షలు విధించి ధరలు రైతులకు లాభదాయకములేకుండా చేశాయి. ప్రత్తి రైతులకు రక్షణ కల్పించుటలో విఫలమయినందున, దానిపై ఎటువంటి ఉద్యమాన్ని నడిపించకపోయినందున సారవంతమైన నల్లరేగడినేల కొన్నిచోట్ల కోసుకుపోవడాన్ని చూశాను. అచట రైతులుకాని, ప్రభుత్వముగాని కోత నివారణకు ఎలాంటి ప్రయత్నము చేయలేదు. 1945లో నేను విడుదలయిన తరువాత భూమి కోత నిరోధకార్యక్రమాన్ని చేపట్టి, జాతీయ ప్రణాళికలో దీనిని ఒక ప్రధానాంశముగా చేర్పించగలిగాను.

చివరకు అమరోతి చేరి అక్కడ జైలు ప్రాంగణములో ప్రవేశించాను. అక్కడ నాకు అనేకమంది పరిచయస్తులు, స్నేహితులు ఉన్నారు. మొట్టమొదటగా నన్ను కలిసిన వ్యక్తి శ్రీ గిరి. కొద్దిసేపు ఒకరినొకరు కౌగిలించుకొని అభినందించుకొన్నాము. 1943 ఫిబ్రవరిలో తిరుచునాపల్లి జైలు నుండి వారిని విడిచిపెట్టిన తరువాత అదే కలవటము. ఈ విశాలమయిన భారతదేశములో మేమంతా కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ సన్నిహితముగా కలుసుకోవడము అరుదుగా ఉండేది. ఐతే జైలు జీవితము మాత్రము మమ్ములను అందరినీ కలుపుతుండేది.

## సంరక్షకుని సంగీతము

జైలులో వుండే ఒక సంరక్షకునికి నేను ఎంతో ఋణపడియున్నాను. అతని మీద మౌనముగా వుండాలని ఆదేశాలు వున్నప్పటికీ అతడు నా కొరకు అట్టి విచార ప్రదేశములో తన గానాన్ని వినిపించకుండా వుండలేక పోయాడు. వారందరి కోరిక మీద అతడు మీరాబాయి శ్రీకృష్ణునిపై పాడిన గొప్ప భక్తిగీతాలను ఆలాపించినాడు. అతని మోహన రాగము మరల మరల వినాలనిపించేది. నా మదిలో బృందావనము మరియు మేలి ముసుగులో సాధారణ బట్టలు ధరించి విశ్వప్రేమ సిద్ధాంతాన్ని బోధించిన శ్రీమతి మీరాబాయి భక్తి పారవశ్యములో పాడుచున్నట్లు అనిపించేది.

## అమలోతి జైలులో 6 నెలలు

అమలోతి జైలు పెద్ద పెద్ద గోడలతో నిర్మించబడిన యొక భయంకర ప్రదేశము. నా ఎదుట ఆకాశము నంటుచున్న ఎత్తైన గోడవుండేది. అది కనీసము 40 అడుగులు ఎత్తు వుంటుంది. అదేకాకుండా దాని తరువాత 15 అడుగుల దూరములో బయట యింకా ఎత్తైన గోడ వున్నది. నేను 6 మాసములు అక్కడ వున్నాను. ఆనాటి గోడలు భయంకరస్థితిని యిప్పటికీ మరువలేక యున్నాను. 1943 సంవత్సరము జూలై 14వ తేదీన యీ భయంకరమైన చీకటి ప్రదేశములో

# బ్రిటిష్ ఏజంట్లను కూలద్రోసేందుకు కంకణాధారులుకండి

**–1937లో రైతాంగానికి రంగాజీ పిలుపు**

**(1937 అగస్టు 20న కర్నాటకలో శ్రీమతి కమలాదేవి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జమీందార్లకు, బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా సత్యాగ్రహాలు జరుపవలసిందిగా రైతాంగానికి పిలుపు యిస్తూ ఆచార్య ఎన్.జి.రంగాజీ చేసిన గొప్ప ఉపన్యాసం)**

*(1937 ఆంధ్రలో సహాయ నిరాకరణోద్యమ సందర్భంగా రహస్య ప్రభుత్వ ఉత్తర్వులలో భాగాలు జీ.ఓ. 1579 పబ్లిక్ (జనరల్) 1937డిపార్టుమెంటు-దీ.20 ఆగస్టు 1937-సంగ్రహం రాజకీయ ఆందోళన- శ్రీ యన్.జి. రంగా ఉపన్యాసాలు-రికార్డు చేయబడిన పేపర్లు)*

**సోదరులారా!**

**కమలాదేవీ!**

ఈనాడు నేను కర్నాటక రాష్ట్రాన్ని దర్శించి ఎంతో ఆనందిస్తున్నాను. ఎంతోకాలంగా ఈ గడ్డపై అడుగు పెట్టడానికి కలలు కంటున్నాను. వింధ్యపర్వతాల దక్షిణ భాగంలో నూటికి నూరుపాళ్లు జాతీయ ప్రభుత్వాన్ని నిర్వహించిన ఈ ప్రాంత ప్రజలను దర్శించినందుకు మహదానందం కలిగింది. 300 సంవత్సరాలుగా విజయనగర సామ్రాజ్యం ఈ గడ్డపై సర్వస్వతంత్ర ప్రతిపత్తితో మనుగడ సాగించింది. తమ ఏలుబడిలో తమ దేశ గౌరవాన్నీ, ప్రాభవాన్నీ పరిరక్షించగలగడం ఎలాగో తెలుసుకున్నాను. అట్టి సామ్రాజ్యంలో ఒక భాగంగా మనుగడ సాగించిన ఆంధ్రులకు చెందినవాడిని నేను. విజయనగర సామ్రాజ్యానికి చెందినవారంకావటం వల్లనేనేమో, దక్షిణ ప్రాంతమంతటా మూడవవంతు మినహాయించి మిగతా భాగం జమీందారుల చేతిలోగాక చిన్న, పెద్ద రైతుల చేతుల్లోనే వున్నది. భారతదేశ మంతటా పర్యటిస్తే ఎక్కడ చూసినా జమీందారీలే కనిపిస్తారు. కాని ఆంధ్ర, కర్ణాటక, మదరాసు ప్రాంతాలలోనే జమీందారీలు తక్కువ. అందుకు కారణం ఈ గడ్డపై విజయనగర సామ్రాజ్యప్రభావం కావచ్చు.

రైతువారీ సెటిల్మెంట్లు, రైతువారీ విధానం తొలిగా అర్థం చేసుకుని తక్కిన దేశమంతటా ఈ విధానాన్ని అమలు చేయడానికి శ్రద్ధ తీసుకున్నది సర్ థామస్ మన్రో. ఆయన సందేశం అంది వుండకపోతే ఈనాడు పంజాబ్, వాయువ్య సరిహద్దు రాష్ట్రాలూ, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలు పూర్తిగా జమీందారీ వశమై ఉండేవి జమీందారీ

అందువల్లనే ఏ విప్లవం ద్వారానూ సాధించలేనంత ప్రబలమైన శక్తిగా బ్రిటిష్ ప్రభుత్వం రూపొందింది.

## శాంతి పోరాటం

ఎంతోకొంత మిలిటరీ శిక్షణపొందిన వారంతా కారన్ వాలిస్ ఒడంబడికతో బ్రిటిష్ ప్రభుత్వం ఒడిలో దూరడంవల్ల విప్లవం ద్వారా మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడమనేది ఎండమావిగా మిగిలిపోయింది. అందువల్లనే మనం ఈనాడు శాంతియుతంగా పోరాటం సాగించడం తప్పని సరిఅయింది. ఈనాడు కాంగ్రెసు శాంతియుత పోరాటానికి కట్టుబడి వున్నది. మనమంతా శాంతియుత పోరాటానికి కట్టుబడి వున్నాం. అంతమాత్రాన ప్రపంచంలో శాంతియుత విధానాల ద్వారాగాక ఇతర విధానాల ద్వారా స్వాతంత్ర్యం సంపాదించడం అసంభవం కాదు.

సివిల్ ప్రొసీజరు కోర్టు ద్వారా కోట్లాది రైతులను వడ్డీ వ్యాపారస్తుల దయా దాక్షిణ్యాలకు బలిచేయడం వల్ల, కారన్ వాలీస్ సెటిల్మెంటు వల్ల అదృష్టవశాత్తుగానో, దురదృష్టవశం వల్లనో స్వాతంత్ర్య సమరాన్ని శాంతియుత విధానాల ద్వారానే సాగించడం తప్పదు.

## ఆనాటి ఉద్యమం ఎందుకు విఫలమయింది?

స్వరాజ్య సంపాదనకు భారత జాతీయ కాంగ్రెస్ గత 50 సంవత్సరాలుగా పోరాడుతున్నది. కాని 1858లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం విఫలమయిన రోజున ఎలా వున్నామో ఈనాడు అలాగే వున్నాము. సమస్య పరిష్కారమయ్యేటంత వరకూ మనని మనం ప్రతిక్షణం ఒకప్రశ్న వేసుకోవాల్సిందే. ఎందువల్ల ఆనాడు విఫలమయింది? ప్రజలందరూ కలసికట్టుగా ఉద్యమంలో పాల్గొనలేక పోయారు. కాని వారిని నిందించనవసరంలేదు. ఇప్పటివరకూ కాంగ్రెస్ పార్టీ మాదిరిగా ప్రజలందరినీ సమీకరించి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనజేసే సందర్భం కలగలేదు. 1858 సంగ్రామం విఫలం కావడానికి కారణం ఆనాడు అందులో పాల్గొన్నది, కొందరు రాజులు, జమీందార్లు, మౌల్వీలూ, పురోహితులూ మాత్రమే. మళ్ళీ 1908లో తిలక్, అరవిందఘోష్ మొదలైనవారి ప్రయత్నాలు ఫలించలేదు. కారణం వారు ఎక్కువగా ఉన్నత, మధ్య తరగతుల వారి మీద ఆధారపడటం, ఆ తరగతి వారికి ఉద్యోగాలుదొరకగానే వెళ్ళిపోవడం, ఉన్నవారు ఏదో స్వతంత్రభారతిని గురించి ఆలోచించడం, కలలు కనడంతోనే సరిపోయింది. 1922 ఉద్యమం గూడా విఫలమయింది. కారణం గాంధీజీ, ఇతరులు శిస్తు నిరాకరణ ఉద్యమంలో ప్రజలను కూడగట్టుకోవడంలో విఫలం కావడమే. శిస్తు నిరాకరణ ఉద్యమం బోర్డోలీలో ప్రారంభించారు. చౌరీ చౌరాలో ఏదో జరిగింది. భగవంతుడికే తెలియాలి. అప్పుడందరూ ప్రభుత్వ నివేదికలపైనే ఆధారపడేవారు. మరునిమిషంలో గాంధీజీ హిమాలయం పర్వతాలంత పెద్ద తప్పు చేశారో, లేదో గాని అదే అహింస పైన

ఆర్థికపరమైన విధానాలపై ఆలోచనేలేదు. మహాత్మాగాంధీ ఖాదీ, గ్రామోద్యోగ కార్యక్రమాల మీద మాట్లాడుతూనే వున్నారు. నిజమే అవి అవసరమే! నిరుద్యోగ సమస్యకు స్వరాజ్యానికి అవి అవసరమే, తప్పదు. కాని బ్రిటిష్ ప్రభుత్వానికి, మనకు ఘర్షణ వచ్చిన రోజున గ్రామీణులంతా కలిసికట్టుగా త్యాగాలకు సిద్ధమై మన వెనుక నడవడానికి ఆ విధానాలు చాలవు. గాంధీజీ ఇర్విన్‌కు 11 సూత్రాల అల్టిమేటమ్ యిచ్చినప్పుడు అందులో ఆర్థిక సూత్రాలు గూడా వున్నమాట నిజమే. లార్డ్ ఇర్విన్‌తో గానీ, మనతో గానీ, ఆ సూత్రాలే సర్వస్వమనీ, ఇంకేమీ లేదనీ ఆయన అనలేదు. ఆయన ఎందుకోగానీ జమీందారీ విధానం రద్దు అవసరమని భావించలేక పోయారు. ఆ పదకొండు పాయింట్లలో జమీందారీ విధానం రద్దు పొందుపరచలేదు. అవి ఉన్నాయన్న గమనిక వారికి లేదేమో! లేక మర్చిపోయారో! వడ్డీ వ్యాపారస్థుల గురించి ఒక్క మాటలేదు. అవి లేకపోతే ఇక ఆర్థిక విధానమేమున్నది? రైతులకు, వ్యవసాయ కూలీలకు ప్రయోజనమేమిటి? కరాచీ ప్రాథమిక హక్కుల గురించి ఆయన చెప్పవచ్చు. దాని ప్రారంభాన్ని గురించి ఆలోచించండి. ఆ రోజు నల్లజండాలు ప్రదర్శించారు. అది లేకపోతే వందమంది నెహ్రూలైనా మన కాంగ్రెస్ నాయకులకు నచ్చచెప్పి ప్రాథమిక హక్కుల చార్టరు తయారుచేయ గలిగేవారుకాదు. ప్రభుత్వాన్నే గాదు. తమ హక్కులను కాపాడుకోవడానికి ప్రజలు కాంగ్రెస్ పార్టీనే ఎదుర్కోవడం తప్పుకాదు. గత ఎన్నికలలో మీకు ఆ చార్టరు గురించి బాగా తెలిసే ఉంటుంది. వివరాలలోనికి నేను వెళ్లక్కర్లేదు. ఒక్క విషయం చెబితేచాలు. అది మన రైతుల ప్రయోజనాలను పెద్దగా పట్టించుకోలేదు. జమీందార్లనీ, షావుకార్లనీ అదుపుచేయడానికి అందులో సూత్రమేదీలేదు. చివరిసారిగా ఫైజ్‌పూర్‌లో కాంగ్రెస్ వ్యవసాయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇది కరాచీ మేనిఫెస్టోకు అనుబంధం. అందులో మాత్రం జరిగిందేమిటి? దాన్ని గురించి ఆలోచించేముందు అది ఎందుకు జరిగిందో తెలుసుకుందాం. లక్నోలో పండిత నెహ్రూ వ్యవసాయ కార్యక్రమం కావాలన్నారు. ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నివేదికను దేన్నీ తయారుచేయలేదు.

## రైతుకూలీలు, గ్రామీణులపట్ల నిర్లక్ష్యం

ఫయిజ్‌పూర్‌లో ఒక్క తీర్మానం చేయాలని మేము పట్టుబట్టాము. వారు సిగ్గుపడ్డారు. దాని మీద గందరగోళం జరిగింది. రైతులు ఊరేగింపు జరిపారు. రైతు కాంగ్రెస్ సదస్సు జరిగింది. దాని ఫలితమే అగ్రేరియన్ కార్యక్రమం. అది గూడా తాత్కాలికమే. రైతులను తృప్తిపరచడానికేమీ కాదు. కాంగ్రెస్ ప్రతి భారతీయుని రిప్రజెంటు చేస్తుంది. బ్రిటిష్‌వారూ, బ్రిటిష్ కంపెనీలు గూడా భారతీయ పౌరసత్వం పొందవచ్చు. అదుగో, అట్లాంటివాళ్లనే మన కాంగ్రెసు ప్రతినిధులుగా చేస్తున్నది. అందుకే వ్యవసాయక కార్యక్రమం తాత్కాలికమైనది. ప్రోగ్రామ్‌గాని రైతులను తృప్తి పరచేందుకు చర్యలేవీ లేవు. అట్టి పరిస్థితులలో రైతుల మద్దతును కాంగ్రెస్‌పార్టీ

ఎక్కడ చూచినా కాంగ్రెస్‌వారే, వారు ఛాందసులు, రైతులతో, కూలీలతో సంఘటితపరచి పార్టీ నడపడం సాధ్యమా అని ప్రశ్నిస్తున్నారు. నిన్నగాక మొన్న పండిత నీలకంఠదాసు రైతుసంఘాలు పెచ్చుమీరుతుంటే కాంగ్రెస్ పార్టీ దేశంలో బలం పుంజుకోజాలదని స్టేట్‌మెంట్ యిచ్చాడు. అసలు రైతులు కాంగ్రెస్ పార్టీలో చేరతారా అని సందేహం వెలిబుచ్చాడు. ఒరిస్సాలో పరిస్థితి అదయితే దేశమంతటా గూడా పరిస్థితి అదేవిధంగా వుందని అనుకోవచ్చు.

50 సంవత్సరాల మనుగడ తర్వాతగూడా రైతులు కాంగ్రెస్ పార్టీ కాదని రైతుసంఘాలలోనే చేరాలని ఎందు కనుకుంటున్నారు? మన పార్టీ నాయకులు ఆలోచించాలి. వారు రైతుసంఘాలలో చేరడం ద్వారా రాజకీయ స్వాతంత్ర్యమేగాక ఆర్థిక స్వాతంత్ర్యాన్ని గూడా పొందగలమని ఆశిస్తున్నారు. తాత్కాలికంగా కాంగ్రెస్‌పార్టీ, రైతుసంఘాలు గూడా రాజకీయ స్వాతంత్ర్యానికే పోరాడుతున్నాయి. కాని అంతకన్నా ఆర్థిక స్వాతంత్ర్యానికి పెద్దపీట వేశాయి. అందువల్ల సంకుచిత ప్రయోజనంమాని బహుళార్థసాధకమైన రైతుసంఘాలలో చేరాలని వారి ఆలోచనా పరిధిలో వారు ఆలోచించి నిర్ణయించారు. అంతేకాక కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వరుసుం పావలా చెల్లించాలి, రైతుసంఘంలో అయితే అణామాత్రమే (0.06పై). అందువల్ల మా సలహా పాటించి కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వ రుసుం అణాచేసి, రైతుసంఘాల సహకారాన్ని పొంది వారిద్వారా లక్షలాదిమంది రైతుసోదరులను కాంగ్రెస్ పార్టీలోనికి తీసుకురావాలి.

## రైతుకూలీలు లేనిదే కాంగ్రెస్ లేదు

పట్టణాలలో ఎక్కడకు పోయినా కాంగ్రెస్ పార్టీవారు కార్మిక సంఘటనను గురించి పట్టించు కోవడంలేదు. బొంబేలోనూ ఇదే పరిస్థితి. కాంగ్రెస్ పార్టీ సభలకు గిర్నీకాంగారీలు ప్రదర్శన నిర్వహిస్తే దాన్ని నివారించడానికి పోలీసుల సహాయం కోరాం. వారి హృదయాలను చూరగొనడానికి అది పద్ధతికాదు. రైతుల, కూలీల మద్దతు లేకపోతే కాంగ్రెస్‌పార్టీ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదుర్కోలేదు. యూరప్‌లో బ్రిటన్ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నట్లు ఎందరో పేర్కొన్నా, అప్పటికీ అది చాలా శక్తివంతమైన దేశమే! 50 సంవత్సరాలుగా మనం చేయలేని పని ఇప్పుడూ చేయలేం. ప్రజల మద్దతు లేనిదే కుదరదు. పద్ధతులు మార్చువేయాలి. కాంగ్రెస్ సోషలిస్టులు చెప్పినట్లు కర్షక, కార్మికులలో వర్గచైతన్యాన్ని పెంపొందించాలి. ఛాందస కాంగ్రెస్‌వాదులు పారిపోకూడదు. మంచి సలహాని కాంగ్రెస్‌వాదులూ, దేశభక్తులూ తప్పనిసరిగా పాటించాలి. కాని వర్గచైతన్యం పెంపొందించడంవల్ల హింసాత్మక సంఘటనలు చెలరేగుతాయంటున్నారు. హింస పనికిరాదని మనం నచ్చచెప్పాలి. వర్గచైతన్యానికి హింస అవసరమేమీ కాదు. పూర్తి స్వరాజ్యం అహింసాయుతంగా మనం పొందవచ్చునని గాంధీజీ చెప్పినప్పుడు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని గూడా అహింస ద్వారానే పొందవచ్చు. జాతీయ చైతన్యంలానే వర్గచైతన్యం గూడా, ఒక

చట్టం అమలులో ఉన్నంతకాలం అది అసాధ్యం. అందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలలోనికి చొచ్చుకుపోయి వారి మద్దతు సంపాదించాలి. ఈ డిమాండ్ల సాధనకు మీ పొరుగున వున్న మలబార్ ప్రాంతం వారు వేలాదిగా కాంగ్రెస్‌పార్టీ వెనుకకు, కమ్యూనిస్టు పార్టీ వెనుకకూ మరలుతున్నారు. లక్షలాదిమంది తమ కమతాలను గాలికి వదలి వారి డిమాండ్లను ఇంకోరూపంలో చెప్పే మీటింగులకు హాజరవుతున్నారు. వారి కనీస కోర్కెలకు మద్దతునిచ్చి కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య ఆదర్శాన్ని కాంగ్రెస్‌పార్టీ చేపడితే వారు ఇంకెంతగానో ఉత్తేజితులవుతారు.

వారిలో చైతన్యాన్ని రగిల్చి వారి హృదయాలలోని సమధికోత్సాహాన్ని మద్దతుగా పొందగలిగితే భారత జాతీయ కాంగ్రెస్ అనతికాలంలోనే బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఓడించగలదు. ప్రజా సత్యాగ్రహాన్ని గురించి వివరిస్తారు. పాఠశాలలను, వైద్యశాలలను, డాక్టర్లను బాయ్‌కాట్ చేయటం కాదు. ఇంకా ఎక్కువ కావాలి. వారి వెనుక ఉన్న వ్యవస్థను నాశనం చేయాలి. పన్నుల నిరాకరణ ఉద్యమాన్ని రైల్వేలలోనూ, గనులలోనూ, పనిమానివేసి ప్రభుత్వానికికట్టే ప్రతి పైసా మన జాతీయ ప్రభుత్వం నష్టపోతున్నదని వారికి నచ్చచెప్పి, దీనికి వ్యతిరేకంగా పనిచేసేవారిని ద్రోహులుగా పరిగణించి అట్టి జాతీయ ప్రభుత్వాన్ని అప్పటికప్పుడే స్థాపిస్తే వారు నవ్వుతూ పన్నులు జాతీయ ప్రభుత్వానికి చెల్లిస్తారు. అది అసంభవం కాదు. 1920-21లో బార్డోలీ రైతులు సత్యాగ్రహం చేసినప్పుడు జమీందార్లు, ప్రభుత్వం, నాలుగోవంతు కూడా వసూలు చేయలేకపోయారు. కొందరు వెన్నుపోటు పొడవకపోతే ఏవిధంగా జరిగేదో. ఆనాడు మహాత్మగాంధీ బార్డోలీలో మాత్రమే పన్నులు చెల్లించవద్దన్నారు. కాని దేశవ్యాప్తంగా అది అమలు జరిగింది. మహాత్మాగాంధీ 1932లో రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్సు అనంతరం జైలులో పెట్టినప్పుడు ఇచ్చినట్లుగాక నిజమైన మేనిఫెస్టోనిస్తే కార్మికులు, కర్షకులు, జనబాహుళ్యమంతా ఆచరిస్తారు. ప్రజా విప్లవానికి జోహారు చేసి పాత్రో, బొబ్బిలిరాజా, సి. ఆర్.రెడ్డి మొదలైనవారంతా దాసోహమని అడిగినంత తమకున్నది గుమ్మరించి వేస్తారు. ఆ ఆలోచనతోనే కిసాన్ ఉద్యమం, మజ్దూర్ ఉద్యమం ప్రారంభించబడ్డాయి. అందుకే కాంగ్రెస్, కాంగ్రెసేతరుల మద్దతుకోసం ప్రయత్నిస్తున్నాము. నాన్ కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్ వారంత మంచివారు కాకపోవచ్చు. కాని వారి మద్దతు కూడా ఈ జంట వ్యవస్థకు కోరుతున్నాము. అది జరిగితే జన బాహుళ్యం మద్దతు మనకు లభిస్తుంది. ఎంతో తేలికగా, త్వరగా, గొప్పగా కూడా కామ్రేడ్ కమలాదేవి చెప్పినట్లు ఇష్టం ఉన్నవారు ఈ సమావేశానంతరం నన్ను కలవవచ్చు. ఈ వ్యవస్థ ఏవిధంగా సక్రమంగా నిర్వహించవచ్చునో చర్చించవచ్చు. కర్షకోద్యమంలో కమలాదేవి తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించారు. మదరాసులో ఆలిండియా కిసాన్, వర్కర్స్ కాన్ఫరెన్సును నిర్వహించినప్పుడు ఆమె దాన్ని ప్రారంభించి ఆశీస్సుల నందించారు. తరువాత కొంత గందరగోళం జరిగి

# ఆగస్టు, 15 : కిసాన్, మజ్దూర్ ప్రజారాజ్య సౌధ నిర్మాణానికి పునాదిరాయి కావాలి

## స్వతంత్ర భారత వీరజాతికి ఆచార్యరంగా జోహార్లు

**(ఇండియాకు స్వాతంత్ర్యం లభించిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్న ఆచార్య రంగాజీ 15–8–1947న భారత ప్రజల కిచ్చిన సందేశాన్ని ఈ దిగువ ప్రచురిస్తున్నాము........ ఎడిటర్)**

ఈ సంవత్సరం ఆగస్టు 15 మహోత్కృష్ట పర్వదినం. ఆ రోజున భారతజాతి యావత్తూ తన సంతోషాన్ని వెల్లడించడం చాలా సముచితమైన విషయం. ఇన్నాళ్ళకారోజున భారతీయులు శతాబ్దాలు తరబడిగా తమ్ము బంధించి ఉంచిన దాస్యపాశాలను తెగద్రెంచుకో గలుగుతారు. ఆనాటితో ఈ జాతిని ఆవరించిన అయోమయ సామ్రాజ్యకోశం చిన్నాభిన్నమై పోతుంది. 700 సంవత్సరాలుగా ఉత్తరంనుంచి ఈ దేశం నిర్విరామ దండయాత్రలు సలిపిన దుందుడుకు మూకల తాకిడికీ, శతాబ్దద్వయ బ్రిటిష్ దాస్యానికే గురి అయి నలిగి నలిగి విసుగెత్తి ఇక మీద ఒక్క నిమిషం కూడా భరించలేని తీవ్ర ఆవేశంతో, నూతనోత్తేజంతో సమధికోత్సాహంతో సజీవమైన వినూత్న జాతి ఒకటి ఆనాడు ఆవిర్భవిస్తుంది. భారతజాతికి ఆగస్టు 15 మరొక దీపావళి పండుగ అవుతుంది. జరాసంధుడు పతనమై మాగధీయ సామ్రాజ్య బంధంనుండి ప్రజాకోటి విముక్తి పొందినందుకు భారతీయులు కోట్లకొలది సంవత్సరాలనుండీ పండుగ చేసుకుంటున్నారు. ఆగస్టు 15 కూడా దాస్యవిముక్తి పర్వంగా జాతీయ పునర్జన్మ పర్వంగా తరతరాలు ఆరాధింపబడుతుంది.

### స్వరాజ్య లక్ష్యనిర్ణయం

నలభై ఏళ్ల క్రితం లార్డ్ మోర్లీ గ్లాడ్‌స్టన్‌ల నాయకత్వంలో బ్రిటిష్ లిబరల్ పక్షంవారు భారతదేశంలో బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకు నిరాకరిస్తున్న రోజుల్లో ఈ దేశం భవిష్యత్తు ఎంత అంధకారమయంగా కనిపించిందో ఆలోచిస్తే బ్రిటిషు పార్లమెంటు విముక్తి చట్టాన్ని ఆమోదించక తప్పిందికాదనీ, దాన్నే ఇప్పుడు భారత స్వాతంత్ర్య చట్టం అని పిలుస్తోందనీ తృప్తిపడటం నిర్హేతుకం కాదు. కాని 1906లో



1926లో ఆక్స్‌ఫర్డ్‌లో ఆంధ్రులతో - కూర్చున్నవారు : సర్వశ్రీ డాక్టర్ ఎస్.రాధాకృష్ణన్, కె.గోపాలస్వామి (ఆంధ్రా యూనివర్శిటీ మాజీ రిజిస్ట్రార్) శ్రీమతి భారతీదేవి రంగా, ఎల్.వి.బి.చౌదరి 'ఎక్స్ ఇనకంటాక్స్ కమీషనర్) డా॥ మురహరి (ఎక్స్ యానిమల్ హస్బెండ్రీ డైరెక్టర్)

నిలుచున్నవారు: సర్వశ్రీ ఓ.పుల్లారెడ్డి (ఎక్స్ డిఫెన్స్ సెక్రటరీ, రిజిస్ట్రార్, ఎ.పి.ఎగ్రికల్చరల్ యూనివర్శిటీ) వి.ఎస్.కృష్ణ (ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్) ఆచార్య రంగాజీ, యల్.వి.బి.చౌదరి (బారిస్టర్)

నోత్సాహాన్నీ కలిగించే సుదినం. ఈ దేశం ప్రపంచానికి ప్రసాదించిన నిరుపమాన సత్యాగ్రహాయుధం సాధించిన అఖండ గౌరవ విజయాలకు ఆ రోజు నిదర్శనం. ఇంతేకాదు. మనవలె నిర్మాణమార్గంలో కృషి చెయ్యడం ద్వారా స్వాతంత్ర్యం సాధించుకోవచ్చునని ఈనాటికే అస్వతంత్ర స్థితిలోపడి మ్రగ్గుతున్న వలసదేశాలకూ, వర్ణజాతులకూ ఆ రోజు గాఢ విశ్వాసం కలిగిస్తుంది.

ఆ రోజున 40 కోట్ల ప్రజలు పోయిన తమ రాజకీయ వ్యక్తిత్వాన్ని తిరిగి పొందగలుగుతారు. ఈ మహత్తర సన్నివేశం మూలంగా ఇదివరలో సామ్రాజ్య దమననీతివల్ల భూగర్భంలో దాగిన ఆశావిశ్వాస స్వాతంత్ర్య మహాశక్తులన్నీ నిర్నిద్రోత్సాహంతో బయటపడతాయని నేను నమ్ముతున్నాను. ఆ రోజు నుంచీ ప్రపంచ మానవకోటిలో ఐదవవంతైన ఈ జాతి యొక్క దిగంత వ్యాప్త స్వాతంత్ర్య విజయాత్మక ప్రపంచంలో అన్ని సంఘాలలోనూ, ఇతర దేశాల విదేశీ కార్యాలయాలలోనూ ప్రవేశించి కరుణామూర్తి మహాత్మాగాంధీ ధరించిన ప్రేమజ్యోతిని ముందిడుకొని తన యావచ్ఛక్తిని వినియోగించి ఐక్యరాజ్య సమితి మార్గదర్శకం కాగలదు. ఆ శుభసమయం ప్రపంచ చరిత్రలోనే పరిగణనీయ సంఘటన కాగలదు.

అందుచేత భారతదేశం ఈనాడు సాధించిన మహత్తర విజయంకోసం మనం చెయ్యవలసివచ్చిన త్యాగాన్ని గూర్చి విచారించవలసిన అవసరమేమున్నది?

## మన పోరాటం ప్రత్యేకత

నిజానికి మనం చేసిన త్యాగం ప్రపంచంలో వివిధ దేశాలు తమ తమ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలతో పోల్చిచూస్తే అత్యల్పమైనది. మనం చాలా సులభంగా స్వాతంత్ర్యాన్ని సాధించాము. మన పోరాటం కూడా ఇతర దేశాలతో పోల్చి చూస్తే అత్యల్ప కాలం జరిగింది.

ఇతర దేశాలు విజయం పొందాయంటే వారి శత్రువుల ఓటమితో సర్వనాశనము అయ్యారు. ఆయాదేశాలు విజయాన్ని పొందడంలో కొత్తగా ఉద్భవించిన స్వతంత్ర దేశమంటే ఓడిపోయిన సామ్రాజ్యదేశానికి విద్వేషం ప్రబలేది. కాని మనదేశం విషయంలో మహాత్ముని నాయకత్వంలో మనం సాగించిన శాంతి సమరం ద్వారా మన్ని బంధించి మనతోడి పోరాటంలో ఓడిపోయిన సామ్రాజ్యదేశమే మన విముక్తికి హృదయపూర్వకముగా సంతోషించడం తటస్థించింది. ఆగస్టు 15 ప్రపంచచరిత్రలో వినూతన శకానికి చిహ్నం కాగలదు. ఈ శకంలో అంతకుముందు యజమానీ, బానిసగా ఉన్నవారు, విజితుడూ, జేతా ఇద్దరూ కూడా కేవలం సమానులుగానే కాక స్నేహితులవలె పరస్పర ఆలింగనము చేసుకుని చేయీ చేయీ కలిపి ప్రపంచ దేశాలన్నిటిలోనూ సర్వమానవ శాంతి సౌభాగ్యాలకై అన్యోన్య సహకారంతో కృషి చేసే ఆదర్శదేశాలుగా పరిణమిస్తాయి. అటువంటి పర్వదినం ఆవిర్భవించడానికి కారకులైన భారత స్వాతంత్ర్యయోధులకూ మహాత్మాగాంధీ మానవలోకం యావత్తు కృతజ్ఞం

కూడా ఒకటిగా పరిగణింపబడే మహదవకాశం దానికి ఆగస్టు 15న మొట్టమొదటిసారి లభిస్తుంది. ఆ రోజున మన కార్మిక-కర్షక ప్రజానీకం యావత్తూ స్వలాభపరాయణు లందరినీ సవాలు చేస్తుంది. దోపిడీగాండ్రకందరినీ తొలగిపోవడానికి సిద్ధంగా ఉండండని నోటీసు ఇస్తుంది. ఆ రోజునుంచీ వారు సాంఘిక విప్లవం లేవదియ్యడానికి కృషి చెయ్యడంలో నిమగ్నులౌతారు. బ్రిటీషు నిరంకుశత్వానికి ఆ రోజుతో ఉద్వాసన చెప్తారు. అధిక భారముతో క్రుంగి, వంగిన తమ వెన్నెముకను సరిచేసుకొని నిటారుగా నిలబడి సాంఘిక స్వాతంత్ర్యం పొందడంద్వారా అన్ని విషయాలలోనూ అశోకుని ఆదర్శాల ఔన్నత్యం అందుకోవడానికి నిరంతరం కృషి సల్పుతారు.

ఇందుకోసమే ఆగస్టు 15 విముక్తిపర్వదినానికి నా హృదయపూర్వక ప్రణామా లర్పిస్తున్నాను.

ఈ శుభసమయంకోసం దాదాపు 25 సంవత్సరాల నుంచీ నేను ఎదురు చూస్తున్నాను. ఆనాడు నా కార్మిక -కర్షక సోదరుల నందరనూ ఇంగ్లండు, రష్యా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, డెన్మార్కు, స్కాండినేవియా మొదలయిన దేశాలలో తోటి కష్టజీవులు సాధించిన దానికంటే ఎన్నోరెట్లు ఎక్కువగా మీరు సాధించవలసిన దెంతో ఉన్నదని ఉద్బోధించటము కోసం తహతహలాడుతున్నాను. భారత కష్టజీవులు తమ్ము పీల్చిపిప్పిచేస్తున్న పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఉద్యమము సాగించడానికి బ్రిటీష్ సామ్రాజ్య బంధవిముక్తి ప్రథమావసరమయిందే అని చూస్తూ చూస్తూ ఊరుకోలేక ఇదివరకెన్నో పర్యాయాలు, ఇది త్వరలో విరగడయి పోవాలని మనసారా తిట్టుకొన్నాను. చిట్టచివరి కెట్లాగైతేనేం ఆ విముక్తి దినం వచ్చింది. కాని ఆ రావడం కేవలం శుభం అని ఎంచుకోవడానికి వీల్లేని పద్ధతిలోనే వచ్చిందనుకోండి. అయినప్పటికీ అందులో శుభం లేకపోలేదు. దాని వల్ల మన నిర్మాణశక్తులన్నీ విజృంభించడానికి అవకాశం కలిగింది. అప్పటిలో మన విప్లవశక్తులు కూడా పైకుబికి వస్తాయి. మహాత్మాగాంధీ నిర్మాణ కార్యక్రమపంథాలో సర్వాత్మనా ఏకమై మన ఉద్యమం సాగించడానికి ప్రోత్సాహం కలుగుతుంది. అయితే అకస్మాత్తుగా ఈ శక్తులన్నీ విడుదల పొందడంవల్ల అంతఃకలహాలూ, తదితర ప్రమాదాలూ సంభవించే అవకాశం కూడా లేకపోలేదు. కాని అటువంటి ప్రమాదము రాకుండా నిర్మాణ విధానాలతో, నూతన రాజనీతిజ్ఞతతో, సరికొత్త ప్రచార సాధనాలతో, విప్లవోద్యమ శిక్షణ కేంద్రాలు స్థాపించి ప్రజా బాహుళ్యానికి క్రమశిక్షణ ఇచ్చి ప్రజాస్వామిక కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య మహాసౌధ నిర్మాణానికి ఆగస్టు 15న పునాదిరాయి వేయించడంలో మన ప్రజలకు సహాయం చెయ్యవలసిన బాధ్యత దేశంలో సాంఘిక విప్లవం తేవాలని బద్ధకంకణులైన దేశసేవకులదై వున్నది.

అవరోధాలు లేకుండా తమ ఉద్యమం విజయవంతంగా సాగించడానికి ఆగస్టు 15 శుభసమయం కాబట్టి ఆ రోజును సాంఘిక విప్లవాదులందరూ ఆరాధించాలి.

# సెంట్రల్ అసెంబ్లీపై త్రివర్ణ పతాకం

**(1934 సంఘటన)** —ఆచార్య రంగా

కేంద్ర విధాన సభ్యులం మేము కొంతమందిమి కేంద్ర విధాన సభమీద, బ్రిటిష్ యూనియన్ జాక్స్ పెత్తనాన్ని సహించలేక పోతున్నాము. ఈ విధాన సభకు ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధులం మేము. మమ్మెు ఎన్నుకున్న వారందరూ బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని ఎదిరించి భారత స్వాతంత్ర్య సాధనకు నడుము కట్టినవారు. అందువల్ల మేము ఈ బ్రిటిష్ పతాకాన్ని ఆవిష్కరించిందెవరని ప్రశ్నిస్తున్నాము. సభాపతి ఆవిష్కరించారా? లేక ఆవిష్కరించడానికి అనుమతించారా? ఆవిష్కరణకు ముందు సభ అనుమతిని పొందారా? అని మేము నిలదీసి అడుగుతున్నాము.

ఆ మిట్టమధ్యాహ్నం మేము ముగ్గురమూ అంటే నేనూ, ఆగ్రానుండి "దైనిక సైనిక్" సంపాదకులు శ్రీ పల్కీవాల్, లక్నోకు చెందిన మోహనలాల్ సక్సేనా విషయం తెలుసుకుని దిగ్భ్రాంతి చెందాము. మా ప్రశ్నకు హోమ్‌శాఖ కార్యవర్గ సలహాదారు సమాధానమిస్తూ ఈ పతాకావిష్కరణకు సభనుండిగాని, బ్రిటిష్ ప్రభుత్వ అనుమతిగాని, ప్రత్యేక ఉత్తర్వుగాని పొందకుండానే జరిగిందని తెలిపారు.

మేము ముగ్గురము బ్రిటిష్ సామ్రాజ్యవాద దౌర్జన్యాన్ని ఎదుర్కోవాలని నిశ్చయించి, మా కాంగ్రెసు స్వచ్ఛంద సేవకుల సహాయంతో, ఈ సమయంలో మేము మామూలుగా అనుసరించే పద్ధతిలోనే యూనియన్ జాక్‌ను తొలగించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాము. ఇదేవిధంగా చాలా బహిరంగ ప్రదేశాలలో జరుపబడింది. ఈ కార్యక్రమంలో ఎందరో కాంగ్రెస్ స్వచ్ఛంద సేవకులు లాఠీదెబ్బలు రుచిచూచారు. కారాగారవాసం చేశారు.

జెండాకర్రపద్దకు మేము చేరుకుని, అది చాలా బరువుగా ఉన్నట్లు గ్రహించాము. కొంతమంది బలవంతుల అవసరం కలిగింది. అక్కడ దృఢమైన కాపలాదారులు యిద్దరి సహాయం కోరాము. మేము అయిదుగురం కలిసి జెండాను తీసి క్రిందికి విసిరివేశాము. ఆ పని చేసేటప్పుడు మాకు కలిగిన సంతోషం చెప్పనలవికాదు. మేము ముగ్గురం క్రిందికిదిగి సమావేశపు హాలులోకి ప్రవేశిస్తూ, "డౌన్ విత్‌ది యూనియన్ జాక్" "హెయిల్ నేషనల్ ఫ్లాగ్," "మహాత్మాగాంధీకీజై" అని పెద్దపెట్టున నినాదాలు చేశాము. మాతోపాటు కాంగ్రెస్ సభ్యులందరూ "వందేమాతరం" అని నినాదం చేశారు.

దీనికి అభ్యంతరం తెలిపిందిగదా! అయినా మనవారు జాతీయజెండాను ఎగురవేస్తూనే ఉన్నారు అని గాంధీజీ అన్నారు.

దానికి సమాధానంగా నేను "మనం యిప్పటికే చాలా ఓర్పు వహించాము. నైతికమైన అధికారం లేకుండా వారు మన పార్లమెంటుమీద బ్రిటిష్ పతాకాన్ని ఎగురవేస్తే సహించేది ఎలా? అదీగాక సభాపతి నుండి గాని, వారు అనుమతి పొందలేదు గదా" అన్నాను.

మన బానిసత్వాన్ని ఎత్తిచూపించినట్లు ప్రభుత్వ భవనాలమీద యూనియన్ జాక్ ఎగరడం మేము సహించలేక పోయినాము. మన యిళ్ళమీద వారి జండా ఎగరడం భరించేది ఎలా? పార్లమెంటు భవనమంటే మన స్వంత యింటికంటే ఎక్కువ గదా! అందులో ప్రజాప్రతినిధులకు! మీ ఉద్దేశంలో "రాక్షస పద్ధతుల ననుసరిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వ దహనకాండకు మేము యిచ్చిన సమాధానం సరియైనదే కదా" అన్నాను.

అసెంబ్లీకి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించిన శ్రీ విఠల్ భాయ్ పటేల్ సాహసోపేత చర్యకు యిది ప్రతిస్పందన గదా! అదీగాక సభ అనుమతి లేకుండా ఆ పనిచేశామని వారే ఒప్పుకున్నారు గదా! వారు మనకు చేసిన ప్రతి అవమానపూరిత చర్యకు ప్రజలచేత ఎన్నుకొనబడిన మేము చూపిన తిరుగుబాటు మీ ఆశయాలకు అనుగుణమే అని వాదించాను.

బాపూ ఒక్క నిమిషం ఆలోచించి నావంక ఆప్యాయంగా చూచారు. విఠల్‌భాయ్, సుభాష్‌లవలె నీవు గూడ మన సత్యాగ్రహానికి ఎంతో సాహసోపేత విధానాన్ని జోడించావన్నారు. నేను ఊరట చెందాను. అలా కాకుండా మన కాంగ్రెస్ మంత్రి వర్గాల సర్దుబాటు ధోరణికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నామని మందలిస్తారేమోనని భయపడ్డాను.

కొంచెం సాహసంతో "మేము కేంద్ర విధానసభలో బ్రిటిష్ ప్రభుత్వంతో సహకరించదలచలేదు. పైగా బ్రిటిష్ వాడా "మా ఓర్పు నశించింది. నీవు అతి త్వరలో మా భూభాగాన్ని విడిచిపెట్టు. నీ జెండాని చంకని పెట్టుకుపో" అని వారికి తెలియజేయటం మా విధి అన్నాను బాపూజీతో.

బాపూ నిజమైన ప్రజాస్వామ్యవాది. ఇతరుల అభిప్రాయాలకు విలువ యిస్తారేగాని తన అభిప్రాయాలను బలవంతంగా నెత్తిన రుద్దరు. అందువల్ల యిక వాదించకుండా గాంధీజీ "రంగాజీ మీరు మీ మిత్రులు చేసిన పనికి హర్షిస్తున్నాను. మన జాతి శ్రేయస్సుకు అంకితమైన మిమ్మలను చూచి గర్వపడుతున్నాను" అన్నారు.

పూర్తి సామ్యవాదాన్ని సాధిస్తే పనివారందరూ దోపిడీనుండి తప్పింపపడి స్వయం ఉపాధికలవా రవుతారు. యుగోస్లోవియాలోని వారికివారే భాగస్వాములు, పనివారు, ప్రభుత్వం స్థానిక ప్రభుత్వం మాత్రమే. పాశ్చాత్య దేశాలకు చెందిన మార్క్స్, లెనిన్, ఇతర సోషలిస్టుల కాలంలో ఈ విధానం లేదు. వారిలో కొందరు కమ్యూనిస్టులమనీ, సోషలిస్టులమనీ చెప్పుకుంటారు. కార్మికులందరికీ అటువంటి స్థితి కావాలని వారు కోరతారు. కాని అదే సమయంలో పశ్చిమదేశాలలో పారిశ్రామిక రంగాన్ని పెట్టుబడిదారులు తమ అధీనంలో ఉంచుకుని పాలిస్తున్నారు. అందువల్ల వారిని తొలగించా లనుకున్నారు. రష్యాలో కార్మిక నియంతృత్వంతో వీరి పీడ వదిలించుకున్నారు.

## అందరూ సామ్యవాదులే!

అదేవిధంగా మనకు సాధ్యపడాలంటే చైనాలో మాదిరిగా మన జనాభా పెరుగుదలను పూర్తిగా అరికట్టవచ్చు. ఆవిధంగా మనం చేస్తే అందరినీ, అన్నిటినీ అదుపులోకి తీసుకోవచ్చు. కాని రష్యన్లు గూడా పునరాలోచన మొదలుపెట్టారు. మనదేశంలో ప్రజాస్వామ్యవిధానంలో అధికార వికేంద్రీకరణ జరిగింది. పూర్వపు జనసంఘం వారుగూడా సామ్యవాదాన్ని బలపరిచే స్థితివచ్చింది. మత దురహం కారులుగూడా సామ్యవాదాన్ని గూర్చి మాట్లాడుతారు. వారూ సామ్యవాదులమే నంటారు. అందువల్లనే 20 సూత్రాల కార్యక్రమం రూపొందించబడింది. ఆర్థికంగా, రాజకీయంగా సామ్యవాద పద్ధతిని మన ముందుంచింది ఇందిరాజీ. దేశ వ్యాప్తంగా దరిద్రనారాయణ సేవ అనే గాంధేయ దృక్పథానికి ఇది పసిబిడ్డ మాత్రమే. రెండు తరాలుగా మనం ఆ విధానానికి కట్టుబడి ఉన్నాము. అందులో అభిప్రాయ భేదాలు లేవు. మన దేశంలో కొన్ని రాష్ట్రాలలో ప్రతిపక్షాలు పరిపాలిస్తున్నాయి. వారంతా ఈ 20 సూత్రాలను అమలు చేయడంలో నిమగ్నులయి వున్నారు. అమలు విధానంలో తేడాలు ఉన్నా ప్రయాణంలో ఒకరితో మరొకరు పోటీ పడుతున్నారు. ఆ పోటీ ఆరోగ్యకరమే! ఈ కార్యక్రమం అమలుకే ప్రణాళిక రూపొందించబడింది. కాని కాలం నిర్దేశింపబడాలి. అందుకే 5 సంవత్సరాలకు రూపొందించారు. కాని మనం ప్రభుత్వం ప్రణాళికా సంఘం కార్యక్రమం ఫలభంగా సమర్థవంతంగా అమలు జరగాలంటే తమ దృక్పథాన్ని మార్చుకోవాలి. పబ్లిక్ రంగం, ప్రయివేట్‌రంగం, స్వయం ఉపాధిరంగం, సహకార రంగం వీటికి సరియైన ప్రాతినిధ్యం కల్పించాలి. ఆవడి కాంగ్రెస్ ముందునుంచీ జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో గూడా సామ్యవాద ప్రజాస్వామ్య విధానాన్ని బలపరిచారు. నెహ్రూతోసహా మేమంతా సహకారకామన్వెల్తు ఏర్పాటుకు సుముఖులం. అందువల్ల సహకార సామ్యవాద విధానానికి మన ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మద్దతు తెలపాలి మనమంతా.

బలపడాలి. సంఖ్య పెరగాలి. వాటిని నిర్వహించే వారికి ప్రోత్సాహం కావాలి. రాజకీయ వివాదాల కారణంగా వారు చిక్కుల్లో పడుతున్నారు.

ఈ సంస్థలతో మనం బలం పుంజుకున్న తరువాత ప్రాథమిక విద్యపైన శ్రద్ధ వహించాలి. ప్రాథమిక విద్య విషయంలో ప్రణాళిక సంతృప్తికరంగాలేదు. ఫార్మల్, నాన్-ఫార్మల్ అని విద్య రెండు విధాలు. గ్రామ పంచాయితీలలో, సహకార సంస్థలలో, చౌకధర దుకాణాలలోనూ గూడా రేడియోలు, టెలివిజన్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నాన్-ఫార్మల్ ప్రాథమికవిద్యను ద్విగుణీకృతం చేయవచ్చు. అక్కడ వారు విద్య నేర్చుకోవచ్చు. వాళ్లకి శ్రుతపాండిత్యం అబ్బుతుంది. రేడియో ద్వారా విద్యా విషయక కార్యక్రమాలను వారు వినవచ్చు. టి.వి. కార్యక్రమాల ద్వారా దృశ్య పండితులు కావచ్చు. ప్రాచీనకాలంనుండీ ఈ తరహా విద్యా విధానం మన దేశంలో అమలులో ఉన్నది. కొత్తగా వచ్చిన పరికరాల ద్వారా ఈ విధానాన్ని ఆధునికీకరణం చేయవచ్చు. పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు పని చేస్తున్నాడని తరుచుగా ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు ఉపాధ్యాయుడులేని పాఠశాలల కంటే ఏకోపాధ్యాయ పాఠశాలలు నయం. మేమంతా ఏకోపాధ్యాయ పాఠశాలల్లో చదువుకున్న వారమే. అందువల్ల దాన్ని గురించి గొడవ చెయ్యాల్సిన అవసరంలేదు. ప్రణాళికా రచయితలకు పెద్ద పెద్ద భవనాలు కావాలి. భవనాల నిర్మాణానికి నిధులు కావాలి. యుద్ధానంతర కాలంలో యూరప్ ఖండంలో విశ్వవిద్యాలయాల స్థాయిలో గూడా తగినన్ని పరికరాలులేవు. అదేవిధంగా మన దేశంలో గూడా పాఠశాల భవనాలులేని వాళ్ళు మర్రిచెట్ల క్రింద, వేపచెట్ల క్రింద, నీడ ఉన్న చోటల్లా పాఠశాలను ఏర్పాటు చేయవచ్చు. ఎక్కువమంది ఉపాధ్యాయుల్ని నియమించడానికి తగినన్ని నిధులు లేకపోతే ఒకే ఉపాధ్యాయుని నియమించవచ్చు. మన దేశంలో ఎంతోమంది నిరుద్యోగులైన విద్యాధికు లున్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, వారిని ఉపాధ్యాయులుగా పనిచేయమని విజ్ఞప్తిచేసి ఎప్పుడు నిధులు సమకూరితే అప్పుడు వారికి ప్రతిఫలం ముట్ట చెప్పగలమని వాగ్దానం చేయవచ్చు. లక్షలాదిమంది అటువంటివారి సహాయంతో ప్రాథమిక విద్యారంగంలో ఎంతో ప్రగతి సాధించవచ్చు.

## గృహ నిర్మాణం

గృహ నిర్మాణం విషయంలో గూడా ఇదే విధానం అవలంబించవచ్చు. ఖరీదుగల గృహ వసతి అవసరంలేదు. పట్టణాల్లో ఇళ్ళు పడి జనం చావకుండా మాత్రం సిమెంటుతో పక్కా గృహాలు నిర్మించ వలసిందే! కాని పల్లెల్లో పాకలు వేసి తడికలు, మట్టి అలుకుతో ఇళ్ళునిర్మించవచ్చు. ప్రతిదానికీ సిమెంటు కావాలనీ గోల. సిమెంటు అన్నిటికీ అవసరం లేదు. ఇదివరకంతా అలుకు మట్టినే వాడేవారు గదా! సిమెంట్ కావాలంటే గృహ నిర్మాణంలో ప్రణాళికలో అనుకున్నంత ప్రగతి సాధ్యం

జనం చనిపోవటం లేదు. బ్రతకటానికి మార్గం ఉన్నది. ఏదోవిధంగా బ్రతకటం నేర్చుకోవాలి. కాని వారికి వీలైనంతవరకు మంచినీటి వసతి కల్పించాలి. మంచినీటి సరఫరాకు ప్రాముఖ్యత నీయాలి. కాలుష్యాన్ని తొలగించాలి.

## రవాణా సౌకర్యం

రవాణా సౌకర్యాల విషయం ఈశాన్య రాష్ట్రాలను గమనించండి. నేను ఈమధ్య ప్రణాళికాశాఖ మంత్రిగారికి, ఆర్థికమంత్రిగారికి, రైల్వేల మంత్రిగారికి ఒక నోటు వ్రాశాను. ఈ ప్రాంతాలలో రాష్ట్ర ముఖ్యపట్టణాలకే రైల్వేలైన్లు లేవు. ఇక పల్లెల మాట సరేసరి, ఇట్టి పరిస్థితిలో మనకు సంతృప్తి ఎక్కడిది? రైల్వేల ప్రాముఖ్యతను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రోడ్ల విషయం, కొన్ని ప్రాంతాల్లో రహదారులేలేవు. నదులమీద, కాలువలమీద. వంతెనలు నిర్మించాలి. ప్రైవేటు వ్యక్తులు ముందుకు రావాలి. కంట్రాక్టర్లు ముందుకు రావాలి. వంతెనలను నిర్మించి ప్రయాణంచేసే వాహనాల నుండి సుంకం వసూలు చేయాలి. ఈవిధంగా 5, 10 సంవత్సరాలు చేయాలి. అమెరికన్లు ఈవిధంగా చేశారు. మంచి ఫలితాలు వచ్చాయి. మనం మాత్రం ఆ పని ఎందుకు చెయ్య కూడదు?

## పంచాయితీ రాజ్యం

ఇక పంచాయతీ రాజ్యం విషయం. కూకటివేళ్లనుండి మనం పెరగాలన్నారు నిజమే. ఈ విషయంలో భేదాభిప్రాయానికి తావులేదు. పంచాయితీ రాజ్యం విజయవంతం కావలసిందే. కులభేదాలవల్ల ప్రగతి సాధ్యం కావటంలేదు. సాంఘిక న్యాయం జరగాలి. ప్రజలలోనుండి 25 మంది సమర్థులను ఎంపికచేసి వారిలో 15 మందిని ఎంపిక చేయాలి. అందులో 5 సీట్లు వెనుకబడిన హరిజన, గిరిజనులకు కేటాయించాలి. మెజారిటీ వర్గాల దోపిడీని అరికట్టాలి. సహకార రంగంలో, పంచాయతీ రాజ్యంలో వయోజన వోటింగు వాంఛనీయం కాదు. మనం గూడా ప్రజాసేవ చేయాలి. హరిజనులతో, గిరిజనులతో, వెనుకబడిన తరగతులతో సరిగా మెలగడం నేర్చుకోవాలి. ఆపని మనమే చేయటంలేదు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రభుత్వం వారి ప్రగతిని సాధ్యం చేయవచ్చు.

ఇక ఆత్మగౌరవం. విషయం. జీవన ప్రమాణాల విషయం. డి. యం.కె. ఏం చేసింది? వీరేశలింగం మొదలైన సంఘ సేవకులు ఏం చేశారు? కులభేదాలు, మత భేదాలు విడిచి అందరూ అన్నదమ్ముల్లా మెలగాలి. ఈ రోజు మనం ఆ పని చేయటం లేదు. గత వైభవాన్ని గురించి మనం ఘనంగా చెప్పుకుంటాం. కాని గతం నుండి గుణపాఠం నేర్చుకోడానికి ప్రయత్నించం. యూనివర్శిటి గ్రాంట్స్ కమిషన్, 120 విశ్వవిద్యాలయాల సహకారంతో ప్లానింగ్ కమిషన్ ప్రజలలో ఆత్మగౌరవాన్ని పెంపొందించే కృషి చేయాలి అని రంగాజీ తమ ప్రసంగాన్ని ముగించారు.

పాలక ప్రతిపక్ష సభ్యులందరూ ఏకమై అభిప్రాయ సేకరణ అనంతరం, మెజారిటీ పాలసీలకు కట్టుబడి ప్రజాస్వామ్య పద్ధతికి మద్దతునిచ్చే మంచి రోజుకోసం నేను ఎదురుచూస్తున్నాను.

నిన్నటి రోజున నా గౌరవనీయులైన మిత్రులు అస్సాం గురించి యిటువంటి సూచననే చేశారు. ఆసూచన శ్రీ వాజ్‌పేయినుండి రావడం సమంజసం. ఎందువల్లనంటే శ్రీ వాజ్‌పేయి అస్సాం రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించి స్వయంగా తెలుసుకుని కాంగ్రెస్ పార్టీగాని, తదితర ఏ ఒక పార్టీగాని ప్రస్తుత పద్ధతిలో పరిపాలన సాగించలేవని అవగాహన చేసుకున్నారు. నేను గత 5 సంవత్సరాల నుండి ఈ సూచన చేస్తూనేవున్నా. ఎవరూ పట్టించుకోలేదు. అందువల్లనే నేను ప్రస్తుత పద్ధతిలోనే మెజారిటీగల పాలకపక్షం పరిపాలన సాగిస్తుంటే ఒక పార్టీ లేదా కొన్ని పార్టీల కలయికగల పక్షం ప్రతిపక్షంలో కూర్చునే ఈ పద్ధతితోనే తృప్తి చెందవలసి వచ్చింది.

వారివారి రాజకీయ సిద్ధాంతాలను దర్పణం పట్టేవిధంగా 700 పైగా సవరణలు ప్రతిపాదించారు. అన్నిటిలోనూ మేము ఎక్కడ పొరపాటు చేశాం? వారికీ, మాకూ అభిప్రాయ భేదాలు ఏవిషయంలో వున్నాయి? ఏ విషయాలలో వారు మాత్రమే రెటు. ఏవిధంగా వారైతే ఇందిరాజీకంటే సమర్థవంతంగా పరిపాలనా నిర్వహణ చేయగలుగుతారు? అనే విషయాలు మాత్రమే ఆ సవరణలలో పొందుపరుపబడి వున్నవి. వాటన్నిటినీ పూర్తిగా చదివాను. అందులో ఒక గౌరవనీయ సభ్యుడు, ఆయన సహచరులు కలిసి 90 సవరణలు ప్రతిపాదించారు. ఇంకొకరు 20 సవరణలు ప్రతిపాదించారు. ఈ రెండూకూడా కమ్యూనిస్టుపార్టీ రెండు విభాగాలకు సంబంధించినవే! నా గౌరవనీయ మిత్రులు శ్రీ మధుదండావతే గూడా చాలా సవరణలు ప్రతిపాదించారు. అవి అన్నీ తిరస్కరింపబడ్డాయని శ్రీ దండావతే అంటున్నారు. కాని ఆయనను, ఉల్లాసకరమైన గౌరవనీయురాలైన ఆయన భార్యను చూస్తుంటే నాకు ముచ్చటగా ఉంటుంది. వారిని చూచి నేను గర్విస్తుంటాను. భారతీయ దాంపత్యానికి వారు ప్రతీక. అందువల్లనే నేను ఎప్పుడైనా శ్రీ దండావతేతో విభేదించినప్పుడు బాధపడుతుంటాను. కాని ఆ విధమైన విభేదాలు తప్పనిసరి.

ఏ విషయాలలో మనం విభేదిస్తున్నాం? మనమంతా సామ్యవాదులంకాదా? మిత్రులు శ్రీ వాజపేయిగూడా వారి పార్టీచేత సామ్యవాదానికి అనుగుణంగా తీర్మానం చేయించారు! సరే జనతాపార్టీ ఎప్పుడూ సామ్యవాదానికి అనుకూలమే! కమ్యూనిస్టుపార్టీలవారు తామందరికంటే కొంచెం ఎక్కువ సామ్యవాదులం అనుకుంటారు. వామపక్షంవేపు ఎక్కువ మొగ్గుచూపుతున్నా మంటారు. లోక్‌దళ్ కూడా అనతికాలంలోనే జనతాతో కలవబోతోంది. వారి మధ్యలో కొద్దిగా అంతరాత్మ ప్రబోధంతో అభిప్రాయభేదాలు రేకెత్తినా సర్దుకుపోయి వారు గూడా

కొనసాగనిచ్చారు. వారంతటవారు ఎన్నికలు జరిపేదాకా వేచి వున్నారు. కాని గౌరవనీయులైన నా మిత్రులు వాజపేయి ఆయనకు సహజసిద్ధమైన హోదాతో ఎక్కడో ఏదో దౌర్జన్యం జరిగిందనీ, యింకెక్కడో ఏదో ప్రమాదం జరిగిందనీ ప్రభుత్వాన్ని రాజీనామా చేయమని పదే పదే కోరుతున్నారు. ప్రజాస్వామ్యంలో యిది ధర్మంకాదు, ఏమైనప్పటికీ శ్రీ వాజ్‌పేయి జ్ఞానం కలవారు. గత మూడు సంవత్సరాలలో యింకా ఎదిగారు. వక్తగా ఆయన సమర్థుడు. నేను ఆయనంటే ఎంతో యిష్టపడతాను. కొన్ని విషయాలలో పాక్షికదృక్పథంతో ఆయనను సమర్థిస్తానుగూడా. ఆయన మాట్లాడేటప్పటి హుందాతనం నన్ను ఆకట్టుకుంటుంది. కాని నేనేం చేయను. నా అంతరాత్మ పిలుపు ప్రకారం నేను నడుస్తాను. ఆయనచేసేది తప్పని నేను చెప్పకతప్పదు.

ఆయన పద్ధతిలో ఆయన మాదిరిగానే నా పద్ధతిలో నేను గూడా మంచి వక్తనని పేరున్నది. ఆయన మాదిరిగానే నేను గూడా నా వాగ్ధాటితో లక్షల మందిని ఆకర్షించాను, ఆయనవలె నేను గూడా నాయకుడినే. ముఖ్య నాయకుడిని గూడా. ఆ రోజులలో నేను ప్రతిపక్షంలో వుండి గూడా ఆయనవలె ప్రవర్తించలేదు. బహుశా నేను పొరపాటుపడి వుండవచ్చు. ఆయనదే రైటుకావచ్చు. ఆయన ఒక విషయం అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఆయన పలుకుబడి వుపయోగించవలసింది నన్ను మార్చడానికి కాదు. పూర్వపు రంగాను అనుసరించమనే నేను చెప్పేది. ఆయన అభిమానించిన ప్రతిపక్షంలో రంగానే నేను అనుకరించమని కోరేది. ప్రజాస్వామ్యం మనుగడ సాగించడం ముఖ్యం, ప్రస్తుత ప్రజాస్వామ్యం విఫలమైతే నియంతృత్వమే మనకు గతి. నియంతృత్వం దుర్మార్గం. మన చుట్టుప్రక్కల దేశాలు ఈ దౌర్భాగ్యాన్ని అనుభవిస్తూనే వున్నాయి. మనకు మాత్రం ఆ ఖర్మ పట్టవద్దని వేడుకుంటున్నాను. ఆయన గూడా కోరటం లేదనుకొంటాను. ఆయన గురూజీ గూడా కోరలేదని భావిస్తున్నాను. అందువల్ల ప్రజాస్వామ్యంలో నేల నాలుగు చెరగు నాటకీయ పద్ధతిలో వుపన్యసించడానికి పరిమితు లున్నాయి. ఈ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టటం మంచిదికాదు. ఇప్పుడు మనం పరిపాలనా యంత్రాంగాన్ని గురించి చర్చించుకుందాం. ఇక్కడ ఆసీనులై వున్న ప్రతి ఒక్క మంత్రి మహాశయుడూ తానే ఎంతో శక్తివంతుడని భావించవచ్చు. అది నిజం కాదు. తన అజమాయిషీలో వున్న పరిపాలనాయంత్రాంగాన్ని అదుపులోనికి తీసుకువచ్చి వారి అభిమానం మారగొని వారి చేత పనిచేయించగలిగినపుడు వారు శక్తివంతులు. ప్రభుత్వం పాలనా యంత్రాంగం చేతిలో చెయ్యివేసి నడచిన క్రియాశీల ప్రభుత్వం అనిపించుకుంటుంది. మన పాలనాయంత్రాంగాన్ని మనం గౌరవించాలి. వారు గూడా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజల అభిమతాలను గౌరవించాలి. మంత్రులకు సహకరించాలి. ప్రజోపయోగకార్యాల నిర్వహణలో చేయూతనియ్యాలి. వారు ఎన్నుకోబడిన పార్టీ ఎన్నికల ప్రణాళికకు రూపకల్పన

సంవత్సరంలో వచ్చిన ఖాళీలలో 50% లోపుగా మాత్రమే ఈ మూడువర్గాలనుండి తీసుకోబడాలని గూడా కోరింది.

ప్రస్తుతం సజీవులైన, ఒక గతించిన యింకొక హరిజన మంత్రులు ఇంకొక గణనీయమైన విజయం సాధించారు. ప్రమోషన్ల విషయంలోగూడా రిజర్వేషను సాధించారు. జనతాపార్టీ ప్రభుత్వంలో వుండగా శ్రీ మధుదండావతే తన పార్టీ తరపున ఈ రిజర్వేషన్లు ఏర్పాటు చేయగలిగారు. మేము గూడా కట్టుబడివున్నాము.

ఇక ఎన్నికల విషయానికి వద్దాం. నామిత్రులు ఎన్నికలలో మాజోక్యం వున్నదని ఆరోపిస్తున్నారు. కాని పశ్చిమ బెంగాల్‌వంటి రాష్ట్రాలలో ఓటర్లలిస్టుల తయారీ లోనే అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి. అందువల్ల వాటిని సంస్కరించాలి. వారికి నెప్పికలిగితే నేనేంచేసేది. ఇతర పార్టీలు తప్పుత్రోవన నడవటంలేదని నేనటంలేదు. వారు ఎన్నో సమయాలలో ఎన్నో తప్పులు చేశారు. కనీసం యిప్పుడైనా వారికి కనువిప్పు కలుగుతున్నది. వారు విమర్శలను భరించారు. వీరివలె విమర్శలను సహించలేక ఎగిరి పడలేదు. ఓటర్ల లిస్టులు సవరణ చేయబడాలి. మన దేశంలో కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో పెత్తందార్లు, పెట్టుబడిదార్లు, కమ్యూనిస్టులు, రివల్యూషనిస్టులు రిగ్గింగు చేశారని విన్నాము. అందరూ దోషులే. అందువల్లనే ఎన్నికల కమిషను అధికారాలను విస్తృతం చేయాలి.

ఎన్నికల కమీషనరు ఒక్కడేకాక యిద్దరు ముగ్గురు వుండాలని ప్రతిపాదన వున్నది. ఏం జరిగింది? ప్రతివాళ్ళూ ఎన్నికల కమిషనర్ల సంఖ్య పెంచాలనే వారే. ప్రతిపక్షంలో ఉండగా ఆవిధంగా చెప్పి, పాలక పక్షంలో వున్నప్పుడు కాదంటారు. మా ప్రభుత్వం ఆ ప్రతిపాదనచేస్తే, ప్రతిపక్షాలవారు దానికి కారణం కావాలన్నారు. వారిని మేము విమర్శించలేదు. ఎన్నికల కమిషన్ అధికారాలు విస్తృతం చేయాలి. సుప్రీం కోర్టువలె, సీజరు భార్యవలె ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించాలి. ఎన్నికల కమిషన్ నిర్వహణ మెరుగుపరచడానికి తగు సూచన లీయవలసిందిగా పాలక, ప్రతిపక్షాల సభ్యులను కోరుతున్నాను. అందరూ కలసి అవగాహనకు రావలసిందిగా కోరుతున్నాను. ఎన్నికలు నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా, నిర్భయంగా జరగాలి. లేనినాడు మన ప్రజాస్వామ్యం నేతిబీరకాయ వంటిది. మనం భిన్నజాతులంగానే మిగిలిపోతాము.

ఈమధ్య జరిగిన రెండు విషాద సంఘటనలకు నా హృదయం బ్రద్దలైనది. పేపరులో ఆవార్త నేను చూడగానే నా సరసనే ఆసీనురాలై వున్న ప్రధాన మంత్రికి చూపి, సమయంవుంటే ఆ ప్రదేశాలకు వెంటనే వెళ్లమన్నాను. ఆమె వెంటనే ప్రయాణం కట్టిరి. బాధితుల సరసన కళ్ల నీళ్లు పెట్టుకున్నది. ప్రతిపక్షాలవారు పార్లమెంటు సభలు జరుగుతుండగా ఆమె ఆవిధంగా వదలివెళ్లడం భావ్యం కాదని విమర్శించారు. ఆమె బాధాసంతప్త హృదయం నుండి ఆనాడు వెలువడిన మాటలు

అంతాయింతాకాదు. తమిళనాడులో కొన్ని గ్రామాలున్నాయి. నా మిత్రుడు దండపాణికి తెలుసు. భూస్వాములు కొందరు హరిజనులు యిళ్ళు వేసుకోవడానికి స్థలాలు అద్దెకు యిస్తారు. వారికి కోపం వచ్చినప్పుడు వీళ్ళని బయటికి గెంటుతారు. అదేవిధంగా మరాట్వాడాలో జరుగుతున్నది. ముఖ్యమంత్రి శ్రీ రామలాల్‌తో కలసి హిమాచల్ పర్యటనలో గూడా యీ విషయం నేను గమనించాను. ఈ సువర్ణ భారతనాయకులు ఎంత దురాగతం చేయగలరో కళ్ళారా చూశాను.

నాపార్టీని ఎందుకు తూలనాడతారు? మన ప్రభుత్వాన్నెందుకు దుయ్యబడతారు? శ్రీమతి గాంధీని ఎందుకు విమర్శిస్తారు? ఆమె వారికి సహాయం చేసింది. వారు ఆమెను ఆమె పార్టీని ఎన్నుకున్నారు. అది మీరు గుర్తుపెట్టుకోవాలి.

ఇందిరాజీ రైతులను మర్చిపోయిందని నా మిత్రులు ఆరోపిస్తున్నారు. వారు నిజంగా అనుకుంటున్నారా? "రంగాజీ ఈ సభలో వుండగా రైతుల నెలా మర్చిపోగలుగుతానని" శ్రీ జవహర్‌లాల్ ఈ సభలో ఒకసారి అన్నారు. ఈరోజుగూడా అంతే. రైతుల సమస్యలను గురించి నేను నెహ్రూజీతో పోరాడాను. ఇందిరాజీతో పోరాడాను గూడా. పార్టీలో వుంటూనే పోరాటాన్ని సాగిస్తాను. రైతులకు ఏ నష్టం జరిగినా నేను చేతులు ముడుచుకుని కూర్చోను. రైతుల విషయంలో బలహీనతను వ్యక్తం చేస్తానని అనుకోవద్దు. ఇందిరాగాంధీ అధికారంలోకి వచ్చినవెంటనే వ్యవసాయధరల కమిషన్ మార్గదర్శక సూత్రాలలో మార్పులు చేశారు. వీరు నిర్ణయించిన ధరలు మధ్యదళారులకు వున్నంత అనుకూలంగా రైతులకు లేవని నేను విమర్శిస్తూ వచ్చాను. అందువల్లనే కమిషన్ మద్దతు ధర నిర్ణయించేటప్పుడు ఎరువుల ధరలను దృష్టిలో ఉంచుకోవాలని ఆమె నిర్ణయించారు. ప్రకృతి వైపరీత్యాలు, అప్పులు, యితర విషయాలు గమనించబడ్డాయి. కొన్ని ప్రోత్సాహాలు గూడా యివ్వబడ్డాయి. అది రైతుల అనుకూల సిద్ధాంతం కాదా? వీరు నిర్ణయించిన ధరలేకాక రైతుల కోర్కెల ననుసరించి, రాష్ట్రాల సిఫార్సుల ననుసరించి పలుచోట్ల హెచ్చు మద్దతు ధరలు యివ్వబడ్డాయి. తినేవారికే తీపిరుచి తెలుస్తుంది. ఈ వివరాలు నిన్ననే అందజేయబడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం వారు యిష్టపడలేదేమోగాని కాంగ్రెస్ పాలితరాష్ట్రాలలో కమిషన్ నిర్ణయించిన ధరలకు మించి రాష్ట్ర ప్రభుత్వాలు సిఫార్సు చేయడం కేంద్ర ప్రభుత్వం ఎంతో కొంత ధరను పెంచడం జరుగుతూనే వున్నది. నాకు యింకా తృప్తి లేదు. నేను ఇంకో విషయాన్ని గూర్చి ఆమెతో చెప్పాను. వ్యవసాయ కూలీలకు కనీసవేతనం నిర్ణయించి అమలు జరపాలి. అది 20 సూత్రాల కార్యక్రమంలో చేర్చబడింది. చదవండి తెలుస్తుంది. ఉత్పత్తిదారులకు మద్దతుధర లేకపోతే కూలీలకు కనీస వేతనం ఎక్కడనుంచి తెచ్చియిస్తారు? రైతులు చెల్లించవలసిందే! వారికి గిట్టుబాటైతేనే వారు చెల్లించగలుగుతారు. అందువల్లనే మద్దతు ధరలు నిర్ణయించేటప్పుడు కనీసవేతనాలు దృష్టిలో పెట్టుకోవాలి. రాష్ట్రాలు శ్రద్ధ తీసుకోవడంలేదు. అందుకే ఇందిరాజీ వారిని

కర్షకులు వారి దృష్టిలో పనిచేయని వారు. మార్క్సిజం వారిని దారి మళ్ళించింది, రైతులున్నారు. వ్యవసాయకూలీ లున్నారు. వీరు ప్రోలిటేరియట్‌లో భాగం కాదు. అదే జరిగితే నా గౌరవనీయమిత్రులంతా వారిని సమర్ధించడానికి నడుంకట్టేవారు. వారి వుద్దేశం సరియైందికాదు. వ్యవసాయకూలీలు, రైతులు నిజమైన పనివారు. కష్టపడి చెమట ఓడ్చి పని చేసేది వీరే.

వారు చెమటోడ్చేవారు. వారికి చెమటఓడ్చే వారి పార్టీ కావాలి. అదృష్టవశాత్తూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీయే చెమటోర్చేవారి పార్టీ. అందువల్లనే శ్రీమతి ఇందిరాగాంధీ ఏనుగునెక్కి 'బెల్చి' వెళ్ళితే మన మిత్రులు అటువైపు కన్నెత్తి గూడా చూడలేదు. అందుకే కొన్ని పత్రికలవారు ఎగతాళి చేసినా ప్రతిపక్షాలవారు వారి అభిప్రాయభేదాలు పక్కకునెట్టి దురాగతాలకు బలియైన హరిజనులవద్దకు కలిసికట్టుగా వెళ్ళి సానుభూతి ప్రదర్శించటం నాకు సంతోషాన్ని కలిగించింది. ప్రజాస్వామ్యంలో మనుగడ సాగించాల్సిన పద్ధతియిదే! ఈవిధంగా మనం ప్రవర్తిస్తే ఈ దళిత జాతులను జాగృతం చేయవచ్చు. ప్రజ లేమనుకుంటున్నారు? ఈనాడు మన నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా అక్కడ హరిజను లుంటారు. వారి మనస్సులలో ఇందిరాగాంధీ మనకు దర్శనమిస్తుంది. ఇక్కడ నా చిరకాల మిత్రులు, రాజ్యసభ సభ్యులు శ్రీ శ్రీ కాంతవర్మ వ్రాసిన "700 రోజులు" అనే గ్రంథం వున్నది. దాన్ని 750 రోజుల చేయండి. నేను హామీ యిస్తాను. మీరు చదవండి. ఎంతో ఉత్తేజితులౌతారు. మీరు ఇందిరాగాంధీ సహజస్వరూపాన్ని సందర్శించగలుగుతారు. మీకు తెలియని కొత్తవ్యక్తిగా ఆమెను గుర్తిస్తారు. ఆమె మీద మీకుగల ఆగ్రహాన్ని ఉపసంహరించుకుంటారు. ఆమెను ప్రజలు ప్రేమిస్తారు. దళిత జాతులు పూర్తిగా ఆరాధిస్తారు. అందువల్లనే లక్షలాదిమంది ప్రజలు ఆమె చుట్టూ గుమికూడతారు. నేను ఆమెను ప్రేమిస్తున్నానని మీరు అనుకోవచ్చు. నాకు ఆ అధికారమున్నది. నేను భీష్ముడిని, వృద్ధుడిని. ఆమె సరిగానే ప్రవర్తిస్తున్నదని నేను నొక్కి చెప్పుతాను. మంచిపనే చేస్తున్నదని నమ్మకంతో వున్నాను. ఈ తరుణంలో శ్రీ వాజ్‌పాయ్, "భీష్ముడు కౌరవపక్షంలో వున్నారుగదా" అన్నారు. కాదు ఆయన కౌరవపక్షంలో లేరు. వారిదగ్గర ఆయన దెబ్బతిన్నారు. ధర్మజుడు ఆయన వద్దకు వెళ్లినప్పుడు కృష్ణభగవానుని గుర్తుకుతెచ్చారు. కృష్ణుడు పాండవులకు తన సందేశాన్నందచేయడానికి భీష్ముని దూతగా ఎన్నుకొన్నాడు. అదేవిధంగా నేను ప్రవర్తిస్తున్నాను.

గ్రామీణ ప్రజానీకం ఇందిరను ప్రేమిస్తున్నారు, ఆమెను నమ్ముతున్నారు. మనం వారి వుద్దేశాలను చెదరగొట్టవద్దు. మన ప్రజాస్వామ్యానికి వారు పెద్ద అండ. మీరు ప్రోలిటేరియన్ నియంతృత్వం కావాలనుకుంటే అది వేరే విషయం. మీరు నిండైన, సజీవమైన పూర్తి ప్రజాస్వామ్యం కావాలనుకుంటే మహాత్మాగాంధీ ధోరణిలో శ్రీమతి గాంధీనే సామాన్య ప్రజానీకం అభిమానించడం అవసరం. కాని ఆ రోజులలో

ప్రవర్తిస్తున్నారు. అక్కడి ప్రజాస్వామ్యంలో అర్థంలేదు. ఎప్పుడు F-16 అగ్నిని విరజిమ్ముతుందో తెలియదు. ఏదో ఒకరోజున మన దేశానికి F-16 తో కొలది గంటలలో వెయ్యికోట్ల రూపాయలు నష్టం సంభవించవచ్చు. మన పనివారికి ఒక్క రూపాయి ఎక్కువ యివ్వడానికి మనం వెనుకాడుతూ, ఒక్క వందరూపాయలు పార్లమెంటు సభ్యులకు పెంచేదానికి వెనుకాడుతూవున్న మనకు ఆ నష్టం భరించలేనిది. నిన్నగాక మొన్న శ్రీ డాగా బిల్లు పార్లమెంటు ముందుంచినప్పుడు మన మంత్రి ఏమీ మాటాడలేక పోయారు. కాని ప్రతి రూపాయి దాచిపెట్టి మనం రక్షణ సౌకర్యాలను అభివృద్ధి చేసుకోవాల్సి వస్తున్నది.

మన శాస్త్రజ్ఞులను పొగడటానికి నాకు మాటలు చాలటంలేదు. నా ప్రతిపక్ష మిత్రులు అధికారంలో వున్నప్పుడు వారికి కావలసినంతగా సహాయపడ్డారు. ఇప్పుడూ అంతే. శ్రీమతి గాంధీకి గూడా వారంటే మిక్కుటమైన ప్రేమ. అందువల్లనే శాస్త్రపరికరాలకు ఎంతైనా కావాలంటే వెచ్చిస్తున్నారాయె. సాంకేతికాభివృద్ధికి మనం ఎంతో కృషి చేస్తున్నాం. రాష్ట్రపతి ప్రసంగంలో దీని వివరాలున్నాయి. ప్రధాని గూడా ఒక ప్రకటన చేశారు. అయినా ప్రతి విషయంలో కొన్ని దుష్టశక్తులు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈమధ్య మన శాస్త్రజ్ఞులు అంటార్కిటాకు యాత్రచేశారు. పూర్వం పురాణాల్లో అగస్త్యుడు పర్వతాల నధిగమించి ప్రయాణం చేసేవాడనీ, భృగువు సముద్రాలను అవలీలగా దాటేవాడని చదివి ఆశ్చర్యపడ్డాము. ఇప్పుడు వీరు అంటార్కిటిక్ సముద్రాన్ని సందర్శించినప్పుడు మనం ఎంతో గర్వపడుతున్నాం. దానికి మనం ప్రభుత్వాన్ని గూడా అభినందించాలి. వాళ్ల కొక్కళ్లకేకాదు. అది మన దేశానికే గర్వకారణం. మనం ఈ విజయాన్ని సాధించినందుకు మనకు అట్లాంటిక్ ఆవలివారు మన్ని అభినందించలేదు. పసిఫిక్ తూర్పువారు అభినందించలేదు.

ఈ అటామిక్ ప్లాంటు కట్టుకుంటున్నాం. ఎల్లవేళలా మనమేదో దాచిపెడుతున్నామని మన మీద అనుమానం. మనం రాజస్థాన్ పోక్రాన్ ఎడారిలో ఆరోజు అణుపరీక్ష జరిపివుండకపోతే మన శాస్త్రజ్ఞులమీద మనకంతగా నమ్మకం పెరిగేదికాదు. మనం నమ్మగలిగేవారమే కాదు. మన ప్రధాని, మంత్రివర్గం వేలాది కోట్లరూపాయలు వృధాచేస్తున్నట్లు భావించేవారం. అందువల్ల మనశక్తి ప్రదర్శించవలసి వచ్చింది. కాని యుద్ధంకోసం కాదు. మనం ఏనాడూ ఏదేశం మీదా యుద్ధానికి కాలుదువ్వలేదు. మన ప్రధాని ఎన్నోసార్లు మన విధానాన్ని గురించి ప్రకటనచేశారు. మనం ఏనాడూ దురాక్రమణ జరపలేదు. మన మీదనే ఇతరులు దురాక్రమణ జరిపారు.

ఈమధ్య పాకిస్తాన్ నుండి నిర్యుద్ధ ఒడంబడికను గురించి ప్రకటన వెలువడింది. ఏమి ఒడంబడిక అది? దానిలో కొత్తదన మేమీలేదు. ఏనాడో జవహర్‌లాల్‌జీ ఈ ప్రతిపాదన చేశారు. అటువేపు నుండి ఆనాడు సమాధానం లేదు. ఇప్పుడు తలెత్తటం

శ్రీ దండావతే, వాజ్‌పేయ్‌వలే, చిత్తబాసువలే, పరులేకర్‌వలే, బనాత్వాలావలే వ్యవహరించాలి. రూల్సును గౌరవించాలి. స్పీకర్‌ను గౌరవించాలి. ఆయన మనందరికీ చెందిన మనిషి. మా పార్టీయే అయన ఎన్నిక సాధ్యంచేసిందని ఏఒక్క పార్టీకి ఆయన అనుకూలుడుకాదు. అందరూ ఆయన దృష్టిలో ఒక్కటే. మీరంతా దయచేసి ప్రభుత్వానికి మీ సహకారా న్నందచేయండి. ఇందిరాజీతో సహకరించండి. ఆమె కృషిచేస్తున్న మార్గంలో సాంఘిక ప్రగతికి దోహదం చేయండి. ముందురోజులు మంచిరోజులని ఆశిద్దాం. మన కలలు పండుతాయని భావిద్దాం. సాంఘిక సమానత్వం, సాంఘిక న్యాయం అమలు జరుగుతాయని కోరుకుందాం.

---

ఆచార్య రంగా ప్రజాసేవా జీవితం బహుముఖమైనది. చేనేత శ్రామికుల, గ్రామీణ ప్రజలకు, పీడిత పేద ప్రజానీకానికి ఆయనెంతో సేవచేశారు. ఆయన సత్యవాది. ఢీ అంటే ఢీ అనే పద్ధతిలో సూటిగా మాట్లాడగలరు. సిద్ధాంతాలకు మాత్రమే కట్టుబడి వ్యవహరించే వ్యక్తిత్వం ఆయనిది.

—శ్రీ ఎం. సోమప్ప

సిడ్నీవెబ్ బ్రిటీష్ కార్మికలోకానికి ఏమీ సేవలు చేశారో భారతదేశంలో ఆచార్య రంగా రైతాంగానికి అంత సేవచేశారు. కిసాన్ భారతపు లోతులు తెలియటమేకాదు, భారత రైతు ఉద్యమానికి ఆయన వ్యవస్థాపకుడు.

—ఇండియన్ ఎఫైర్స్

స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం కూడా రాజకీయంగా, సామాజికంగా మహానాయకుడు.

—ది మెయిల్

రంగా తన స్వీయసేవా రంగాలలో తాను బాపూజీ ప్రార్థనా విధానాన్ని మనఃపూర్వకంగా ఆచరించారు. ఎందరో యితరులవలె బాపూ సాన్నిహిత్యం రంగాజీకి ధీరత్వాన్ని ప్రసాదించింది.

—ది స్వరాజ్య





శ్రీమతి సరోజినీదేవితో ఆచార్య రంగాజీ



రైతు - కూలీ సంఘాలను ఏర్పాటు చేసుకోవడం సాగించారు. ఈ జమీందారుల్లో ఎక్కువమంది కాంగ్రెసువారే. తీరా వీరి ప్రయత్నాలకు పురిటిలోనే సంధికొట్టింది! జమీందారీలు రద్దయిపోయాయి. వీరి అజమాయిషీ క్రింద సంఘాలు ప్రారంభించిన హరిజన నాయకులంతా స్వాతంత్ర్యానంతరం రాజకీయ పార్టీల్లో జేరిపోయారు.

1936లో కమ్యూనిష్టులుకూడా రైతాంగోద్యమంలోకి అడుగు పెట్టారు. వ్యవసాయ కూలీలను కూడగట్టుకుని సంఘాలను నెలకొల్పటం సాగించారు. వీరి ప్రయత్నాలు బెంగాలు, మహారాష్ట్ర, తమిళనాడు (తంజావూరు), పంజాబు మొదలయిన కొద్ది రాష్ట్రాల్లో కమ్యూనిస్టులు కూలి సంఘాల స్థాపనలో కొంత చొరవ చూపించగలిగారు. ఒక్క తంజావూరులో తప్ప మిగిలిన రాష్ట్రాల్లో వీళ్ళు స్థాపించిన సంఘాలన్నీ చాలా త్వరగానే కాలగర్భంలో కలిసిపోయాయి. తంజావూరులో శ్రీ శివస్వామి స్థాపించి, దాన్ని పెంచడానికి గట్టి ప్రయత్నం చేస్తూ వచ్చారుగాని, ఆయన అకస్మాత్తుగా మరణించడంతో ఆ సంఘమూ అంతరించిపోయింది.

ఇక ఇటీవల పుట్టుకొచ్చిన నక్సలైట్ ఉద్యమం హింసాయుతమైనది కావడం, ఆంధ్రలో కొన్ని ప్రాంతాల్లో కొంత ఉద్రేక ప్రభావాన్ని చూపించటం మనకు తెలిసిందే! అయితే స్థానిక రైతాంగంతో హింసకు దిగటంతోను, తమ కార్యకర్తలలో తామే వర్గాలేర్పడటంతోను, పోలీసులతో జరిగిన సాయుధ సంఘర్షణలతోను గ్రామాలలో 'శాంతియుత రైతు - కూలీ సంఘాల' స్థాపనలో పూర్తిగా విఫలమై పోయింది.

ఏ పార్టీ కానీండి - వ్యవసాయ కూలీల సంఘాలను నిర్వహించడంలో సాంఘిక, ఆర్థిక సమస్యల నెన్నిటినో ఎదుర్కోవలసి వస్తుంది. భూఖామందులయినా కలిసికట్టుగా ఉండక ఎవరి దారిని వారు తమ ఆర్థిక, సాంఘిక మార్గాలనే సాంప్రదాయకంగా అనుసరిస్తూ వచ్చారు. ఇలాంటి పరిస్థితులలో 1928-30లో "రాయల్ కమిషన్ ఆఫ్ లేబర్" కి నేను సమర్పించిన కూలీల విషయంలో ఏ కొద్దిపాటిగానైనా అంగీకరింపజేయ లేకపోయాను!

ఇక 1935-36లో ఓ నిర్ణయాని కొచ్చేశాను. ఈ పీడిత ప్రజల దుర్గతిని శాసనసభలద్వారా, ప్రజలలో ప్రచారం ద్వారా తీవ్రతరం చేస్తే గాని లాభం లేదనుకున్నా. అఖిల భారత ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ వి.వి. గిరి, ఆంధ్ర రైతాంగనేత కాశీనాధుని నాగేశ్వరరావుగార్ల సహకారం పొందాను. రైతుల, కూలీల కనీసావసరాల ఛార్టును తయారు చేశాం. అంతర్జాతీయ కార్మిక సంఘం ద్వారా ఈ రైతు కూలీల గుర్తింపు కోసం ప్రయత్నించాను. నా మిత్రుడు, కార్మిక నాయకుడు శ్రీ ఎన్.ఎం. జోషి ఆ సంస్థ ద్వారా ఒక సబ్ కమిటీని వేయించి, గ్రామీణ పేదల జీవనాన్ని పరిశీలించటంలో కృషి చేశాడు. 'వెట్టి' చాకిరీ పద్ధతి పోవాలని కేంద్ర ప్రభుత్వంతో నేను సాగించిన పోరాటంవల్ల కొన్ని రాష్ట్రాలు దాన్ని నిషేధించటం, కేంద్రం ఈ విషయమై శ్రద్ధ తీసుకోవడం తప్పనిసరి అయింది.

ఆనాటి మొదటి సమావేశం విఫలం కాగానే నేను గాంధేయులను చేరదీసి బెజవాడలో మరో హరిజన సభ ఏర్పాటు చేశాను.

అప్పట్లో హరిజనుల కోసం కృషిచేస్తున్న (కీ.శే.) జి. రామచంద్రన్ అనే బ్రాహ్మణ నాయకుడు "మొట్ట మొదట హరిజనులను అంటరానివారుగా భావించటాన్ని తొలగించాలని, వెట్టిచాకిరినుంచి వారికి విముక్తి కలిగించాలని, భూమిలేని హరిజనులకు అంతో యింతో జీవనోపాధిని కలిగించి భూమిని అందించాలనీ" మాకు సలహా యిచ్చారు.

ఇంత గూడూ లేక, బారెడు నేలాలేక ఈ హరిజనులు ఎక్కడ నివసించాలి? అని మేము ఆలోచించాం. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని సాగుచేసుకుని సంపాదించుకుంటున్న వారి నుంచి ఆ భూములను స్వాధీనం చేసుకుని హరిజనులకు పంచి పెట్టాలి.

అంటరానితనాన్ని పోగొట్టాలన్న గాంధీగారి నినాదం మాకు పూజ్యమైన ఉద్యమమైంది.

21 ఏండ్లవారికి ఓటు హక్కు యివ్వాలని, ప్రతి .రాజకీయ నాయకుడు అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడపాలనీ, హరిజనుల సాంఘిక ఆర్థికగతులను మెరుగుపరచాలనీ నా ఉద్యమాన్ని తీవ్రం చేశాను.

నేను గ్రామాల్లో జరిపిన సర్వే ప్రకారం, పంట పండే - భూముల లెక్కల ప్రకారం నూటికి 20 నుంచి 30 శాతం ప్రభుత్వ బంజరు భూమిగా పేర్కొనబడుతూ సాగుకాకుండా వుంది. మరి ఆ భూమిని ఏలా, ఎందరినుంచి సేకరించి, మిగులు భూమిగా కేటాయించి పేదలకు పంచాలి? ఆ భూమిని వెంటనే స్వాధీనం చేసుకుని - సాగులో ఉన్నా, లేకపోయినా - భూమిలేని పేదలకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశా. 1940నాటి కలెక్టర్లు ఈ సేకరణ, పంపిణీల విధానానికి వ్యతిరేకులుగానే ఉన్నారు. ఇష్టపడలేదు. ఆ లెక్కలన్నీ తీయటం సాధ్యంకాదన్న సాకు చూపించారు. కొందరు ఆఫీసర్లకి నా మాట నచ్చినా స్థానిక పెద్దల వ్యతిరేకతవల్ల చేతకానివారే అయినారు.

యుద్ధం వచ్చింది. ఆహారం అవసరం పెరిగింది. ప్రభుత్వం రైల్వేల, రోడ్ల ప్రక్కన మార్జిన్లలోని భూముల్ని సాగు చేయమని ఆదేశించింది!! ఇలాంటి అవకాశం ఈ పేదలకు కలిగినా సమీప గ్రామాల పెద్దలు ఆధిపత్యం వహించి, వీళ్ళనోట్లో మట్టికొట్టారు!

1944లో బ్రిటిష్‌వారికి మన 'అంటరానితనం' సమస్య ఒక సమస్యగా తోచలేదు. హరిజనులకు భూములు ఇవ్వాలన్న మాకోర్కెకు మంచి బలం వచ్చేసింది. దాంతో మేము నెల్లూరు జిల్లా వేర్వేరులో వెయ్యి ఎకరాలు, గుంటూరు జిల్లా (రొంపేరు)లోను, కృష్ణాజిల్లాలో కొల్లేరు ప్రాంతంలో పదివేల ఎకరాలను సేకరించి 1944-52 మధ్య పంపిణీ చేశాం. 1923-52 నడుమ నడిచిన రైతాంగోద్యమం, 1946-52 నడుమ సాగిన వ్యవసాయ కూలీల కాంగ్రెస్ ఉద్యమాల ఫలితాలు ఇవి!

## అంతరాలు పోవాలి

ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికులకీ, పొలంలో పనిచేసే కార్మికులకీ సౌకర్యాల విషయంలో నిజానికి ఏ తేడాలూ వుండకూడదు.

కానీ పొలంకూలి ఆరుబయట ఎండ, వాన, చలిలో పనిచేస్తుండగా ఫ్యాక్టరీ కూలి నీడ పట్టున పనిచేస్తున్నాడు.

పని సమయాల్లో ఏవైనా ప్రమాదాలు జరిగితే కర్మాగారాల కూలీలకు తగినన్ని నష్టపరిహారాలు లభిస్తాయి.

సొంత నేల గలవాళ్ళు స్వయం వృత్తిపరులైన 'రైతులు.' వాళ్ళ దగ్గిర వేతనానికి పనిచేసేవారు 'కూలీలు.' రైతులకేమో వాళ్ళ పొలాలేవో వాళ్ళకే వుంటాయి. కానీ, కూలీలు మాత్రం తమ జీవనం కోసం, ఆ రైతాంగం దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి వుండాలి!

అంతర్జాతీయ కార్మిక సంఘం ఏర్పాటు చేసినప్పుడు నేలను నమ్ముకుని చెమటోడ్చే ఈ జీవులమాట మర్చిపోయారు. వీళ్ళని కూడా రక్షించుకోవాలన్న స్పృహ రాక పోయింది.

1923లో నేను ఆక్సుఫర్డులో వుండిన రోజుల్లోనే జరిగిన ఈ ప్రపంచకార్మికసభకు వెళ్ళాను. కూలీలంటే లెక్క చేయకుండా విడిచి పెట్టేసిన ముఖ్య విషయాన్ని అప్పటి ఆ సంస్థ డైరెక్టరు జనరల్ డాక్టర్ ఆల్బర్టు థామస్ దృష్టికి తెచ్చినాను.

"రైతులు ఉద్యోగులుకారు" అని ఆయన ఒక్క మాటతో కొట్టేశాడు! రైతులు స్వయం వృత్తిపరులుగా ప్రపంచ సంస్థల సహకారం పొందేదానికి అనర్హులై పోయారే! ఈ స్థితినుంచి బయటపడి తర్వాత ఏర్పడిన ఐక్యరాజ్య సమితి సహకారం పొందాల్సివుంది. 1946లో మేము "వ్యవసాయ ఉత్పత్తిదారుల ప్రపంచ సమాఖ్య" ని ఏర్పాటు చేశాం. 1947లో ప్రపంచ రైతు సంఘాన్ని గుర్తించాం. 48లో వ్యవసాయ సహకార సంఘంలో సహకారానికి ఒప్పందమైనాం. ఆఖరికి "ప్రపంచ ఆహార, వ్యవసాయ సమాఖ్య (యఫ్.ఎ.ఓ.)ని పెంపొందించుకో గలిగాం. ఈ సంఘాలన్నిటి ఏర్పాటు లోనూ నేను ముఖ్యపాత్ర వహించాను. ఆర్థికమాంద్యం, అంతర్జాతీయ ద్రవ్యోల్బణం వగైరా కారణాలతో ఈ స్వయం వృత్తుల వారికి సున్నా చుట్టారు. రాష్ట్రాలు మితిమీరి విధిస్తున్న శిస్తులు, చట్టాల నుంచి రక్షణ పొందాల్సిన స్థితి అది! చీటికిమాటికి కౌళ్ళు రద్దు చేస్తామనీ, కౌలు పెంచమని బాధించే భూమందులనుంచి కౌలుదారులకు రక్షణ కావాలి. ఇక కూలీ నిర్ణయంలో చెల్లించడంలో జరిగే రకరకాల పద్ధతులూ, అవినీతులు తొలగిపోవాలి.

వీళ్ళందరి అదృష్టాలు దేనిమీద ఆధారపడి వుంటాయి? వీళ్ళంతా పండించే పంటకు పలికే ధరమీద!! ఈ ధరే వారి శ్రమఫలం, ధరనిబట్టే కూలీ, కౌలు, రైతు ఆదాయం!

తర్వాత 1954లో రఫీ అహ్మద్ కిద్వాయ్ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిగా వచ్చి మేమెన్నాళ్ళ నుండో కోరుతున్న 'సపోర్టు ధర' పద్ధతిని కేంద్రం తరపున ప్రవేశపెట్టటంతో మాకెంతో తృప్తి కలిగింది.

గిట్టుబాటుకాని ధరలకు ప్రభుత్వం రైతుల పంటను బలవంతానా ప్రొక్యూర్ చేస్తుంటే, ఈ అన్యాయాన్ని సహించలేక నా తమ్ముడు శ్రీ జి.లక్ష్మీనారాయణ 1940లో వ్యతిరేకోద్యమాన్ని నడిపి ఏడాదిపాటు జైలుకి వెళ్ళాడు. తర్వాత దశాబ్దానికి మించి ఈ పోరాటాన్ని మేము సాగించాం. గిట్టుబాటుకాని ధరకే రైతు తన పంటను విధిగా ప్రభుత్వానికి అమ్మి తీరాలనడం, రైతుల ఇండ్లపై దాడిచేయడం, రచయితల్ని బ్లాక్ మార్కెట్‌దారులుగా, నిల్వదారులుగా అవమానించటం మొదలయిన రైతాంగ వ్యతిరేక దురన్యాయాలను తీవ్రంగా వ్యతిరేకించాం.

అప్పటిలో ఎ.ఐ.సి.సి. సభ్యుడినై కూడా కాంగ్రెసుపార్టీ పెద్దలతో ఈ విషయాలపై జగడాలకు దిగక తప్పలేదు. అఖిలభారత స్థాయిలో "కంట్రోళ్ళ వ్యతిరేకదినం" నిర్వహించి గిట్టుబాటుకాని ధరలకు ధాన్యం అమ్మేదిలేదని రచయితలచేత హెచ్చరికలు చేయించాం. నన్ను అరెస్టు చెయ్యడానికి సిద్ధపడిన మద్రాసు ప్రభుత్వపు బెదిరింపుని నేను లక్ష్యం చెయ్యలేదు.

రైతుల మీద కంట్రోళ్ళు తొలగించకపోతే నిరాహారదీక్ష సాగిస్తానని మహాత్మాగాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అయితే మళ్ళీ త్వరలోనే ఈ కంట్రోళ్ళు మరో రూపంలో తయారయ్యాయి.

గిట్టుబాటుకాని ధరలమీద పోరాటం.

1923లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ తరపున ధాన్యం, ప్రత్తి, పొగాకు రైతుల సాంఘిక ఆర్థిక పరిస్థితులపై సర్వే జరుపుతూ వర్తకుల, దళారుల, వడ్డీ వ్యాపారుల బారిని పడి రైతాంగం ఎన్ని కష్టాల పాలౌతున్నారో పరిశీలించాను.

బస్తీలకు చెందిన దళారులు, పారిశ్రామికులు, వడ్డీ వ్యాపారులు రైతులక్కావలసిన అవసరవస్తువులను ఎక్కువ రేట్లకు అమ్ముతూ, రైతాంగం పండించిన పంటల్ని అనేకరకాల ఇబ్బందులు పెట్టటంద్వారా మిక్కిలి తక్కువ ధరలకు కొని, నిల్వవేసుకుని ధరలు పలికినప్పుడు వాటిని విడుదలచేసి అధిక లాభాలు ఆర్జించి కోటికి పడగలెత్తుతున్నారని తెలుసుకున్నా! ఈవిధంగా రైతుని యిబ్బందిపెట్టి డబ్బు అవసరం కల్పించి ఎక్కువ వడ్డీలకు మళ్ళీ తామే అప్పిచ్చి - ముందునాటి పంటమీద కూడా ఇప్పుడే అధికారం పొంది కూర్చుంటున్నారని అవగతమైంది.

అమెరికా ప్రెసిడెంటు రూజ్‌వెల్టు వ్యవసాయోత్పత్తుల ధరల్ని 25 శాతం పెంచారు. దీనివల్ల వ్యవసాయోత్పత్తుల, పారిశ్రామికోత్పత్తుల మధ్య వ్యత్యాసం తొలగుతుందని, ఎంతో ధనాన్ని వ్యవసాయ రంగానికి ఋణాల రూపేణా పంపిణీ చేశాడు. దెబ్బతినిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఈ చర్యల ద్వారా మళ్ళీ సజీవం చేయగలిగాడు.

1935లో ఒక నివేదికను రూపొందించాం. నేనూ, గిరీ, కీ.శే.ఎన్.ఎం.జోషి చేసిన కృషి ఫలితంగా ఆ బిల్లు పార్లమెంటుకు వచ్చింది. 1948 బిల్లులోగల కార్మిక రక్షణలను వ్యవసాయ కూలీలకు కూడా వర్తింపజేయండని అప్పటి కార్మికమంత్రి జగ్‌జీవన్‌రాం మీద ఒత్తిడి తెచ్చాం.

వస్త్రాలు వగైరా మిల్లుల కార్మికుల స్థితిగతులను మెరుగుపరచడానికి సంబంధించిన విషయాలు పార్లమెంటులో ఎప్పుడు ప్రస్తావనకు వచ్చినా వాళ్ళ వలెనే పొలాలలో పలుపాట్లుపడే కూలీలకు కూడా వారికి తగిన సౌకర్యాలను కల్పించి తీరాలని పోరాడుతూ వచ్చాం. నా ఘోషమూలంగా పారిశ్రామిక, వ్యావసాయక కార్మికుల నడుమ స్పష్టంగా కనిపిస్తున్న భేదాలు పార్లమెంటు మెంబర్లలో చాలామందికి అర్థమైనాయి.

1940లో వేరుసెనగ, ధాన్యం గోధుమ ఉత్పత్తిదారుల సంఘాల్ని రాష్ట్ర, కేంద్ర స్థాయిలలో నెలకొల్పాము.

పండిన పంట అంతా అమ్మినా దానికోసం చేసిన ఖర్చులు పూడని దుస్థితి వచ్చినప్పుడల్లా గవర్నమెంటు "సపోర్టు ప్రైస్"ను ఏర్పాటు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశాను. అయితే గోధుమ, ధాన్యం, జనుము, చెరకు తప్ప వాళ్ళ దృష్టిలో మరో పంట ఏదీ వ్యవసాయానికి సంబంధించినదిగా తోచినట్టు లేదు. కంటితుడుపుగా వీటి రేట్లు అంతో యింతో పెంచి అంతటితో వ్యవసాయరంగ సేవ పూర్తి అయినట్టు భావిస్తూ వచ్చారు.

## గిట్టుబాటు ధరల కోసం మన డిమాండ్

పరిశ్రమ వ్యవహారాల పరిశీలనల నిమిత్తం "తారిఫ్ బోర్డులను మించినట్టే", "వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం" కూడా ప్రత్యేక ప్రతిపత్తితో పనిచేసేందుకు అవసరమని మేము హెచ్చరించాం. ఈ సంస్థ ఏర్పడింది. కానీ దీనికి స్వతంత్ర శక్తి లేదు. సంబంధీకులకు దీనిలో ప్రాతినిధ్యమూ లేదు. సంఘం ఉత్పత్తిదారులు - కూలీల దృక్పథంనుంచికాక, వాడకందారుల దిక్కునుంచే ఆలోచించి ధరలను నిర్ణయించసాగింది.

రైతు సంఘాల ప్రతినిధులకు, సన్నకారు రైతులకు, వ్యవసాయ కార్యకర్తలకు ఈ వ్యవసాయ ధరల నిర్ణాయక సభలో హెచ్చు ప్రాతినిధ్యం ఉండాలని ఇప్పటికీ వాదిస్తున్నాం. వాస్తవంగా వ్యవసాయపు ఖర్చులు అంచనా వేసుకుని వాటినిబట్టే ధరలు నిర్ణయించటం ఈ సభ ఉద్దేశంగావుండా లంటున్నాను. వీరు నిర్ణయించే ధరలు కూలీలకు సమ్మతమైన వేతనాల చెల్లింపుకీ, కష్టించిన రైతు స్వయం వృత్తికి తగిన ప్రతిఫలానికి ఏయేటికాఏడు అయ్యే ఖర్చుల నిభాయింపుకి అనుగుణంగా ఉండాలి. వినియోగదారులు చెప్పే ధరల లెక్కలమీద ఆధారపడి పంటల ధరలను నిర్ణయించటం మాత్రం కూడదు. ఈ ధరల నిర్ణయం విషయంలో ధనిక, పేద వినియోగదారుల అంతరాన్ని ప్రభుత్వం విధిగా గుర్తించాలి.

దృక్పథంతో నిర్ణయించబడాలిగాని మార్కెట్‌లోని ఆర్థిక పరిస్థితులనుబట్టి మాత్రమే కాదు.

కనీస వేతనాలను నిర్ణయించి తీరాలని శాసనసభ్యులు గుర్తించారు. అదేవిధంగా రైతులకు కూడా కనీస గిట్టుబాటుధరలను నిర్ణయించాలి. అలాగే 'సపోర్టు ధర' నిర్ణయమనే విధానమొకటి ఉన్నది గదా! రఫీ అహ్మద్ కిద్వాయి ఈ సపోర్టు ధరను అమలు జరిపారు.

ఒకవేళ ఉత్పత్తి పెరగటమంటూ జరిగినా 'కనీస ధర' ఉండి తీరాలి. 'సపోర్టు ధర" లేకుండా రయితుల నుంచి 'ఇంకా యింకా' ఉత్పత్తులు రావాలనడం మానవత్వ లక్షణం కాదు. సపోర్టు ధర వారి అవసరాలను కొన్నింటిని పూడ్చి, వారికేదో కొంత మిగల్చగల అవకాశాన్ని కలిగిస్తుందనీ, మార్కెట్‌లో హెచ్చుతగ్గులు వచ్చినా వారు తట్టుకోగలుగుతారనీ గుర్తించాలి.

• • •

కనీస ధర రైతుల పెట్టుబడి ఖర్చులను పూడ్చడమేకాదు, వారి జీవన వ్యయానికి కూడా హామీగా ఉంటుంది. స్వయం వృత్తి చేస్తున్నందుకు తగిన ప్రతిఫలం ముట్టజెబుతుంది. ఇంతటి ప్రధానమైన సంక్షేమ ఆర్థికవిషయాన్ని "ఈ ధరల నిర్ణాయక సభ" తప్పనిసరిగా తన ఆలోచనలో ఉంచుకోవాలి.

• • •

దేశంలో ఆహార ధాన్యాలకు లోటు వచ్చినప్పుడు నిర్బంధంగా ప్రొక్యూర్ చేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. తిండిగింజల లోటు కారణంగానే బ్రిటిష్ గవర్నమెంటే కాదు, మన గవర్నమెంటు కూడా ధాన్యాలను ప్రొక్యూర్ చేసింది. అప్పుడు మార్షలియన్ విధానాలను అమలు జరుపలేదు. గవర్నమెంటు తన దృష్టిలో నిర్ణయించిన ధరకు రైతులు తప్పనిసరిగా ధాన్యాలను ప్రభుత్వానికే అమ్మి తీరవలసి వచ్చింది.

మరి ఇవాళ ఆహార ధాన్యాలు మార్కెట్‌లోకి ఇబ్బడి ముబ్బడిగా వస్తున్నాయి.

దీనితో రైతులను వర్తకులు దోపిడీ చేస్తున్నారు.

అందువల్ల ప్రభుత్వమే మార్కెటులోకి వెళ్ళాలి. మిల్లర్లు, వర్తకులు రైతులను దోపిడీ చేయడానికి వీలు లేనంతగా ప్రభుత్వం మార్కెటులో ప్రవేశించాలి.

మరి ఇప్పటి అవసరం?

ప్రభుత్వం ఈ పోటీకి తగిన ధరలను నిర్ణయించటం. ఆ రేటు ఎంత?

అది తప్పనిసరిగా సపోర్టు రేటు అయి ఉండాలి. దీన్ని లెక్కపెట్టేదెలా?

రైతులు తాము జీవించాలి, కూలీలను పోషించాలి, వ్యవసాయపు పనులకు సిద్ధంగా ఉండాలి. ఇవన్నీ ఎవరి నిర్బంధం వల్లనో జరుగుతున్నట్టు, బందిఖానాలో ఉన్నట్టు వారికి అనిపించని రీతిగా స్వయం వృత్తి పరులమనే సంతృప్తితో జీవించాలి.

కనక ధరలను నిర్ణయించే పనిని వినియోగదారులనుంచి గాక, రైతుల నుంచి ప్రారంభించాలి.

ఎరువులకి ఏ ధర నిర్ణయిస్తారనే విషయాన్ని గురించి మనం అట్టే ఆందోళన పడనక్కర్లేదు. పంటలు వేయడానికి పెట్టుబడి ఎంత, ఆ శ్రమకు ప్రతిఫలమెంత, కూలీలకు న్యాయబద్ధమైన కూలి ఎంత- ఇవన్నీ చేర్చుకుని, స్వయం వృత్తిపరుడుగా జీవించడానికి తగిన మొత్తాన్ని ఉత్పత్తికి ధరగా నిర్ణయించబడాలి.

ప్రతి సీజనుకు మొదటే విత్తనాలు, ఎరువులు, నూనెలు, క్రిమిసంహారకాలు, కరెంటు ఖర్చులు మొదలయిన వాటినన్నిటినీ అంచనా వేసి నిర్ణయించాలని శ్రీ భండారి అంటారు. వీటిని సాధికార సంస్థల ద్వారా, తగుసమయంలో, ఎటువంటి అవినీతి, ఆలస్యాలు లేకుండా అంచనా వేయాలి. ప్రభుత్వం దగ్గర ధాన్యం, గోధుమల నిల్వల భారం (22 మిలియనుల టన్నులు) పెరిగిపోయింది. కనుక ప్రభుత్వం పూర్వపు పద్ధతిలోనే ఇక ధాన్యాదుల కొనుగోలును నిలిపి వేయాలిగా!

ఏమైనప్పటికీ ఉత్పత్తులు నానాటికీ పెరుగుతూనే వున్నాయి. (ఇందుకు మన వ్యవసాయ శాస్త్రజ్ఞులను అభినందించాలి.)


ధరల స్థాయి ఏమైనాకానీండి, మన రైతులకు మాత్రం మళ్ళీ మళ్ళీ పంటలు పండించటం తప్ప మరో వృత్తి, ఆదాయమార్గమూ లేవు. మన రైతుల ఈ దుస్థితిని ఆధారంగా తీసుకుని ప్రభుత్వం వాళ్ళని దోపిడీ చేయకూడదు. ఈ విషయాన్ని స్వరాజ్య ప్రభుత్వం గుర్తించటం వల్లనే వారి పంటలకు గిట్టుబాటు ధర ఏర్పాటు చేయాలన్నది. గిట్టుబాటుధర కొంత శాతంవరకు గిట్టుబాటుగా నిర్ణయించాలి. పరిశ్రమలలోని కార్మికులకు వేతనంతోబాటు బోనసు కూడా యిస్తున్నట్టు! సన్నకారు రైతులకు సపోర్టురేటు నిర్ణయించేటప్పుడు కొంత పరిహారాన్ని చెల్లించాలి.

ఈ విషయాల ఆధారంగా ధరల నిర్ణాయక సంఘం - ప్లానింగు కమిషనుకీ, ప్రభుత్వానికీ తన ప్రతిపాదనలను పంపనీయండి. అప్పుడు ప్లానింగు కమిషను ప్రజలకూ, ప్రభుత్వానికీ ఏమి చెపుతుందో చూద్దాం. దాన్ని గురించి ఈ సభ ఆందోళన చెందేపనిలేదు.

మీరు నిన్నటి "స్టేట్స్‌మన్" దినపత్రిక చూసే వుంటారు (28-9-79). అది పట్టణాల్లో నివసించే వినియోగదారులకే అనుకూలంగా రాసింది. "ధరలు పెరుగుతున్నాయి, బొగ్గు, స్టీలు, పెట్రోలు వగైరాలన్నీ పెరిగిపోతున్నా" యంటుంది. దీనివల్ల రూపాయి కొనుగోలు శక్తి పడిపోయిందన్నది. మరి అదే రూపాయి విలువ రైతు దగ్గర మాత్రం పడిపోదా? అలాంటప్పుడు వ్యవసాయోత్పత్తుల ధరలు పెంచరేమి?

ద్రవ్యోల్బణం అంటున్నారు. మరి ఈ దెబ్బకి రైతులు, కూలీలు కూడా గురి అవుతున్నారని ధరల నిర్ణయ సభ చెప్పదే?

అందుకే నేను ఈ ధరల నిర్ణాయక సంఘంలో సన్నకారు రైతులకు, మధ్యతరహా రైతులకు వ్యవసాయ కూలీలకు సభ్యత్వం ఉండాలంటున్నాను. దీని ఫార్మర్ పానల్‌లో వీరంతా ఉండాల్సిందే!



1939లో సేవాగ్రాంలో మహాత్మాగాంధీ, మహదేవ్ దేశాయ్‌గార్లతో రంగాజీ

భారతీయ చేతివృత్తి పనివారు, కళాకారులు నిరాశ్రయులై విలపిస్తున్న వైనాన్ని విశదీకరిస్తూ వ్యాసాలు వ్రాశారు. జస్టిస్ రెనాడే, గోఖలే, ఆచార్య కాలే మొదలైన భారత ఆర్థికశాస్త్రవేత్తలు పాశ్చాత్య పద్ధతిలో, కుటీర పరిశ్రమలను రూపుమాపి యాంత్రికీకరణ పెంచడాన్ని సమర్థించేవారు. ఒక్క ఆచార్య కయితా కమల్ ముఖర్జీ మాత్రమే ఈ విధానాన్ని వ్యతిరేకించేవారు. ఆవిధంగా పాశ్చాత్య శాస్త్రవేత్తలందరూ ముక్తకంఠంతో పారిశ్రామికీకరణను ప్రస్తుతించారు. సరే, కారల్‌మార్క్స్ పారిశ్రామికీకరణను ఎలుగెత్తి చాటాడుగదా! ఈ ప్రాతిపదికమీద మహాత్మాజీ తమ ఖాదీ విధానాన్ని ఏవిధంగా సమర్థించుకోగలుగుతారు! చర్విత నిర్వణమైన తమ సిద్ధాంతాలను మరల ఏకరువు పెడతారా! అని ఆలోచించాను.

బ్రిటను, ఫ్రాన్స్ దేశాలలో చదువుకునే భారతీయ విద్యార్థులు చాలామంది అహింసాయుత ఉద్యమాలతో స్వాతంత్ర్యాన్ని సంపాదించడం సాధ్యమేనా! అని సందేహిస్తూ ఉండేవారు. హింసాపూరితమైన ఐరిష్ 'టర్కిష్ అంతర్యుద్ధాలు విజయవంతం కావడాన్ని వీరు ఉదహరించేవారు. చౌరీచౌరాలో కొంతమంది నాన్ కాంగ్రెస్ వాదులు దౌర్జన్యకాండకు దిగిన మీదట గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిలిపి వేయడం నాకు బాధ కలిగించింది. 1923వ సంవత్సరం నుండి మతకలహాలవల్ల కాంగ్రెస్‌పార్టీ రాజకీయ పోరాటం క్షీణదశలోనికి వచ్చింది. ఈ విభేదాలకు దర్పణం పట్టినట్లు పార్లమెంటు కేంద్ర అసెంబ్లీలలో కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్లును శ్రీమతి అనిబీసెంట్ ప్రవేశపెట్టారు. ఈ పరిస్థితిలో మహాత్ముని నేను కలుసుకోవడానికి బయలుదేరాను.

నేను ప్రవేశించే సమయంలో గజగజలాడే చలిలో వారు సీరెండలో స్నానం చేస్తూ వరండాలో ఆసీనులై ఉన్నారు. ఒక మహత్తర జాతీయ నాయకుని, రాజకీయ సన్యాసిని ఆ రోజున నేను కలుసుకోవటానికి గాబరా పడుతుంటే వారి తీయని చిరునవ్వు, వాత్సల్యం నన్ను సేదదీర్చాయి. ఎడమచేతితో వారి సరసన కూర్చోమని సైగ చేశారు. నా"గ్రామీణ నిరుద్యోగం" అన్న వ్యాసాన్ని ఉదహరిస్తూ వారి ప్రసంగాన్ని ప్రారంభించారు. శ్రీ మహమ్మదాలీ ప్రచురిస్తున్న "కామ్రేడ్" అనే ఇంగ్లీషు వారపత్రికను గూర్చి కూడా ప్రస్తావించారు. నిరుద్యోగం వల్ల మనదేశం 40,000 పని గంటలకుపైగా మనం వృధా చేసుకుంటున్నామన్న నా అంచనాతో వారు దాదాపుగా ఏకీభవించారు. మీరు ఆక్స్‌ఫర్డ్‌లో చదివారు గదా! మీ ఆర్థికశాస్త్ర అధ్యాపకులు నా చరఖాను హేళన చేస్తారు గదా. మీ ఉద్దేశమేమిటి" అని వారు నిరంతరంగా చరఖా వడుకుతూ నన్ను ప్రశ్నించారు. నేను సందేహించకుండా ఈవిధంగా సమాధానమిచ్చాను "మహాత్మాజీ! నేను బ్రిటిష్ లేబర్ ఎక్స్‌ఛేంజీలను సందర్శించి, వారి నిరుద్యోగ బీమాను, అనాసక్తికరమైన వారి లాగార్డియన్ పద్ధతిని అధ్యయనం చేశాను. ప్రతి యువకునికి పనిచేసేహక్కులు బ్రిటిష్, ఫ్రెంచి, జర్మన్ ప్రజలు గుర్తించారు. అందువల్ల ప్రతి పనివానికి పని కల్పించడం లేని సందర్భంగా

నిరాకరిస్తూనే ఉన్నారన్నారు. అందువల్ల మనస్తత్వాన్నే మార్చడమనే నా విధానమే సబబుగా ఉంటుందేమోనన్నారు. వారి విధానంతో నేను ఏకీభవిస్తూ వారికి ఓటు హక్కు కలిగించడం వల్ల ఈ మానసిక పరిణామాన్ని త్వరితం చేయవచ్చును గదా! అన్నాను. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత సమాజంలో సమానత్వాన్ని సాధించాలంటే ఈ అస్పృశ్యతా పిశాచి అడ్డంకులు కల్పిస్తుంది గదా అన్నాను. ఉల్లాసంగా వారు ముగిస్తూ "మీరు పాశ్చాత్య రాజకీయ పద్ధతిలో ఆలోచిస్తున్నారు: నేను మీతో ఏకీభవిస్తున్నాను, వయోజన ఓటింగు హక్కు కూడా అస్పృశ్యతా నివారణకు దోహదం చేస్తుంది. అందువల్ల మీరు ప్రజలను ఈ విధానంలో ఉత్తేజితులను చేస్తూ ముందుకు సాగండి. మీ "ఆంధ్రదేశంలో ఈ అస్పృశ్యత ఎలా ఉన్నది" అన్నారు. దానికి సమాధానంగా చాలామంది కాంగ్రెసువాదులు ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోవడంలేదు. కొందరు మాత్రం హృదయపూర్వకంగా గట్టి కృషి చేస్తున్నారని చెప్పాను.

తరువాత ఎంతో ఆపేక్షతో వారు నా స్వవిషయాలను అడిగి తెలుసుకున్నారు. నేను రైతు కుటుంబంలో నుండి వచ్చానని విని ఎంతో సంతోషించారు. ముందు రైతుల, చేతి పనివారల, గ్రామీణుల ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేస్తున్నందుకు సంతోషమన్నారు. మీబోటి విద్యాధికులు రైతుల మేలు కొరకు కృషి చేసేవారి కొరకు వెదుకుతున్నానన్నారు. ఆర్థిక విషయాలలో ఉన్నత ప్రమాణాన్ని సాధించితే గ్రామీణులకు మిన్నగా ఉత్తమంగా సేవ చేయవచ్చునన్నారు. ఇంకా ఎన్నో విషయాలను గురించి ముచ్చటించాము. స్వాతంత్ర్య సంగ్రామం అహింసాయుతంగా సాగించాలనే విషయంలో ఇరువురమూ ఏకీభవించాము. నాతో గంటకుపైగా ముచ్చటించిన తరువాత పాశ్చాత్య పద్ధతిలో కరచాలనం చేస్తూ తనను కలుసుకోవడానికి ఎప్పుడూ వెనుకాడవద్దని చెబుతూ నవ్వుతూ "నేను ఇప్పుడు ఆక్స్‌ఫర్డ్‌లో చదువుకున్న రైతుబిడ్డను చూచా"నన్నారు.

నేను మెల్లుదిగి పాదరక్షలు వేసుకుని చాందినీచౌక్ వైపు నడుస్తున్నప్పుడుగాని, నేను గడిపిన మహత్తర క్షణాలను నాతో గడిపిన మహోన్నత మనిషిని గురించి ఆలోచించలేదు! ఆక్స్‌ఫర్డ్ డాన్ వలె ఎంతో ఉత్సాహంతో ఎంతో శాస్త్రీయ విజ్ఞానంతో, ఎంతో మేధాశక్తితో ఆలోచించగల ఆ విద్యాధిక సౌజన్యమూర్తి ఎంతో నిరాడంబరంగా అన్ని విషయాలూ కూలంకషంగా అడిగి తెలుసుకుంటూ తనకు తెలిసిన విషయాలను ఇతరులకు అర్థమయ్యేరీతిలో తెలియజేస్తూ, నొప్పించక తానొవ్వక నా మనసును చూరగొన్నాడాయన. నేను అడుగుపెట్టిన మరుక్షణంలో వెలకట్టలేని చిరునవ్వుతో విషయంలోనికి సరాసరి నన్ను ప్రవేశపెట్టగలిగా రాయన. ఎంతో ఆప్యాయతతో మందహాస సుందర వదనంతో ఆయన నాతో గడిపిన కాలం నా జీవితంలో మరపురాని మధుర క్షణాలు, కాని అంతటి మహోన్నత వ్యక్తి ముందు జంకు లేకుండా నేను మాట్లాడటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. తరువాత వారి

అసెంబ్లీ ద్వారా పటిష్టమైన సేవ చేయడానికి వీలుగా ఆర్థిక శాస్త్రము, కరెన్సీ ప్రత్యేకశ్రద్ధతో చదువుకున్నాను. అందువల్ల నా ఈ ఢిల్లీ యాత్ర జీవితంలో చిరస్మరణీయంగా నిలిచింది. విచిత్రంగా నేను కలుసుకొన్న జాతీయ నాయకులను నా వయోజన ఓటింగ్ హక్కు ప్రతిపాదనను అంగీకరింపచేయడంలో నేను పడ్డ శ్రమలో, ఢిల్లీ చారిత్రక ప్రసిద్ధి సెంట్రల్ అసెంబ్లీ ప్రశస్తి మరుగున పడ్డాయి. నేను చూచిన కుతుబ్‌మినార్ పారిస్‌లోని ఈ ఫికటవర్ కంటే అందంగా అగుపించింది. ఎండర్స్ రాజప్రాసాదం కంటే, వెర్సెల్స్ హాంప్టన్ కోర్టుల కంటే నేను సందర్శించిన ఎర్రకోట నాకు ఘనంగా కనిపించింది. చలి, వేసవి కాలాల్లో సమశీతోష్ణస్థితిని సమకూర్చడానికి మొగలులు అవలంబించిన పద్ధతులు నాకు నచ్చాయి. మహోన్నత శిఖరాలతో, గోపురాలతో, మహా విశాలమైన సమతల ప్రదేశ చతుర్భుజంతో అందానికి, ఔన్నత్యానికి దానికదేసాటి అనిపించింది జుమామసీదు. కాని బ్రిటిష్ పార్లమెంటును చూచిన కళ్లతో మన పార్లమెంటు భవనాన్ని చూస్తే "రాజును చూచిన కండ్లతో మొగుణ్ణి చూస్తే మొట్ట బుద్దయినట్లుగా" ఉన్నది నాకు.

జాతీయ నాయకులతో నా వయోజన ఓటింగ్ హక్కు ప్రతిపాదన గురించి తర్జన, భర్జనలు జరుపుతున్న రోజుల్లోనే నేను తెలుగులో రచించిన "వయోజన విద్య" ఆంధ్రపత్రికలో ధారావాహికంగా ప్రచురించబడింది. ఆ రోజులలో ఆంధ్రుల ఏకైక దినపత్రికలో సంపాదకులు కీ॥శే॥ వల్లా శేషగిరిరావుగారు నా వయోజన ఓటింగు హక్కు ప్రతిపాదనను సమర్థిస్తూ, సుదీర్ఘమైన సంపాదకీయం వ్రాశారు. ఈ ప్రతిపాదన అస్పృశ్యతా నివారణకు అమోఘమైన చిట్కాగా అభివర్ణించారు. పంచములు కొన్ని ప్రాంతాలలో కొన్నాళ్లు పరిపాలన చేశారని నా వాదన. 11వ శతాబ్దిలో ప్రసిద్ధిగాంచిన పోలెండ్ యుద్ధంలో ఈ నాయకులలో ఒకరు సేనాధిపతిగా ఉన్నారు. విజయనగర రాజుల కాలంలో వీరిలో ఎందరో దుర్గాధిపతులుగా ఉన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా వీరి ప్రగతి మాత్రమే వీరి ఉన్నతికి మార్గమని నేను సూచించాను. అహింసాయుతంగా వీరు రాజకీయ ప్రగతి సాధించాలంటే ఓటు హక్కు మాత్రమే దోహదం చేయగలదని వాదించాను. ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీలలో శ్రమజీవులు ఓటుహక్కుతో సాధించిన సత్ఫలితాలను నేను కనులారా చూచాను. అదేవిధమైన అవకాశం ఇక్కడి మన పంచములకు యివ్వాలన్న వాదనతో మహాత్మాజీ ఏకీభవించారు. శ్రీమతి అనిబీసెంట్ వ్యతిరేకించారు. ఒకరు భారత ప్రజాస్వామ్యాన్ని అట్టడుగు నుండి నిర్మించుటకు రావాలంటే, ఒకరు మేధావులకు మాత్రమే పరిమితం చేయాలని చూచారు. చిరస్మరణీయమైన 1924 ఫిబ్రవరిలో ఆ రోజుతో నేను అనుసరించవలసిన నాయకుని, నేను నడువవలసిన త్రోవను ఎన్నుకోగలిగాను. ఆ త్రోవ నుండి నేను ఏనాడూ వైదొలగలేదు. మహాత్మునికి కూడా నాకు తన యందుగల విశ్వాసంలో ఎన్నడూ సందేహం కలుగలేదు. నాబోటి ఎందరో ప్రజాసేవకులకు ఆయన వెలుగుబాట ప్రసాదించారు.

గురించిన భీతి నాలో నుండి తొలగిపోయింది.

ఆంధ్ర ప్రాంతంలో ఎందరో చేనేత నాయకులకు నాపై నమ్మకం కలగడం నా అదృష్టం. వారితో కలిసి మెలిసి తిరిగిన రోజులలో మిల్లుల పోటీని తట్టుకోవడానికి వారిలో ఐకమత్యత కోసం, క్రమశిక్షణ కోసం కృషి చేశాను. గ్రామీణ భారతాన్ని గూర్చి నేను వ్రాసిన వ్యాసం, సంఘటనలు చదివి ఉండటం వల్ల వారికి నేను కొత్తకాదు. ఆ కారణంచేత చేనేత పనివారికి తాలూకా, జిల్లాస్థాయిలలో యూనియను ఏర్పాటు చేయగలిగాను. ప్రముఖ చేనేత నాయకుడు శ్రీ జాన మల్లయ్య సహకారంతో మొట్టమొదటిసారిగా తూర్పు గోదావరి జిల్లా పాలకొల్లులో ఈ యూనియన్ ఏర్పాటు చేయబడింది. క్రమంగా 1936లో అఖిల భారత చేనేత కాంగ్రెస్ స్థాపించబడటానికి దోహదం చేయబడింది. నా ఈ కార్యక్రమాలకు గాంధీజీ ఆశీస్సులు లభించాయి. మన చేనేత పనివారి పురోభివృద్ధికి వారి యూనియన్లకన్నా మంచి పద్ధతి లేదని వారు నన్ను బలపరిచారు.

నేను తరచూ పర్యటన చేస్తున్న ఈ రోజులలోనే ప్రజారంగంలో అడుగుపెట్టవలసిన అవసరం గుర్తించాను. లాంక్షైర్ వస్త్రాల మిల్లుల కోసం భారత వస్త్రాల మిల్లులను దెబ్బతీయడానికి ప్రత్తి ఎక్సైజ్ సుంకాన్ని విధించడం కారణమని, ఆ బిల్లు మీద ప్రజలలో వ్యతిరేకత పెరిగి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆలోచిస్తున్నది. భారత వస్త్రాల మిల్లులవారికి భద్రత కల్పించడం నాకు యిష్టమేగాని ఇండియా, ఇంగ్లండ్ దేశాలలో చేనేత పనివారికి మిల్లులకు మధ్య పోటీ నివారించి చేనేత పనివారికి భద్రత కల్పించడం ముఖ్యమని భావించాను. మిల్లుల నుండి చేనేత పనివారికి భద్రత కల్పించకుండా ఎక్సయిజ్ సుంకం బిల్లును ఉపసంహరించకోరాదని ప్రభుత్వానికి తంతినిచ్చాను. ఆ రోజులలో ఆర్.సి.దత్ నుండి కాలే వరకు ప్రముఖ భారత జాతీయ వాదులందరూ ఈ సుంకానికి వ్యతిరేకులే. అందువల్ల ఆనాటి వరకు నన్ను ఎంత ప్రోత్సహిస్తున్న ఆంధ్రపత్రిక సైతం సంపాదకీయాలలో తరచు నన్ను విమర్శింపసాగింది. 1952-53 వరకు నేను ఏకాకిగా ఈ బిల్లు మీద సాగించవలసి వచ్చింది. తరువాత స్వరాజ్య ప్రభుత్వం నా ఆర్థిక విధానాన్ని అంగీకరించి చేనేత రంగాన్ని సంరక్షించటానికి మిల్లు వస్త్రం మీద ఎక్సయిజు సుంకాన్ని విధించింది. ప్రత్తి ఉత్పత్తిదారుల కష్టనష్టాలు విచారించడానికి నేను మద్రాసు రాష్ట్రంలో పర్యటించినప్పుడు దక్షిణ భారతంలో ఉత్పత్తి అయ్యే పొట్టి, మధ్యరకం పింజపత్తి మొత్తాన్ని ఉపయోగించుకోవడానికి మద్రాసు, కోయంబత్తూరు, మధుర నగరాలలో నూలు మిల్లుల సామర్థ్యాన్నైనా బాగా పెంచాలి, లేదా జపాన్, యూరప్ దేశాలకు ఎగుమతినైనా ఎక్కువ చేయాలని గ్రహించాను. రాయలసీమ, సేలం, కోయంబత్తూరు, తిరునల్వేలి, తిరుచిరాపల్లి ప్రాంతాల్లో వేరుశనగతోపాటు ప్రత్తి అతిముఖ్యమైన వాణిజ్యపంట. 1935 నుండి మాత్రమే వేరుశనగ పంటకు ప్రాముఖ్యత హెచ్చింది. వీని ఉత్పత్తి మీద రైతుల ఆర్థిక సామర్థ్యం, కరువు నెదుర్కొనే

ప్రచురింపబడి ఎందరో యువకులు అస్పృశ్యతా నివారణోద్యమంలో దూకడానికి ప్రోత్సహించాయి.

ఒకచోట నేను పెండ్లి విందుకు హాజరయ్యాను. అలవాటు ప్రకారం అందరితో పాటు నాకు కూడా తాటికల్లు త్రాగడానికి ఇచ్చారు. నాకు విదేశాలలో ఉన్నపుడు కూడా మద్యపానం అలవాటు కాకపోవడంవల్ల నేను తిరస్కరించాను. కైపెక్కి ఉన్న కొందరు అతిథులు అది అవమానంగా భావించి అలజడి లేవదీశారు. నా అదృష్టంవల్ల అక్కడి స్థానిక హరిజన నాయకుడు, ఒక మునిసిపల్ కౌన్సిలర్ అడ్డుపడి నన్ను తప్పించారు. వారితో నేమిటి? గత 37 సంవత్సరాలుగా ఎందరో విద్యాధికులైన యూరోపియనులతో అమెరికన్లతోనూ గూడా నేను ఇలా బాధలు పడ్డాను. ఒకసారి 1950లో ననుకుంటాను ఒక జర్నలిస్టు న్యూయార్కు కోటీశ్వరుల సభ్యత్వం గల స్టార్క్ క్లబ్బుకు తీసుకుపోయి, తప్పత్రాగి, నన్ను మరొక మద్యశాలకు వెంటపెట్టుకుపోయి నన్ను త్రాగమని బలవంతం చేశారు. నేను తిరస్కరించడంతో రెచ్చిపోయి గందరగోళం సృష్టించాడు. ఇంకొక అమెరికన్ నన్ను రక్షించాడు. అతనికి భారతదేశంతోనూ, వారి ఆచార వ్యవహారాలతోనూ బాగా పరిచయం ఉన్నదట.

భారతదేశంలో మురికివాడలు ఉండవలసిందేనా! ఇన్నాళ్లకు ఈనాడు మురికివాడల నిర్మూలనలను గురించి చర్చలు జరుగుతున్నవి. మంచిదే! మన జనాభాలో షుమారు 20 నుండి 25 శాతం గల ఈ మురికివాడల్లో నివసించేవారు అనుభవించే ప్రత్యక్ష నరకము ఏదో కొందరు హరిజన, బలహీనవర్గాలకు చెందిన నాయకులను తప్పించి ఇతరులకు ఎందరికో తెలియదు. ప్రతి గ్రామానికీ ఒక మురికివాడ ఉంటుంది. ఇందులో సాధారణంగా బలహీనవర్గాలవారే నివసిస్తుంటారు. ఇండ్లు క్రిక్కిరిసి ఉంటాయి. చక్కని రహదారు లుండవు. రోడ్లమీద మురికినీరు ప్రవహిస్తూ ఉంటుంది. రాత్రిపూట ఇక్కడే నిద్రపోతుంటారు. బండి పోవడానికి కూడా తగిన వైశాల్యం ఉండదు. గుడిసెలన్నీ దుర్గంధపూరితంగా పొగమారి ఉంటాయి. తరతరాలుగా పెరిగిపోతున్న జనాభా వీటిలోనే సర్దుకుంటారు. నాగరికత వ్యాపించిన ఇతరచోట్లవలె వీరికి వీధి దీపాలు లేవు, మురుగునీటి పారుదల సౌకర్యం లేదు. చనిపోయిన జంతు కళేబరాలు, చెత్తా చెదారము ఊడ్చి వేయడానికి పురపాలక సంఘాలు, పంచాయతీలు శ్రద్ధ వహించవు. గల్లీలు స్నానాలు చేయడానికి, రాత్రిపూట మరుగుదొడ్లుగానూ ఉపయోగింపబడుతూన్నవి. కొంతమంది స్తోమతుగలవారు పెంచే కోళ్లు, బాతులు, పందులు, పశువులు వీరితో సహజీవనం చేస్తూంటాయి. రజకులు ఉపయోగించే చాకలి బానలు తోళ్లు పదును చేయడానికి నీటి గుంటలు మేదరవారు ఉపయోగించే వెదురు బొంగులు ఇక్కడే చోటు చూసుకుంటాయి. ఈ పల్లె ప్రాంతాలలోని మురికివాడలలో దుర్గంధం, ఈగలు ముసురుకుంటూ తీసుకుంటున్న ముసలివారు, అసభ్య సన్నివేశాలు సృష్టించే

ఆమె కూడా ఈ పర్యటన వల్ల ఛాందస దృక్పథాన్ని మార్చుకుని నాతోబాటు సాంఘిక దురాచారాలను, అసమానతలను తొలగించడానికి నాకు చేదోడు వాదోడుగా, సహధర్మచారిణిగా ప్రవర్తిస్తుందని నా ఆశయం. అందువల్లే, నేను నా తలకు మించిన ఖర్చుకు కూడా వెనుదీయక ఆ నిర్ణయానికి వచ్చాను. ఆమె కూడా నా అంచనాలకు మిన్నగా అవసరమైనంత వరకు పాశ్చాత్య వ్యవహారాలను అవగాహన చేసుకొని కర్తవ్యతా నిర్వహణలోనూ క్రమశిక్షణలోనూ, ఆమెకు ఆమెయే సాటి అనిపించుకున్నారు.

రాజకీయ నాయకులలో ఈనాడు అరుదుగా కనిపించే గొప్పదనం శ్రీ రంగాలో కనిపిస్తుంది. తాను విశ్వసించిన ధర్మంకోసం అవసరమైతే మహా ప్రజా ఉద్యమాన్ని తీవ్ర ధోరణిలో నడిపేడానికి వెనుదీయరు. తద్వారా తనకుజరిగే హానిని కూడా లెక్కచేయరు.

—ది సెట్స్‌మన్

రాజకీయ నాయకులుగా, వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్తగా, పార్లమెంటేరియన్‌గా, రచయితగా, సంఘసేవకునిగా ఆయనకు ఆయనయేసాటి.

—డక్కన్ క్రానికల్

గ్రామీణ జీవనవిధానానికి భాష్యకారునిగా ప్రవక్తగా, శ్రీ రంగాను పేర్కొంటారు.

—అమృతబజార్ పత్రిక

సామ్యవాదంలో నాకు ఆచార్యులు శ్రీ రంగా.

—శ్రీ యం. చలపతిరావు, ఎడిటర్, నేషనల్ హెరాల్డు

జాతీయ నాయకులలో వృద్ధతరంలోనివారు శ్రీ రంగా.

—భవన్స్ జర్నల్

సహకార సంఘాల సహాయం తీసుకోవడం యువకునిగాఉన్న నాకు ఆనందం కలిగించింది. సామాజిక రంగంలో వివేకానందస్వామి, స్వామి రామతీర్థ, వీరేశలింగంగార్ల రచనలు చదవడంవల్ల, సామాజిక-రాజకీయ రంగంలో గాంధీజీవల్ల ప్రభావితుడను కావడం జరిగింది. రైతుల ఆర్థిక సామాజిక స్వాతంత్ర్యం వారసత్వంగా నేను పరిశోధకునిగా, ఆచార్యునిగా ప్రజాసేవకునిగా నా జీవితమంతా రైతుల, కళాకారుల, వ్యవసాయ కూలీల జీవితాలలో సంతోషం పండించడానికి కృషి చేశాను. నేను 1925 నుండీ చవిచూచిన కష్టాల నెదుర్కోవడానికి ఈ కృషివల్ల కలిగిన బలమే ఎంతగానో ఉపకరించింది.

1924-26 మధ్యకాలంలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తరఫున నేను సాగించిన పరిశోధనా కాలంలో నేను నమ్మిన భారతదేశంలో మిక్కుటంగా అమలులో ఉన్న చేతిమగ్గాలపై నేతనేసే పద్ధతే సరిగా భావిస్తూ వచ్చిన నాకు భారీ మిల్లు వస్త్రాల పరిశ్రమగా మాత్రమే ప్రయోజనకరంగా భావించే పాశ్చాత్య ఆర్థిక శాస్త్రవేత్తల భావాలకూ మధ్య నిరంతర మానసిక సంఘర్షణ తప్పనిసరి అయింది. స్పిన్నింగ్‌జెన్నీ, మ్యూల్, మిషన్‌లూములు విస్తృతంగా ఉపయోగంలోకి వచ్చి మగ్గాలను మూలపడేయించడం యాంత్రికీకరణ ప్రయోజనాలను చెప్పక చెబుతున్నాయి. తరువాత నేను రాయలసీమ కరువు నివారణ కార్యక్రమాలు చేపట్టి విస్తృతంగా పర్యటించిన కాలంలోనూ హమండ్ రచించిన ఇంగ్లండ్‌లో పారిశ్రామిక వ్యవసాయ కార్మికుల చరిత్ర చదివిం తరువాత ఎంతోమంది నేత పనివారల ఉపాధిని కొల్లగొట్టి సాధించిన పారిశ్రామిక విప్లవంలో విశ్వాసం నశించింది. కాని ఆక్స్‌ఫర్డ్‌లో డి.లిట్ డిగ్రీ పరిశోధనా వ్యాసాన్ని ఆమోదించవలసిన పరీక్షకాలు మాత్రం నా ఆలోచనా విశ్వాసంతో ఏకీభవించలేదు. చేనేతకు వ్యతిరేకంగా నేను వ్యాసాన్ని సమర్పించకపోతే ఆమోదించమని బెదిరించారు. భారతీయ ఆర్థిక పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసినందువల్ల ఆ రీసెర్చి డిగ్రీ నా కవసరంలేదనే నిర్ణయానికి వచ్చాను. భారతీయ ఆర్థిక పరిస్థితులను నూతన దృక్పథంలో ఆలోచించ వలసిందిగా వారిని కోరాను. పారిశ్రామికంగా ముందంజవేస్తున్న పశ్చిమ దృక్పథంతో గాక జనబాహుళ్యం ఎక్కువగా కలిగి స్వయం ఉపాధిపై మక్కువగల భారతీయ గ్రామీణవ్యవస్థను సానుభూతితో అర్థం చేసుకోవలసిందిగా కోరాను. వారు ఎంతగానో ఆలోచించినమీదట నా పరిశోధనా వ్యాసాన్ని ఆమోదించడం వారి మంచితనం, నా అవగాహనవల్ల, దృఢ నిశ్చయంవల్ల ఆవిధంగా నాకు తొలిగా వచ్చిన అడ్డంకిని దాటగలిగాను.

## ఆచార్య పదవి

1923-27 మధ్యకాలంలో ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణా ప్రాంతాలలో ప్రత్తి, పొగాకు, ఉత్పత్తిదారులు, ప్రత్తి మిల్లు పరిశ్రమ, చేనేత పనివారు, కుటీర పరిశ్రమల విషయాలు, వారికిగల సహకార సంఘాలు రైతుల, కూలీల పరిస్థితులు మొదలైన

ఉల్లంఘించినందుకు జెల్లోకి వెళ్లాం. రైతులపై యుద్ధకాల ఆహార ధాన్యాల కంట్రోళ్లు న్యాయమైనవేనని ప్రచారం చేసే కమ్యూనిస్టులతో ఘర్షణ పడవలసి వచ్చింది.

అందువల్లనే స్వరాజ్యం వచ్చిం తరువాత ప్రభుత్వం ఆహార కంట్రోళ్లను ఎత్తి వేస్తుందని ఆశించడంలో నా తప్పేమీలేదు. అందువల్ల జవహర్‌లాల్ నెహ్రూ దేశాన్ని కంట్రోళ్ల ఉచ్చులో బిగిస్తుంటే నేను వ్యతిరేకించాను. నేను ఏం చేయవలసింది ఆలోచించాను. కంట్రోళ్లను వ్యతిరేకించకపోతే ఆనాటి ప్రజల ప్రియతమ నాయకుడు నెహ్రూ కన్నెర్రకు గురికాకుండా తప్పుకోవచ్చు. కానీ ఆయన కోపాన్ని లెక్క చెయ్యకుండా కంట్రోళ్లను వ్యతిరేకించాను. రైతుల ప్రయోజనాలకు విధేయుడనుగానే ఉండదలిచాను. కాబినెట్లో చేరటానికి తిరస్కరించాను. అంతలో మహాత్మాగాంధీ కంట్రోళ్లకు వ్యతిరేకంగా నిరాహారదీక్ష ప్రారంభిస్తాననటంతో నెహ్రూ కంట్రోళ్లను ఎత్తివేయవలసి వచ్చింది.

1952 సాధారణ ఎన్నికలలో మొదటి ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కాని మదరాసులో వయోజన ఓటర్ల పై సమస్యలవల్ల కాంగ్రెస్ మైనారిటీలో పడిపోయింది. నేను నాయకత్వం వహించిన కృషికార్ లోక్‌పార్టీ ఎటువేపు మొగ్గుచూపితే అటు వారు ప్రభుత్వం ఏర్పాటుచేసే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్‌కా, లేక కమ్యూనిస్టుల నాయకత్వంలోఉన్న వారికా అన్న సందిగ్ధ పరిస్థితి వచ్చింది. ఇరువురూ తమకు మద్దతునిస్తే నన్ను ముఖ్యమంత్రిని చేస్తానన్నారు. నేను తిరస్కరించాను. కాని కంట్రోళ్లను ఎత్తివేసి ఏసభలోనూ సభ్యత్వంలేని రాజాజీని ముఖ్యమంత్రిని చేసే పక్షంలో కాంగ్రెస్‌వారికి మద్దతు నిస్తానన్నాను. అయిష్టంతోనే నా ప్రతిపాదనను కాంగ్రెస్ అగ్రనాయకులు శిరసావహించవలసి వచ్చింది. రాజాజీ ముఖ్యమంత్రి కాగానే కంట్రోళ్లను ఎత్తివేసి ప్రభుత్వం ఇనపకోరలనుంచి రైతులను విముక్తం చేశారు. ఆవిధంగా కృషికార్ లోక్‌పార్టీ ఆత్మత్యాగంతోనూ, అప్పటి కేంద్ర ఆహారమంత్రి రఫీ అహమద్ కిద్వాయ్ తెలివితేటలతోనూ కంట్రోళ్ళు ఎత్తి వేయబడ్డాయి.

1952లోనూ, 1957లోనూ పార్లమెంటరీ చర్చలలో పంచవర్ష ప్రణాళికా ముసాయిదాను ఆమోదించడంతో గవర్నమెంటు కుడి భుజంగా మారే అవకాశాలు వచ్చాయి. ఆ రోజుల్లో కృషికార్ లోక్‌పార్టీని కాంగ్రెసు పార్టీతో విలీనం చేసి మెజారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీకి బయటఉండి మద్దతు నివ్వడానికి పూర్తి అంగీకారంతో ఉన్నా పంచవర్ష ప్రణాళిక గాంధేయవాదానికి పూర్తి వ్యతిరేకంగా తయారుచేయబడినదని ఘర్షణ పడ్డాను. దానికి కారణం పూర్తిగా ప్రభుత్వ యంత్రాంగానికి బానిసలు అవుతుంటే మాస్తూ ఊర్కోవడం యిష్టంలేక.

31-5-59వ తేదీన పంజాబ్ కిసాన్ ఉద్యమం వేదికమీద లక్షమంది పైగా రైతులు సమావేశంకాగా, కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన సహకార వ్యవసాయానికి వ్యతిరేకంగా ఉద్యమం నడపటానికి పిలుపునిచ్చాను.

కృషివల్ల నేనూ, భారతీదేవి, ఇతర రైతు నాయకులూ ఆశించిన ఫలితాలను పొందటం జరిగింది.

కాని నేనెంతగా నష్టపోయాను? రెండు పార్లమెంటు ఎన్నికలలో ఓడిపోయి తిరిగి పార్లమెంటులో ప్రవేశించి రైతులు, కళాకారులు, చేతివృత్తి పనివారల ప్రయోజనాలను పరిరక్షించడానికి రెండు ఉప ఎన్నికలలో పోటీచేసి గెలిచాను. 1971 ఎన్నికలలో తిరిగి ఓడిపోయాను. పూజ్య రాజాజీ గూడా ఎంతగానో పరితాపం చెందారు.

## గట్టి ప్రతిపక్షం లేదు

కాని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా సమర్థవంతమైన ప్రజాస్వామిక ప్రతిపక్షాన్ని కూడ గట్టటంలో మేము పూర్తిగా విఫలమయినట్లే. చీలిపోయిన రెండు కమ్యూనిస్టు పక్షాలూ, తరువాత చీలిన నక్సలయిట్లు మాతో చేయి కలపటానికి ఇష్టపడలేదు. వారికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని కోరిక. ప్రజాస్వామ్య ప్రతిపక్షాన్ని పెంచాలన్న మా కలలను వమ్ము చేశారు భారతీయ ఓటర్లు ఆ విధంగా.

1967-68 మధ్యకాలంలో జనసంఘం, సోషలిస్టులు, డి.యం.కె. పార్లమెంటులో స్వతంత్ర పార్టీతో విలీనం కావటానికి సుముఖంగా లేవని తేలిపోయింది. అందువల్ల రైతులకు, స్వయం ఉపాధి కల్పనకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించి ప్రజాస్వామ్య పార్టీలతో కనీసం ఒక సంఘటన ఏర్పాటు చేయాలని ప్రయత్నించాం. రాజాజీ గూడా స్వతంత్ర పార్టీ తనంత తానుగా బలమైన ప్రతిపక్షంగా రూపొందజాలదని గ్రహించారు. ఇతర ప్రజాస్వామ్య వర్గాలతో చర్చలు సాగించి బలమైన ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేయటానికి ప్రయత్నించాం.

1968-70 మధ్యకాలంలో రాజాజీ, నేనూ, మసానీ మాతో సమానమైన ఆశయాలుగల ఇతర పార్టీలతో కలసి బలమైన ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేయడానికి స్వతంత్ర పార్టీకి నాయకత్వం గూడా అక్కరలేదని తెలియజేశాం. కాని ప్రయోజనం శూన్యం. చివరికి ఇందిరాజీ ఎన్నికలు ప్రకటించేటప్పటికి ప్రజాస్వామ్య పార్టీలతో కలసిన సమర్థవంతమైన ప్రతిపక్షమే లేకుండా పోయింది. ఎన్నికలలో పార్టీలు తమలో తాము సీట్ల సర్దుబాట్లు మాత్రం చేసుకోగలిగాయి. జాతీయ నాయకత్వంలేని చిల్లర పార్టీల సమ్మేళనానికి ఇందిరాజీ సమర్థ నాయకత్వం గల కాంగ్రెస్ పార్టీకి మధ్య జరిగిన పోటీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీనే ఎన్నుకున్నారు. ఆమె యిచ్చిన 'గరీబీ హటావో' నినాదం వారిని ఆకర్షించింది. కమ్యూనిస్టుల, నక్సలైట్ల ఆగడాలకుతోడు ఏదో ప్రభుత్వాన్నీ, ఇందిరాజీని విమర్శించడానికి తప్ప ప్రజలకు మేలు చేయని ప్రతిపక్షాలలో కూర్చోవడం సహించలేదు. ప్రజలు కోరుకున్న ఇందిరాజీ ప్రభుత్వాన్ని సమర్థించడానికి నిశ్చయించుకున్నాను. ఇందిరాజీ ప్రభుత్వ ప్రణాళిక గూడా రైతులు, కళాకారులు మొదలైన స్వయం ఉపాధి కలిగిన వారి ప్రయోజనాలను పటిష్టంగా కాపాడేదిగా కనిపించింది.

ధరల పెరుగుదలను కొన్ని పత్రికలు హెచ్చు ప్రచారం చేస్తున్నాయి. బడ్జెటు ప్రవేశపెట్టిన నెల రోజులకి ధరలు పెరగటం మొదలుపెట్టాయి. ఏ దిశలో ఇవి పెరుగుతున్నాయి? వ్యవసాయ వస్తువుల ధరలు తగ్గుతున్నాయని నిన్ననే గోల పెట్టార్చు పార్లమెంటులో. మన దేశ జనాభాలో ఎక్కువ భాగం వ్యవసాయదారులే. వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గినా పత్రికల వాళ్ళు నోరు మెదపరు. వ్యవసాయ దారులకి గిట్టుబాటు ధరలు రాకపోయినా పత్రికలకి పట్టదు. నూనెలు, వంటనూనెలు, కూరలు, పళ్ళు, వీటి ధరలు పెరిగినప్పుడు మాత్రం పత్రికలు, మధ్యతరగతి ప్రజలు గగ్గోలు పెడతారు. మన దేశంలాటి అభివృద్ధి చెందే దేశంలో ధరలు పెరుగుతాయి! కాని ఈ పెరుగుదల మితంగా ఉండాలి. అప్పుడు పేద ప్రజలు గాభరా పడరు. ధనికులు ఎక్కువ ధరలు చెల్లించవలసిందే. ప్రతి వాళ్లూ ధనికులు మరింత ధనికులవుతున్నారనీ, పేదలు మరింత పేదలవుతున్నారనీ ఆరోపిస్తారు. దానికి పన్నులు వెయ్యటమే మార్గం. పన్నులు వేసేవారు వేస్తుంటే ఎగవేసేవారు ఎగవేస్తారు. అందుకు ఆదాయపుపన్ను, ఇతర ప్రత్యక్ష పన్నులూ తగ్గించాలి. పరోక్ష పన్నులు పెరుగును. అప్పుడూ ఎగవేత తప్పదు. ఇంక చేసే దేమిటి? అదుపు ఉన్న ద్రవ్యోల్బణం ద్వారా ధనికుల వద్ద ఉన్న డబ్బుని చలామణిలోకి తీసుకురావచ్చు. దానికి ధరల పెరుగుదల కనిపించవచ్చు. ద్రవ్యోల్బణం తప్పదు. ద్రవ్యోల్బణం రెండు రకాలు. ఒకటి ధరల పెరుగుదలవల్ల. రెండవది బ్లాక్ మార్కెటు వల్ల, నల్లబజారు అదుపు చేయటమెలా? ప్రస్తుత ప్రభుత్వం అందుకే ప్రయత్నం చేస్తోంది. వారు విజయం సాధిస్తారని నేను ఆశిస్తున్నాను. పూర్తిగా అదుపు చెయ్యలేక పోవచ్చు; పాక్షిక విజయమైనా ప్రయోజనకరమే.

ఈ సందర్భంగా నేను వ్యవసాయోత్పత్తుల ధరల పెరుగుదల గురించి మళ్లీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ పెరుగుదల అనేది అవసరం. ఎంతవరకు? వ్యవసాయదారులు పెట్టిన పెట్టుబడి, వారి కృషి వారి జీవన ప్రమాణానికి తగినంత కుటుంబ ఖర్చులు కలిపి వచ్చేటట్టుగా ఉండాలి. ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించాలి.

తరువాత ప్రభుత్వ నిర్వహణ ఖర్చులలో పొదుపు గురించి విచారిద్దాం. ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈ విషయంలో ప్రభుత్వం సాధించిన గణనీయమైన విజయం అభినందనీయమే. ఈ రంగంలో అవిరామంగా కృషి జరగాలి.

కొన్ని పత్రికలు వ్యవసాయదారులమీద ప్రత్యక్ష పన్ను విధించాలని డిమాండు చేస్తున్నాయి. వ్యవసాయదారులను ప్రత్యేకంగా చూడమని నేను కోరటం లేదు. వారూ ప్రజలలో ఒక భాగమే. అందరితోపాటు వారూ ఎక్సయిజు సుంకాన్ని చెల్లిస్తూనే ఉన్నారు. దానికితోడు నీటితీరువా, మురుగు పారుదల సెస్సులు, భూమిశిస్తుగూడా చెల్లిస్తున్నారు. వారిమీద ఇంకా పన్నుల భారం వేయటం అన్యాయం. ఈర్ష్యవద్దు.

వారికి సహాయ పడ్డంత కాలం ధరల పెరుగుదల గురించి మనం బాధ పడనవసరం లేదు. ధరల పెరుగుదల అదుపులో ఉంచటానికి మనం చేయదగినదంతా చెయ్యాలి. ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశలో చేస్తున్న కృషి ప్రశంసనీయం.

ఇక ప్రభుత్వ రంగం ఉన్నది. ఇది తెల్ల ఏనుగు. మన జాతీయ వనరులు దుర్వినియోగం చేయటంలో దానికదేసాటి. అవే కాదు. ఈనాడు ఎన్నో మిల్లులు పనిచేయని స్థితిలో ఉన్నాయి. ప్రభుత్వ రంగంలో పరిశ్రమల్ని నడిపేవారికి వలెనే వీరు గూడా బాధ్యతారహితంగా ప్రవర్తించటం దీనికి కారణం. ఈ రెండిటినీ ప్రభుత్వం అదుపులోకి తేవాలి. పేద ప్రజలకు బ్యాంకులద్వారా సహాయాన్నందించి, వారికి స్వయం ఉపాధి కల్పించటంలో ఎంతగానో కృషి చేసిన మంత్రివర్యులు శ్రీ పూజారిని అభినందిస్తున్నాను. బ్యాంకు మేనేజర్లు యింకా తగినంతగా సహకరించటం లేదు. ఉద్యోగులు గూడా సహకరించటం లేదు. అవిరళంగా పోరాటంసాగిస్తూ పనిచేయని వారిని కొరడా ఝుళిపించి పని చేయించబట్టి ఈమాత్రం సహాయమన్నా సాధ్యమయింది. వారిని గ్యారంటీ యివ్వమని, తక్కువ వడ్డీకాక వడ్డీ ఎక్కువగా ఇవ్వమనీ వేధిస్తే పేద ప్రజలు అప్పు సదుపాయాన్ని పెద్దగా ఉపయోగించు కోలేరు. చాలామంది తీసుకున్న అప్పులు తీర్చలేక పోతున్నారు. నష్టం కోట్లల్లో వస్తున్నదని ప్రభుత్వ రంగ బ్యాంకులవారు వాపోతున్నారు. కాని ధనికుల్ని కొల్లగొట్టి పేద ప్రజలకు అందించడానికి ఇదొక మార్గం. బ్యాంకు ఉద్యోగులకు జీతాలు ఎక్కువ. బ్యాంకులు ఎక్కువ వడ్డీ రాబడతాయి. లంచాలు ఎక్కువ. ఈ డబ్బంతా ఎక్కడికి పోతోంది? ధనికులకు, షేరు హోల్డర్లకు!

ఇందిరాజీ దయవల్ల బ్యాంకుల జాతీయకరణ చేయబడింది. దాంతో డబ్బు సమకూరింది. అందులో 50 శాతం రిస్కు తీసుకుందాం. అదే పూజారిగారు చేస్తున్నది. అదే ఆయన బ్యాంకులవారిని కోరుతున్నది. పేద ప్రజలకు స్వయం ఉపాధి కల్పించటానికి తోడ్పడమని కూరగాయ లమ్ముకునేవారు, చిన్న షాపులు పెట్టుకునేవారు, కుట్టుపనివారు, పాలు, పెరుగు అమ్మేవారు, వ్యవసాయ కార్మికులు, పండ్లమ్మేవారు, వీరందరికీ బ్యాంకులు పరపతి సౌకర్యాన్నందించాలి.

పూజారిగారు తీసుకున్నంత రిస్కు తీసుకుని తక్కిన మంత్రులు, రాష్ట్ర ఆర్థిక మంత్రులు కష్టపడితే ప్రభుత్వ ధనం దుర్వినియోగ మవుతున్నదన్న ఆరోపణలు రావు. చిత్తశుద్ధితో కృషిచేస్తే అక్రమ ధరల పెరుగుదలను నిరోధించవచ్చు.

అందుకు నేను నా సహచర పార్లమెంటు సభ్యుల్నీ, అన్ని రంగాల వారినీ, ప్రజలనూ ఇతరుల ప్రయోజనాల కోసం కొంత స్వార్థాన్ని పక్కకు నెట్టి పనిచేయమని కోరుతూ నా యీ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.





గుంటూరు బహిరంగసభలో శ్రీమతి గాంధీ, ఆచార్య రంగా, శ్రీ ఎన్.జనార్దనరెడ్డి, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ భవనం, శ్రీ యడ్లపాటి, శ్రీ పసుపులేటి తదితరులు (1980).



రంగాజీ - రాజాజీ

నెహ్రూ వాక్కులు" సర్దార్ జీ నూతన భారతానికి స్రష్టయేగాక, పుష్టిని గూడా తెచ్చారు" అన్నవి గుర్తు చేశారు.

కెనడాలో మొట్టమొదటి భవన్ సంస్థ టొరంటోలో నెలకొల్పబడిన సందర్భంగా నా ఆశీస్సులు కోరారు. సర్వశ్రీ బాబూభాయ్ పటేల్, సి. సుబ్రహ్మణ్యం, రామకృష్ణన్, జయరామన్ సర్దార్ పటేల్ ఉత్తేజకరమైన, దేశభక్తిపూరితమైన సేవలను ప్రస్తుతిస్తూ, భారతీయ సంస్కృతిని నేలనాలుగు చెరుగులా ప్రచారం చేయడంలో భవన్ కృషిని గూర్చి వివరించారు.

కెనడాలో భవన్ సభ్యులందరికీ సర్దార్ పటేల్, నెహ్రూ భారతదేశాన్ని ఈనాడు ప్రపంచంలో కెల్లా పెద్ద ప్రజాస్వామ్యంగా నిలబెట్టటానికి ఏవిధంగా కారకులో వర్ణించి చెప్పాను. డా. సుబ్రహ్మణ్యం భారతదేశంలో ప్రజాస్వామ్యం వేళ్లూనిన సంగతి మచ్చలేని గత ఏడుసార్లుగా జరిగిన ఎన్నికల వల్ల ప్రకటిత మవుతున్నదని ముచ్చటించారు.

నేను న్యూయార్కులో జరిగిన అన్ని సభలలోనూ సర్దార్ పటేల్‌ను తిరుగులేని రైతు నాయకునిగా, వర్ణిస్తూ, మహాత్మాగాంధీ పిలుపు నందుకుని గుజరాత్‌లో ఆయన రైతు సత్యాగ్రహాలకూ, ఆందోళనలకూ నాయకత్వం వహించిన సంఘటనలను వివరించాను. అమెరికాలో ఉన్న నాగరికులైన భారతీయ పారిశ్రామికులు, డాక్టర్లు, విద్యావేత్తలతో నిండియున్న ఆ సభలలో మహాత్మాగాంధీ కోట్లాది గ్రామీణ ప్రజలను ఏ విధంగా ప్రభావితంచేసి, వారి స్వాతంత్ర్యేచ్ఛను పెంపుజేసి తలకు మించిన పన్నుల భారం నుండీ, నిరంతర దాస్యం నుంచీ ఏ విధంగా విముక్తులను చేసిందీ, ఆ రోజులలో 1917-21 కాలంలో గుజరాత్ గ్రామీణ యువతను ఎంతగా ఆకర్షించిందో అభివర్ణించాను. అందుకు ఉదాహరణలుగా కైరా, బార్డోలీ, చాంపరాన్ రైతుల తిరుగుబాటు ఉద్యమాలను గురించి వివరించాను. ఆ ఉద్యమాన్ని సర్దార్ ఇంకా విస్తరింపజేసి వుండాల్సిందని నేను అన్నాను.

'సర్దార్ పటేల్ దేశభక్తులపట్ల, కార్మికులపట్ల చూపిన ప్రేమ వర్ణనాతీతం, ఆయన పెట్టుబడిదారులను న్యాయంగా ప్రవర్తించమనేవారు. మహాత్మాగాంధీ ఆ విధానాన్ని "రామరాజ్యం" అనేవారు. మేము కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్" అనేవారం. పటేల్ ఆ ఆదర్శానికి నిలబడ్డారు, పాటుపడ్డారు. రైతులకు బాసటగా నిలబడ్డారు".

జమీందారీలన్నీ ఏ విధమైన సంఘర్షణలేకుండా భారత దేశంలో విలీనం కావడంలో సర్దార్ పటేల్‌పాత్రను గురించి వర్ణించాను. గురు-శిష్య సంబంధాన్ని, భారతీయ సంస్కృతినీ విదేశాలలో వేళ్లూనుకునేలా చేయటంలో భారతీయ విద్యాభవన్ కృషిని ప్రశంసించాను. కళ, విజ్ఞానం, మానవత్వం, ప్రేమ, దయ అనే బుద్ధ దేవుని సందేశాలు నలుదిశలా వ్యాప్తి చేయటంలో భవన్ చేసిన సేవను ప్రస్తుతించాను. "భారత ప్రగతికి మూల సూత్రాలుగా" నేను చెప్పిన మాటలను శ్రీ జయరామన్ ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు. ప్రస్తుతం అమెరికాలో భారతీయులు

పర్యటనలోనూ డా.జయరామన్ అమెరికాలో భవన్ సంస్థల నాయకుడుగానూ, మేధావిగానూ తన సత్తా నిరూపించుకుని అమెరికా-కెనడియన్ భవన్ సన్నిహితుల మన్నన చూరగొన్నారు. శ్రీమతి అలకనందాపటేల్ -సంగీతం వినిపించారు సభలలో.

భారతదేశంలోని భవన్ సంస్థ నాయకులకూ, అంతర్జాతీయ ఆర్గనైజర్లు సర్వశ్రీ భారత భార్గవ, హరీజీ, జాన్, శశిపటేల్, పూర్ణిమ మొదలైన వారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రిన్స్టన్ ప్రొఫెసర్ల అభిమానం సహకారం చూరగొన్న న్యూయార్క్, న్యూజెర్సీలలోని భవన్ నిర్వాహకులను నేను అభినందిస్తున్నాను.

1988 నవంబరు 12న కామరేడరీ బాడ్జిని నాకు ప్రదానం చేసిన న్యూయార్క్ భవన్‌కు ఛైర్మన్‌కు నా కృతజ్ఞతలు. ఆ బాడ్జిని నాతోపాటు డా.సుబ్రహమణ్యం, బాబూభాయ్ పటేల్, రామకృష్ణ జయరామన్ గార్లకు గూడా సమర్పించారు.

బుద్ధుడు, గాంధీ ప్రవచించిన మానవత్వం, అహింస, శాంతి, ధర్మాల గురించి ప్రచారం చేయటంలో భవన్ కృతకృత్యమవుతుందని నా నమ్మకం. అమెరికాలోనూ, కెనడాలోనూ, ఆఫ్రికాలోనూ శాంతి నికేతన్, ఆరోవిల్, గాంధీ ఆశ్రమ్, సత్యసాయిబాబా ఆశ్రమాల వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సంస్థగా భవన్ ప్రసిద్ధి చెందగలదని నా నమ్మకం.

నా చిరకాల మిత్రులు రానెసెరా, ఎలిజబెత్‌సెరాలను, అమెరికన్ కళాకారులను, రచయితలను, న్యూయార్క్ స్కూలులో నేను మొదట 1955లో కలుసుకున్న ప్రిన్సిపాల్ ఐరీన్ కెరాస్‌నూ మళ్లీ కలుసుకున్నందుకు నాకు సంతోషంగా ఉన్నది. 1980లో న్యూయార్క్‌లో ఐక్యరాజ్య సమితి దౌత్యవర్గసభ్యునిగా నేను వారిని కలుసుకున్నాను. ఆనాడు అణుశక్తిని అంతరిక్షంలో ఉపయోగించటంలో గల ప్రమాదాలను గురించి స్టార్‌వార్స్‌గురించి నేను చేసిన హెచ్చరికలను వారు మెచ్చుకున్నారు. అప్పుడు ప్రమాదం నుండి తప్పించుకుని తన కళను కొనసాగిస్తున్న 94 ఏళ్ల పారిసియన్‌సభ్యుడు యం.సెరాను కలిసి అభినందించాను. అమెరికాలో సృజనాత్మక కార్యక్రమాలను గురించి వారెప్పుడూ నాకు తెలియజేస్తూ ఉంటారు.

అమెరికా ఎన్నికలలో భారతీయులు ఎక్కువగా ఉత్సాహం చూపరు. కాని నా ఇండో-అమెరికన్ అసోసియేషన్లు, ఆంధ్రులైన తేళ్ల, మేకల, జక్కంపూడి కుటుంబాలు, వి-రావ్ (చికాగో), స్వామి నారాయణ, భవన్ సంస్థలు, యం.యస్.ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఎన్నికలలోఉత్సాహంగా పాల్గొంటున్నారు. అందులో చాలామంది డెమోక్రాటిక్ ఫ్రంట్ అభిమానులు. కాని బుష్ కూడా వారిని జాగ్రత్తగా గౌరవిస్తూతాను భారతీయుల మిత్రుడనని చెబుతూ రిపబ్లికన్ల పాకిస్తాన్ అభిమానానికి ముసుగు వేస్తూ జాగ్రత్త పడుతున్నాడు. అక్కడ ఎన్నికల ఖర్చులు ఎక్కువైనా హెచ్చు భాగాన్నికంపెనీలు భరిస్తాయి. జాతి, మత

# డెన్మార్క్, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, భారతదేశాలలో పార్టీల విధివిధానాలు

– ఆచార్య రంగా

(వివిధ ప్రజాస్వామ్య దేశాల పార్లమెంట్‌రీ పార్టీల విధానాలు, సంప్రదాయాలను వివరిస్తూ ప్రచురించబడ్డ గ్రంథానికి, ప్రముఖ పార్లమెంటేరియన్ ఆచార్య రంగాజీ *1989*లో వ్రాసిన పుస్తక సమీక్షను ఈ దిగువన ప్రచురిస్తున్నాము.) – ఎడిటర్

పార్లమెంటులకు స్వేచ్ఛాయుతంగా రాజ్యాంగ పరంగా ఎన్నికలు జరిగినప్పుడు రాజకీయ పార్టీలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. వారి ప్రతినిధులను సజావుగా ఎన్నుకోవటంలో ప్రజలకు తోడ్పడతాయి. పార్లమెంటు ఎన్నికలను, రాజకీయ పార్టీలను మొట్టమొదట ప్రవేశపెట్టింది ఇంగ్లండ్‌లోనే. బ్రిటన్‌లో ఎన్నికల విధానం, రాజకీయపార్టీల ప్రవర్తన అక్కడ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసిన విధానాన్ని యితర దేశాల వార్లు గమనించి ఆ విధంగా తమ తమ దేశాలలో లెజిస్లేచర్లను, పార్టీలను, ప్రభుత్వాలను, మంత్రి వర్గాలను, అధ్యక్షులను గూడా రూపొందించుకోవటం మొదటి ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ మంతా పరిపాటిగా మారింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రజాస్వామ్య సంస్థలు పునర్నిర్మింపబడ్డాయి. 1950 కల్లా భారతదేశం రాజ్యాంగాన్నిరూపొందించుకొని, పార్లమెంటుకు అసెంబ్లీలకు రూపకల్పన చేయగా ప్రపంచ వ్యాప్తంగా 18 లేక 21 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులకు ఓటు హక్కు కల్పింపబడి సమగ్ర ప్రజాస్వామ్య సంస్థలు వెలిసినాయి.

కొన్ని దేశాలు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వలె ముందు రాజ్యాధినేతను ఎన్నుకొని ఆయన తన మంత్రి వర్గాన్ని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ నిచ్చాయి.

పూర్తి ప్రజాస్వామ్య వ్యవస్థ గలిగిన హెచ్చుదేశాలు బ్రిటిష్ పద్ధతినే అనుసరించి ముందుగా పార్లమెంటు సభ్యుల ఎన్నిక జరుపుకొని తరువాత మంత్రి వర్గాలను, రాజ్యాధినేతను ఎంపిక చేసుకోవటమే జరుగుతున్నది. నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, ఫ్రాన్స్, పశ్చిమజర్మనీ, స్విట్జర్లాండ్, డెన్మార్క్, బెల్జియం, భారత్, జపాన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఐర్లండ్ వంటి దేశాలలో మెజారిటీపొందిన పార్టీ లేక దళానికి మంత్రి వర్గాన్ని, ఎన్నికైన ప్రతినిధుల నుండి ఎంచుకునే విధానం అమలులో వున్నది.

కాగా డెన్మార్క్, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, దేశాలలో వెస్టు మినిస్టరీ పద్ధతిలో ఒకరు లేదా ఇద్దరు ప్రతినిధులను ఒకే నియోజక వర్గం నుండి ఎన్నుకోవటం జరుగుతుంది. ఆ దేశాల పార్లమెంటరీ విధానాన్ని డా॥ హేన్స్‌డాల్టర్ సమగ్రంగా అధ్యయనం చేసి ఈ గ్రంథంలో వివరణ యిచ్చారు. అంతే కాకుండా మరి కొన్ని దేశాలలో యూనిట్లు, జోన్లుచేసి పరిమితి ననుసరించి ప్రపోర్షనల్ రిప్రజంటేషన్ పద్ధతిలో ఎన్నికలు జరిపే విధానాన్ని గూడా వివరించారు.

ప్రజాస్వామ్య దేశాలలో ఓటర్లు తమ ప్రతినిధిని ఎవరిని ఎందుకు ఏ విధంగా, ఎంచు కోవాలి అనే విషయంలో పార్టీలు తమ సహకారాన్నందిస్తాయి. ఓటర్లను ఎన్నికల విషయంలో పూర్తిగా తర్ఫీదు చెయ్యాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ప్రస్తుతం ఈ పనిని రాజకీయ పార్టీలే చేస్తున్నాయి. చాలా దేశాలలో ఈ పనిని యితర వర్గాలు, సాంఘిక, ఆర్థిక రాజకీయ ఉద్యమ

విస్తృతం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ వివిధ వర్గాల ఒత్తిడులకు లొంగి పోయి చివరకు ప్రత్యేక వర్గాలుగా, పార్టీలుగా విడిపోవచ్చు. కాంగ్రెసు నాయకులు భాషాపరంగా, మతపరంగా, కులపరంగా, జాతిపరంగా గల సమస్యలను రాష్ట్రాలవారీగా జాగ్రత్తగా అధ్యయనం చేయాలి.

అదృష్టవశాత్తూ మనం మత ప్రసక్తి రహిత రాజ్యాంగాన్ని ఎన్నుకున్నాం. మనం మత ప్రసక్తిరహితంగా రాజకీయాలను నడిపిస్తున్నాం. కాని, కొన్ని పార్టీలు రహస్యంగా మతపరమైన రాజకీయాలను కొనసాగిస్తున్నాయి. కాని, మనం వారితో గూడా సర్దుబాట్లు చేసుకోవలసి వస్తున్నది. పశ్చిమ యూరప్ దేశాలలో బాహాటంగా క్రిస్టియన్ పార్టీలలో కేథలిక్, కాల్వినిస్టు ప్రొటెస్టెంటు వర్గాలనూ, రాడికల్, సోషలిస్టు విభాగాలనూ తమ పార్టీలలో ప్రముఖపాత్ర వహించే అవకాశం కల్పించబడుతున్నది. కమ్యూనిస్టు సోషలిస్టు దేశాలలో గూడా మతపరమైన రాజకీయ వర్గాలను మన్నించటం తప్పటంలేదు. భారత దేశం గూడా యూరపియన్ ప్రజాస్వామ్యాల దేశాల నుండి పాఠాలు నేర్చుకోవచ్చు. ఆఫ్రికాలో, గల్ఫ్ దేశాలలో, పశ్చిమ ఆసియాలో వివిధ దేశాలలో ముస్లిమ్ అతివాద రాజకీయాల నుంచి ప్రజాస్వామ్యానికి రాగల ముప్పును గ్రహించవచ్చు. పశ్చిమయూరప్ దేశాలలోని ప్రజాస్వామ్యం వివిధ ఆలోచనాధోరణులు గల రాజకీయ పక్షాల మధ్య సర్దుబాట్లతో యుద్ధానంతరం నాలుగు దశాబ్దాల కాలంపాటు మనుగడ సాగించడంలో సఫలమైంది.

పశ్చిమ యూరప్ దేశాల నుండి భారత దేశం నేర్చుకోవలసింది ఎంతైనా ఉన్నది. 1977-79 మధ్య కాలంలో జనతా ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వాన్ననుసరించి పూర్తి క్రమశిక్షణ ననుసరించకుండా మిశ్రమ ప్రభుత్వంలోని వివిధ పార్టీల మత, సాంఘిక రాజకీయ భావాలను ఒకరినొకరు మన్నించి సర్దుబాట్లు చేసుకోగలిగితే యింకా కొంత కాలం మనుగడ సాగించి ఉండేది. పశ్చిమ బెంగాల్, కేరళ మిశ్రమ ప్రభుత్వాలు పశ్చిమ యూరప్ దేశాలను అనుకరించటంవల్ల చక్కగా పరిపాలన చేయగల్గుతున్నాయి.

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో పార్టీల మార్పిడి పెద్దబెడదగా తయారయింది. ప్రతివాడూ మంత్రి పదవిని పొందాలనే తాపత్రయం యిందుకు కారణం. పరిణతి పొందిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాలలో ఒకప్పుడు ప్రధాన మంత్రి చేసిన వారుగూడా తదనంతర మంత్రి వర్గాలలో సాధారణ మంత్రిగా ఉండటానికి వెనుకాడలేదు. ప్రతివారూ మంత్రి పదవి కావాలని పాకులాడటం కూడా తక్కువ. అందువల్ల యూరప్, ఆస్ట్రేలియాల ప్రజాస్వామ్యాలవలె కాకుండా భారత దేశంలో పార్టీ మార్పిడి నిరోధానికి బిల్లు ప్రవేశపెట్టవలసి వచ్చింది.

భారతదేశంలో పార్టీ మార్పిడి నిషేదంబిల్లు ప్రవేశ పెట్టబడటం ఒక కొత్త చరిత్రను సృష్టించింది. దీని వల్ల రాజకీయ పార్టీలలో సుస్థిరత కలగటమే కాకుండా ప్రధానమంత్రికి, పార్టీ నాయకునికి పార్టీమీదపట్టు పెరిగింది. 1985లో ప్రచురింపబడిన "ఫస్ట్ అమాంగ్ ఈక్వల్స్" అనే గ్రంథంలో ఈ బిల్లు వల్ల పార్టీల పటిష్టతకూ పార్టీ నాయకుని పదవీ కాలంలో స్థిరత్వానికి ఏవిధంగా దోహదపడిందీ వివరింపబడింది. అయితే బిల్లులో లోపాలు అనుభవంలో తేలగలవు.

ఈ ఫిరాయింపు నిషేదం బిల్లు పార్టీ విధానాన్నీ ప్రజాస్వామ్యాన్నీ ఎంతవరకూ పటిష్టపరచేదీ, శాసనసభ్యులు పార్టీ మార్చినా, లెజిస్లేటివ్ పార్టీతో సంబంధం తెంచుకోకుండా పార్టీ విప్‌ను వ్యతిరేకించకుండా ఉండటంవల్ల ఎంత ప్రయోజనం కలిగేదీ ముందు ముందు తెలుస్తుంది.

ఏ పార్టీ గూడా సభలో పూర్తి మెజారిటీ పొందనపుడు రాష్ట్రపతి ప్రధానమంత్రిగా ఉండటానికి ఎవరిని, ఏవిధంగా ఎంపికచేసి నిర్ణయించవలసిఉన్నదీ ఆ గ్రంథంలో విపులంగా వర్ణించబడింది. నెదర్లాండ్స్‌లో ఈ పద్ధతి తరుచుగా అమలులోపెట్టబడింది. మిశ్రమ ప్రభుత్వాలు తొట్రుపాటు లేకుండా సమర్థవంతంగా తమ నాయకుని ఎన్నుకోగలిగారు. కాని, ఇంగ్లండ్‌లో కన్సర్వేటివ్ పార్టీ నుండి మెజారిటీ నాయకుని ఎంపికచేయటానికి సభ్యులందరిలో ఏకీభావంలేనపుడు పోటీదారులలో

యూరోప్, అమెరికా, ఆస్ట్రేలియాలలో బహిరంగ చర్చలకు, ప్రదర్శనలకు రాజకీయ పార్టీలు ఎక్కువగా ప్రాముఖ్యత నిస్తున్నాయి.

రాజకీయ పార్టీల ప్రధాన బాధ్యత అర్హతగల ప్రజలనందర్నీ ఓటర్లుగా నమోదు చేసుకునేటట్లు చూడటం, తప్పుడు ఓటర్ల నమోదును అరికట్టడం ఓటర్లు ఎక్కడ, ఎప్పుడు ఏ విధంగా ఓటు చేయాలో తరిఫీదునీయటం. ఓటర్లు దౌర్జన్యానికి గురికాకుండా ప్రశాంతంగా ఓటు చేసేటట్లు చూడటం. బలహీన వర్గాల విషయంలో ఈ విషయంలో హెచ్చుగా ప్రాముఖ్యతనీయాలి. పోలింగు అధికారులు ఓటర్లను తప్పుదారి పట్టనీయకుండా చూడాలి.

అమెరికాలో నల్లవారి ఓటు హక్కు కోసం వారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేటట్లు చూడటం కోసం రంగుజాతుల సంఘాల తోడ్పాటుతోనే ఆందోళన జరిపి తెల్లవారి దురాగతులను అరికట్టగలిగారు. భారతదేశం ఆ విషయంలో వెనుకబడి ఉన్నది. షెడ్యూలు కులాల జాతుల ఓటర్లు హెచ్చుగా విద్యావిహీనులు కావటంతో చాలా అవస్థలు పడుతున్నారు వారు విద్యాహీనులు మాత్రమే కాక సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. గ్రామ పెత్తందారుల దౌర్జన్యంతో వారు స్వేచ్ఛగా ఓటు చేసే అవకాశం ఉండటంలేదు. ఈ విషయంలో పశ్చిమ యూరోపియన్ దేశాలు చెప్పుకోదగిన ప్రగతిని సాధించాయి. తరుచుగా రిఫరెండం, ఎన్నికలు జరుగుతుండటంతో ప్రజలలో మెళుకువ హెచ్చింది. భయంపోయింది. రాజకీయ పార్టీలు గూడా సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. భాషా పరంగా, మతపరంగా జాతిపరంగా ఏర్పడిన చిన్నపార్టీలు ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనేక విషయాలను యూరోపియన్ ప్రజాస్వామ్యాలలో మనం గమనించవచ్చు.

మిలటరీ నియంతృత్వంగల పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇటలీ, జర్మనీ, స్పెయిన్, పోర్చుగల్ దేశాలలో రాజకీయ పార్టీలు బహిరంగంగా బయటికి రాలేక అండర్‌గ్రౌండులో పనిచేస్తాయి. వారి చర్యలు హింసాపూరితంగా కూడా ఉంటాయి. పశ్చిమ యూరోప్ దేశాలలో ఆ బెడద లేదు. కాథలిక్‌లు, ప్రొటెస్టెంట్లు, జెసూట్లు కాల్వినిస్టులు, ఫ్లెమిష్‌వారు యితరులు ఎవరి యిష్టమైన రీతిలో వారు రాజకీయ పక్షాలను ఏర్పాటు చేసుకునే స్వాతంత్ర్యం ఉన్నది. భారత ప్రజాస్వామ్యంలో కూడా రాజకీయ పార్టీలకు, మతపరమైన పార్టీలకు గూడా పూర్తి స్వేచ్ఛ యివ్వబడింది. బ్రిటిష్ ప్రజాస్వామ్యం గూడా సాంఘిక విప్లవాలురాకుండా, అహింసాయుతంగానే సమస్యలను పరిష్కరించుకోవటంలో విజయవంతం కాగలిగింది. డిగాల్ కాలం నుండీ ఫ్రాన్సులో గూడా మంత్రి వర్గాలు నిలద్రొక్కుకుని చిరకాలం మనగలుగుతున్నాయి. రాజకీయ పార్టీలలో గూడా క్రమశిక్షణ, సామర్థ్యం పెంపొందినాయి. మొత్తం మీద పశ్చిమ యూరోపియన్ దేశాలను మనం గమనిస్తే రాజకీయ పార్టీలు అనేవి ఒక్క ప్రజాస్వామ్య దేశాలలో మాత్రమే సురక్షితంగా మనుగడ సాగించగలవనే విషయం తేటతెల్లమవుతుంది.

అధ్యక్షుడుగానీ, రాజుకానీ, దేశాధినేత కాని ఈ ప్రజాస్వామ్యాలలో ఎంత ప్రాముఖ్యత వహించగలడూ అనేది ఈ చిన్న చిన్న పశ్చి యూరోప్ దేశాల ప్రజా స్వామ్యాలను అధ్యయనం చేయటంతో తెలుస్తుంది. మిశ్రమ ప్రభుత్వాలు ఎంత సమర్థవంతంగా పనిచేయగలవో విశదమవుతుంది. నెదర్లాండ్స్‌లో మంత్రివర్గం ఏర్పాటు చేయటానికి వారాలు, నెలలూ కూడా పడుతుంది. కాని, వివిధ రాజకీయ పార్టీలూ, వారి నాయకులూ ఎంతో ఓర్పు సంయమనం పాటిస్తారు. అందువల్ల అవి నిర్దేశ కాలపరిమితి వరకూ నడుస్తాయి. భారతదేశంలో ఆ స్థితి రావటానికి ఎన్నాళ్లు పడుతుందో? మన రాజకీయ పార్టీలకు అంత ఓర్పు ఎప్పుడు కలుగుతుంది? మన గవర్నర్లలో అట్టి సంయమనం ఎప్పుడు కలుగుతుంది? ఇతర రాజకీయ పక్షాలు తమలో తాము సర్దుబాట్లు చేసుకుని సుస్థిర ప్రభుత్వాలను ఏర్పాటుచేసే అవకాశం

# పార్లమెంట్ భీష్ముడు శ్రీ రంగా

*భారత పార్లమెంట్ భీష్ముడుగా కీర్తినార్జించిన ఆచార్య యన్.జి. రంగా 60 సంవత్సరాల పార్లమెంటరీ సేవా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, 11-7-1990న హైదరాబాద్ గాంధీభవన్ వెనుకగల ప్రకాశం హాలులో సన్మాన సభ జరిగింది. అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖవారు రంగాజీ పార్లమెంటరీ జీవిత వజ్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యరంగాజీ సందేశాన్ని, ప్రముఖుల ప్రసంగాలను ఈ దిగువ ప్రచురిస్తున్నాము. .......ఎడిటర్*

పార్టీలోను, ప్రభుత్వంలోను అభిప్రాయభేదాలుంటే ప్రజాస్వామ్యతరహాలో గౌరవప్రదంగా పరిష్కరించుకోవాలి తప్ప వీధినబడి అల్లరిపాలు కారాదని ప్రముఖ పార్లమెంటేరియన్ ప్రొఫెసర్ ఎన్.జి. రంగా హితవు చెప్పారు. అలాగే ముఖ్యమంత్రులు, ముఖ్యమంత్రి కావాలని కోరుకునేవారు, మంత్రుల వ్యవహారసరళి అందరిని కలుపుకొనిపోయేవిధంగా వుండాలని కూడా ఆయన సూచించారు. ముఖ్యమంత్రి అయినవారు అందరిని కూర్చోబెట్టుకుని సమాధానపరుచుకోవాలన్నారు. అలా కాకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే అది "డెమోక్రసీ" కాదు "ఆటోక్రసీ" అవుతుందని శ్రీ రంగా అన్నారు. ఈనాటి పరిస్థితి చూస్తే తన లాంటి వారికెంతో బాధ కలుగుతోందని కూడా శ్రీ రంగా అన్నారు. జులై 11న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో గాంధీభవనంలో పార్లమెంటరీ జీవిత వజ్రోత్సవం సందర్భంగా తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ రంగా ప్రసంగించారు. ప్రజాస్వామ్య వ్యవహార సరళి, పార్లమెంటరీ సంప్రదాయాల గురించి చెబుతూ శ్రీ రంగా తన అనుభవంలోని అనేక సంఘటనలను నెమరువేసుకున్నారు. ప్రపంచంలో పార్లమెంటరీ విధానం, ప్రజాస్వామ్యం వర్థిల్లుతున్న తీరును, మార్పు చెందుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలించి తెలుసుకుంటూ వుండవలసిందిగా నేటి ప్రజాప్రతినిధులకు శ్రీరంగా సూచించారు. దుందుడుకుతనం, దూకుడు తగ్గించుకొని నాయకులు ఓర్పును పాటించాలని కూడా ఆయన అన్నారు. నెహ్రూ అంతటి నాయకుడే ఇతరుల అభిప్రాయాలు మన్నించి దిగివచ్చేవాడని శ్రీ రంగా గుర్తుచేశారు.

పంజాబ్, కాశ్మీర్, తమిళనాడుల్లోని అల్లర్ల కారణంగా భారతదేశం మనుగడకు విఘాతం కలుగుతోందని, మరోకవంక అనేక సరిహద్దు తగాదాలు రగులుకున్నాయని శ్రీ రంగా గుర్తుచేశారు. ఈ దశలో భారతమాత ఎదుర్కొంటున్న నష్టాలను తొలగించడానికి అన్నివర్గాల ప్రజలు కృషి చేయాలని ప్రొఫెసర్ రంగా కోరారు. అనేక రిజర్వేషన్లు కల్పించినప్పటికీ మహిళలు ముందుకు రావడంలేదని శ్రీ రంగా విచారం వ్యక్తం చేశారు. విద్వేషాలు, కలహాల స్థానే సమాజంలోని అన్ని కులాలు, వర్గాల మధ్య సామరస్య వాతావరణం ఉండాలని అంటూ అదే దేశాన్ని పటిష్టం చేస్తుందని శ్రీ రంగా అన్నారు.

ఇందిరాగాంధీ హత్య అనంతరం దేశంలో సంక్షోభం ఏర్పడుతుందని అమెరికా, బ్రిటన్ దేశాలు భావించాయని అయితే ఎటువంటి సంక్షోభం లేకుండా సమస్య పరిష్కారమైందని ప్రొఫెసర్ రంగా అన్నారు మనదేశంలో ఉన్నప్రజాస్వామ్య వ్యవస్థవల్లనే ఇది సాధ్యమైందన్నారు.

దేశ కాలపరిస్థితులపై ప్రజలే ప్రతిస్పందించాలని శ్రీ రంగా పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం పాటించే వాళ్లు పరస్పరం ప్రేమ, ఆప్యాయతలు నేర్చుకోవాలన్నారు. 70 ఏళ్ల తర్వాత నేడు

ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులు ఆత్మశోధ, ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం వుందని ఆయన అన్నారు. ప్రజా జీవితంలో వున్నవారిలో విలువలు నశిస్తున్న కారణంగా ప్రజలకు నాయకులపై విశ్వాసం సన్నగిల్లుతున్నదని ఆయన చెప్పారు. పార్టీ పటిష్టత కోసం శ్రీ రంగా నిర్మొహమాటంగా నిస్వార్థంతో సూచనలు చేస్తారని ఆయన చెప్పారు. పార్లమెంట్‌లో భీష్మ పితామహుడు శ్రీ రంగా అని అంటూ, ఆయన పదవులను ఎన్నడూ ఆశించలేదనీ, శ్రీమతి ఇందిరాగాంధి ఒకసారి శ్రీ రంగాను గవర్నర్ పదవి స్వీకరించడానికి ఒప్పించమని తనను కోరారనీ, అయితే ఆ పదవిని తనకు బదులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి యిప్పించడానికి ప్రయత్నించమని శ్రీ రంగా తనను కోరారని శ్రీ శివశంకర్ చెప్పారు.

## శ్రీ భజన్‌లాల్

కేంద్ర మాజీ మంత్రి శ్రీ భజన్‌లాల్ మాట్లాడుతూ శ్రీ రంగాజీవితాన్ని, ఆయన ఆదర్శాన్ని, దేశభక్తిని ఈ తరం వారు ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. 'ఆంధ్రాగాంధీ శ్రీ రంగా' అని అంటూ, హరిజన, గిరిజన, కార్మిక, కర్షకుల సంక్షేమం కోసం శ్రీ రంగా నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు.

## శ్రీ నాదెండ్ల

మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు మాట్లాడుతూ, దేశ రాజకీయ చరిత్రలో శ్రీ రంగా పేరు విశిష్ట స్థానంలో చోటు చేసుకుంటుందని అన్నారు. 80 కోట్ల ప్రజలకు అన్నం పెడుతున్న రైతాంగాన్ని ఉత్తేజ పరిచిన వ్యక్తి శ్రీ రంగా అనీ, హరిత విప్లవం శ్రీ రంగాతో పుట్టిందనీ, దేశంలో ఆహారధాన్యాలు ఉత్పత్తి గణనీయంగా పెరగడానికి శ్రీ రంగా కారణమని ఆయన అన్నారు. అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామచంద్ర వైకల్ మాట్లాడుతూ, దేశంలోని రైతులందరి సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న మహా మనిషి శ్రీ రంగా అని కొనియాడారు. దేశ మంతటా హింస ప్రజ్వరిల్లుతున్న ఈ తరుణంలో అసలైన గాంధేయవాది శ్రీ రంగాను సన్మానించడం అభినందనీయం అని ఆయన అన్నారు. దేశానికి నిజమైన తల్లి కాంగ్రెస్ అనీ, తన బిడ్డ ముక్కలు కావడానికి కాంగ్రెస్ అంగీకరించదని అంటూ, శ్రీ రంగా వంటి నిస్వార్థ నాయకుడు దేశానికి ప్రస్తుత అవసరమని ఆయన అన్నారు. శ్రీ రంగా జీవితాన్ని ప్రేరణగా తీసుకుని కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని ఆయన సూచించారు.

## శ్రీ కోట పున్నయ్య

పి.సి.సి. ఉపాధ్యక్షుడు శ్రీ కోట పున్నయ్య మాట్లాడుతూ, ఆంధ్రులు గర్వించదగ్గ పుణ్య పురుషుడు శ్రీ రంగా అని శ్లాఘించారు. నిష్కళంక దేశభక్తుడు, నిరాడంబరజీవి అయిన శ్రీ రంగా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో ప్రజా సేవకు అంకిత మయ్యారని ఆయనఅన్నారు. తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకుంటూ రాజకీయాలలో కొనసాగుతున్న వ్యక్తి శ్రీ రంగా అనీ, ఆయన కావాలనుకుంటే ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పదవులను ఎప్పుడో పొందేవారని శ్రీ పున్నయ్య అన్నారు. శ్రీ రంగావలె ఎంత మంది చిత్తశుద్ధితో పార్లమెంటరీ జీవితాన్ని గడపగలుగుతున్నారు. 70 ఏళ్ళ రాజకీయ జీవితంలో కూడా శ్రీ రంగాపై ఒక్క మచ్చకూడా పడలేదని ఆయన అన్నారు. రంగా జీవితం గురించి తెలుసుకోవడానికి యువకులు

# ఆచార్యరంగా అరవై ఏళ్ళ పార్లమెంటరీ జీవితం

- శ్రీ దరువూరి వీరయ్య

భారతజాతీయ కాంగ్రెస్ చరిత్రలోను, స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో 1930 దశకానికి విశిష్టత కలిగిన, చారిత్రాత్మకం అయిన ప్రముఖ స్థానం వున్నది. ప్రపంచాన్నే ఆలోచింపచేసిన ఉప్పు సత్యాగ్రహం, మహాత్ముడే ముందుగా గుజరాత్‌లోని "దండి" సముద్రతీరానికి దేశం నలుమూలల నుంచి వచ్చిన కాకలు తీరిన స్వాతంత్ర్య సమరవీరులతో 'మార్చ్' జరపడం, గాంధీ-ఇర్విన్ ఒడంబడిక, సైమన్ కమిషన్ బహిష్కరణ, సైమన్ కమిషన్ రిపోర్టుపై చర్చలు, ప్రథమ రౌండ్ టేబుల్ సమావేశం, ఇలా మరెన్నో చర్చనీయాంశాలు ప్రజలలో ఆలోచనలు రేకెత్తిస్తూ, జాతి యావత్తూ జాగృతమైన జాతీయోద్యమం వైపు పరుగులు తీస్తున్న సమయం అది.

1929 డిసెంబరులో లాహోరు కాంగ్రెస్ సమావేశం సంపూర్ణ స్వాతంత్ర్యం తన ధ్యేయంగా తీర్మానించింది. ఆ తీర్మానం అమలుచేయడానికి అనుసరించదగు కార్యక్రమం రూపొందించే బాధ్యత, అధికారం మహాత్మాగాంధీకి అప్పగించడం జరిగింది.

జనవరి 26 స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారు బాపూజీ. అందుకు ఒక ప్రతిజ్ఞాపత్రాన్ని రూపొందించారు. బాపూజీ రూపొందించిన ప్రతిజ్ఞను ప్రతి పౌరునిచేత పునశ్చరణ చేయించాలి. దానిపై ఈక్రింది ప్రకటన చేశారు బాపూ.

" మా దేశానికి ఒక పీడగా తయారయిన బ్రిటిష్ నిరంకుశ పాలనకు ఇక మీదట ఎంత మాత్రం అణగి వుండడం జరగదు. అలా జరిగినట్టయితే మానవుడిపట్ల దేవుడి పట్ల కూడా అపచారమే కాదు అత్యాచారం చేసినట్టు అవుతుంది."

ఇక ప్రజల చేత చేయించవలసిన ప్రతిజ్ఞ "సంపూర్ణ స్వరాజ్య స్థాపనకు కాంగ్రెస్ యిచ్చే ఆదేశాలను, సందేశాలను అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము."

ఈ ప్రతిజ్ఞ ప్రతి పౌరుని చేత చేయించేందుకు ప్రజలలో ప్రచారం చేయాలనే ఆదేశం యిచ్చారు బాపూజీ. దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రబోధ ప్రచారం సాగించారు కార్యకర్తలు, వందలు, వేలుగా ఉప్పు తయారుచేస్తూ, అమ్మకం సాగిస్తూ, ప్రభుత్వానికి బేజారెత్తించారు. పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, రాజేంద్ర ప్రసాద్, మౌలానా ఆజాద్, కృపలాని, కాంగ్రెస్ కార్యవర్గం మొత్తంగా జైళ్ళలో నిర్బంధించబడ్డారు. భారత జాతియావత్తు ఒకటిగా నిలబడిందా అనిపించేటట్టు ప్రజలు ముందుకు వచ్చారు.

ఈ నేపథ్యంలో ఆక్సుఫర్డ్‌లో చదువులు పూర్తి చేసుకుని స్వదేశానికి వచ్చి, మద్రాసు పచ్చయప్ప కళాశాల ఆర్థిక శాఖ ఆచార్యులుగా ఉద్యోగం సాగిస్తూ, మద్రాసు ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారుగా, రీసెటిల్‌మెంటుపై విచారణ జరుపుతున్న ఆచార్య రంగా జాతీయోద్యమంలో పూర్తికాలం కార్యకర్తగా రంగంలోకి దిగారు. వెంకటగిరి, మునగాల జమీందారీ వ్యతిరేక పోరాటాల ద్వారా మహాత్ముని దృష్టిలో పడిన ఆచార్య రంగా పచ్చయప్ప కళాశాల ఆచార్యత్వానికి, మద్రాసు ప్రభుత్వ ఆర్థిక సలహాదారు పదవికి రాజీనామా చేశారు. ప్రజలలో చొరబడి పనిచేయడం సాగించారు. బాపూజీ ఆదేశాల ననుసరించి అస్పృశ్యతా నివారణకు జీవితాన్ని అంకితం చేయ నిర్ణయించుకుని కృష్ణా, గుంటూరు మండలాలలో వందల కొలది సభలు, సహపంక్తి భోజనాలు సాగించి, 'హరిజన నాయకుడు' అనే మకుటంతో ఒక నవలరచించి ప్రజలలో పంచారు.

ఆలాగే, మూడవ తరగతి రైలు ప్రయాణీకులు యిబ్బందుల గురించి. స్టేషన్లలో ఆహార. పదార్థాల విక్రయం, రైల్వే కార్మికుల యూనియన్ల గుర్తింపు. ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో మూడవ తరగతి ప్రయాణీకులకు తగిన వసతులు. కల్పన కోరుతూ. ఈ రైళ్ళు కేవలం ధనికులకు, ప్రభుత్వ ఉన్నతోద్యోగుల కొరకు మాత్రమేనా? లేక పేద ప్రజల కొరకా? అంటూ ప్రభుత్వాన్ని రంగా నిలదీశారు.

భారతీయ, గనుల (సవరణ) బిల్లుపై ప్రసంగిస్తూ, అంతర్జాతీయ కార్మిక సంస్థ సిఫార్సుల మేరకు గనులలో పనిచేసే కార్మికులకు అమలులో వున్న రోజుకు 9 గంటల పని కాలాన్ని 7 గంటల పని కాలంగా నిర్ణయించాలనే తీర్మానాన్ని శ్రీ రంగా ప్రతిపాదించారు. చర్చ ఆసక్తి కరంగా సాగింది. తీర్మానం ఒకే ఒక ఓటుతో నెగ్గింది.

ఆ తరువాత, అప్పుడప్పుడే అభివృద్ధి పథంలో పయనం సాగిస్తున్న భారతీయ జౌళి వస్త్ర పరిశ్రమ నడుం విరిచే బ్రిటిష్ జౌళి వస్త్రంపై దిగుమతి సుంకాన్ని తగ్గించే బిల్లును వాణిజ్య సభ్యుడు సర్ మహమ్మద్ జఫరుల్లాఖాన్ ప్రవేశపెట్టగా, శ్రీ రంగా ఒక వాయిదా తీర్మానం ద్వారా ప్రభుత్వ విధానంపై తన తీవ్ర అసమ్మతిని తెలియజేశారు. అందుకు ప్రభుత్వ ప్రతినిధి సమాధానం యిస్తూ, బొంబాయిలోని దేశీయ జౌళి వస్త్ర పరిశ్రమ యజమానులు ప్రభుత్వ విధానంపై తమ అసమ్మతిని తెలియజేయలేదని, అనవసరంగా మధ్యలో మీ అభ్యంతర మెందుకని ప్రశ్నించారు.

రంగా, జోషి, అవినాశలింగం చెట్టియార్, గోవిందవల్లభ్ పంత్ ఒక్క ఉదుటున లేచి బొంబాయి జౌళి వస్త్రపరిశ్రమాధిపతులు ప్రభుత్వ విధానాన్ని ఎందుకు వ్యతిరేకించలేదంటే, జౌళి వస్త్ర పరిశ్రమ కార్మికుల వేతనాలను తగ్గించి, పని గంటలను పెంచి స్వేచ్ఛను ప్రభుత్వం వారికి కల్పించడమే కారణమని వాదించారు. ఈ బిల్లుపై చర్చ ఉద్రిక్తతలో సాగింది.

ప్రభుత్వ పక్షం, కాంగ్రెసుపక్షం ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలను సంధించుకొన్నాయి. ఆర్థిక వ్యవహారాల సభ్యుని విధానానికి నిరసనగా కాంగ్రెసు సభ్యులే కాక జాతీయవాదులు, ఇండిపెండెంట్లు కొందరు సిగ్గు, సిగ్గు అంటూ సభను వదిలి బయటకు వెళ్ళారు.

సైన్యంలో భారతీయులను అధికార పదవులకు నియమించాలని, జైళ్ళలో వున్న జాతీయ నాయకులను విడుదల చేయాలని, కార్మికుల సంఘాలు పెట్టుకొనే స్వేచ్ఛను కలిగించాలని-ఇలా అనేక విషయాలపై జరిగిన చర్చలలో శ్రీ రంగా నిరంతరం, నిర్విరామంగా, అప్రమత్తతతో పాల్గొన్నారు.

కాగా, ఆయన అదే రీతిలో తన కృషిని పార్లమెంటు సభ్యుడిగా నేటికీ కొనసాగిస్తుండడం విశేషం.

# ఘన యశోధుర్యుఁడు

**—డా॥ దివాకర్ల వేంకటావధాని**

శ్రీ లారోగ్యము దీర్ఘమాయువు యశ
  శ్శ్రేయమ్ము లందిచ్చి, దే
వాళీ మౌళి మణిప్రభాలసిత పా
  దాబ్జుండు, సర్వేశ్వరుం
డేలుంగావుత గోగినేనికుల వా
  ర్ధీందున్, రైతుబంధున్, ప్రజా
వ్యాలోలున్, ఘను, పంచస ప్తతి శర
  ద్భ్రాజిష్ణు, రంగాహ్వయున్.



శ్రీ కె. రోశయ్య

ఆచార్యరంగాజీ కాంస్య విగ్రహ
ప్రతిష్ట కమిటి గౌరవాధ్యక్షుడు



శ్రీ ఆచంట రంగనాయకులు

ఆచార్య రంగాజీ కాంస్య
విగ్రహ ప్రతిష్ట కమిటి సభ్యుడు.



శ్రీ ఆర్.వి. చౌదరి

ఆచార్యరంగాజీ కాంస్య విగ్రహ
ప్రతిష్ట కమిటి ప్రధాన కార్యదర్శి.



శ్రీ జి.వి. సుబ్బయ్య

ఆచార్య రంగాజీ కాంస్య
విగ్రహప్రతిష్ట కమిటి

పార్టీలలో భిన్న రంగాలలో పని చేస్తూ పోయినప్పటికీ రంగాజీ గురుత్వాన్ని మాత్రం విస్మరించలేదు.

విదేశాలలో చదివి వచ్చి ఆ రోజుల్లో రైతుల మధ్య కలసి మెలసి తిరుగుతూ, వారి సమస్యలను అందరి దృష్టికి తీసుకెళుతూ, రైతు ప్రాధాన్యతను చాటిచెప్పటం ఎదురీతే! రంగాజీ పట్టుదలతో ఆ కృషిని కొనసాగించారు. అవసరమైతే రైతుల కోసం ప్రభుత్వాలనూ, పెద్ద నాయకులనూ ఎదుర్కొన్నారు. జీవితమంతా పదవిలో లేకుండా, కేవలం రాజకీయ వేదికల ప్రసార సాధనాలతో ఇటువంటి కృషి సాగించటం ఒక పట్టాన సాధ్యమయ్యే పని కాదు. 1930 నుండీ నేటి వరకూ లోక్ సభలోనూ, రాజ్యసభలోనూ ఆచార్య రంగాజీ వాణి వినబడుతూనే వున్నది.

విప్లవ రైతాంగం అనే పుస్తకంలో చరిత్రలో రైతులు నిర్వహించిన విప్లవ పాత్రను ఘట్టాల వారీగా ప్రస్తావించి అంతవరకూ రైతులు ఇసుక వంటి వారని వచ్చిన మచ్చను పోగొట్టారు. తన రచనల్లో రాజకీయజ్ఞత కంటే రైతాంగ సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామీణ రంగంలోని సమస్యల్ని మథించి ఆకళింపు చేసుకున్న రంగాజీ ఆ గ్రామీణ సంబంధాన్ని అన్వయించటంలో, సమన్వయించటంలో ఆయన రచనలకు మరొకరు సాటి రారనటంలో అతిశయోక్తి లేదు. విదేశాలలో ఫెరంక్‌నాగీ వంటి వారి సహచర్యంతో ఈ రైతు వాణిని ఐక్య రాజ్య సమితి వరకూ తీసుకెళ్ళారు. ప్రపంచంలో పేర్కొన దగిన దేశాలన్నీ పర్యటించిన రంగాజీ ప్రతిచోట తన ప్రభావ ముద్రను వేసివచ్చారు. "ఫైట్ ఫర్ ఫ్రీడం" అనే పుస్తకంలో రైతుగా తన రాజకీయ పోరాటాలను వివరించారు. సాహిత్య, చారిత్రక రంగంలో కృషి చేసిన రంగాజీ కాకతీయులు మొదలు కవిరాజు వరకు అధ్యయనం చేసి తన భావాలను మన కందించారు. ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ పుంఖాను పుంఖంగా రచనలు చేసి తన స్థానాన్ని చిరస్థాయి చేసుకున్నారు. ఎక్కడున్నా అన్ని పార్టీల గౌరవ మన్ననలు పొందుతూ రైతు అభిమానిగా, సిద్ధాంత కర్తగా పేరు తెచ్చుకున్నారు. ఇన్ని జరిగినా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, జైలుకుపోయి శిక్షననుభవించి స్వేచ్ఛలభిస్తేగాని రైతుల సమస్యలు పరిష్కారము కావన్నారు. పత్రికలు పెట్టి, ఇతరులను ప్రోత్సహించి; వ్రాయించి, తాను వ్రాసి సమస్యలను పాలకుల దృష్టికి తెచ్చారు. ప్రజలను చైతన్యవంతులను చేశారు. ప్రపంచ అనుభవాలను మన రైతుల కనుకూలంగా మలచటం ఎట్లా అన్న తపన ఆయన నిరంతర కృషిలో భాగంగా కనిపిస్తుంది.

ఒక్క విషయం మాత్రం స్పష్టంగా పేర్కొనక తప్పదు. రైతులు ఎక్కడవున్నా స్వేచ్ఛాజీవులనీ, నిర్బంధాన్ని ప్రతిఘటిస్తారనీ ఆయన ముందే గ్రహించారు. క్రమశిక్షణ పేరిట సైన్యంలో వలె రైతుల్ని గూడా మళ్ళించి మూకుమ్మడిగా పని చేయించి నిర్బంధ వ్యవసాయ క్షేత్రాలద్వారా ఉత్పత్తి పెంచాలనే సిద్ధాంతాలను ఆచరణలో రంగాజీ వ్యతిరేకించారు. ఈ విషయంలో మాత్రం ఆయన ఏ పార్టీతోనూ, ఏ నాయకుడితోనూ రాజీపడలేదు. ప్రస్తుతం ఆయన చెప్పిందే సరైనదని కమ్యూనిస్టు దేశాలు సహితం రుజువు చేస్తున్నాయి. స్టాలిన్ ప్రవేశ పెట్టిన నిర్బంధ సమిష్టి వ్యవసాయవిధానాన్ని నేడు రష్యా అధ్యక్షుడు బాహాటంగా వ్యతిరేకిస్తున్నారు. ఒకనాడు మన కమ్యూనిస్టులు రంగాజీని ఇలాంటి అభిప్రాయాలకు దుయ్యబట్టారు. చరిత్ర రంగాజీవైపే మొగ్గింది. సమకాలీన సంఘటనలు రంగాజీ సిద్ధాంతాలకు నివాళులు అర్పిస్తున్నాయి. అంతకంటే గర్వించదగిన తృప్తి ఆనందం ఏముంటుంది?

రూరల్ యూనివర్శిటీ భావన చిరకాలంగా రంగాజీ ప్రచారం చేస్తూ వచ్చారు. అది రూపురేఖలు దిద్దుకొని ఆయన భావాల కనుగుణంగా సాగిపోతుందని ఆశిద్దాం.

త్యాగానికి ప్రతిరూపంగా వెలుగొందుతున్న పూజ్య శ్రీ రంగాజీకి "భారతరత్న" గౌరవం ఒక్కటే దక్కాలి. ఈ కీర్తి త్వరలో అందుతుందని ఆశిస్తున్నాను.

ఆహ్వానిస్తూ, విందుకు వచ్చే భారతీయ సభ్యులు ధరించ వలసిన దుస్తులను నిర్దేశిస్తూ వైస్రాయి కార్యాలయం ఒక సర్క్యులర్ జారీ చేసింది.

ఇది రంగాజీకి ఆగ్రహం, అసంతృప్తి కలిగించింది. "మా జాతీయ దుస్తులను ధరించే మేము వస్తాము. అందుకు అంగీకరించకపోతే, మేము విందుకే రాబో"మని ఆయన వైస్రాయికి వ్రాశారు.

రంగా సూచనకు వైస్రాయి సమ్మతించారు. అయితే, అందులో మరొక మడత పేచీ పెట్టారు. జాతీయ దుస్తులు ధరించి రావచ్చు. కాని, గాంధీ టోపీని ధరించి మాత్రం విందులో పాల్గొనరాదని, దాన్ని మాత్రం అక్కడ సామాను గదిలో పెట్టి, తరువాత తీసుకువెళ్ళ వచ్చునని వైస్రాయి పేచీ!

ఇందుకు ఆచార్య రంగా అసలే సమ్మతించలేదు. గాంధీ టోపీతోనే వస్తామని ఆయన ఎదురు పేచీ! గత్యంతరం లేక వైస్రాయ్ లార్డ్ ఇర్విన్ అందుకు సమ్మతించే సరికి అప్పటికి ఇంకా 40 సంవత్సరాలైనా నిండని ఆచార్య రంగా పేరు పార్లమెంటుసభ్యులలోనూ, ఢిల్లీలోని ప్రభుత్వ వర్గాలలోను మాత్రమే కాక, దేశ పరివ్యాప్తమైంది.

బహుశా ఆ తరువాతనే కావచ్చు, అప్పటి "మధ్య పరగణాల" గవర్నర్, కృష్ణాజిల్లా పెదమద్దాలికి చెందిన ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగారు గవర్నర్‌గా వుంటూనే గాంధీ టోపీ ధరించినందున, ఆయనను "గాంధీ టోపీ గవర్నర్" అనే వారు!

అప్పటికి గాంధీ టోపీ ధరించడం "నేరం". ఆ "నేరం" చేసి, కోర్టుకు వచ్చినందుకు గుంటూరులో ఒక లాయర్‌ను అధికారులు అరెస్టుచేస్తే, రంగాజీ వైస్రాయికి ఫిర్యాదు చేసి, వైర్లెస్ ఉత్తర్వుల ద్వారా ఆ 'లాయర్‌ను విడుదల చేయించారు!'

ఆచార్య రంగా పట్టుదల, జాతీయతా భావం, నిర్భయత్వం అట్టివి.

శ్రీ రంగా ఎన్నడూ అధికార పదవిని ఆశించలేదు. తన సుదీర్ఘమైన పార్లమెంటరీ జీవితంలో కోరితే, ఆయనకు ఎన్నోసార్లు మంత్రి పదవులు లభించే వుండేవి! అందుకు వచ్చిన అవకాశాలను కూడా ఆయన తిరస్కరించారు.

ఈ సందర్భంగా తన ఆశయానికి ఎవరు ఎదురు వచ్చినా, చివరికి ప్రధాని నెహ్రూతోనైనా రాజకీయంగా సంఘర్షించడానికి ఆయన వెనుదీయలేదు.

మామూలు షష్టి పూర్తి చేసుకోగలగడమే ఈ రోజులలో కష్టం. అలాంటిది పార్లమెంటరీ జీవితపు షష్టిపూర్తి చేసుకోగలగడం ఈ రైతాంగనేతకే చెల్లింది. అందుకే ప్రపంచంలోనే సుదీర్ఘ చరిత్ర గల పార్లమెంటేరియన్‌గా ఆయన పేరు గిన్నెస్ బుక్‌లోకి, చరిత్ర పుటలలోకి ఎక్కింది.

ఆచార్య రంగా వయస్సు 90 సంవత్సరాలు; ఆయనలోని పార్లమెంటేరియన్ వయస్సు 60 సంవత్సరాలు!

బంపరుస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి పరిధిలో అనేక ప్రతిపాదనలు చేయబడ్డాయి. ఇజ్రాయేల్‌పై వత్తిడి పెరిగింది. పాశ్చాత్య దేశాలపై కూడ వత్తిడి పెరిగింది. జనవరి 15వ తేదీ గడువు ప్రతిపాదనను మన్నించి ఇరాక్ కువైట్ నుండి ఉపసంహరించుకుని వుంటే, పాలస్తీనా సమస్య పరిష్కార బాధ్యత అమెరికా వహించక తప్పేదికాదు. ఐ.రా.స. తీర్మానానికి అనుగుణంగా ఇరాక్‌కు వ్యతిరేకంగా అమెరికా నాయకత్వం క్రింద యుద్ధంలో పాల్గొనాలని నిర్ణయించుకున్న దేశాలే అమెరికాపై వత్తిడి తెచ్చివుండేవి. అసలు పాలస్తీనా ప్రజలకోసమే ఇరాక్ కువైట్‌పై దాడి చేసిందన్న శ్రీ సద్దాం వాదన సమర్థనీయం కాదు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత జరిగిన, ఇండియా-చైనా, ఇండియా-పాకిస్తాన్, అరబ్-ఇజ్రాయేల్, అమెరికా-వియత్నాం, బ్రిటన్-అర్జెంటీనా, ఉత్తర-దక్షిణ కొరియాల యుద్ధాలవల్ల ప్రపంచ ప్రజలు ఆందోళన చెందలేదు. ఈనాటి మధ్య ప్రాచ్య భీకర యుద్ధాన్ని గూర్చి మొత్తం ప్రపంచం భయోద్విగ్నతతో చలించి పోయింది. ఇందుకు కారణం ఆయా దేశాల వద్ద వున్న రసాయనిక ఆయుధాలు, అణ్వాయుధాల ప్రయోగం జరుగుతుందేమో నన్నదే! ఇరాక్ తాను ధ్వంసమయ్యే పరిస్థితే ఎదురైతే ముందుగానే శత్రుదేశాలను ఎంత మేరకు నాశనం చేయగల్గితే అంత మేరకు నాశనం చేసిగాని తాను ధ్వంసం కానన్న ధోరణితో ప్రకటనలు చేసింది. లేదా ఇజ్రాయిల్ ఇక తనకు మనుగడ లేదని గ్రహించిన మరుక్షణం ట్రిగ్గర్ నొక్కితే చాలు మధ్య ప్రాచ్యం స్మశాన వాటిక అయిపోతుంది. (ఇంతటి విపత్తు జరుగరాదని ప్రార్థన)

మన దేశంలో ఒక రాష్ట్రం అంతటి విస్తీర్ణం కూడ లేని దేశాలు అణ్వాయుధాలు కలిగి వున్నాయంటే, ఆ ఆయుధాలను తయారు చేసేందుకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, విడి భాగాలను రహస్యంగా కొన్ని సంపన్న దేశాలు అందించటమే కారణం! పాకిస్తాన్‌కు యాటంబాంబు కలదన్న విషయం అమెరికాకు నాలుగు సంవత్సరాల క్రితమే తెలుసునంటున్నారు. కాని అమెరికాలోని చట్టాల నియమాలకు విరుద్ధంగా పాకిస్తాన్ అమెరికా నుండి భారీగా సైనిక సహాయం పొంద గల్గింది. పాక్ పాలకులు జోడు గుర్రాల స్వారీ చేస్తున్నారు. పాకిస్తాన్ వద్ద వున్నది అమెరికన్ యాటంబాంబో; ఇస్లామిక్ యాటంబాంబో! ఏదైనప్పటికి విదేశాంగ నీతిలో ఆదేశానికి నియమాలు అంటూ ఏమీ లేవు. మొన్నటి వరకు సౌదీ అరేబియాతో చేతులు కలిపి పబ్బం గడుపుకుని, దేశంలో తీవ్రవాద మత శక్తుల వత్తిడికి లొంగిపోయి గల్ఫ్‌లో అవకాశవాద రాజకీయ గేయాలు ఆలాపిస్తున్నది. భారతదేశం ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించవలసి వుంది. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తల ఎత్తకుండా చూడాలన్న చిత్తశుద్ధి అగ్రరాజ్యాలకు వుంటే ఐక్యరాజ్య సమితి సహకారంతో వెంటనే పాకిస్తాన్ ఆయుధాల విస్తరణను అదుపులో పెట్టాలి. చేతులు కాలింతరువాత ఆకులు పట్టుకునే విధానాలను మనం విడనాడి అంతర్జాతీయ వేదికమీద, అలీన దేశాల వేదిక మీద మన వాదనను వినిపించి మద్దతు పొందాలి. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం ఇండియా ఆర్థిక వ్యవస్థ మీద తప్పకుండా వుంటుంది. ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు దీర్ఘకాలిక చర్యలు అవసరం. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్‌ఆయిల్ ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం వుంది. దీని ప్రభావం బడ్జెట్‌మీదపడి, ద్రవ్యోల్బణం అదుపు లేకుండా పెరిగిపోయే ప్రమాదాన్ని నివారించేందుకు గట్టి చర్యలు తీసుకోవలసి వున్నది.

"మహాయుద్ధానికి - శాంతికి" మధ్య అమాయక ప్రపంచం భవిష్యత్తును గూర్చి తల్లడిల్లి పోయింది. అనేక దేశాల్లో యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతున్నా, శాంతి గీతాలు ఆలాపిస్తున్నా యుద్ధంలో బలాబలాలు తేల్చుకునే మత్తులో మునిగిన నాయకులకు వినిపించలేదు. యుద్ధ విరమణకు దౌత్యపరంగా, ఐ.రా.స. వేదికగా జరిగిన కృషి విఫలమయింది. ఇరుపక్షాలు సమ్మతించలేదు. మధ్య ప్రాచ్య మారణహోమంలో ఎవరిపాపమెంత? తర్జన భర్జన ప్రయోజన శూన్యం! సంవత్సరాలు గడచిన కొలది జరిగిన సంఘటనలపై ఆలోచనలు కూడా మారగలవు.

# రైతు – కూలీ బాంధవుడు

శ్రీ ఆచంట రంగనాయకులు, మాజీ ఎం.ఎల్.సి.

మహాత్ముడు జాతిపిత ఎలాగో, రంగాజీని ఆ విధంగానే రైతుపితగా భావించవచ్చు. అష్టకోటాష్టిగా కర్షకులకు నాయకత్వం వహించడానికి శ్రీ రంగాజీ దొరకటం భారతదేశం అదృష్టం. 1930 నుండి కూడా రైతు-కూలీల ఐక్యతకోసం, ఆయన ఆశయసిద్ధికోసం నిర్విరామంగా కృషి చేశారు. నేను పాఠశాలలో చదివే రోజుల నుండే రంగాజీ నాకు గురుదేవులు. రంగాజీ తన ప్రసంగాలతో శ్రోతల మంత్ర ముగ్ధులను చేసేవారు. జమీందారీ పద్ధతికి వ్యతిరేకంగా ఆయన నిర్విరామ పోరాటం సాగించారు. జాతి విముక్తికి బ్రిటిష్ వారితో పూర్వం జరిగిన స్వాతంత్ర్య పోరాట చరిత్ర రంగాజీ లేనిదే సమగ్రంకాదు. ఆ రోజులలో ఇంటింటా రంగాజీ పాత్రను కథలుగా చెప్పుకునేవారు. మహాత్మాజీ, నెహ్రూ, రాజేంద్రప్రసాద్, సుభాస్ చంద్రబోస్, స్వామీ సహజానంద, శీలభద్రయాజి వి.వి.గిరి, రాజాజీ, సర్దార్‌పటేల్, మౌలానా అజాద్, ఆచార్య నరేంద్ర వంటి దిగ్గంతులకు ఆయన సన్నిహిత సహచరులు. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత గూడా ఆయనే మొట్టమొదటిసారిగా రాజకీయ పాఠశాలలు నిర్వహించి, రైతులను, కూలీలను సంఘటితపరచి, వారి హక్కులు వారికి తెలియజేసి, స్వయం సమృద్ధికి దారిచూపారు. బహుశా రంగాజీ ఒక్కరే అనధికారికంగా అన్ని దేశాలూతిరిగి, భారతవాణిని ఆ దేశవాసులకు వినిపించిన రాయభారిగా మనం పేర్కొనవచ్చు ఇంగ్లీషు, తెలుగు భాషలలో శతాధిక గ్రంధాలూ, ఇంకెన్నో కరపత్రాలు ఆయన రచించి పరిమళం వెదజల్లారు. వాటిలో రైతు-కూలీ సమస్యలు, సహకార వ్యవసాయం, జౌళిపనివారల సమస్యలు, దేశనాయకుల గాథలు, వారి స్మృతులు మొదలైన వెన్నో వున్నాయి. ఆయన ఎన్నో సంస్థలను స్థాపించి కార్యకర్తలగా, శాసన సభ్యులుగా తయారుచేశారు. ఫెరెన్స్‌నాగి, డిమిట్రోవ్ మొదలైన అంతర్జాతీయస్థాయి రాజకీయవేత్తలను గూడా "ప్రపంచ కర్షకులారా! ఏకంకండి!" అన్న ఆయన నినాదం ఆకట్టుకున్నది.

91వ ఏటకూడ శ్రీ రంగా అమూల్య సలహాలనిస్తూ పార్లమెంటులో సభ్యులుగా ఉండటం మన అదృష్టం! ఆయన రచనలనీ, పార్లమెంటు లోపలా వెలుపలా ఆయన ఉపన్యాసాలనీ ఏర్చికూర్చి సంపుటాలుగా వెలువరించడానికి ఎవరో ఒకరు పూనుకోవాలని నా ఆ కాంక్ష! వాని ద్వారా ముమ్ముందు తరాలవారు ఎంతగానో నేర్చుకో గలుగుతారు. పార్లమెంటులో సభ్యుల ప్రవర్తనగురించి మనం ఎన్నో విమర్శలు వింటున్న ఈ రోజుల్లో పార్లమెంటు సభ్యుని ప్రవర్తన ఎంత హుందాగా ఉండాలో శ్రీ రంగాజీని చూచి యితరులు నేర్చుకోవచ్చు. ఇంకెన్నో ఏండ్లు మన సాంఘిక, రాజకీయ, ఆర్థిక సమస్యల పరిష్కారానికి శ్రీ రంగాజీ అండదండలు దేశానికి ఉండాలని కోరుకుంటున్నాను. ఆయన ప్రత్యేకంగా హరిజనులను, సాధారణ రైతులను ఉత్తేజపరచారు. నిరాడంబరంగా జీవించడం, ఉన్నతంగా ఆలోచించడం ఆయన స్వభావం. నెహ్రూజీ అన్నట్లు "రంగాజీ పార్లమెంటులో ఉన్నంత వరకూ రైతులు, కూలీలు క్షేమంగా ఉంటారు."

# పద్మవిభూషణ్ శ్రీ రంగా

– శ్రీ గడ్డిపాటి వెంకటసుబ్బయ్య

ఆచార్య రంగాజీ ఎప్పుడూ పేదప్రజల జీవనగతిని మెరుగుపరచేమార్పును కోరతారు. రాజకీయ, విద్యా, సాంఘిక రంగాలలో ఆయన భావాలు అభ్యుదయ పథంలో వుంటాయి.

బహుళ ప్రజానీకానికి దీర్ఘకాలంగా సుపరిచితులైన రంగాజీని గురించి వ్రాయటం ఎంతో గౌరవం. ఆయన ప్రజలకెంతో సన్నిహితులు. ఆయనకు అసంఖ్యాకమైన అభిమానులున్నారు. అంతేగాక ఆయన ఉపన్యాసాలవల్ల, రచనలవల్ల ఆకర్షితులైనవారు మరెందరో వున్నారు.

దేశంలో జమీందారీ విధానం రద్దుకావాలన్న నినాదాన్ని యిచ్చిన ప్రప్రథమ నాయకులు ఆచార్య రంగాజీయే. ఈ నినాదాన్ని కాంగ్రెసు నినాదంగా పలువురు స్వీకరించారు. దీని అమలుకై తీవ్ర కృషి చేశారు. జమీందారీ విధానం రద్దుకావాలన్న నినాదాన్నీయడమేగాక; రంగాజీ స్వయంగా దీక్షకై ఉద్యమాన్నినడిపారు. ఆయన ఎప్పుడూ సోషలిస్టే! యువజన, రైతు, వ్యవసాయకూలీ, చేనేత, వెనుకబడిన తరగతులవారి ఉద్యమాల నెన్నింటినో అఖిలభారత స్థాయిన ప్రారంభించి, నిర్వహించిన ఉద్యమ నిర్మాత.

ఓటింగు హక్కు సక్రమంగా వినియోగం కావడానికికై అందు కుపకరించే ప్రజాస్వామ్య సిద్ధాంత సాహిత్యాన్ని ముద్రించి చౌకధరలకు ప్రజలకు అందజేయాలన్న ఉద్దేశంతో, దీనికి శ్రీమతి రాజ్‌వెల్టు, అట్లీ, బోయిడ్‌ఓర్ మున్నగు రాజకీయవేత్తల అండదండలు పొంది, ఐక్య రాజ్యసమితి, అమెరికా, ఇంగ్లండు ప్రచురణకర్తల అంగీకారాన్ని సాధించారు.

ఆయన తమ "ఆధునిక భారతీయ కర్షకుడు" అనే గ్రంథంలోగాని, "కర్షకవాణి" అనే గ్రంథంలోగాని, రైతాంగోద్యమ చరిత్రలోగాని, మరే ఇయతర గ్రంథంలోగాని, ఆయన ప్రకటించిన లక్ష్యం మాత్రం ఒక్కటే, "రైతులు తమహక్కులను, స్వయం వృత్తిని ప్రజాస్వామ్య సోషలిజం పథంలో సాధించుకొని, నిలబెట్టుకోవాలి" అనే; అందుకే దేశంలోని వివిధ ఉద్యమాల నాయకులంతా 'ఆయన ఈ యుగపు అగ్రనాయకులలో ఒకరు' అని ప్రశంసిస్తున్నారు.

రంగాజీ తమ రాజకీయ జీవితంలో ఎగసివచ్చిన ఎన్నెన్ని తుఫానులనో తమ ఆత్మశక్తితో ఎదుర్కొనగల్గారు. ఆయన తమ వ్యక్తిత్వ వైశిష్ట్యంతో ఉత్సాహశక్తిలో యింకా యింకా ప్రజాసేవానిమగ్నులు కావాలని కోరుకుందాం. నూరేండ్లకు మించి ప్రజలను సేవించగల ఆరోగ్యాన్ని, శక్తిని ఆయనకు ప్రసాదించవలెనని భగవానుని ప్రార్థిద్దాం.

అఖిల భారత రైతు-కూలీ ఉద్యమ నిర్మాతగా, డెబ్బది సంవత్సరాల ప్రజాసేవకులుగా అరువది సంవత్సరాల పార్లమెంటేరియన్‌గా కీర్తి నార్జించిన ఆచార్య రంగాజీ సేవలకు జ్ఞాపికగా భారత ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవంనాడు "పద్మవిభూషణ్" బిరుదు నివ్వటం ముదావహం. శ్రీ తుర్లపాటి వ్రాసినట్లు రంగాజీకి "భారతరత్న" బిరుదు ఇచ్చి వుండవలసింది. ఈ విషయంలో ఆత్మ పరిశీలన చేసుకుని వ్యవహరించాల్సింది ప్రభుత్వము, మేధావివర్గము మాత్రమే!

మాతవు భారతి దేవీ
రైతుకు ప్రాణంబునీవు రంగాసతిగా
చేతువు వేల్పుమేలును
హేతువు రైతౌట నీవు హృదయమ్ముందున్

తెలిపెద భారతి మాతా
తలపై కనుపించి మెచ్చు తారల తలపున్
పలుకుదు నంజలి నిచ్చుచు
కలయందును మిమ్ము గొల్తు కర్షక వాణిన్.

# త్యా గ ధ ను లు

– శ్రీ దీవి రంగాచార్యులు

స్వర్గీయ భారతీదేవి వర్ధంతి సమయమ్మ!
నిస్వార్థ మాతృమూర్తి సేవల ధ్యయనమ్మ!!

మధుర భావాల మనోజ్ఞ దీప్తి
మనసు గలిగిన మాతృమూర్తి
అంతేవాసుల నలరించేమాత
ఆచార్య రంగా అనుంగు భారతి!

త్యాగ దీక్షగల మహోన్నత భాషిణీ
బాపూ మెచ్చిన మహిళా శిరోమణి
రైతు ఉద్యమ నేతృత్వపు రాణి
రైతు నేతకు సహధర్మచారిణి

సహపంక్తి భోజనాలు సాధించిన సాధ్వి
చల్లని మనో వికాసాల కల్లలెరుగనితన్వి
మిన్నగా నడిపె 'గోభూమి' మాతృరాణి
అన్నపూర్ణగ నలరిన ఆదర్శ గృహిణి

ముమ్మూర్తుల మాతృత్వపు లాలిత్యమ్ము
ముందుచూపు మెదలు మనోధైర్యమ్ము
ఆప్యాయత నందిన అనుచర వర్గమ్ము
అజరామరమ్ము! ఆమె జీవితమ్ము

# మంచి మనిషి

— శ్రీ కొసరాజు రాఘవయ్య చౌదరి

భారత రైతువాణి
పలికిందెక్కడినుండి?
జమీన్ రైతుకేక తొలుత
వినిపించిందెచటనుండి
అది రంగా వాక్కునుండి
అది తూరుపు దిక్కునుండి

వ్యక్తి గౌరవాన్ని బట్టి
మంచి నడవడిని బట్టి
ఏపార్టీ వాడైతేనేం?
ఏ కులమ్ము వాడైతేనేం?

స్వాతంత్ర్యానికి సర్వం
త్యాగం జేసిన జోదుకు
రైతుకూలి హక్కులకై
పోరాడిన బాంధవునకు

జన్మదినోత్సవ మంటే,
సంతోషించని దెవరు?

కలకాలం మనవలెనని
అందరు రంగా గారికి

అభినందన లంపుతారు.
ఆశీస్సుల నింపుతారు.